# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT.

*Twenty-sixth day of the Second Session of the Andhra Pradesh Legislative Assembly*

### ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Saturday, the 9th March, 1963.*

The House met at Half-past Eight of the Clock.

*(Mr. Speaker in the Chair)*

---

### *ORAL ANSWERS TO QUESTIONS*

#### *JOINT COLLECTORS FOR THE DISTRICT.*

1283—

* 438 Q.—*Sri V. Visweswara Rao :* Will the hon. Minister for Revenue be pleased to state :

(a) whether the Government propose to appoint Joint Collectors for all the districts; and

(b) if not, why ?

*The Minister for Revenue (Sri N. Ramachandra Reddy)* : (a) The Government have no such proposal under their consideration.

(b) Joint Collectors have been appointed in eight districts where it was felt necessary to give relief and qualifiied assistance to the Collectors. Ii was never the

policy of the Government to oppoint Joint Collectors for all districts. Joint Collectors will be appointed only when the exigencies of work so demand.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : ఇప్పుడు ఇంకా జాయింటు కలెక్టర్లు కంటిన్యూ అవుతున్నారా? అయితే 8 జిల్లాలలో జాయింటు కలెక్టర్లు ఉన్నారా? ఉంటే కలెక్టరు యొక్క పని జాయింటు కలెక్టర్ల పని విభజన ఏమయినా ఉందా?

శ్రీ ఎన్.రామచంద్రారెడ్డి: ఇవ్వాళ ఉదయం పత్రికలో చూసే ఉంటారు. ఆర్థిక శాఖామాత్యులు దానివిషయం వివరంగా కౌన్సిలులో చెప్పడం జరిగింది. జాయింటు కలెక్టర్లు ఉండాలా వద్దా అనే విషయం ఆలోచనలో ఉంది. శ్రీ విశ్వేశ్వర రావుగారు వేసిన ప్రశ్నకు జవాబు : కలెక్టర్లకు, జాయింటు కలెక్టర్లకు పని విభజన మాత్రం ఉంది.

*Mr. Speaker* : In how many districts joint collectors are working ?

*Sri N. Ramachandra Reddy* : In 8 districts, Sir.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : కలెక్టర్లపని, జాయింటు కలెక్టర్లపని over-lap అవుతున్నవి. జాయింటు కలెక్టరు విచారణ చేసి జడ్జిమెంటు యివ్వడానికి అవకాశం లేదు. అతనిపైన కలెక్టరుకు అపీలు చేసుకునే అవకాశాలున్నాయని వార్తలున్నాయి. ఎంతవరకు యథార్థం?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : వాటిని అనుసరించే ఆలోచన చేస్తున్నాము. జాయింటు కలెక్టర్ల పోస్టుల అవసరముంగా, overlap ఎక్కడ జరిగిందని విచారణ జరుగుతోంది.

శ్రీ జి. సి. వెంకన్న (ఉరవకొండ): డీసెంట్రలైజేషను దృష్ట్యా పంచాయితీ సమితి, జిల్లా పరిషత్తులకు జాయింటు కలెక్టర్లను వేసే అభిప్రాయం ఉన్నదా?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి : ప్లానింగు మినిష్టరు గారికి ఆ ప్రశ్న వేయండి.

శ్రీ తెన్నేటి విశ్వనాథం (మాడుగుల) : కలెక్టరు, జాయింటు కలెక్టర్ల మధ్య పని విభజన ప్రభుత్వం చేసినదా లేక వారిలో వారు చేసుకున్న ఎరేంజిమెంటా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి: ఇక్కడనుంచి సూచనలు ఇవ్వడం జరిగింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) : అధ్యక్షా, జాయింటు కలెక్టరు లేని decision ప్రకటించాలంటే అది కలెక్టరే ప్రకటించాలిగాని, జాయింటు కలెక్టరు చేయకూడదని ఆర్డరులో ఉన్న సంగతి ప్రభుత్వానికి తెలుసునా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : పరిశీలన చేయాలి. జ్ఞాపకం లేదు.

శ్రీ కె. పి. నారాయణరెడ్డి (కమలాపూర్) : కలెక్టరు, జాయింటు కలెక్టరు, పెర్సనల్ అసిస్టెంటు వారి ముగ్గురి మధ్య పని విభజన ఎట్లా జరుగుతుంది ?

*Sri N. Ramachandra Reddy :* A separate question may be put.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, జాయింటు కలెక్టరు ఏదయినా ఒక decision యిస్తే అది కలెక్టరు సంతకం చేయాలిగాని అతను చేయకూడదు. అట్లాంటప్పుడు అతనిపని ఏముందో చెబుతారా?

*Sri Ramachandra Reddy :* I will see to it, Sir. I do not have the information at present.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : జాయింటు కలెక్టర్లును జిల్లా పరిషత్తు పనికి ప్రత్యేకించి కేటాయించాలనే అభిప్రాయం ప్రభుత్వానికి ఉందా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : అదే మనవి చేశాను. ప్లానింగు మంత్రిగారికి ఆ ప్రశ్న వేస్తే ఆ విషయం వారు చెబుతారు.

### *DISTRICT GAZETTEER.*

1284—

* 2080 Q.— *Sri P. Rajagopal Naidu* [ *Put by Sri Ramachandra Rao Deshpande* (*Narayankhed*)] : Will the hon. Minister for Revenue be pleased to state:

(a) whether any Gazetteer was published by the State Editor, District Gazetteers after the formation of Andhra Pradesh ; and

(b) if not, when it will be published ?

*Sri N. Ramachandra Reddy :* (a) No, Sir.

(b) The first Gazetteer in respect of Cuddapah district is expected to be released after January, 1963.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, ఆ ఆఫీసరును appoint చేసి ఎన్నాళ్ళయినది? అసలు ఏమయినా కదులుతున్నదా? ఎప్పటికి వస్తాయని ఆశిస్తున్నారు ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : 18-1-1960లో ఏర్పాటు చేయడం జరిగింది. కదులుతూనే ఉన్నాయి. కొద్దిగా ఆలస్యంగా కదులుతున్నట్లు కనిపిస్తున్నది. కేవలం time specify చేయడమే కాదు. Quality అన్నిటికంటె ముఖ్యం. కనుక quality maintain చేయడానికి హెచ్చు ప్రయత్నం జరుగుతున్నది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : క్వాలిటి అంటె హెచ్చు రోజులు నిలవ ఉంచడమే క్వాలిటి అవుతుందా? క్విక్కుగా ఎఫిషియంటుగా చేస్తే క్వాలిటి అవుతుందా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : ఫైల్సులో ఉన్న సమస్యలను తొందరగా పరిష్కరిస్తే ఎఫిషియన్సీ అవుతుంది కాని గెజెటీర్సు సెక్షను ఎటువంటిదంటే అక్కడ రిసెర్చి చేయవలసి యుంటుంది. కావలసిన పుస్తకాలను స్టడీచేసి రిసెర్చి చేయాలి, కనుక కొంత ఆలస్యం జరుగుతుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : రిసెర్చి చేయడానికి అసిస్టెంట్సు ఉన్నారు. రిసెర్చిచేసి పంపిన కాగితాలను తెరిస్తె ఎప్పటికైనా పని జరుగుతుంది. ఎన్ని సంవత్సరాలనైనా కాగితాలను కట్టలోనే ఉంచితే ఏమి ప్రయోజనం ? ఇంతవరకు పని జరగక పోవడానికి కారణం inefficiency of the officer అని ఆయనను మార్చాలని ఇదివరకే అడిగితే ఆలోచిస్తామన్నారు. ఇప్పటికైనా దానిని త్వరగా అమలు జరిపే టట్లు చేస్తారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : ఆలోచిస్తామని మనవి చేయలేదు. Inefficiency అని ఒప్పుకొనడానికి సంసిద్ధంగాలేను. ఆ ఆఫీసరు సక్రమంగా పని చేస్తున్నా డనుకొంటున్నాము. వారికి I. A. S. Officer అయినప్పటికి దీనిలో ప్రత్యేకమైన interest ఉందని భావిస్తున్నాను. భారత ప్రభుత్వం దగ్గరనుంచి వచ్చిన ప్రతినిధులు కూడా ఈ రాష్ట్రంలో కార్యక్రమము బాగా జరుగుతోందని ప్రశంసకూడా చేశారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : కొంచెం ఆలస్యం అవుతుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ వచ్చిన తరువాత ఒకటయినా పబ్లిష్ అయినదా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి: మే నెలలో ఒకటి పబ్లిష్ అవుతున్నది. మిగతా అయిదు జిల్లాల మెటీరియల్ వచ్చి ఉంది కనుక జాప్యంకాదు. Simultaneousగా భోగట్టా సేకరించబడుతోంది కనుక మిగిలిన issues జాప్యం కాదు.

శ్రీ కె. వి. నారాయణరెడ్డి : పీటి యుటిలిటీ ఏమిటో చెప్పగలరా ? అత్యవసర పరిస్థితులు దృష్ట్యా అబాలిష్ చేస్తే నష్టం ఏముంది?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి : అబాలిష్ చేయడానికి సాధ్యంకాదు. గెజిటీర్సు చాల ముఖ్యం. ప్రదేశాలు ఏవిధంగా ఉంచె. ఏ మినరల్సు ఏ ప్రదేశాలలో ఉంటే, యివన్నీ చూసుకొనడానికి అవకాశం ఉంటుంది. అబాలిష్ చేస్తే ఎక్కువ నష్టం ఉంటుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఎడిటోరియల్ బోర్డు స్టాఫ్‌లో చరిత్ర ప్రసిద్ధమైన వ్యక్తులు ఉన్నారా? పేర్లు చెప్పగలరా?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి : ఎడిటోరియల్ బోర్డులో ఉన్నవారి పేర్లు చెప్పగలను. తమ దృష్టిలో వారు ఏ విధంగా ఉన్నారో చెప్పలేను. ఎడిటోరియల్ బోర్డులో ఉన్నవారు, చీఫ్ సెక్రటరి, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు డాక్టర్ డి. యస్. రెడ్డి, వైస్ చాన్సలర్ డాక్టర్ గోవిందరాజులు నాయుడు, ప్రొఫెసర్ ఎం. వెంకటరంగయ్య, శ్రీ వెంకటకృష్ణయ్య, and Sri Sen of the Geological Survey of India.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) : గెజిటీర్ల ఇష్యూ రావడానికి ఆలస్యం అవుతుందన్నారు. మిగతా ఇష్యూలు 1963 సంవత్సరంలోగా వస్తాయా?

శ్రీ యస్. రామచంద్రారెడ్డి : తొందరగా రావచ్చునని భావిస్తున్నాను, దాదాపు 5 జిల్లాల సమాచారం చాలావరకు సేకరించబడినది.

## *ASSIGNMENT OF LAND TO THE F. L. C. SOCIETY, VATEMBEDU VILLAGE*

1285—

*2435 Q.—*Sri S. Vemayya* (*Put by Sri V. Visweswara Rao*) :—Will the hon. Minister for Revenue be pleased to state :

whether the Government are in receipt of a representation, dated 16—4—62 from Sri S, Vemayy. M. L. A regarding assignment of land to the Field Labour Co-operative Society, Vatembedu village, Sullurpet taluk, Nellore District (*vide* Government letter No. 2940—J/60—11, dt/1—6– 62) Revenue Department; and

(b) if so, the action taken thereon ?

*Sri N. Ramachandra Reddy:* (a) Yes, Sir.

(b) The land is under occupation of the Madras Co-operative Milk Supply Union. When the question of evicting that Milk Supply Union was under the contemplation of Government, the Union filed a writ petition in the High Court and the latter has ordered stay of the eviction proceedings. Hence all further proceedings in respect of this land have had to be stayed.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : అధ్యక్షా, ఈ milk supply cooperative union కి ఎంత కాలము క్రితము ఆ భూమిని allot చేశారు ? Allot చేసినపుడు conditions ఏమిటి ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : ప్రథమములో వారికి allot చేయలేదు. మొదట వాటంబేడు కో-ఆపరేటివ్ సాల్వేజ సొసైటీ వారికి 1950 లో ఇవ్వడం జరిగినది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : Milk supply Society వారికి ఎలా వెళ్ళినదో చెప్పగలరా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : Milk supply union వారు కూడ దీనిలో భాగస్వాములే. వీరికి class shares వున్నవి. వేటంబేడు కో-ఆపరేటివ్ వితేజి సొసైటీ వారు సక్రమముగా పని చేయక Milk Supply Union కి ఇవ్వడము జరిగింది. Rents సక్రమముగా pay చేస్తున్నారు.

శ్రీ యం. పిచ్చయ్య (పేకాదావుపేట) : అధ్యక్షా, Milk Society కి ఇచ్చినది ఎన్ని ఎకరాలు ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : 251.51 ఎకరాలు.

శ్రీ వి. విశ్వేశ్వర రావు : అధ్యక్షా, ఈ భూమి Milk Supply Union కి ఇచ్చినట్లు records లో ఉన్నదా ? ఆ ఊరి సొసైటీకి ఇచ్చినట్లు వున్నదా ?

*Sri N. Ramachandra Reddy*: I think Sir, it is not advisable to answer all these questions because the matter is sub-judice.

మిస్టర్ స్పీకర్ : High Court లో వుంది కాబట్టి......

శ్రీ వి. విశ్వేశ్వర రావు : అది సరే. 1950 లో వాటంబేడు విలేజి సాల్వేజి సొసైటీకి ఇచ్చాము అని చెప్పారు. ఇప్పుడు Milk Society possession లో వుంది. ఈ Society కి ఎలా transfer అయినది చెప్పవచ్చు కదా, Writ వేయడానికి కారణాలు ఏమిటి అని అడుగలేదు. వీరి possession లోకి ఎలా వచ్చినది చెప్పవలసినదిగా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : ఇది వరకే మనవి చేశాను. The Government thought that the Madras Milk Supply Union were only encroachers and orders were issued to evict them. Afterwards they went to High Court and got stay orders.

*POWERS TO CIVIL COURTS TO TRY CASES UNDER THE TENANCY LAWS*

1286—

*3026 Q.—*Sarvasri A. Venkateswara Rao* and *N. Mohan Rao* [*Put by Sri K. L. Narasimha Rao (Yellandu)*] :—Will the hon. Minister for Revenue be pleased to state :

whether the Government propose to empower the civil Courts to try all cases ander the Tenancy Laws?

*Sri N. Ramachandra Reddy*: No such proposal is under consideration of Government.

శ్రీ జె. మల్లారెడ్డి (సుల్తానాబాద్) : Tenancy Act jurisdiction original గా తహశీలుదారులకు ఇచ్చారు. కాని administrative powers ఉపయోగించి నాయబ్ తహశీలుదార్లు విచారణ చేస్తున్నారు: తరువాత కలెక్టరేట్ కి రావడము అక్కడ తీర్పుచెప్పిన తరువాత High Court లో remission కొట్టివేయడము జరుగుతోంది నాయబ్ తహశీలుదారులు అటువంటి అధికారాన్ని ఉపయోగించకుండా వుండాలని ఆర్డర్సు పంపుతారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : మొత్తము సమస్య Joint Select Committee పరిశీలనలో వుంది. రెవెన్యూ డిమాండు చర్చలలోనే కొంతమంది ఈ అధికారాలు కోర్టుకు ఇవ్వాలని, కొంతమంది రెవెన్యూకోర్టుకు ఇవ్వాలని అన్నారు.

Select Committee ముందు వుంది కనుక ఏదో ఒక నిర్ణయము తీసుకొనడానికి అవకాశము వుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, ముందు జరుగబోయే వాటికి సెలక్టు కమిటీ నిర్ణయము. కాని ఇప్పుడు అమలు జరుగుతున్న వాటి యొక్క కాగితాలు తహశీలుదార్లు తీసుకొనడము లేదు. సివిల్ కోర్టుకు పోవాలనే అభిప్రాయము నాదికాదు. వచ్చిన petition 2 నెలల లోపల dispose చేస్తె relief వుంటుంది. ఇది ఆలోచిస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : 2 నెలలు అని చెప్పలేను కాని త్వరగా dispose చేయవలసినది అని executive instructions ఇవ్వడానికి అభ్యంతరం లేదు.

శ్రీ జి. సి. వెంకన్న (ఉరవకొండ) : సివిల్ కోర్టులకు పని చాల తగ్గినదని అనుకొంటున్నాను ఈపని వారికిస్తె సరిపోతుంది. ఇది ఆలోచిస్తారా ?

మిస్టర్ స్పీకర్ : జాయింటు సెలక్టుకమిటీ ఆలోచనలో వున్నదని చెప్పినపుడు అదేప్రశ్న మరలవేస్తె ఎట్లా ?

శ్రీ వి. విశ్వేశ్వరరావు : ఈబిల్లు pass అయినప్పటినుంచి కొన్నివేల పిటిషన్సు pending లో వున్నవని ప్రభుత్వము యొక్క రిపోర్టులనుబట్టి తెలుస్తున్నది. దాని కోసము క్రిందకేడరు నుంచి promote చేసి స్పెషల్ తహశీలుదార్లను వేశారు. అలా కాకుండా ప్రత్యేకించి తహశీలుదారులే dispose చేయాలని instructions పంపిస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : పంపిస్తాము.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు (ఏలూరు) : అధ్యక్షా, త్వరగా disposal కొరకు ఆర్డర్సు పంపిస్తాము అని మంత్రిగారు చెప్పారు. త్వరగా అనే పదానికి ఏ dictionary వెతికినా స్పష్టముగా అర్థమువుండదు కనుక ఒక time limit పెడితే ఈసమస్య solve అవుతుందేమో ఆలోచిస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : త్వరగా అదే సాధ్యమయినంత త్వరలో అని అర్థముకాని జాప్యము జరుగుతోంది. పార్టీలకి notite serve కాలేదనో, లేకపోతే interested party adjournment కావాలని కోరడమువల్లనో ఆలస్యము అవుతున్నది. ఆఫీసులో జాప్యం జరగడములేదని అనను అక్కడకూడ కొంతవరకు జాప్యం జరుగుతోంది.

శ్రీ కె. యల్. నరసింహారావు : Interested parties కోరినప్పటికి ఏమయినప్పటికి ఒక్క కేసునే సంవత్సరాలతరబడి లాగుతూ వుండడమువల్ల కౌలుదారులకు నష్టము. Periodical reports తెప్పించుకొంటూ, తొందరగా పరిష్కారము కాకుండా వుండేదానికి కారణాలు ఏమి అనే checking ఆఫీసరులమీద పెడతారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : వ్రాసి పంపిస్తున్నాము, periodical reports వస్తున్నవి. వాయిదా కోరడమువల్ల జాప్యము జరుగుతున్నదని రిపోర్ట్సు వస్తున్నవి. సాధ్యమయినంత త్వరలో dispose చేయవలసినదని కొద్దిరోజుల క్రితమే వ్రాసి పంపించడము జరిగినది.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు : పార్టీలవల్ల ఆలస్యము జరుగుతున్నదని చెప్పారు. తహశీలుదారు ఈపని చెస్తున్నప్పుడు పై అధికారులు పిలవడమువల్ల మంత్రులు ప్రోగ్రాములు వేసుకొని వెళ్ళడమువల్ల, ఉద్యోగస్థులు సంచారముచేస్తూ వుండడమువల్ల కాలయాపన ఎక్కువే అవుతున్నదికదా !

*Mr. Speaker* : Please avoid these insinuations in the sense that delay is due to the Ministers' tours and V.I.Ps' tours with all the sting there. You give a reason saying be cause of the Minsters' visit because of the Ministers' to ur the work may be delayed with regard to several things.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు : ఒక్క పార్టీలవల్లనే delay అవుతోందని అంటున్నారు.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : ఒక్క పార్టీలమీదనే blame పడవేయలేదు. ఆఫీసులోకూడ కొంత జాప్యము వున్నదని ఒప్పుకొన్నాను. దానిని rectify చేస్తాము అని చెప్పాను. పార్టీవల్ల కొంతవరకు జాప్యము జరిగినది అని చెప్పాను కాని ఇదే ఇదమిద్ధమని చెప్పలేదు.

శ్రీ కె. గోవిందరావు : త్వరలో అంటే 6 నెలలు మించకుండా dispose చేయాలనే నిర్వచనము చేయరాదా ?

*Sri N. Ramachandra Raddy* : I have no answer. Just now there was a ruling from the Chair that such sort of questions, ofcourse, will not help the situation.

*Sri K. Govinda Rao* : There is no insinuation here, Sir.

*Mr Speaker* : That is all right. There is no insinuation. Some times reasonable time means it may be six months or one month. It all depends upon the nature of the work which the Tahsildar is entrusted with. Suppose he is over-worked, perhaps it may not be possible for him to dispose of within six monts or three months. You must create some kind of drive to dispose of the cases. The Minister is giving an assurance that he will take steps for the disposal of these cases expeditiously.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : ఒక submission Insinuation అని తమరు అంటున్నారు. కాని బెజవాడలో నేను చూస్తూవుంటాను. మంత్రులు ఎప్పుడూ బెజవాడలో వుంటారు. తహశీలుదారు విచారణకు గ్రామాలకు వెడతానని చెప్పి వెళ్ళని సందర్భములు అనేకము వున్నవి. It is not an insinuation. It is a fact.

*Mr. Speaker* : Then, he may be a very lazy tahsildar who is not doing his work and he puts forward this plea and you accept, is it ? They may say somany things and perhaps if they give this explanation, it will be the best explanation. What I say is this kind of discussion should be avoided.

*Sri V. Visweswara Rao* : There are programmes of so many people and the tahsildars have to attend to them. Whenever there is a Minister's tour programme and there are many V. I. Ps. comming and going and the tahsildars have to attend to them, and the local works is being delayed. That is only our point It is not an insinuation. We do not mean that.

*Mr. Speaker* : While putting a question, he said that because the Ministers have tour programmes, delay in cases is occuring. Any way let us a void further discussion about these matters.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : Insinuation చేయవద్దని తమరు అన్నారు. అసలు త్వరగా అంటే ఎంత కాలము అని time సంగతి అడిగాము తమరు చెప్పారు కనుక ఇంక చెప్పనక్కరలేదని మంత్రిగారు అంటున్నారు అది ఏమి ?

*Mr. Speaker* : That is why I called hon. Sri Govinda Rao. I never said that there is insinuation in that question of his.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : 6 నెలల time limit పెడతారా అని వారు అడిగారు insinuation వద్దు అని తమరు అన్నారు. దానిక్రింద మంత్రిగారు shelter అంటే ఎట్లా ?

*Mr. Speaker* : There is no question of sheltering. I give shelter to every body. If he has got any answer to give, he can give.

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి ; సాధ్యమయినంత త్వరలో dispose of చేయడానికి instruction issue చేయుస్తున్నాము అని చెప్పారు. మినిష్టరు పోయినంతమాత్రాన జాప్యము జరుగుతోంది అంటున్నారు మినిష్టరు పోయినపుడు "ఆలస్యము జరుగుతోంది, తొందరగా dispose of చేయండి" అని direct గా చెప్పవచ్చు. దీనిని గురించే ప్రత్యేకముగా ఆలస్యమవుతుందనేది వాస్తవము కాదు.

శ్రీ టి. బాలకృష్ణయ్య (సత్త్వలేరు) : ఈ ఆలస్యమునకు కారణాలు పరిశీలించారా ? పరిశీలించి ఏచర్యలు తీసుకొన్నారు ?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి : ఎన్నో కారణాలు వున్నవి కేవలము ఇదే కారణము అని మనవి చేయడానికి అవకాశము లేదు. ఒక్కొక్కపుడు ప్లీడర్సు సైము చాలక, magisterial cases, criminal cases వుండి వాయిదా కోరుతూ వుంటారు. Interested Parties వాయిదా కోరడము జరుగుతూ వుంటుంది.

*CONSTTUTION OF BLOCKS IN YELLAVARAM AGENCY*

1287—

*1256 (2231) Q—*Sri Ch. Mallikarjuna* (*Yellavaram*) :—Will the hon. Minister for Planning be pleased to state:

(a) whether blocks have been constituted in Chodavaram and Yellavaram Taluqs of Yellavaram Agency Assembly Constituency, East Godavari District :

(b) if so, the places at which the Training Centres for Women have been started ; and

(c) the nature of the new techinques and cottage industries in which training had been imparted to the women in the Agency area ?

*The Menister for Planning (Dr. M. Chenna Reddy) :* (a) Chodavaram and Yellavaram Taluqs have been delimited as follows:

| *Name of the Taluq.* | *Name of the Block.* | *Whether Stage I or Pre-Extension* |
|---|---|---|
| I. Yellavaram | 1. Addateegala | Stage I Panchayat Samithi Block |
| | 2. Rajavommangi | Pre-Extension (1-4-1962) |
| II. Rampachoda-varam | 1. Ramachoda-varam | Stage I Panchayat Samithi |
| | 2. Devipatnam | Pre-Extension (2-10-1962) |

(b) No training Centres for Women have been started in the blocks.

(c) Does not arise.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : అధ్యక్షా, ప్లేన్ ఏరియాలో వున్న బ్లాకులకు, ఏజన్సీ ఏరియాలోవున్న బ్లాకులకు తేడా వున్నదా వుంటే అది ఏమిటి ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి : ప్రత్యేకంగా tribal population 75 పర్సెంటుకు మించి ఎక్కడ వుంటుందని దానిని ట్రైబల్ బ్లాకులుగా,—మన రాష్ట్రంలో మొత్తం బ్లాకులలో 16 బ్లాకులను కేంద్రప్రభుత్వం ఆ విధంగా గుర్తించింది. ట్రైబల్ వెల్ ఫేర్ కార్యక్రమాలకు కొంత అదనంగా ఇవ్వటం తప్ప బ్లాకు ఎడ్మినిస్ట్రేషన్ కు సంబంధించినంత వరకు మిగతా వాటికి వీటికి తేడా ఏమీ లేదు.

శ్రీ కె. యల్. నరసింహారావు : ప్లేన్ ఏరియాలో బ్లాకుకు 50 వేల జనాభా వుండాలంటే తక్కువ ఏరియా ఉన్నదే అవకాశాలు వున్నాయి. ఏజన్సీ ఏరియాలో 60

వేల జనాభా వుండాలంటే ఇక్కడ వుండే బ్లాకుకన్నా దాదాపు 4,5 రెట్ల ఏరియాను ఆక్రమించుకొని స్టాఫ్‌కు కాని, విలేజ్ లెవెల్ వర్కర్స్‌కు కాని, ప్రజలకు కాని, బ్లాకు హెడ్ క్వార్టర్స్‌కు చేరుకోవటానికి కాని యోగ్యంగా లేకుండా వుంది. అందుచేత ఏజన్సీ ఏరియాలో పాపులేషన్‌ను కొంతవరకు సడలించటం ద్వారా ప్రజలకు అందుబాటులో వుండేటట్లుగా ఏర్పాటు చేస్తారా ?

డా॥ ఎం. చెన్నారెడ్డి : అది ఇదివరకే వుంది. 25 వేల పాపులేషన్ మాత్రమే ప్రభుత్వం insist చేస్తున్నది. 60 వేల జనాభా కావాలంటే ఆలోచనలో వుంది. కాని ఇప్పుడు 25,23 వేల జనాభాతోనే ట్రైబల్ బ్లాక్స్ అన్ని వున్నాయి. డబ్బుకు సంబంధించినంత వరకూ ట్రైబల్ బ్లాకులకు వేరు? కాని జనాభాను గురించి, విస్తీర్ణంగురించి గౌరవసభ్యులు చెప్పిందే ప్రభుత్వం ఇంతవరకు పాటిస్తున్నది. ఆ విధంగా ట్రైబల్ బ్లాక్స్‌ను డిలిమిట్ చేయటం జరిగింది.

శ్రీ పి. గున్నయ్య (కొత్తూరు) : కొండజాతులకు 16 బ్లాకులు ఏర్పాటు చేస్తామని మంత్రిగారు చెప్పారు. ఇప్పటికి నాలుగో అయిదో ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. మిగిలినవి ఎంత కాలంలో ఏర్పాటు చేస్తారు?

డా॥ ఎం. చెన్నారెడ్డి : అయినకూడా కాలేదండి. మూడు మాత్రమే అయ్యాయి. మిగిలిన 13 మూడవ పంచవర్ష ప్రణాళిక కాలంలోగా చేయటానికి అవకాశాలు వున్నాయి.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : అట్లాగే తెలంగాణా ఏరియాలో కూడా ఏజన్సీ ఏరియాలలో బ్లాక్స్ ఏర్పడి ఫంక్షన్ చేస్తున్నాయి. అవి 50 వేల జనాభాను దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేయబడ్డాయి. అక్కడ అనేక ఇబ్బందులు పడటం జరుగుతున్నది కనుక మంత్రిగారు తాము ఇప్పుడు చెప్పిన పద్ధతిలో re-delimitation చేస్తారా?

డా॥ యం. చెన్నారెడ్డి : ఆచరణలో కూడా పెట్టబడింది.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : అటువంటివి మాకు ఎక్కడా కనుపించ లేదే ?

డా॥ ఎం. చెన్నారెడ్డి : నర్సాపురం, పటినాగారం, మన్ననూరు బ్లాకులలో జనాభా తక్కువగావుంది. వాక్నేరు. ఊట్నూరులలో కూడా తక్కువగా వుంది.

శ్రీ కె. బుచ్చయ్య (మార్గంపాడు) : పదహారు బ్లాకులు ఎక్కడెక్కడ వున్నాయో చెప్పగలరా?

డా॥ ఎం. చెన్నారెడ్డి : ఇదివరకు రెండు మూడు సార్లు హౌస్ ముందు లిస్ట్ పెట్టటం జరిగింది. గౌరవసభ్యులు ఆ లిస్ట్ చూడాలని మనవిచేస్తున్నాను.

*RURAL RECREATION CENTRES*

1288—

*1376 Q—*Sri E. Ayyapu Reddy* (*Put by Sri V. Visweswara Rao*) :—Will the hon. Minister for Planning be pleased to state:

(a) whether any amount has been allotted in the current financial year for starting rural recreation centres, like Playgrounds, etc; and

(b) whether there are proposals to give special grants to encourage sports and games to Zilla Parishad High Schools started in villages?

*Dr. M. Chenna Reddy*:—(a) No, Sir.

(b) No, Sir.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : గవర్నమెంటు గ్రాంటు ఇవ్వకపోతే ఇవ్వకపోయింది. కాని స్టూడెంట్స్ దగ్గరనుండి గేమ్స్ ఫీజ్ వసూలు చేసే డబ్బు అక్కడే దానికి ఖర్చు పెట్టేటట్లు చేస్తారా ?

డా॥ యం చెన్నారెడ్డి : ఈ ప్రశ్న గవర్నమెంటు ఇచ్చే గ్రాంటు గురించి అడిగింది. అంతవరకే నేను మనవిచేశాను. సాధారణంగా గేమ్స్ ఫీజ్‌గా వసూలు చేసేది గేమ్స్‌కే ఖర్చుపెట్టటం జరుగుతుందనుకొంటాను.

*WATER SUPPLY AND DRAINAGE INVESTIGANION SCHEMES TO PANCHAYATS*

1289—

* 2119 Q—*Sri N. Venkataswamy* (*Paruchur*) :—Will the hon. Minister for Planning be pleased to state :

(a) whether a circular was issued to the Panchayats by Inspector-General of Local Administration under

Rc. No. 4518/19/22, dated 14-1-59 with regard to Water Supply and Drainage Investigation Scheme;

(b) how many panchayats have paid the investigation charges of Rs. 500.

(c) whether the Parchur Panchayat, Guntur District has also paid the amounts, and

(d) the action taken thereon?

*Dr. M. Chenna Reddy* :—(a) Yes, Sir.

(b) 65 panchayats, Sir.

(c) Yes, Sir.

(d) The preliminary investigation of water supply and drainage scheme of Parchur Panchayat was not taken up on account of the disbandment in the meanwhile of the special staff sanctioned for a period of one year for the purpose.

శ్రీ జి. సి. వెంకన్న : ఉరవకొండ పంచాయితీ ఏమైనా డిపాజిట్ చేసిందా, చేసివుంటే ఇప్పుడు ఏ స్టేజిలో వుంది?

డా॥ ఎం. చెన్నారెడ్డి : చేసింది. వున్న లిస్ట్‌లో 98లో ఉరవకొండ నెంబర్ 69. డబ్బు డిపాజిట్ చేసినవి 65 మాత్రమే. వాటిలో 12 మాత్రం సర్వే చేయబడ్డాయి. తరువాత ప్రత్యేకంగా వేయబడిన స్టాఫ్ తీసివేయబడటంవల్ల ఉరవకొండ డిటైల్స్ రాలేదు.

శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు : మొత్తం investigate చేయటానికి ప్రత్యేక సిబ్బందిని వేశారా లేక పంచాయితీ అర్జి పెట్టుకొన్నప్పుడల్లా వారికోసం ప్రత్యేకంగా వేస్తారా?

డా॥ ఎం. చెన్నారెడ్డి : కనీసం 500 డిపాజిట్ చేసిన పంచాయితీలకు సర్వే చేయాలనే ఉద్దేశంతో ఒక సంవత్సరం కొరకు సిబ్బంది ఏర్పాటు చేయబడింది. ఆ సందర్భంలో 65 పంచాయితీలు మాత్రం deposit చేయగలిగాయి. వాటిలో 12కు మాత్రం సర్వే చేయటం పూర్తయింది. తదుపరి డిపార్టుమెంటులో adjustment కావటం తిరిగి ఈ సంవత్సరం పంచాయితీలకు స్టాఫ్‌ను పెంచటానికిగానూ ఒక సర్క్యు

లర్ను పంపాము. వచ్చే సంవత్సరం అదనమైన స్టాఫ్ ఇచ్చి సర్వే చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి వుంది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : కృష్ణా జిల్లాలోని కొండుపల్లి, తిరువూరు పంచాయితీలు చాలా కాలం క్రితం డిపాజిట్ చేసినా ఇంతవరకూ సర్వే కాలేదు. ప్రభుత్వానికి డబ్బు కట్టటంవల్ల వారు స్కీము తీసుకోలేకుండా వున్నారు అని పంచాయితీ ఆఫీసరు చెప్పటం జరుగుతున్నది. ఈ స్కీమును ఎక్స్‌పిడైట్ అయినా చేయాలి లేకపోతే ఇంకో విధంగానైనా మంచినీటి సౌకర్యం కలుగచేయాలి. అటు కాకుండా ఇటూ కాకుండా పంచాయితీలు ఇబ్బంది పడకుండా వుండేటట్లు చూస్తారా?

డా॥ ఎం. చెన్నారెడ్డి : గౌరవ సభ్యులకు కొంత confusion వున్నట్లుంది. 500 రూపాయలు కట్టినంత మాత్రాన ప్రొటెక్టెడ్ వాటర్ వస్తుందనుకొంటే అది పొరపాటు. సర్వేయింగ్ జరుగుతున్నది. బావులద్వారా ఇవ్వవచ్చు, టాప్ సిస్టమ్ ఏర్పాటు చేయవచ్చు, అవన్నీ ఆలోచనలో వున్నాయి, అంతేకాని డ్రింకింగ్ వాటర్ సప్లయిలేకుండా అడ్డంవచ్చే ఉద్దేశంలేదని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. సి. వెంకన్న : ఉరవకొండ ప్రక్కగా మూడు మైళ్ళలో ఎగువ కాలువ త్రవ్వుతున్నారు. 1965వ సంవత్సరంలో అది పూర్తి అయి నీరు వచ్చే పద్ధతిలో వుంది. అంతలోగా దీనిని పూర్తి చేస్తారా?

డా॥ యం. చెన్నారెడ్డి : ఆ విధంగా చేయటానికి అవకాశం వుంది. మొన్ననే ఉరవకొండలో ఒక భాగానికి వెంకన్నగారు వాటర్ సప్లయిచేసిన సంగతి గుర్తువుంది. దానీ స్వరూపం వచ్చిన తరువాత ఎగువ కాలవల్లో ఏ విధంగా రాగలుగుతుందో తప్పకుండా సర్వే చేయుస్తాము.

శ్రీ వావిలాలగోపాలకృష్ణయ్య : ఈ విధంగా ఒక్కొక్క దానికి ప్రశ్నవేసే దానికి బదులు, ఇంతవరకు ప్రభుత్వం దగ్గరకు ఏయే ఊర్లనుంచి reports వచ్చినాయి, వాటి progress ఏ విధంగా ఉన్నది, వాటన్నిటిని తెలియచేసేటటువంటి ఒక కాగితము Table మీద పెడితే బాగుంటుంది. ప్రతి వారికి అందులో interest ఉంటుంది. కాబట్టి ఆ విధంగా చేయాలని కోరుతున్నాను.

డా॥ ఎం. చెన్నారెడ్డి : 12 టికి survey complete అయిపోయిందండి,

శ్రీ వావిలాలగోపాలకృష్ణయ్య : మిగతావి ఎప్పుడు చేస్తారండి,

డా॥ ఎం. చెన్నారెడ్డి : ఆ special staff ను dismantle చేయడంవల్ల, ఈ సంవత్సరం ఇంతవరకు అవి తీసుకొనడం జరగలేదు. కాని ఇప్పుడు

Superintending Engineer, Local Administration, ఆధ్వర్యాన కొంత ప్రత్యేకమైన staff పెట్టడానికి ఇంకా మొత్తం ఎన్ని ఉన్నాయి. ఎంతమంది కావాలి అని అడుగుతూ, డిసెంబరులో ఒక Circular కూడా ఇవ్వబడింది ఆ వివరాలు వచ్చిన తరువాత, 1963-64లో survey పని కొరకు ప్రత్యేకంగా staff పెట్టాలని ప్రభుత్వము ఆలోచిస్తున్నది.

శ్రీ జె. ఎల్. ఎస్. చౌదరి (చీరాల) : మన దేశంలో artisan springs ఉన్నాయని, వాటికోసం కు పరిశోధన చేస్తున్నామని ఈ మధ్యన విన్నాను. మరి వాటిని గురించిన report ఏమైన బయట పెడతారా?

*Dr. M. Chenna Reddy:* I am sorry. This question does not arise out of that.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : 65 గ్రామాలకు ఈ సంవత్సరం survey పూర్తి చేయిస్తారా?

డా॥ ఎం. చెన్నారెడ్డి : నేను ఇది అంత easyగా చెప్పలేను. ఇది చాలా technical వ్యవహారాలతో కూడుకొన్నటువంటిది. Special staff పెట్టి ఈ కార్యక్రమం తీసుకొంటామని మాత్రం మనవిచేయ గలుగుతాను. ఎన్ని పూర్తి అవుతాయి అని నేను చెప్పడం బాగుండదు ఇక్కడ.

శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు (విజయవాడ-సౌత్) : Survey అయినటువంటి 12 గ్రామాలలో, ఒక్క పంచాయితీకైనా ఈ స్కీము మంజూరు అయి అమలు జరుగుతున్నదా ?

డా॥ యం. చెన్నారెడ్డి . లేదండి.

## *TRANSFER OF MIDDLE SCHOOLS FROM ZILLA PARISHADS TO PANCHAYAT SAMITHIS*

1290—

* 2726 Q—*Sri P. O. Satyanarayana Raju (Kosigi)*: Will the hon. Minister for Planning be pleased to state :

(a) whether there is any proposal under the consideration of Government to transfer the Middle Schools from Zilla Parishads to Panchayat Samithis ; and

(b) if so, when ?

*Dr. M. Chenna Reddy:* (a) Yes, Sir.

(b) The proposal is under consideration of the Government in Education Department. No decision has yet been taken.

శ్రీ పి. వి. రమణ (కొండకర్ల) : అధ్యక్షా, ఇప్పుడు middle schools సమితులకు transfer చేసిన పరిస్థితి వచ్చినప్పుడు, middle school లోనే IV Form open చేసినట్లయితే high school అవుతుంది కదా? IV Form open చేసినపుడు, మళ్ళీ అప్పుడు ఆ స్కూలును సమితిలోనుంచి జిల్లా పరిషత్తులోకి మారుస్తారా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి : Primary shool నుంచి middle school అయినపుడు, అది ఎట్లాఅయితే పోతుందో, అదేవిధముగా high shool అయినపుడు కూడా జరుగుతుంది. అదేమి పెద్ద యిబ్బందిగా ఉండదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : Secondary Education ను పంచాయితీ సమితులకు ఇస్తామని అనుకొన్నారా ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి : ఇప్పుడు ఉండేటటువంటి పద్ధతి మారుతూ ఉన్నది. Integrated Elementary school syllabus class I to class VII వరకు వర్తింపజేసి నడిపిస్తున్నారు. కాబట్టి ఈ సందర్భంలో ఇదేమైనా చేయడానికి వీలవుతుందేమోనని Education Department వారు ఆలోచన చేస్తున్నారు. కాని వివరాలు పరిశీలన చేసినతరువాత, నిర్ణయం తిసుకోబడుతుంది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : Primary schools ను middle schools గా convert చేయడం కనీసం ఆంధ్ర area లోనైనా చూడలేదంటే కొన్ని middle shools automaticగా high schoolsగా మారుతున్నాయి. అందువల్ల middle shools ఎక్కువైతే పంచాయతీ సమితులకు ఇస్తున్నామో next-step కు మనము prepare అయిఉంటేనే మంచిది, లేకపోతే మళ్లీ దానిని జిల్లాపరిషత్తుకు ఇస్తే అనవసరంగా change of administration, confusion వస్తుంది. కనుక final గా decesion గా decesion తీసుకొనేటప్పుడు ఈ aspect కూడా ఆలోచిస్తారా ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి : ఈ aspects ను, మిగత అన్ని aspects ను కూడా తప్పకుండా దృష్టిలో పెట్టుకుంటామండి.

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు : ఇంకా ఏమేమి aspects ఉన్నాయండి ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి : ఇంకా మీరు చెప్పినటువంటివి అన్నీ ఉన్నాయండి

శ్రీ యం. పిచ్చయ్య : పంచాయతి సమితులు రాకపూర్వము ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు కొన్ని వేల సంఖ్యలో arrears ఇవ్వవలసి యున్నది. ఇంతవరకు వారికి ఇవ్వవలసిన బాకీలు ఇవ్వడం జరగలేదు ఆ విషయం ప్రభుత్వము ఏమైనా ఆలోచిస్తారా ? ఇంతవరకు 52 వేల రూపాయలు arrears ఇవ్వాలి. 1960 సంవత్సరంలో చెల్లించవలసినటువంటివి ఇదివరకు చెల్లించలేదు దానివిషయం ఆలోచిస్తారా ?

*Dr. M. Chenna Reddy* : I cannot say anything about it at the moment.

*KUSHAVATI PROJECT*

1291—

*774 (2740) Q—*Sri G. Viswanatha Reddy (Put by Sri K. V. Narayana Reddy [Kamalapur]*: Will the hon. Minister for Irrigation and Power be pleased to state :

(a) whether any proposal is under consideration of the Government to construct Kushavati Project at Galivedu Village of Rayachoti Taluk, Cuddapah District;

(b) if so, the estimated expenditure therefor ; and

(c) the extent of land that will be brought into cultivation under the said irrigation source ?

*The Minister for Irrigation and Power (Sri A. C. Subba Reddy)* : (a) Yes, Sir.

(b) Rs. 11,22,440/-

(c) 773 acres.

## *BUILDING ON THE LEFT BANK OF NAGARJUNASAGAR CANAL*

1292—

* 1079 Q—*Sri G. C. Kondiah (Nellore)*: Will the hon. Minister for Irrigation and Power be pleased to state :

(a) whether it has been brought to the notice of the Government about a news-item in 'Current' dated 15—9—1962 a weekly from Bombay with the headline "Andhra Government Wastage" with regard to a big building on one left bank of Nagarjunasagar Canal to accommodate an Engineer and his staff ; and

(b) whether it is a fact that this building collapsed a few days' later ; and

(c) if so, the reasons thereof and who is responsible for it ?

*Sri A. C. Subba Reddy* : (a) Yes, Sir.

(b) No, Sir.

(c) Does not arise. The Contractor is responsible to protect the works in progress.

శ్రీ సి. డి. నాయుడు (చిత్తూరు) : అధ్యక్షా, నాగార్జునకొండకు చాలా historical importance ఉన్నది. ఆ river దగ్గరనుంచి కొండకు పోవడానికి ఏమి conveyance లేదు. Car పోవడానికికూడా అసాధ్యంగా ఉన్నదికనుక అక్కడ conveyance ఏదైనా arrange చేసేదానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : అక్కడ ఒక బస్సు ఉన్నది. అది అప్పుడప్పుడు పోతూఉంటుంది. దానికి regular గా trafic ఉంటే తప్పకుండా regular conveyance arrange చేస్తామండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, ఈ buildings కూలిపోవడానికి ఎవరు బాధ్యులు ? దానిమీద ఏమి చర్యతీసుకొన్నారు ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : కూలిపోలేదు. మధ్యాహ్నం 1½ గంటనుంచి 4½ గంటలవరకు five-inches వర్షం పడి కొంత అక్కడ పగులుపోయింది. దానివల్ల గవర్నమెంటుకేమీ నష్టములేదు. ఆ contractor పని ఇంకా పూర్తి కాలేదు. కాబట్టి contractor దాన్ని పెట్టుకొంటాడు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, ఏ బిల్డింగు కట్టినా, ఏ ప్రాజెక్టు కట్టినా, వర్షంవస్తే కొట్టుకుపోతాయి, ఎందుకండి.

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి : It is a temporary building, Sir, అది పడిపోలేదు. పగిలింది. అది contractor తప్పు. దానిని మళ్ళీ సరిచేయవలసిందిగా ఉత్తరువు జారీచేశాము, చేస్తున్నారు.

*Mr. Speaker:* When the work was in execution, there was heavy down power of rain of 5 inches, and the walls or whatever it might be which were under construction, were naturally damaged. So, the contractor will be asked to rectify it.

శ్రీ జి. సి. వెంకన్న : ఇంతకుపూర్వము పక్కాగా కట్టడాలు కట్టితే, అవి పడిపోకుండా అట్లాగే ఉండేవి. ఇటీవల 10, 12 సంవత్సరాలనుంచి కట్టే buildings పడిపోవడం జరుగుతున్నది. ఇది contractor లోపమా, ఎవరు mischief చేస్తున్నారు. ఇది కొంత పరిశీలనచేసి ఇటువంటి నష్టముకలుగకుండా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : సాధారణంగా ఇటీవలకట్టే buildings అన్నీ పడిపోతున్నాయనేది నేను ఒప్పుకోవడంలేదు. పక్కాగా కొత్త building కట్టేప్పుడు, వర్షము ఎక్కువగా కురిస్తే, అందులోను ఇది temporary building, five-inches వర్షము ఒకేమారు పడింది. అందువల్ల కొంత పగులుపోయింది. Contractor దానిని తప్పకుండా సరిచేస్తాడు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : పడిపోలేదని మంత్రిగారు చెప్పారు. కట్టిన తరువాత పడిపోవడం కాదు. అసలు కడుతూఉంటేనే పగుళ్లువస్తూఉంటే ఎట్లాగండి. ఇది buildings construction లో ఆ specification లోటా లేక contractor లోటా ? ఇప్పుడు దీనివల్ల ప్రభుత్వానికేమీ నష్టంలేదని చెప్పారు. నిజమే. కాని, ఇది nation కు చాలా నష్టముకదండి, కడుతూఉంటే పగులువస్తు ఉండే. అందుచేత దీనికి లోపము ఎక్కడ ఉన్నదో గమనించి, ఆ విధంగా జరగకుండా చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : ఇది temporary building అని చెప్పానండి. Canal work కు గాను temporary గా 1, 2 సంవత్సరాలు ఉండేదానికొరకు temporary గా కట్టినటువంటివి. కనుక అది కట్టేటప్పుడు ఎక్కువ వర్షమువస్తే, తప్పకుండా అటువంటివి జరుగుతూవుంటాయి. Permanent buildings అయితే వాటికి specifications అన్నీ ఉంటాయి. కాని temporary buildings ఏమీలేవు. అందులో ఇది temporary గా మట్టితో కట్టేటటువంటిది కాబట్టి అది ఒప్పుడు ఒకేసారి five inches వర్షమువస్తె తప్పకుండా పగులుపోతుంది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ) : ఈ building original గా ఎస్టిమేటు ఎంతండి ? మళ్ళీ repair కు ఎంత అయిందండి ?

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి : ఇవన్నీ temporary buildings. ఇవి పద కొండు buildings వున్నాయి. వీటన్నింటికి estimate 34,849 రూపాయలు. ఈ damage ప్రభుత్వానికేమీ నష్టంలేదు.కంట్రాక్టరే ఆ పగులుపోయినదంతా సరిచేసి కట్టాలని చెప్పుతున్నాము.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : ఆ 11 బిల్డింగ్స్‌లో ఎన్ని బిల్డింగ్స్‌గోడలు దెబ్బ తగిలి పడిపోయాయి?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : ఆ సమాచారం లేదండి కొన్ని బిల్డింగ్స్‌గోడలు అక్క డక్కడ పగుళ్ళు చూపినట్లు, అవి బాగుచేయబడినట్లు నావద్ద సమాచారం ఉంది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : కడుతున్న బిల్డింగ్స్ అయితే వానలకు పడి పోవచ్చును. ఆ బిల్డింగ్స్ తయారై సిద్ధంగా ఉన్న తర్వాత—వానలకు గోడలు కూలి నవి. తర్వాత కంట్రాక్టర్ చేత రిపేర్ చేయించారనుకోండి. కాని ఇట్లాంటి లోపాల వల్ల గవర్నమెంట్‌ఎడల ప్రజలకు గౌరవం లేకుండా పోదా?

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి : ఆ బిల్డింగ్స్ నిర్మాణం పూర్తయినట్లు గౌ. సభ్యులకు ఎవరుచెప్పారో తెలియదు. రెండు వంతులు పూర్తయి, ఒక వంతు పూర్తి కాలేదంటే కప్పు పూర్తికాలేదని అర్థం కప్పు నిర్మాణంకాక, గోడలు మట్టితో కట్టబడినపుడు, వాన లకు గోడలు దెబ్బ తగలటం అసంభవం కాదు.

శ్రీ జి. సి. వెంకన్న: పంచాయతీసమితులలో సీడ్‌గోడవున్స్ కడుతున్నారు. అవి పడిపోయాయి. చాలా బిల్డింగ్స్ పడిపోతున్నవి. ఎందుకు పడిపోతున్నవో పరి శీలన చేయించి అందుకు కారకులైనవారిపై చర్య తీసుకొంటారా?

మిస్టర్ స్పీకర్ ; అవి ఎందుకు పడిపోతున్నవో మీకు తెలుసు; నాకు తెలు సును. కంట్రాక్టర్స్‌లో, ఇంజనీర్స్‌లో చాలామంది మహానీయులు ఉన్నారుకాబట్టి ఇవన్నీ జరుగుతున్నవి.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : పంచాయితీసమితులలో బిల్డింగ్స్ పడితే—ఆ మెంబర్సు కూడ దానికి బాధ్యులు.

శ్రీ టి. వి. యస్. చలపతిరావు : ఆ కంట్రాక్టర్ nominated కంట్రాక్టరా? లేక estimated రేటుకు అతడు పెట్టిన టెండర్సు హెచ్చు ఉన్నదా? తక్కువ ఉన్నదా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : ప్రత్యేక ప్రశ్న వేయండి.

† Q. No. 1293 (*2252)

*THUPILI TANK*

1294—

*2253 Q— *Sri M. Muniswamy (Put by Sri Pillalamarri Venkateswarlu)* : Will the Hon. Minister for Irrigation and Power be placed to state :

(*a*) the estimated cost of the improvement of Thupili tank, Gudur Taluk, Nellore District ; and

(*b*) whether it will be take up during the financial year (1962-63) ?

*Sri A. C. Subba Reddy* : a) Rs. 34,085/-

b) Yes, Sir.

*COLLAPSE OF GOVT. EMPLOYEES' BUILDING AT GANAPAVARAM ON LEFT SIDE CANAL OF NAGARJUNASAGAR*

1295—

* 2613 Q—*Sri S. Vemayya (Put by Pillalamarri Venkateswarlu)* : Will be Hon. Minister for Irrigation and Power pleased to state :

---

† Not put and not answered. Hence the question and answer have been included in the proceedings at the end of the Question Hour.

(*a*) whether it is a fact that the building constructed for the Government Employees in Ganapavaram, Huzurnagar Taluk, Nalgonda District on the left side canal area of Nagarjunasagar Project collapsed within 3 months after the completion of its construction ;

(*b*) whether the Government conducted any investigation in the matter ;

(*c*) if so, the findings of the investigation ;

(*d*) the amount (in lakhs) incurred on the construction of the said building ; and

(*e*) the persons resposible for the same ?

*Sri A. C. Subba Reddy :* (a) No, Sir.

(b) and (c) Do not arise.

(d) Rs. Rs. 34,894/-.

(e) The Contractor is responsible to protect the works in progress.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : ఖర్చు ఎంత అయిందండి?

శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి : ఖర్చు మూడోవంతు అయింది.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : ఆ బిల్డింగ్ మొత్తంగా పోయిందా? కొద్దిగా మిగిలిందా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : పగులుచూపితే, కంట్రాక్టర్ తిరిగి రిపేర్ చేసి ఇస్తున్నాడు. గవర్నమెంట్‌కు లాస్ ఏమీ లేదండి.

శ్రీ కె. ఎల్, నరసింహారావు : గోడలు పగులు చూపిందంటే—పునాదులలో defect ఉన్నదన్నమాట. అటువంటప్పుడు గోడలకు patch work చేస్తే, ఆ బిల్డింగ్స్ మనకు hand over చేసినతర్వాత మొత్తం బిల్డింగ్ యే పడిపోతుందేమో పరిశీలించారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : టెంపరరీ బిల్డింగ్స్‌కు పునాదులు జాస్తిగా వేయరు. గోడలు మట్టితో కట్టటంవల్ల వర్షాలకు పగులు రావచ్చును. పునాదివల్లనే పగులు చూపిందని చెప్పడానికి వీలులేదు.

*FACILITIES TO THE WORKERS AT BUGGAVAGU DAM*

1296—

*2630 Q— *Sri S. Vemayya* (*Put by Sri Pillalamarri Venkateswarlu*): Will the Hon. Minister for Irrigation and Power be pleased to state :

(a) whether it is a fact that about 400 workers (N.M.R.) working at Bvggavagu Dam of Right Canal of Nagarjunasagar Project are put to much inconvenience for want of medical aid, stores provison, communication facilities ; and

(b) if so, the action taken by the Government in the matter ?

*Sri A. C. Subba Reddy:* (a) No, Sir.

(b) Does not arise.

*TEAK PLANTATION*

1297—

*869 Q—*Sri E. Ayyapu Reddy (Put by Sri Pillalamarri Venkateswarlu)* : Will the Hon. Minister for Agriculture be pleased to state :

(a) the total extent of teak plantation in the State ;

(b) the average extent of annual plantation and the cost of such plantation ; and

(c) the location of the plantations ?

*The Minister for Agriculture (Sri A. Balarami Reddy)*:

(a) 22,352 acres as at November 1961.

(b) On an average 934 acres were planted per year during the period 1951-60. The average cost of raising teak plantation is Rs. 68 per acre.

(c) The plantations are located in Nizamabad, Nirmal, Adilabad, Asifabad, Mancherial, Warangal, Khammam, Paloncha, Karimnagar, Mahboobnagar, Visakhapatnam South, Visakapatnam North, Godavari Upper, Godavari Lower, Kurnool, Nandyal, Giddalur, Cuddaph North, Cuddaph South, Chittor East and Chittor West Forest Divisions of this State.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: ఈ 22 వేల ఎకరాలలో ఏదైనా ఇలిసిట్‌గా కొట్టి బొగ్గు కాలుస్తున్నారనే ఇన్‌ఫర్మేషన్ ప్రభుత్వానికి వచ్చిందా?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : లేదండి.

శ్రీ కె. వి. నారాయణరెడ్డి : ఇరిగేటెడ్ టీ ప్లాంటేషన్‌కు స్కీము వేశారా?

శ్రీ ఎ. బలరామి డ్డి : లేదండి.

శ్రీ జి. సి. వెంకన్న : మంత్రిగారు లోగడ అనంతపురంజిల్లాలో ఉన్న ఫారెస్టు కొట్టివేయటంవల్ల వర్షాలు లేవని చెప్పారు. కాబట్టి అనంతపురంజిల్లాలో ప్రత్యేకంగా ఫారెస్ట్ పెంచటానికి ప్రయత్నం చేస్తున్నారా?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : ఇది టీ ప్లాంటేషన్‌కు సంబంధించిది. దీనికి కావలసిన తేమ ఉండాలి. మంచి భూమి ఉండాలి. అటువంటిచోట్ల టీ ప్లాంటేషన్ వస్తుంది. అన్నిప్రాంతాలలో టీ ప్లాంటేషన్స్ వేసేదానికి వీలులేదు.

*GAME SANCTUARY IN CHITTOR AND CUDDAPAH DISTRICTS*

1298—

* 901 Q—*Sarvasri E. Ayyapureddy (Midthur) and P. Rajgopal Naidu* : Will the Hon. Minister for Agriculture be pleased to state :

(a) whether the Government of India offered financial assistance for starting a game sanctuary in Chittor and Cuddapah Districts ; and

(b) if so, why the sanctuary was not yet started ?

*Sri A. Balarami Reddy* : (a) The answer is in the affirmative.

(b) The implementation of this scheme has been deferred due to the difficult ways and means position of the State Government.

శ్రీ ఎ. బలరామిరెడ్డి : రెండవ ప్రణాళికలో 10 లక్షల రూపాయలకు ఒక స్కీము తయారు చేయబడింది Capital expenditure 6.16లో సగం సెంట్రల్ గవర్నమెంటు ఇస్తామన్నారు కాని, అనేక ఇబ్బందులవల్ల, ఆర్థికపరిస్థితి బాగాలేనందువల్ల రెండవప్రణాళికలో ఇది తీసుకోటానికి వీలు లేకుండాపోయింది. మూడవ ప్రణాళికలో దీనిని 3.96 లక్షలకు తగ్గించి ఏర్పాటు చేసుకోవటం జరిగింది. మనకు ఉన్న ఇబ్బందులవల్ల తృతీయ ప్రణాళికలోకూడ ఇది తీసుకోటానికి వీల్లేదేమోనని భయపడుతున్నాను.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి : మన స్టేటులో ఎక్కడైనా గేమ్స్ శాంక్చువరీ ఉన్నదా? లేకపోతే, చిత్తూరులో ఎందుకు స్టార్ట్ చేశారు?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : అనేకచోట్ల స్టార్ట్ చేయాలని ఆలోచిస్తున్నాము. కాకినాడలో ఒకటి, కర్నూలుసర్కిల్‌లో ఒకటి, వరంగల్ సర్కిల్ లో ఒకటి స్టార్ట్ చేయాలనుకున్నాము. కాని, ఇవాళ దానికన్నా అత్యవసరమైన పనులకు డబ్బు లేనప్పుడు. యీ మూడవ ప్రణాళికలోకూడ games sanctuary తీసుకోటానికి వీలుండదేమో అనుకొంటున్నాను.

*Sri E. Ayyapu Reddy* : What is the financial assistance we will be foregoing by not taking up the scheme, from the Central Government ?

*Sri A. Balarami Reddy* : We do not forego any financial assistance Sir.

శ్రీ ఎ. బలరామిరెడ్డి : కేంద్రప్రభుత్వం మన ప్లాన్ సీలింగ్ కులోబడే ఆ డబ్బు సహాయం చేస్తున్నారు. కాబట్టి ఆ డబ్బు దేనికైనా మనం ఖర్చుపెట్టుకోవచ్చును. కాబట్టి అవి ఏర్పాటు చేసుకోకపోయినా, ఆడబ్బు మనకు రాకుండాపోయేదిలేదు. ప్లాన్ సీలింగ్ కు మించి ఇస్తున్న డబ్బుకాదు ఇది.

*Sri E. Ayyapu Reddy* : Is there any Game Sanctuary which is started very near Hyderabad ?

*Sri A. Balarami Reddy* : I think it is not a Game Sanctuary. It is a Zoo.

శ్రీ ఎ. బలరామిరెడ్డి : జూ—నిమిత్తం 20 లక్షల రూపాయలతో 300 ఎకరాల భూమి ఎక్వయిర్ చేయబడి పని కొంతవరకు జరుగుతూఉన్నది. కాంపౌండువాల్ కట్టబడింది. జంతువులను వుంచటానికి బిల్డింగ్స్ కట్టాము. తొందరలో అది పబ్లిక్‌కు open చేయటానికి ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ జి. సి. వెంకన్న : అనంతపురంజిల్లాలో అడవులు పెంచటానికి అవకాశం లేదని మంత్రిగారు అభిప్రాయపడుతున్నారు. మొదట అక్కడ ఎట్లా ఫారెస్ట్ ఉన్నదో చెప్పగలరా?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : టేకు ప్లాంటేషనుకు తగిన సారవంతమైన, తేమ గలిగిన భూమి అక్కడలేదని చెప్పాను.

శ్రీ టి. కె. ఆర్. శర్మ (కర్నూలు) : చిరుతపులులను ఇష్టంవచ్చినట్లు చంపటం వల్ల నల్లమలలో అవి తగ్గిపోతున్నవి. ఆ విషయం ప్రభుత్వదృష్టికి వచ్చిందా?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : ప్రభుత్వదృష్టికి వచ్చిందండి. అందుకే యీ స్కీము తయారు చేస్తున్నాము. అయితే మనకున్న ఆర్థికపరిస్థితులలో ఇది వాయిదా వేసుకొన్నాము.

### *DRY WOOD FROM THE MINOR FORESTS*

1299—

* 930 Q—*Sri K. Guruswamy Reddy* (*Put by Sri K.L. Narsimha Rao*) : Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether permits will be issued to obtain head-loads of dry-wood from the minor forests in which Coupes have not been formed ; and

(b) if so, the amount to be paid per permit ?

*Sri A. Balarami Reddy* : (a) Except in Adilabad District, no permits are issued anywhere in the State.

(b) 9 Naye Paise per head-load in Adilabad Division.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : ఖమ్మం జిల్లాలో భద్రాచలం, వెంకటాపురం, బూర్గంపాడు, పాల్వంచ, యెల్లెందు తాలూకాలు ఏజెన్సీ ఏరియాలు. అక్కడ మొదట నుంచి కోయలు వెళ్ళి మోపులు తెచ్చుకొని తమ స్వంతానికి వాడుకోవడం,

లేక పట్టణాలకు వెళ్ళి అణా, బేడా వస్తే నూనె మిరపకాయలు తెచ్చుకొని పొట్ట గడుపు కోవడం జరుగుతున్నది. ఈ మధ్య adverse orders పోయిన తరువాత ఆడవాళ్ళను పిల్లలను arrest చేయడం, వాళ్ళ మీద కేసులు పెట్టడం జరుగుతున్నది. అదిలాబాద్ agency ప్రాంతంలో ఏ సౌకర్యం అయితే కలిగించారో ఆ సౌకర్యం ఇక్కడ కూడ agency ప్రాంతాలలో కల్పించడం కొరకు ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం వాళ్ళకు న్యాయమైన వృత్తి కల్పించాలని. నెత్తిమోపులు తీసుకు వచ్చి అమ్మడం కాదు. వాళ్ళందరు కలిసి co-operative Society ఏర్పాటు చేస్తే వాళ్ళకు ఒక coup యిచ్చి దాని ద్వారా వాళ్ళకు యింకా ఎక్కువ లాభం కలుగ జేయాలని ప్రయత్నం చేస్తున్నది.

శ్రీ యం. పిచ్చయ్య : కేవలం నెత్తిమోపులు తెచ్చుకోవడం, పుల్లలు అమ్ముకోవడమే కాదు. వ్యవసాయ కార్మికులు పని లేని రోజులలో తాము వంట చేసుకోడానికి కూడ పుల్లలు ఏవి తెచ్చు కొంటున్నారు. అందువల్ల పర్మిట్లు అనేది nominal rate కు యిచ్చినట్లయితే కేసులు పెట్టడంగాని, గార్డులు లంచాలు తీసుకోవడంగాని తగ్గుతుంది. ఎండు కట్టెలే కాబట్టి ప్రభుత్వానికి నష్టం ఉండదు. అవినీతిని అరికట్టడానికి, జనానికి సౌకర్యం చేసేందుకు ఈ మాదిరి allow చేస్తారా?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : వీలు ఉండదు. ఎండు కట్టె అంటే ఈ రోజు పోయి ఒక చెట్టు కొట్టి వేస్తే 4 రోజులకు ఎండు కట్టె అవుతుంది అందువల్ల ఎండు కట్టె యిచ్చేదానికి లేదు, దీనిలో అవకతవకలు ఉన్నాయి. దీనివల్ల ప్రభుత్వానికి నష్టం వస్తున్నదని తెలుసు. ఇదే విధంగా continue చేసుకుంటూ fuel co-operative Societies ఏర్పాటు చేసి coups యిచ్చి దొంగ తనం అరికట్టేదానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. C. C. F. గారిని ఈ మాదిరిగా proposals పంపించమన్నాము. ఏమైనా సరే యిటువంటి చెడ్డ అలవాట్లు తగ్గించాలని, alternative arrangements చేసి వాటిని అరికట్టాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది.

శ్రీ పి. వెంకటరెడ్డి (ఉదయగిరి) : మంత్రిగారు ఏదో చెప్పారు. కాని కొండల దగ్గర ఉన్నవాళ్ళు ఎన్ని చేసినప్పటికి, ఏమి చేసినప్పటికి అక్కడ ఉండే forest లో దొంగతనంగా తెచ్చుకొనే దానికి అలవాటు పడుతున్నారు. పర్మిట్ల ద్వారా గవర్నమెంటుకు వచ్చే డబ్బు forest అధికారులను పోయి చెడ్డ సాంప్రదాయాన్ని ప్రోత్సహించడం అవుతుందేమో! కూపులు అన్ని చోట్ల పెట్టడానికి వీలు ఉండదు. కూపులు పెట్టడానికి వీలులేని చోటనైన కనీసం ఈ మాదిరిగా పర్మిట్లు యిచ్చేదానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : ఆ ప్రాంతాలలో కూడ కూపులు ఉంటాయి. అక్కడ కూడ వాళ్ళు ముందుకు వస్తే labour co-operative Society గాని town కు కావలసిన fuel co-operative Society ఏర్పాటు చేసేస్తే వాళ్ళకు యిచ్చేదానికి తప్పక ప్రయత్నం చేస్తాము అని మనవి చేస్తున్నాము.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : భద్రాచలం తాలూకాలో, agency area లో కోయలు అనాదిగా తెచ్చుకొంటున్నారు. ఈ మధ్యన ఆపు చేయడం జరిగింది. దానివల్ల వాళ్ళ వృత్తి దెబ్బతిని అనేక ఆర్థిక యిబ్బందులకు గురి కావడం తిండి కే బాధ పడే పరిస్థితులు ఏర్పడ్డాయి. గత Agricultural Minister గారి దగ్గర యివన్ని ఒకసారి represent చేశాము. ఆ విషయాన్ని శ్రద్ధతో పరిశీలింప ఒక కూపును వాళ్ళకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి అయినా సరే వాళ్ళకు యిదివరకు ఉన్న వృత్తిని కాపాడడం కొరకు, వాళ్ళకు ఆ సౌకర్యం కల్పించడం కొరకు ప్రభుత్వం చర్య తీసుకుంటుందా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : నావరకు తీసుకు రాలేదు. గౌరవ సభ్యులు ఏదైనా representation తీసుకువస్తే తప్పక పరిశీలిస్తానని హామీ యిస్తున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : ఈ question minor forests కు సంబంధించినది. Minor forests అంటె class (E) forests అని ఉన్నది. పెద్ద పెద్ద forests కు కూపులు పెట్టడం, co-operative Society కు యివ్వడం జరుగుతూ ఉంటుంది. head loads అంటే అక్కడక్కడ వేళ్ళు మొదలైనవి నరుక్కొని తీసుకు వచ్చి అమ్ముకుంటూ ఉంటారు. పడిపోయిన చెట్లు అవి. అట్లాంటి చోట Andhra area లో permits యిచ్చి తెప్పించడం అనే పద్ధతి లేదు. అదిలాబాద్ District లో ఉన్న పద్ధతి రాష్ట్రమంతటా Minor forests లో class (E) forests లో ప్రవేశపెట్టడానికి ఆలోచిస్తారా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : కూపులు ఎప్పుడైతే contractors కు యిస్తున్నామో వారిని నెత్తి మోపులకు కూడ permission యివ్వమంటున్నాము. రైతులకు కావలసిన దానికి కూడ permits యివ్వమంటున్నాము కాని వాళ్ళు యివ్వడం లేదనేది కూడ ప్రభుత్వ దృష్టికి వస్తూ ఉన్నది. అటువంటి చోట contractors కు మళ్ళ instructions యిచ్చి, alternative arrangements [illegible] అక్కడ ఉండే రైతులకు కావలసిన సౌకర్యములు చేసే దానికి ప్రయత్నం చేస్తాము.

*Mr. Speaker*: I do not know whether it is your (addressing Shri Pillalamarri Venkateswarulu) habit to get up often and put questions. Please try to avoid that. I will call you. Not that I am trying to find fault with you. It seems to be your habit. You please get up and wait for your opportunity and I will call you.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : అన్ని జిల్లాలలో, ముఖ్యంగా మా విశాఖ పట్టణం జిల్లాలో free గా head loads తీసుక వెళ్ళ వచ్చునని అనాది నుంచి వస్తున్నది. చాల బీద వాళ్ళుగా ఉంటారు. Co-operative Societies లో మెంబర్లుగా చేరడానికి కూడ వాళ్ళకు శక్తి ఉండదు. అటువంటి వారు తీసుకు వెళ్ళ వచ్చునని forest manual లో ఉన్నది. అందుచేత వాళ్ళకు safe gaurd యిప్పించ గలరా ?

శ్రీ ఎ. బలరామి రెడ్డి : అనాది నుంచి వస్తున్నది కాబట్టి continue చెయించడం న్యాయం కాదు. ఏదైనా ఒక మంచి scheme ను తయారు చేసే దానికి వారు కూడ సహకరిస్తే దానిని చేస్తాను గాని అనాదినుంచి దొంగతనంగా తెచ్చుకుంటున్నారు. ఈ రోజు కూడ అదే ప్రకారం allow చెయమనడం న్యాయం కాదు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : I am sorry. దొంగతనంగా తెస్తున్నారని చెప్పలేదు. forest manual వ్రాసుకున్నప్పుడు వీరికి reservation యిచ్చారు. ఎందుచేతనంటే వాళ్ళు చాల బీదవాళ్ళు కొండల క్రింద ఉన్నటువంటి వారు. Co-operative Societies వారికి అక్కరలేదు. వాళ్ళు చాల పేద వాళ్ళు కాబట్టి ప్రభుత్వం వారికి రక్షణ యిస్తుందా ?

శ్రీ ఎ. బలరామి రెడ్డి : పేద తనాన్ని పోగొట్టి వాళ్ళను కూడ అభివృద్ధి చేయాలనేదే ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం ఎప్పుడైతే వారికి permit యివ్వలేదో అది దొంగతనం క్రిందనే పరిణమిస్తుంది.

శ్రీ జె. మల్లారెడ్డి : అడవులలో పొడుగు కట్టె అంతా రాత్రి పూట దొంగ తనంగా తీసుకుపోతారు. చిన్న కట్టె అంతా పడి ఉంటుంది. ప్రభుత్వానికి తెలియ కుండా ఉండాలని చౌకీ దారులు forest లలో చిన్న కట్టె అంతా అంచాలు తీసుకొని వారికి అమ్ముతూ ఉంటారు. పొడుగు కట్టెపోతే పోయింది. చిన్న కట్టెకు అయినా permission యిస్తారా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : దొంగతనాలు జరగడం లేదని చెప్పడం లేదు. దీనిని బాగా కట్టుదిట్టం చెయాలంటే మనకు యిప్పుడు ఉండే ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా

డబ్బు లేదు ఈ మధ్యనే C. C. F. గారు proposal పంపించినారు, ప్రతి జిల్లాలో staff increase చెయాలంటే 15 లక్షల రూపాయలు కావాలని చెప్పినారు. దానిని గురించి కూడ ఆలోచన చేస్తున్నాము ఇది బాగా కట్టుదిట్టం చేసి యిటువంటి దొంగతనాలు జరగకుండా చేయాలని ప్రభుత్వం యొక్క ఉదేశ్యము

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి ఏ విధమైన ఖర్చు లేకుండానే minor forests class (E) forests లో head loads తెచ్చుకోడానికి permits యిస్తారా ? యివ్వడానికి అవకాశం ఉన్నదని విశ్వనాథం గారు తెలియజేశారు. వారి మీద Forest department కేసులు పెట్టడం, కోర్టుల చుట్టూ తిరగడం. ప్రభుత్వం దగ్గరకు వచ్చి అవి రద్దు చెయించుకోడానికి ప్రయత్నం చేయడం ఇదంతా జరుగుతున్నది. ఇదేమి లేకుండా minor forests లో ఎండు కట్టె తెచ్చుకొనేందుకు permits యివ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : Minor గాని, major గాని ఆ పద్ధతే మంచిది కాదని మనవి చెశాను.

*HYDERABAD CHEMICALS AND FERTISERS LTD*

1300—

*2222 Q.—*Sri K. V. Naayana Reddy :* Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether the Government have any control over the Hyderabad Chemicals and Fertilisers Ltd;

(b) the concessions given to and the agreements entered into with the company from 1951–52 upto date with regard to manufacture and supply of paddy fertiliser mixture; and

(c) the amount due to the Government from the company ?

*Sri A. Balarami Reddy :* (a) The Government has no direct control over the management of the Hyderabad Chemicals and fertilisers Ltd. But they have a majority on the Board of Directors of the Company.

(b) Ammonium Sulphate required for the manufacture of paddy fertiliser mixture was supplied to the firm upto the end of 1957 without collecting the cost in advance. The cost of Ammonium Sulphate was being deducted from the bills of paddy mixture presented to the office of the Director of Agriculture for payment.

Agreements for the purchase. of the following quantities of paddy Mixture during the years noted against each have been entered into with the firm.

| S. No. | Year contract | Quantiy for which contract entered |
|---|---|---|
| 1. | 1956 | 9568 tona |
| 2. | 1957 | 1250 ,, |
| 3. | 1958 | 5000 ,, |
| 4. | 1959 | 10000 ,, |
| 5. | 1960 | 5000 ,, |
| 6. | 1960 | 10000 ,, |

(c) An amount of Rs. 5,72,520 wan due the Government from the Company towards arrears for the period prior to 10-9-1958.

శ్రీ కె. వి. నారాయణరెడ్డి : ఈ కంపెనీలో గవర్నమెంటుకు ఎంత షేరు వున్నది ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : 50.15 శాతం షేరు వున్నది.

శ్రీ కె. వి. నారాయణరెడ్డి : మేనేజింగు డైరెక్టరు ఎవరు ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : శ్రీరామమూర్తిగా రనుకుంటాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ప్రస్తుతం ప్రభుత్వానికి 50 శాతంపైన షేరు వున్నది అంటున్నారు. మొత్తం గవర్నమెంటు కంట్రోలుక్రింద ఆకంపెనీ వుండాలంటే ఎంత షేరు వుండాలి ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : 51 శాతం వున్నప్పుడు గవర్నమెంటు కంపెనీ అవుతుంది కాని, యీ మేనేజింగు బోర్డులో పదిమంది డైరెక్టర్లువుంటే అయిదుమంది

గవర్నమెంటు ఆఫీసర్సు, ఒక నానఫీషియల్ డైరెక్టరు వున్నారు. దీనివలన యీ కంపెనీ ఇన్‌డైరెక్టుగా గవర్నమెంటు కంట్రోలు క్రిందనే వున్నదని మనవిజేస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : అయిదేళ్ళకు అయిదులక్షలు బాకీ వున్నట్లుగా చెప్పారు. 51 శాతం గనుక వుంటే గవర్నమెంటు మేనేజిమెంటు క్రిందకు వస్తుందన్నారు. ఇంతమొత్తం వున్నప్పుడు ప్రభుత్వమే షేర్సు హెచ్చుచేసి నష్టమేమీ లేకుండా నడపడానికి ఎందుకు ప్రయత్నించకూడదు ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : వ్యవసాయశాఖకు సంబంధించిన విషయాలు చెప్పాను. ప్రస్తుతం ఇన్‌డైరెక్టుగా ప్రభుత్వంయొక్క కంట్రోలులోనే నడుస్తున్నదని కూడ తెలియజేశాను. ఇతర విషయాలకు సంబంధించి పరిశ్రమశాఖకు ప్రశ్నవేస్తే వారు చెబుతారని మనవి జేస్తున్నాను.

శ్రీ కె. వి నారాయణరెడ్డి : ఈప్రశ్న వ్యవసాయ శాఖనుండి పరిశ్రమలశాఖకు సంబంధించేట్లు చేస్తారా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : వ్యవసాయశాఖకు అమోనియం, పాడీ మిక్చర్ మొదలైనవి రైతులకే సరఫరా చేయడంవరకే సంబంధంవుంది. అంతకంటే ఎక్కువ సంబంధంలేదని మనవి జేస్తున్నాను.

## *FAIR PRICE SHOPS*

1301—

*2632 Q.—*Sarvasri S. Vemaiah and G. C. Kondiah (Put by Sri Visweswara Rao)* : Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) the district-wise number of fair price shops now in the State;

(b) the quantity and quality of rice supplied to them from 1-1-1962 to 31-7-62; and

*Sri A. Balarami Reddy* : (a) and (b) A Statement is pleaced on the Table of the House.

## STATEMENT SHOWING THE NUMBER OF FAIR PRICE SHOPS NOW IN THE STATE

*PLACED ON THE TABLE OF THE HOUSE*

| S. No. | Name of the Distrrct | No. of Fair Price Shops. |
|---|---|---|
| 1 | 2 | 3 |
| 1. | Cuddapah | 136 |
| 2 | Chittoor | 99 |
| 3. | Anantapur | 478 |
| 4. | Nalgonda | 23 |
| 5. | Visakhapatnam | 36 |
| 6. | Adilabad | 4 |
| 7. | Khammam | 8 |
| 8. | Nellore | 73 |
| 9. | Medak | 29 |
| 10. | Twin Cities | 127 |

## STATEMENT II

**Statement Showing the Quantity Supplied to the Districts from January 1962 to July 1962.**

| S. No. | Name of the Dist. | Quanty of Rice Supplied from 1 st Jan'62 to July, 62 | | |
|---|---|---|---|---|
| | | M. P. Rice Qtl.Kg.Grams | Egyptian Rice Qntl Kg. Grams. | Burma Rice Qntl. Kg.Grs. |
| 1. | Cuddapah | 7664.83.600 | 5045.00.000 | .. |
| 2. | Chittoor | 9609.00.000 | | |

| | | | | |
|---|---|---|---|---|
| 3. | Anantapur | 28994.00.000<br>1200.00.000 | 15856.00.000 | .. |
| 4. | Nalgonda | .. | .. | |
| 5. | Visakhapatnam | 1350.00.000 | .. | .. |
| 6. | Adilabad | .. | 400.00.000 | .. |
| 7. | Khammam | .. | 807.19.000 | .. |
| 8. | Nellore | 14143.00.000 | .. | .. |
| 9. | Medak | 1985.83.209 | .. | .. |
| 10. | Hyderabad Dist | 2733.16.300 | .. | .. |
| 11. | Twin Cities | 31824.48.549 | 8497.83.380 | .. |

*CHEMICAL FERTILISERS*

1302—

*2687 Q.—*Sri G. Ramarao (Gudivada)* : Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether it is a fact that the Deputy Registrar of Co-operative Societies, Vijayawada (East) recommended to supply chemical fertilisers to the Multipurpose Co-operative Society at Vadali, Kaikalur Taluq, Krishna District, to the Block Development Officer, Mandavalli Block, Kaikalur Taluq on 22-8-1962;

(b) whether it is also a fact that the Block Development Officer, Mandavalli Panchayat Samithi refused to supply the fertiliser to the above Society; and

(c) if so, the reasons therefor ?

*Sri A. Balarami Reddy* : (a) The Deputy Registrar of Co-operative Societies, Vijayawada (East) recommended the selection of the Multipurpose Co-operative Society, Vadali for retail distribution of Fertilisers.

(b) No, Sir.

(c) Does not arise.

*FLOOD BANKS TO SWARNAMUKHI RIVER*

1293—

*2252 Q.—*Sri M. Muniswamy (Gudur)* · Will the hon. Minister for Irrigation and Power be pleased to state:

whether there is any proposal to construct flood banks to Swarnamukthi river at the village of Gunapadu-palem, Gunapadu-Rudravaram and Burlavaripalem in Gudur Taluk, Nellore District?

A:—(a) Yes, Sir.

## PAPERS LAID ON THE TABLE

*Andhra Pradesh Public Library Rules 1961*
*G. O. No. P. S. 2374 Edncation dated 1—8—1962*

**The Minister for Education (Sri P. V. Raju)* : I beg to lay on the Table under sub-section (3) of Section 25 of the Andhra Pradesh Libraries Act, 1960, a copy of the amendments issued in G. O. Ps. 2374 Education dated 1—8—1962 to Andhra Pradesh Libraries Rules 1961 and published in the Rules Supplement to Part II of the Andhra Pradesh Gazette dated 30 th August 1962.

*Amendments to the Madras Motor Vchicles Rules 1940*
*and Hyderabad Motor Vehicles 1956*

*G. O. Ms. No. 2005 Home (Transport) Dept. dated 6–11–62*

**The Minister for Labour and Transports (Sri B. V. Gurumoorti)* : I beg to lay on the Table a copy of G. O. Ms. No. 2005 Home (Transport-I) Department dated the 6th November 1962 containing amendmets to the Madras Motor Vehicles Rules, 1940 and Hyderabad Motor Vihicles Rules, 1956 as requ ired under subsection (3) of Section 133 of the Motor Vehicles Act 1939.

*Mr. Speaker* : Papers laid on the Table.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, మంత్రిగారు చాల ఆలస్యంగా యీ కాగితాలు Table పై పెడుతున్నారు. ఇంత ఆలస్యంగా వీటిని యిక్కడ పెట్టడం వలన వీటియొక్క ప్రయోజనమేమీ నెరవేరకుండా పోతున్నదని మనవి చేస్తున్నాను. ఈ లోపల ఉద్యోగులు కూడా మారిపోయివుంటారు 'కమిషనర్ పంచాయితీ రాజ్' అని యిందులో అన్నారు. అప్పుడు కమిషనర్ వేరు. ఆ విధమైన మార్పులు అనేకం జరిగాయి. కనుక యిచ్చే information సకాలంలో సక్రమంగా అందచేస్తే ఉపయోగకరంగా వుంటుందని, ఆ విధంగా చేయవలసిందని మీద్వారా వారిని కోరుతున్నాను.

*Mr. Speaker* : When you provide information, please try to provide correct information.

*ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR THE YEAR, 1963-64.*

*Voting of Demands for Grants*

*Demand No. XXV* — *Community Development Projects, National Extension Service and Local Development Works* — *Rs. 5,96,54,000*

*Demand No. XXVII* — *Other Miscellaneous Social and Developmental Organisations* — *Rs. 38,96,400*

డాక్టర్ యం. చెన్నారెడ్డి : అధ్యక్షా, రెండు రోజులపాటు జరిగిన చర్చకు వీలైనంత క్లుప్తముగా, వీలైనన్ని ఎక్కువ వివరాలతో గౌరవ సభ్యులకు సమాధానం యివ్వడానికి ప్రయత్నం చేస్తానని మనవి చేస్తున్నాను. ఈ రెండురోజుల చర్చలో 22 మంది గౌరవ సభ్యులు పాల్గొన్నారు. 59 కట్ మోషన్స్ దీనిపై సభ్యులు యివ్వడం జరిగింది. వీటన్నింటిలోను గౌరవ సభ్యులు తెలియజేసిన విషయాలకు వారికి నా కృతజ్ఞత తెలుపుకుంటున్నాను.

ఉపన్యాసాలు చేసినవారిలో చాలామంది ఎక్కువ అనుభవం కలిగినవారు. [illegible], పరిపాలనానుభవం కలిగినవారు ఉన్నారు. అందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. పంచాయితీరాజ్య వ్యవహారం చూడడానికి చాలా సామాన్యమైనదిగా కనబడినప్పటికి, చాలా చిక్కులతో కూడినటువంటిది. గత సంవత్సరం అనేక పంచా

ఎప్పటికప్పుడు ఉద్భవిస్తూ ఉంటాయి. వీటిని పరిష్కరించడం అంత సులభసాధ్యం కాదనే విషయం ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరంలేదు. ఆ డిపార్టుమెంటుల సహకారంతో, గౌరవ సభ్యుల సహకారంతో ఎప్పటికప్పుడు ఉద్భవించే యీ సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తూనేఉన్నాం. వీటిని పరిష్కరించేటప్పుడు అక్కడక్కడ కొన్ని మార్పులు తీసుకురావలసిన అవసరంకూడా ఏర్పడుతూవుంటుంది. అప్పుడు కొంతమంది గౌరవ సభ్యులకు కోపం రావడంకూడా కద్దు. కొంతమంది పిచ్చితుగ్లక్ వ్యవహారం అనేంతవరకు వెళ్ళారు. ఈ రకమైన విమర్శలు చేయడానికి ఆస్కారం వుంది. నిజానికి యిది ఒక ధర్మసందేహంగా తయారైంది. ఈ సందర్భంలో తండ్రి, కొడుకు గాడిదను మోసుకువెళ్ళే గాథ జ్ఞాపకానికి వస్తున్నది. ఆ విధంగా వున్నది దీని పరిస్థితి. ఈ సమస్యల పరిష్కారంలోమాత్రం పొరపాటులు ఏమి చేయదలచుకోలేదని మాత్రం సవినయంగా మనవి చేస్తున్నాను. పంచాయితీ కమిషనర్, డిప్యూటీ కమిషనర్లు వుండడం అవసరమా, అనవసరమా అనే విషయంకూడా వున్నది. కలెక్టరు హోదాలో వారు వుండి, జిల్లాలో వీటి అజమాయిషీ చూడడానికి అవసరమనేది అనుభవం ద్వారా కనిపిస్తున్నది. అందువలన యిందులో యీ విధమైన మార్పు చేయవలసి వచ్చింది. ఆధునాతన పరిపాలనా వ్యవహారాలలో ప్లానింగు, పంచాయితీ రాజ్యానికి సంబంధించి కార్యక్రమాలు వీలయినంతవరకు ఒకటిగా వుండాలనే సిద్ధాంతం చాల సంవత్సరాల క్రిందటే రాష్ట్ర ప్రభుత్వము, కేంద్ర ప్రభుత్వము గుర్తించడం జరిగింది. ఆ విషయాన్ని దృష్టిలో వుంచుకుని అనుదినం వుత్పన్నమయ్యే సమస్యల పరిష్కారానికి కార్యక్రమాలు చురుగ్గా జరగడం కొరకు యీ విధమైన మార్పు అవసరమైనదని గౌరవ సభ్యులకు సవినయంగా మనవి చేసుకుంటున్నాను.

అచ్చు చేయించి యిచ్చిన వివరాలేగాక మరికొన్ని వివరాలు గౌరవ సభ్యుల సమక్షంలో వుండాలనే వుద్దేశంతో నేను ఆ అవకాశాన్ని వినియోగించుకున్నాను. డిపార్టుమెంటు యొక్క అడ్మినిస్ట్రేషను, అడ్మినిస్ట్రేషన్‌లో వస్తున్న సాధక బాధకాలు, క్లాస్ః రిఆర్గనైజేషను, స్టాఫ్‌లో వుండే మార్పులు— ఇవన్నీ చెప్పుకోవలసిన అవసరం ఎంతయినా వుంది. గౌరవ సభ్యులు రామగోపాలరెడ్డిగారు చెప్పినమాట వింటుంటే నాకు ఆశ్చర్యంగా వున్నది. వారు ఏమి అర్థంచేసుకుని ఆ సలహా చెప్పారో నాకు తెలియదు. వారు అడ్మినిస్ట్రేషన్ వ్యవహారాలు చెప్పడానికి బదులు ఉత్పత్తి గురించి చెబితే బాగుంటుందన్నారు. గౌరవ సభ్యులు మిగతా డిపార్టుమెంట్లు చేస్తున్న కార్యక్రమాల వివరాలు గుర్తించి అర్థం చేసుకొన్నట్లు కనబడడంలేదని చెప్పడానికి బాధపడుతున్నాను. పంచాయతిరాజ్ అడ్మినిస్ట్రేషన్ సెటప్ స్ట్రీమ్‌లైన్‌చేసి మిగతా డిపార్టుమెంటుల కార్యక్రమం ఛానలైజ్ చేయడానికి ఎట్లా అవకాశం వుంటుందో— ఆ విషయాలన్నీ గౌరవ సభ్యులముందు బాధ్యత వహించి చెప్పవలసిన అవసరంవుందని చెప్పాను కాని రామగోపాలరెడ్డిగారు అట్లా చెప్పి తమ సమయం వృధా చేసుకుంటారను

కోలేదు. ఎక్కువ ఉత్పత్తి మున్నగు విషయాలగురించి క్రియేటివ్ జీనియస్ కావాలి. పంచాయతీ కార్యక్రమాలలో వుండే శక్తిని. ప్రజలలో వుండే శక్తిని బయటకులాగడానికి స్థానికంగావుండే నాయకత్వంయొక్క పలుకుబడిని వినియోగించుకోడానికి ఎట్లా ప్రయత్నాలు చేయాలో చూడవలసి వుంది. ఇకనమిక్ ప్రాబ్లెమ్స్ గురించి చెప్పాను. అదిలాబాద్ జిల్లాకు, తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి నేను స్వయంగా వెళ్ళి చూచిన కార్యక్రమాలు హవుస్ ముందు చెప్పడానికి నేను పూనుకున్నాను. నేను యీ వివరాలన్నీ చెబుతుంటే అది అగ్రికల్చరల్ డిపార్టుమెంటు కార్యక్రమం అవుతుంది. లేక ఫిషరీస్ డిపార్టుమెంటు కార్యక్రమం అవుతుంది, లేక ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు కార్యక్రమం అవుతుంది అనుకోవడం మంచిదికాదు. ఆ డిమాండ్సు వచ్చినప్పుడు ఆ యా మంత్రులు ఎక్కువ వివరాలు చెబుతారుగాని నేను మాటవరుసకు చెప్పినా అందులో ప్రాధాన్యత లేదనే ఆపాదన కలిగించడానికి ఏమాత్రంకూడ అవకాశంలేదని నేను వారికి తిరిగి మనవి చేస్తున్నాను. వారు చెప్పిన కొన్ని సిద్ధాంతాలు విస్మయాన్ని కలిగించేటట్లుగా వున్నాయి. అవి నాకు అర్థంకాలేదు. మూడు పర్యాయాలు మంత్రి గారికి షుగర్ కేన్ ఏరియా తగ్గుతోంది, పెరుగుతోంది అని చెప్పితే అర్థంకాలేదన్నారు. ఏమి తగ్గిందో, ఏమి పెరిగిందో, వారు ఏమిఅనుకుంటున్నారో, ఏమి చెప్పారో నాకు మాత్రం యింతవరకు అర్థంకాలేదు. రెండు లక్షలు టన్నులు పండించే చెరుకు ఏరియా బోధన్ ఫ్యాక్టరీ ఏరియాలో తగ్గిపోయిందంటే, దానికి బదులు ఇంకొక లక్ష టన్నులు పెరిగిందని చెప్పినంత మాత్రాన అది సులువైనది కాదని వారు గుర్తుపెట్టుకోవాలని కోరుతున్నాను. బోధన్ ఫ్యాక్టరీ ఏరియాలో తగ్గిపోయిందా లేదా అనేది చూడడానికి మరొక క్రైటీరియన్ వున్నది. ఈనాడు ఎన్ని లక్షలు టన్నులు ఖర్చుఅవుతోందని చూడాలి, అన్ఎకానిమిక్‌గాకుండ చూసుకోవాలి. కేంద్రప్రభుత్వం ఈమధ్యనే ఏర్పాటు చేసిన ప్రైస్ ఫార్ములాను షుగర్ రికవరీతో లింక్ చేశారు. బోధన్ ఫ్యాక్టరీ ఏరియాల్లో వుండేఅనుభవాన్నిబట్టి క్రషింగ్ పీరియడ్ నవంబరునుంచి మార్చి అంతానికి పూర్తి అయిపోతే ఆప్టిమం షుగర్ రికవరీ వస్తుంది. దానివల్ల రైతుకు, ఫ్యాక్టరీకి, కార్మికులకు కూడ లాభంగా వుంటుందనే సంగతి గుర్తుపెట్టుకోవాలి. ఆ సీజనును యిష్టం వచ్చినంతగా పొడిగించి జూన్ మాసంవరకు క్రష్ చేసిన కాలం వుంది. ఆ కాలం అన్ఎకానమిక్‌గా వుందనే సంగతి గౌరవ సభ్యులకు తెలుసు. అందువల్ల ఆ కన్‌ఫ్యూజన్‌తో వారు యిక్కడ చెప్పడానికి ప్రయత్నం చేయడం సరైనది కాదు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీతో నాకు యీనాటికి కూడ క్లోజ్ సంబంధం వుంది. అక్కడ రికవరీ 11 పర్సంట్ వుంది. భారతదేశంలో వుండే షుగర్ రికవరీలో పెద్ద రికవరీ వుండే ఫ్యాక్టరీ యిది అని మనవి చేస్తున్నాను. 40 లక్షల టన్నులు నష్టం వచ్చిందని చెప్పడానికి పూనుకోవడం యదార్థంతో కూడిన విషయం కాదని మనవి చేస్తున్నాను. ఏప్రిల్ చివరివరకు చూచినా నష్టంలేదు. ఎఫిషియంట్‌గా ఫుల్ లోడ్‌తో, అడిషనల్ ఫ్యాక్టరీ స్ట్రక్చర్‌లో అది అమలు జరుగుతోందని కూడ మనవి చేస్తున్నాను. రిట్రెంచి

మెంటు గురించి చాల విషయాలు చర్చలో వచ్చాయి. నేను మొదటలోనే ఎక్కువగా చెప్పాను కాబట్టి యిప్పుడు ఎక్కువగా చెప్పనవసరం లేదు. మేనేజర్లను మాత్రమే రిట్రెంచిమెంటు జరిపించాం. మాటిమాటికి రిట్రెంచ్ చేస్తున్నారని వెంకటరావుగారు చెప్పారు. అది యదార్థమే. అట్లా మాటిమాటికి చేయకూడదన్నారు. మళ్ళా, వారి ఉపన్యాసం ముగించక పూర్వమే ఎన్. ఇ. ఓ. ముఖ్య సేవికాలు కూడ నిష్ప్రయోజనం, తీసేయాలన్నారు. మరి మొదటి మాట వినాలో, యీమాట వినాలో అర్థంకాకుండా వుంది. ఇందులో నిజంగా అన్నిటికి అవకాశాలున్నాయని, నేను అంగీకరించడానికి సిద్ధంగా వున్నాను. 49 మంది స్టాఫ్ వుండే పంచాయతి సమితులు మంచివికావు, స్టాఫ్‌లో ఓవర్ లోడ్ వుంది, ఓవర్ లాపింగ్ వుంది అని ప్రభుత్వ పక్షాన మంత్రిగా నేను అనేక పర్యాయములు గౌరవ సభ్యులకు చెప్పిన మాట నేను మళ్ళా మనవి చేస్తున్నాను. మెల్లి మెల్లిగా పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఒకటి తర్వాత ఒకటి చేయవలసిన అగత్యం వున్నదని, ఎన్నో సమాలోచనలు చేసిన తరువాత యీ నిర్ణయానికి వచ్చిన సంగతి గౌరవ సభ్యులకు గుర్తుకు తెస్తున్నాను. మేనేజర్ల గురించి యిదివరకే చెప్పాను. విశ్వనాథంగారి వంటి పెద్దలు వారిని తీసేయడం వల్ల అడ్మినిస్ట్రేషను డిస్టర్బ్ అవుతుందని యిక్కడ చర్చలలోనేగాకుండా, నాకు యింతకుముందు వ్రాశారు. అడ్మినిస్ట్రేషనులో డిస్‌లొకేషన్ కాకుండా యు. డి. సి., మిగతా వారికి అదనమైన బాధ్యతలు అప్పజెప్పి, రికార్డుల కార్యక్రమం తగ్గించి వ్యవహారం చేసుకుంటే బాగుంటుందనే విషయం యిదివరకే మనవిచేశాను. ఇప్పుడు కూడ రిట్రెంచిమెంటుకు యింకా స్కోప్ వున్నదని మనవిచేస్తున్నాను. జి. నరసింగరావుగారు ఇండస్ట్రీస్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసరులను రెండు బ్లాకులకు ఒకరిని వేస్తే రెండింటిలోను ఆయన లేకుండా పోవచ్చునని అన్నారు. అది యథార్థం. అదికూడ డిపార్టుమెంటు యొక్క దృష్టిలో వున్నదని మనవిచేస్తున్నాను. ఏవిధంగా ఫైనల్ అడ్జస్ట్‌మెంటు చేయాలి అసిస్టెంటు ఇండస్ట్రీస్ ఆఫీసరు ఆధ్వర్యంక్రింద పెట్టాలా లేక కో-ఆపరేటివ్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసరుకు యివ్వాలా అనే ఆలోచనకూడ వుంది. కో-ఆపరేటివ్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసరుకు ఇదివరకువుండే బాధ్యతలకంటె అదనమైన బాధ్యతలు అప్పజెప్పే కార్యక్రమంవుంది. ఆ డిపార్టుమెంటుయొక్క కార్యక్రమంకూడ ఆయన అజమాయిషీచేసే బాధ్యత కో-ఆపరేటివ్ సొసైటీల రిజిస్ట్రారుగారు అప్పజెప్పుతున్నారు కాబట్టి, ఇండస్ట్రీస్‌విషయంకూడ వారికి అప్పజెప్పితే అది సాధ్యమా కాదాఅని డిపార్టుమెంటు వారు జాగ్రతగా ఆలోచిస్తున్నారు. ఈ విషయమై గౌరవసభ్యులుచెప్పిన సలహా దృష్టిలో పెట్టుకుంటామని మనవిచేస్తున్నాను. తమాషాఅనే మాటగురించి విశ్వనాథం గారు చెప్పారు. దేశపాండేగారుకూడ ఆ మాటను అందుకొని వికృతంగా అన్నారని చెప్పడానికి నాకు బాధగావుంది. అపోజిషన్ మాటలు వినడంలేదు, తమాషాగా వుంటోంది అని చెప్పడం పొరపాటని మనవిచేస్తున్నాను. అపోజిషన్‌వారి మాటను గౌరవించడానికి, వారు చెప్పే సలహాలు వీలయినంతవరకు అమలులో పెట్టడానికి అన్ని

విధాలా ప్రయత్నం చేస్తున్నాము. ఈ మాటమీద నూటికి నూరుపాళ్లు నిలబడగలమని చెప్పడం కష్టంకావచ్చు, సాధ్యం కాకపోవచ్చు, అనవసరంకూడ కావచ్చు, కాని, ఒక్క విషయంమాత్రం మనవిచేస్తున్నాను. ఏ ప్రాంతంనుంచి, ఏ రాజకీయపక్షంనుంచి, ఏపంచాయతీ అధ్యక్షుడినుంచి సలహాలువచ్చినా డిపార్టుమెంటు ఓపికతో పరిశీలనచేస్తోంది. ఈ డిపార్టుమెంతోనేగాక యితర డిపార్టుమెంటులతో సంబంధంవుంటే వారితోకూడ ఆలోచించి చేయడానికి ప్రయత్నంచేస్తున్నాము. ఫలానివారు చెప్పారుకాబట్టి లాభం లేదనేధోరణి అవలంబించడం లేదు. ఆ విధంగా అవలంబిస్తె, దేశపాండేగారు ఎంత గర్హించారో అంతకంటె ఎక్కువ తీవ్రంగా గర్హించడానికి నేను సంసిద్ధంగా వున్నానని మనవిచేస్తున్నాను. నిన్న ఉపన్యాసం అయినతరువాత దేశపాండేగారితో నేను వ్యక్తిగతంగా మాట్లాడే అవకాశం దొరికింది. నేను యీ మాటే వారికి చెప్పాను. ఇప్పుడు కూడ మనవిచేస్తున్నాను. నారాయణఖేడ్ తాలూకు నేను స్వయంగా వెళ్ళాను. అక్కడ ఒక బహిరంగసభ జరుగుతూవుంటే అందులో. ఏ పార్టీకికూడ సంబంధం లేకుండావున్న, దేశపాండేగారు తప్పకుండా మాట్లాడాలని నేను పట్టుపట్టిన సంగతి కూడ వారికి గుర్తుకుతెస్తున్నాను. వారు ఏ పార్టీవారైనాసరే, వారు ప్రజలప్రతినిధి, అసెంబ్లీ సభ్యుడు, బాధ్యతగల మనిషి, ప్రజలు వారి మంచిచెడ్డలను అర్థంచేసుకొని ఓటు యిచ్చారని నేను గుర్తుచేసుకొని వారుకూడ మాట్లాడాలని పట్టుపట్టినాను. వారు కూడ గుర్తు చేసుకుంటారని నాకు విశ్వాసంవుందని మనవిచేస్తున్నాను. తెలంగాణా రోడ్డుకు సంబంధించిన తగాదా కోర్టువరకు పోయింది. దానికి ఎవరు బాధ్యులనికాదు. ఇప్పుడుకాదు, అప్పుడుకూడ నేను చెప్పలేదు. పంచాయతీసమితి అధ్యక్షుడు, అసెంబ్లీ సభ్యుడు—వీరిద్దరిపైన నాకు ఎంత విశ్వాసంవుందంటే—వీరిద్దరు తలచుకుంటే ఏదైనా చేయగలుగుతారు. ప్రజలకు నచ్చచెప్పగలుగుతారనే నమ్మకం నాకు వుంది. అక్కడ వీరిద్దరు తగాదాలో పడ్డారేమోననే అనుమానం నాకు కనబడ్డది. రోడ్డుకు అడ్డంకి వస్తే కోర్టుకుపోయి స్టే ఆర్డరు తెచ్చుకునే ఖర్మలేకుండా చేసుకోవచ్చు. కృష్ణా గోదావరిజిల్లాలలో భూమికి బాగా వెలవుంది. నారాయణఖేడ్ బాగా వెనుకబడి, కరువుప్రాంతంగా చెప్పుకోవలసిన ప్రాంతంగా వుంది. రోడ్డుకు అడ్డంకివస్తే—ఇది పౌరుషానికి, పట్టుదలకు, రోషానికి సంబంధించిన విషయంగా కనబడుతోంది కాని అంతకంటే ఏమీ లేదు. అక్కడ కలిసికూర్చుని సామరస్యంగా చేయాలంటే—యీనాటికికూడ కాలేదని చెప్పడానికి నేను బాధపడుతున్నాను.

నేను అధ్యక్షులద్వారా శ్రీ దేశపాండేగారిని కోరుతున్నాను. "ఈ విధమైన వాతావరణం తయారుచేయండి". కాంగ్రెసువారు పొరపాటు చేశారు. మరొక పార్టీవారు అధికారంలోవుండి ప్రాబల్యంచేస్తున్నారని చెప్పారు. వారి ఒక్కొక్క వివరంగురించి చెప్పడం సాధ్యంకాదు. చెప్పవలసిన అగత్యంకూడా లేదని మనవిచేస్తున్నాను. నిజానికి గ్రూపిజం పంచాయతీరాజ్య సంస్థలో ఉండకూడదనే విశ్వాసంతో

పనిచేస్తున్నాను, గ్రూపిజం పోవాలి. ఎట్లాపోవాలి? అధికారంలోఉండేవారు కొన్నిచోట్ల స్వతంత్రపార్టీవారున్నారు. కొన్నిచోట్ల కమ్యూనిస్టు పార్టీవారున్నారు. కొంతమంది పంచాయతీల్లో ఉన్నారు. కొంతమంది పంచాయతీసమితుల్లో ఉన్నారు. నిన్న శ్రీ విశ్వనాథంగారు చెప్పినట్లుగా శ్రీకాకుళం జిల్లాపరిషత్తు చైర్మనుగా ఇండిపెండెంటు అధికారంలోఉన్నారు. ఒకవేళ నేను మంత్రిగా గ్రూపిజమును పోగొట్టడంలేదని కాంగ్రెసుపార్టీ పోగొట్టడంలేదని చెప్పినప్పుడు క్రొత్తక్రొత్త బాధ్యతలను తీసుకొని అధికారంలోకి వచ్చినవారు, వారైనా ముందుకువచ్చి పోగొట్టడానికి పూనుకొంటే మంచిమార్గానికి పునాదులువేసినవారవుతారని ఆ విధముగా చేయాలని అప్పీలుచేస్తున్నాను ఆ విధముగా చేసినప్పుడు నాకు తెలిసినంతవరకు, అర్థంచేసుకొనే శక్తి ఉన్నంతవరకు ఈ మాటలే అనడానికి ప్రయత్నంచేశాను. నిన్న శ్రీ కాకాని వెంకటరత్నంగారు చాల కోపంగా, పౌరుషంగా చెప్పారు. ఏమి మొగమాటంలేకుండా మంత్రిగారు ఎందుకు వ్యవహారం చేయడంలేదన్నారు. ఎందుకని స్టై ఆర్డరు యిచ్చినారని అన్నారు. వారు ఆ విధముగా చెబితే హుషారు, సంతోషం అనిపించింది. ఆ విధముగా వారు ఆతుకూరు పంచాయతీసంగతి చెప్తారనుకొన్నాను. ఆతుకూరు పంచాయతీలో భూమికి ఎకరానికి నాలుగురూపాయల చొప్పున పన్ను వసూలుచేసి కాలువలు culverts కట్టడానికి చేస్తున్నారు. మహా ఘోరమైన అన్యాయం జరుగుతున్నదని కమ్యూనిస్టు పార్టీవారు బలవంతంగా వ్యవహారం చేస్తున్నారని ఆందోళన జరిగితే అన్యాయం జరిగిందని ఆ వివరాలు చూసినప్పుడు ఆతుకూరు పంచాయతీవారు చేసినది ఆపడం మంచిదనిపించింది. వివరాలుచూస్తే technical flaws కలెక్టరుయిచ్చిన నోటిఫికేషనులో culvert and channel కాకుండా ఒక channel కి మాత్రమే యిచ్చి culvert కి సంబంధం లేకుండా వుంది. అటువంటిచోట ఒకడుగు ముందుకుపోయి ఆ పన్నులు ఏ ఉద్దేశ్యంతో ఇవ్వబడుతున్నాయో ఆ ఉద్దేశ్యాలకు మరొక డిపార్టుమెంటువారిదగ్గర ముత్తాలలో P. W. D. దగ్గర చానల్ రిపేర్సు కల్వర్టులో సంబంధించిన మొత్తంలో ఉన్నాయేమో వాటినికూడా పరిశీలనచేద్దామని స్టై ఆర్డరు ఇవ్వడం జరిగింది. వారు ఆక్షేపణచేస్తే దీనిపైన చేస్తున్నారనుకొన్నాను. వారు పాపం, పిచ్చుకమీద బ్రహ్మాస్త్రం అన్నట్లు నిన్నమొన్న జరిగింది, చిన్న పంచాయతీలో R. D. O. ఆర్డరు యిచ్చినారని. నిజమే, R. D. O. Removal order మంచిది, ఏమి ఫరవాలేదని చెప్పేమాట వుంటే మీ అందరికంటే మా డిపార్టుమెంటు సెక్రటేరియేటుకి తలనొప్పి పోతుందనే సంగతి మనవిచేస్తున్నాను. కాని అది అంతటితో కాదు. R. D. O. లకు ఈ వ్యవహారం యివ్వడంవల్ల చిక్కులు కలుగుతున్నాయనే భావం ఎంతోమంది గౌరవసభ్యులు చెప్పినారు. బయటకూడా చెబుతున్నారు. ఎవరు పదిచెప్పినా R. D. O. చేశాడా, కలెక్టరు చేశాడా, ఒకవిషయం నిజానికి సంపూర్ణంగా పరిపూర్తి కాదేమో దానిగురించి విచారణచేద్దామనిచెప్పినప్పుడు కూడా, స్థానికంగా గ్రూపులుండవచ్చును. దానినిబట్టి గౌరవసభ్యులు ఇంత తీవ్రంగా

చెప్పడం సబబు కాదు, ఏమిచేసినా మొగమాటంగా చేయడం లేదు. ఒక గౌరవ సభ్యునిపేరు చెప్పడం ధర్మంకాదు కనుక చెప్పడంలేదుగాని కృష్ణాజిల్లాలో ఒక పంచాయతీని వెనుకటి డిప్యూటీ కమిషనర్ పంచాయతీరాజ్ ఉండగా పోతూపోతూ రిమూవ్ చేసినారు. ఆఫీసుచార్జి యిస్తూ పోతూ యిచ్చినాడు. దానికి 7–8 అప్పీలు వచ్చినాయి. ఒకదానిలో వ్రాశాను. This appears to be as if the Deputy Commissioner of Panchayat Raj is celebrating the removal of Panchayat Presidents Day, అని వ్రాశాను. అందులో కొన్నింటికి స్టే ఆర్డరు ఇవ్వడం జరిగింది. కమ్యూనిస్టుపార్టీకి చెందినవాటికి ఇచ్చినాము. పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారికి గుర్తుండవచ్చు. మిగతపార్టీల వారికి చెందినవాటికి ఇచ్చినాము. విచారణచేసి కాగితాలుచూసినతరువాత చేద్దాంఅని జూన్‌లో జరిగిన విషయం జనవరి వరకు విచారణ జరిగి కలెక్టరు, మిగిలిన వారందరు రిపోర్టులు యిచ్చి యివన్నీ జరిగిన తరువాత, కృష్ణాజిల్లాకు సంబంధించిన ఒక పంచాయతీ కమిటీపైన, పంచాయతీ అధ్యక్షుడు పోవడం ధృవపరచబడి ఎన్నికలు పెట్టినప్పుడు ఒక గౌరవ సభ్యుడు 'ఏమండీ అన్యాయం జరిగింది 8 మాసాలనుండి జరిగింది' అంటే అక్కడయినా ఫైనాలిటీ ఉండాలి. ఏ విచారణకైనా ఫైనాలిటీ ఉండాలి "అని మొగమాటం లేకుండా చెప్పగలిగాను. కాని వెంకటరత్నంగారు తెలియక అనగలిగారు గాని మరొక మాటకాదు. ఇదే పోరటిలో విశాఖపట్నం జిల్లాలో ఒక పంచాయతీ సంవర్తించిన పరిస్థితిలో మార్పుకం సాధ్యంకాదు అని గౌరవ సభ్యులకు చెప్పబడినదని గుర్తుకు తెస్తున్నాను. జనరల్‌గా ఆపాదించడం న్యాయంకాదని మనవిచేస్తున్నాను. శ్రీ విశ్వనాథంగారు చాలా గంభీరమైన thought-provoking విషయాలు చెప్పారని మనవిచేసుకుంటున్నాను. వారి జనరల్ అప్రోచ్, డెమోక్రసి ఎట్లా ఉండాలి, సీసాలో పోసినటువంటిదిగా ఉండకూడదు, డెమోక్రసిలో పొలిటికల్ ఇంటర్ఫియరెన్సు ఉండి మేపుయిచ్చేదిగా ఉంటే వక్రించిపోతుంది, సరియైన స్వరూపంలో ఉండదనే మాటతో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. అయితే analysisలో వివరాలలో కొంత తేడా ఉందని వినయపూర్వకంగా మనవిచేసుకుంటున్నాను. నిజానికి పంచాయతీ ప్రెసిడెంట్లకు తెలియదు. అసెంబ్లీ సభ్యులందరికీ ఎస్టిమేట్సు కమిటీలో ఏమి జరిగిందో తెలియదు ఆ విధముగానే జిల్లా పరిషత్తులలో స్టాండింగు కమిటీలలో ఏమి జరుగుతుందో కమిటీ సభ్యులకు మాత్రమే తెలుస్తుంది. అదితప్ప మరొక మార్గంలేదు, ఇటువంటి బాడీస్ యొక్క ఫంక్షనింగులోనని మనవిచేస్తున్నాను. గవర్నమెంటు అపీల్సుద్వారా రోజురోజు కంట్రోలు చేస్తున్నది అపీల్సులేకుండా ఉంటే బాగుంటుందని చెబితే దానికి కూడా ఒక పరిమితి ఉంది. ఎలక్షన్సు నిర్వహించడంలోని తగాదాలలో జుడీషియల్ కోర్టులకు మాత్రమే జూరిస్డిక్షన్ ఉంది, కాని గవర్నమెంటు కలుగజేసుకొనడం లేదని మనవిచేస్తున్నాను, ఉదాహరణ చెప్పారు. అర్థంకాలేదు, విశాఖపట్నంలోని బ్లాకు హెడ్‌క్వార్టర్సు తెలియదుగాని చిత్తూరు జిల్లాకు సంబంధించిన ఒక పంచాయతీ సమితి

అధ్యక్షునిపై vote of no confidence పాసయిన తరువాత గవర్నమెంటు అడ్డంవచ్చిందనే ప్రశ్న వచ్చినపుడు ఆ ప్రశ్నమైన అరగంట చర్చజరిగి నేను సమాధానాలు వివరాలు సమర్పించుకున్నాను. నెల్లూరు జిల్లాలో గంగాధర బ్లాకులో పంచాయతీ సమితి అధ్యక్షునిపైన అవిశ్వాస తీర్మానం వచ్చినపుడదిపోటుకు పెట్టబడినది. దానికి 2/3 మెజారిటీ వచ్చిందనే సంగతి R. D. O. చెప్పిన మాట యదార్థం. వోటింగులో పాల్గొన్న వారిలో అప్పటికే disqualify అయిన వారున్నారా, disqualification ఎట్లా రుజువు అవుతుంది, నోటీసు యిస్తేనే అవుతుందా, నోటీసు యివ్వకున్నా అవుతుందా అనే సూక్ష్మమయిన లీగలుపాయింటు లేవదీయడంవల్ల అదిపరిష్కారంకానిదే నిర్ణయంచేయడం సాధ్యంకాదని "లా" డిపార్టుమెంటుని కన్సల్టుచేశాము. Incurring of disqualification is enough; not the communication, not giving of a proper notice, not the receipt of notice by the concerned person. It is not necessary nor obligatory అని వారుచెప్పారు. అటువంటప్పుడు గవర్నమెంటు ఎంతవరకు చిక్కులలోకి వస్తుందంటే R.D.O. చేసినతీర్పు గవర్నమెంటు నోటిఫికేషను యిచ్చినసందర్భంలో ఆ సమస్యలేవదీసినప్పుడు "లా" డిపార్టుమెంటుచేత పరిశీలనచేయించి వివరాలను చూడడం జరిగిందికాని అంతకుమించి గవర్నమెంటు ఇంటర్ఫియరెన్సు చేయలేదు. నిజానికి దాని తరువాత విషయాలు మరింత రుజువయి, కోర్టుకు వెళ్ళినారు, disqualification విషయం "లా" డిపార్టుమెంటు యిచ్చిన అభిప్రాయాన్నే కోర్టువారు అంగీకరించి ధృవపరచినారు. అందుచేత నెల్లూరుజిల్లాలో గంగాధర బ్లాకులో vote of no confidence పాసయినదని చెప్పిన మాట లీగలుగా కరెక్టుకాదనే సంగతి అనుభవజ్ఞులు న్యాయవేత్తలు అయిన విశ్వనాథంగారు legal సూక్ష్మములను నాకంటె మరింత అర్థం చేసుకుని appreciate చేస్తారని అనుకుంటున్నాను. మినిస్టర్లు పిలిపించి నైర్దేశములను పెట్టడం జరుగుతున్నదన్నారు. పంచాయితీ సమితులలో జిల్లా పరిషత్తులలో పొలిటికల్ పార్టీలు ఫంక్షను చేస్తున్న సంగతి అందరూ అంగీకరిస్తున్నారు. వేరుగా చెప్పవలసిన అవసరంలేదు. కాంగ్రెసుపార్టీ సభ్యులందరినీకలిసి ఎవరు అధ్యక్షులుగా ఉండాలని వారిలో సామరస్యం కలగించాలని ఐక్యమత్యంగా పనిచేయండి అని కాంగ్రెసు మంత్రులు కాంగ్రెసు ముఖ్యమంత్రులు కాంగ్రెసు అధ్యక్షుడు పిలిపించి చెప్పడం వారి విధి. చెప్పకపోతేనే వారి బాధ్యత నిర్వహించక పోయినట్లవుతుంది. అటువంటప్పుడు అది interference కాదు ఏ పార్టీవారయినా వారి పార్టీ వ్యవహారాలను చూసుకోక తప్పదు. అంతేగాని pocket maidsగా pocket buroghsగా తయారు చేస్తున్నామని ఆపాదించడం సరియైనది కాదేమో. Political guidance లేకపోతే బాగుంటుంది. Official guidance ఉండాలన్నారు. Official guidanceను ఒప్పుకొన్నందుకు సంతోషం. Politlcal guidance ఎంతవరకు పెట్టుకొన్నామో మనవిచేశాను. అయితే ఒక బావి కావాలని అర్జీపెట్టుకున్నప్పుడు

మాకు వోటుయివ్వలేదని స్వతంత్ర పార్టీకి వోటు యిచ్చినారు కనుక బావి యివ్వడానికి వీలులేదంటున్నారనడం నేను తీవ్రంగా ఖండిస్తున్నాను.

ఇటువంటివి వారు కొన్ని వివరాలు చెప్పారు. ఆ గ్రామాన్ని తీసుకునే ఇక్కడ ఒక పూచీ ఇవ్వదలచుకొన్నాను. ఇటువంటివి నిజంగా జరిగివుంటే నేను వివరాలు కనుక్కుంటాను. ఆ గ్రామంలో కాని మరొక గ్రామంలో కాని బావులు లేకుండాచేసే పద్ధతిని ప్రభుత్వం సమర్థించదు అటువంటివి నివారణచేయించి అటువంటి గ్రామాలలో బావులు కట్టించడానికి ప్రభుత్వం కావలసిన చర్యలు తీసుకుంటుందని వారికి హామీ ఇస్తున్నాను. శ్రీ విఠలరెడ్డిగారు చాలా చక్కగా విషయాలు clear mind తో ఆలోచించే అనుభవం ఉందని ఆయనపై నాకు ఒకరకమైన అభిమానం, చాలా చక్కగా మొదలు పెట్టారు, మూడు కారణాలు చెప్పారు ఈ రోగానికి, ఈనాడు పంచాయతీ సమితులలో స్తబ్దత ఏర్పడడానికి ఒక కారణం చెప్పిచెప్పి ఆయన అలసిపోయి మిగతా రెండు కారణాలు మరచిపోయాడు, కాని వివరించలేదు. సమయం లేకనో మరొకటో కారణం వచ్చును. Releases not in time అన్నారు, అది చాలా పొరపాటు అయిన impression, వారికే కాదు, చాలామంది పంచాయతీ సమితి అధ్యక్షులను క్షమించాలి. నేనుకూడా non-official నే ఈనాడు మంత్రి కావచ్చుకాక. పంచాయతీ సమితి అధ్యక్షులము, మేము, అందరమూ non-official కులానికి, జాతికి చెందినవారమే. ఆచనువుతోనే ఈ మాట అంటున్నాను, విషయాలను, పుస్తకాలను, కాగితాలను ఏ వావిలాల గోపాలకృష్ణయ్యగారి వంటి మాదిరిగా క్షుణ్ణంగా చదువుకునే అలవాటు non-officials లో అందరికి కలుగలేదు. నాకుకూడా అంతగాలేదని ఒప్పుకుంటున్నాను. ఏ పంచాయతీ సమితికి పోయినప్పటికి మాకు releases రాలేదు అంటున్నారు. ఏమయ్యా, పెద్దమనిషీ, దేనికిరాలేదు, ఏ ఫండుక్రింద రాలేదు అని అడిగితే అయ్యగారికి లెక్కలు తెలియవు. బి. డి. వో అయినా అన్ని జి. వోలు చదివే ఖర్మం చేయకుండా ఉంటాడు. స్వయంగా ఫలనా జి. వో వుంటుంది ఫలనా దానికి అంటేకాని తేలదు. మా డిపార్టుమెంటు మీద ఏ రకమైన complaint ఉన్నా, అదే పనిగా పట్టుదలగా కూర్చుని releases ఇప్పిస్తున్నాను; జి.వోలు పంపిస్తున్నాను. ఒకప్పుడు నిజంగా విసుగుకూడా వేస్తుంది ఇన్ని జి. వోలు ఇస్తున్నందుకు. ఈ విషయం చాలా ప్రధానమైనదిగా చాలామంది గౌరవ సభ్యులు చెప్పారు. నేను ఒక్కటే మనవి చేస్తున్నాను. ఈ సంవత్సరం 1962-63 బడ్జెటు ఎలా పాసైనదో అందరకు తెలుసు, మొదట vote on accountగా చేసుకుని తరువాత బడ్జెటు పాస్ చేసుకున్నాము. ఏప్రిలు 1962లో releases చేయబడ్డదని మనవిచేస్తున్నాను. కమ్యూనిటి డెవలప్‌మెంటు ప్రాజెక్టులకు 142 లక్షల రూపాయలవరకు releases made in April 1962 వున్నాయి. ఇవి department wiseగా figures వున్నాయి. అవసరం అనుకుంటే కాపీలు తీయించి House table ముందు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాము,

గౌరవ సభ్యులు, పంచాయతీ సమితి అధ్యక్షులు విషయాలు తెలుసుకోవాలి. నాలుగు క్వార్టర్లలోను releases ఇవ్వబడ్డాయి. కాబట్టి releases విషయంలో ఆలస్యం కాలేదని చెప్పడానికి సాహసిస్తున్నాను. 5 కోట్లలో మొదటి నెలలో 142 లక్షలు ఇచ్చారు. మొత్తం డబ్బు ఇవ్వడం న్యాయంకాదు. మన రాష్ట్రంలో సమితులు, పరిషత్తులు ఖర్చు పెట్టకుండా వుండిన డబ్బే 4,5,6 కోట్ల వరకు పెరిగిపోతూంటుంది. రాష్ట్ర ప్రభుత్వపు ways and means position కూడా దృష్టిలో పెట్టుకోవాలి. ఏమైనాసరే, కార్యక్రమాలు కుంటుపడకుండా ఉండాలనే నాలుగు instalmentsలో ఇవ్వాలనుకుని ఇచ్చారు. ఈసారి అదే హామీ ఇస్తున్నాను. ఏది ఏమైనా, మనకు రావలసిన డబ్బు మొత్తాలు releases ఎప్పటికప్పుడు నాలుగు దఫాలలో దొరుకుతాయి. లోన్సు సంగతి చెప్పాలంటే 118 లక్షలలో 38 లక్షలు ఏప్రిలు 1962 లోనే ఇచ్చారు. జిల్లా పరిషత్తు staff కు ఏప్రిలులో 133 వేలు, అగష్టులో 875 వేలు, మొత్తం 510 వేలకు ఇవ్వబడ్డాయి. ఈ రకంగా ప్రతి డిపార్టుమెంటు హెడ్ క్రింద వివరాలున్నాయి. చాలా ప్రధానమైన ఎల్. ఓ. వర్క్సు క్రింద జూన్‌లో 643 వేలు, జూలైలో 666 వేలు, అగస్టులో 585 వేలు, సెప్టెంబరులో 105 వేలు ఈ విధంగా ఇవ్వబడ్డాయి. ఈ విధంగా 31-10-1962 కు releases అయిన amount ఎల్. ఓ. వర్క్సు క్రింద 21 లక్షలు ఇవ్వబడ్డాయి. ఈ వివరాలన్నీ కావాలంటే కాపీలు పైన పెడతాను. శాసనసభ సెక్రటేరియట్‌నుంచి గౌరవ సభ్యులకు అందుతాయి, మరొక సౌకర్యంకూడా ఈ సంవత్సరం కల్పించబడింది అని చెప్పవలసి ఉంది. పైనాన్సు డిపార్టుమెంటు వారితో సంప్రదించి కో ఆర్డినేషన్ కమిటీ వారితో చర్చించి సాధకబాధకాలను వారి దృష్టికి తెచ్చి డబ్బు ఇవ్వడంలో ఆలస్యమయితే ఖర్చు చేయడంలోని అనుభవాలను దృష్టిలో పెట్టుకుని పంచాయతీ రాజ్య సంస్థలకు ఎప్పుడు డబ్బు ఇచ్చినా సంవత్సరం వరకు lapse కాకూడదని సర్క్యులర్ ఇవ్వబడ్డది, అంటే ఫిబ్రవరి 1963లో డబ్బు దొరకితే అది మార్చి 1963 ఆఖరుకు lapse కాకూడదు, ఫిబ్రవరి 1964 వరకు ఉండాలని దాని అర్థం. 14 నవంబరు 1962న ఈ సర్క్యులర్ ఇవ్వబడ్డది, అందులో ఇట్లా చెప్పబడ్డది—

"It has been decided that Panchayat Raj institutions may be invairably allowed one year's time for the utilization of funds from the date on which they are released."

ఇది blanketగా దొరికిన protection. డబ్బు lapse అవుతుందనికాని release కాలేదనికాని ఆలోచన దేశంలోకాని పంచాయతీ సమితులలోకాని ఎక్కడ ఉన్నా గౌరవ సభ్యులు దీనిని పరిష్కరించడానికి తమ పలుకుబడిని ఉపయోగించి ఈ వివరాలను అందచేయాలని ప్రార్థిస్తున్నాను. పంచాయతీ సమితి అధ్యక్షులు అజమాయిషీ చేసి ఈ

వ్యవహారాలను అర్థంచేసుకోవడానికి ఉపయోగపడాలనే ఈ విధంగా మనవిచేస్తున్నాను. కార్యక్రమాలను గురించి డాక్టర్ చలపతిరావు చెప్పారు. Bakward areasకు ఏమి చేస్తున్నాము, ఒక sewing machine పెడితే, రెండు కోళ్ళు 1½ గ్రుడ్లు పెడితే—వారు అపరాలు వాడకపోయినా ఆ అర్థంలోనే చెప్పారు—ఏమైనది అని కోళ్ళ కార్యక్రమాల అవసరంలేదని చెప్పనుకాని లాభదాయకమైన పునాదితోకూడిన కార్యక్రమాలు కావాలి. ఇరిగేషన్ సౌకర్యాలు కావాలి. Small scale industries కావాలి, డిపార్టుమెంటులద్వారా కృషి జరుగుతోంది. Political power economic powerతో సంబంధం ఉండాలని అన్నారు, నేను కూడా ఈ మధ్య ఏదో పత్రికలో చదివాను—Money is the mother's milk of democracy అన్నారు, ఆయనకూడా ఒక బ్రిటిష్ రాజకీయ వేత్తనే quote చేశారు. నేను చెప్పినది ఒక బ్రిటిష్ రాజకీయ వేత్త అన్నదే. దాని పరిణామం, అంతరార్థం, గంభీరంలోనిది నేను పోదలచుకోలేదు. Spectaular కనిపిస్తున్న building construction వంటివే కాకుండా production హెచ్చిందా లేదా అనేది ముఖ్యం. రాంగోపాలరెడ్డిగారు మాట్లాడుతూ 30% production హెచ్చింది కాని అది upper strata లోని వారికే పోయింది. కాని పేద వారిలోనికి పోలేదని ఇదే socialisation philosopy అన్నట్లు చెప్పారు. ప్రొడక్షన్ పెరిగిందనేది ఒప్పుకుంటే ఇంకా socialisation చేయడానికి కేంద్రంలో మొరార్జీదేశాయిగారో, ఇక్కడ కాసు బ్రహ్మానందరెడ్డిగారో ఇంకా చర్యలు తీసుకోవచ్చు. ప్రొడక్షన్ పెరగాలనే విషయంలో ఎవరికి భేదాభిప్రాయములేదని మనవిచేస్తున్నాను. ఇంకా రెండు మూడు విషయాలు మనవిచేయవలసి ఉన్నది. కమ్యూనిస్టు సోదరులకు ఎందుకు బాధ కలగాలో నాకు తెలియదు, రాజకీయ పార్టీగా వారి మిగతా విషయాలలోనికి పోయి నేను ఎప్పుడు ఏమీ చెప్పలేదు. ఒక సాధారణమైన simple విషయాన్ని మనవిచేశాను. Village volunteer force మీద ఎందుకు ఇంత కోపమో తెలియదు. కమ్యూనిస్టు పార్టీని గురించి రాష్ట్రప్రభుత్వం అవలంబించిన వైఖరిగురించి చర్చ ఇపుడు కాదు చేసేది, జనరల్ డిస్కషన్‌లో గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు వివరాలు చెప్పారు. కమ్యూనిస్టు పార్టీని అణిచివేయాలనికాదు, ఉన్న పరిస్థితులలో వారినుంచి ఏ విధంగా సహకారం రావాలనే మాట వారు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం green book వాదంగా పెట్టుకొనడానికి నేను సిద్ధంగాలేను.

Green book ఒక skeleton. ఒక idea ఇవ్వడానికి తప్ప మరేమీ కాదు. నల్గొండజిల్లా పరిషత్తు సమావేశములో2 పర్యాయాలు పాల్గొన్నాను. కమ్యూనిస్టు మిత్రులతో చర్చించినపుడు మనవిచేశాను. సూర్యాపేట తాలూకాలోని ఒక పంచాయితీ సమితి non-block representative కమ్యూనిస్టు మిత్రుడు నాతో చర్చించారు. నేను చెప్పాను ఉద్రేకముగా, రాజకీయముగా, పార్టీలకొరకుచేస్తున్నారని

ఆ భాషలో మాట్లాడుకొనే మాటకాదని మనవిచేశాను, తిరిగి అదే మనవి చేస్తున్నాను. వారి సహకారముకూడ దొరకాలనే నేనూ చెబుతున్నాను. నేను ఒకచోట అన్నమాటలు పత్రికలో వచ్చినదని విఠలరెడ్డిగారు అన్నారు. మెదక్ జిల్లా రామాయంపేట బ్లాకులో బ్లాకు పరిషత్తు అధ్యక్షుడు వున్నాడు. జిల్లా కలెక్టరు వున్నాడు. అన్ని గ్రామాల నుంచి దళపతులు రాకపోతే చాలా బాధకలిగినది. 5 గ్రామాలనుంచి దళపతులురాలేదు. కాంగ్రెసువారు అయితే మంచిపని చేశారులే అని చెప్పుకొనే దౌర్భల్యం నాకుగాని, కాంగ్రెసు పార్టీకిగాని రాలేదని మనవిచేస్తున్నాను. తప్పుతప్పే. దళపతులను పంపించని పంచాయితీ కమిటీ అధ్యక్షులు ఎందుకు, పదవ వాలికి, అనుకొని ఉద్రేకముతో, తీవ్రతతో ఆ మాటలు చెప్పాను. కమ్యూనిస్టుపార్టీ చేతిలోవున్న పంచాయితీ కమిటీ అధ్యక్షులు కోపముగావున్న దళపతులను పంపించారు. వారు మంచిచేస్తే ఒప్పుకోడానికి సిద్ధముగా వున్నాను. ఈ భాషలో మాట్లాడుకొని మంచి మార్గములో తీసుకొని వెళ్ళడానికి ప్రయత్నము చేయాలి. గ్రామాలలో ప్రజలను సమీకరించి వారిలోవున్న గూడమైన శక్తినిలాగి దేశాభివృద్ధి కార్యక్రమాలలో పెట్టాలనే దానిలో ఎవరికి బేదాభిప్రాయములేదని మనవిచేస్తున్నాను. రాజకీయముగా పార్టీకి దెబ్బ. ఇట్లాకొట్టడం సాధ్యముకాదు. ఆ పరిభాష ఉపయోగించనందుకు కొంత బాధకలిగినది. ఇది యుద్ధానికి సంబంధించినది. Defenceకి సంబంధించినది అనే విశ్వాసముకావాలి. అందుచేత ప్రభుత్వము చేసినది అని అట్లాచేసుకోవాలని శేషావతారముగారు చెప్పినది చాల సమంజసముగా వున్నది. ఈ విషయాన్ని కమ్యూనిస్టు నాయకులు దృష్టిలో పెట్టుకోవాలి. గుప్తగారి ఉపవాసదీక్ష, బహిరంగలేఖ గురించి ఇద్దరు సభ్యులు ప్రస్తావించారు. ఇది అంతా చదివాను. వారం రోజులకు పూర్వము ఒక ఉత్తరము వచ్చినది. ఇది తప్ప నాకు ఏమీ రాలేదు. ఈ Pamphlet 14 పేజీలువుంది. ప్రైవు చేయబడివుంది. ఇది చదివితే గుప్తగారి ఉపవాసానికి ఈ గ్రామ పంచాయతీ తగాదాకు ఏమీ సంబంధము లేదని తెలుస్తున్నది. ఇది టేబిల్ పైన పెడితే అందరికి కాపీలు ఇవ్వవలసి వుంటుందనుకొంటాను.

శ్రీమతి ఎ. కమలాదేవి : అందరికి ఇచ్చారు.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి: అయితే అవసరము లేదు. గౌరవ సభ్యురాలు కమలాదేవిగారు చదివివుంటారని అనుకొంటాను. గుప్తగారి ఉపవాసానికి దీనికి ఏమీ సంబంధము లేదు. చింతా ఆంజనేయులుగారు వెనుక పంచాయతీ ప్రెసిడెంటు చేశారు. ఆయన పోటీ చేసి ఓడిపోయిన పెద్దమనిషట—Subject to correction—పొరపాటు చెబితే దిద్దండి, నిన్న, ఈరోజు నాకు దొరికిన టైములో కనుక్కొన్న వివరాలు మనవిచేస్తాను. ఈ కథ 1957—58లో జరిగినది. అప్పుడు గౌరవనీయులైన సంజీవయ్యగారు మంత్రిగారు వున్నారు అని వివరాలు తెలుసుకొనడానికి ప్రయత్నము చేసినపుడు నాకు

అర్థమయినది—వారు వున్నపుడు ఒక నిర్ణయము జరిగినది. అది అంతటితో close అయినది. 5 సంవత్సరాల తరువాత ఈ కథ అంతా ఎత్తారు. గుప్తగారు కల్లుకుండల కొరకు, నీరాకొరకు చేస్తూవుంటే దానిని headingలో వీరు ఇలా పెట్టారు. "గాంధి సేవాశ్రమ కార్యదర్శి మానేపల్లి మల్లికార్జునగుప్త నిరాహారదీక్ష సందర్భములో అని దానిక్రింద మంకవల్లి పంచాయతీ దుష్పరిపాలన అని చెప్పి, క్రింద యార్లగడ్డ కోటి లింగము అని వ్రాశారు. వీరు కమ్యూనిస్టుపార్టీ సభ్యులని అన్నారు. నిజమో కాదో నాకు తెలియదు. అపోజిషన్ పార్టీ లీడరుగారు చెప్పాలి. ఇది ఎక్కడి కలయిక ? కల్లు కుండలు కావాలనే వారు, కల్లుకుండలు వద్దనేవారు. నీరాకు లైసెన్సు ఇవ్వకూడదనే వారు మళ్ళీ అందులో పంచాయతీ వ్యవహారము తీసుకొనివచ్చి కలగూరగంపగా తయారు చేశారు. ఇది తప్పు అయితే correct చేసుకోడానికి సిద్ధముగా వున్నాను. కోటిలింగముగారు కమ్యూనిస్టుపార్టీ సభ్యులు కాదని విశ్వేశ్వరరావుగారు అంటూ న్నట్లుగా వుంది. కాకపోతే తీసివేస్తాము అసలు ఇది ఎక్కడి ఈడూజోడూ అని నాకు అనిపిస్తోంది. వీరి కథలు ఇంకా వున్నవి. 16 జనవరి 1962 ఎన్నికలు జరుగబోతున్న సమయములో మానేపల్లి మల్లికార్జునరావుగుప్త అని హెడ్డింగు పెట్టి" కల్లు కుండలు కాంగ్రెసు ప్రభుత్వము నశించాలి కల్లు, సారాయీలను ప్రేరేపించే కాంగ్రెసు ప్రభు త్వము నశించాలి. లంచగొండి కాంగ్రెసు ప్రభుత్వము నశించాలి, 14 ఏళ్ళలో ఏ మంచిపని చేయని, ఆర్థిక నైతిక పతనము కలుగుటకు బాధ్యత కల్గిన కాంగ్రెసు ప్రభు త్వము నశించాలి" అని రాజకీయాలతో సంబంధములేని సర్వోదయ నాయకుడు మహాశయా, ప్రచురించాడు. 4 సంవత్సరాల క్రితము సమసిపోయిన సమస్యను లేవనెత్తి పంచాయతీ గురించి ఉపవాసము అంటే ఇది ఎక్కడి పాపము, ఏమి ప్రమాదము వచ్చింది అని నాకు ఆశ్చర్యము వేసినది. 35 రోజులు ఉపవాసము 13 పౌనుల బరువు తగ్గే ఉపవాసము ఇది ఎక్కడి పాపమా అని నాకు ఆశ్చర్యము వేసినది. వివరాలు చూసిన తరువాత ఇది అంతా కాదని తెలిసినది దీనితో ఇంకొక్కటి అద్దేపల్లి సత్యనారాయణ మూర్తిగారు ఇచ్చారు జోడెద్దుల బొమ్మ, బలిసిన ఎడ్లు వున్నవి ఈ రకముగా ఇచ్చిన దానికి పంచాయతీవ్యవహారాలకు ఏమి సంబంధము లేదని మనవిచేస్తున్నాను. ఈ రకముగా అన్ని కలవడాన్ని గర్హిస్తారని, దేనికది పరిష్కారము చేసుకొనడానికి వీలయిన వాతా వరణాన్ని తయారు చేసుకోవాలని మనవిచేస్తున్నాను. ఇక ప్లాను గురించి ఇద్దరు సభ్యులు మనవిచేశారు. ప్లానుఅంటే మహాసముద్రము. ఏ figures ఎట్లావున్న alloca- tions, re-allocations వస్తూ వుంటాయనేది నేను ఒప్పుకొంటాను. కొద్ది సమయ ములో ప్లానింగు గురించిచెప్పి శ్రమపెట్ట దలంచుకోలేదు కాని ఆరుట్ల రామచంద్రారెడ్డి గారు, జె. యల్. యన్. చౌదరిగారు ప్లానుగురించి చెప్పినందుకు నా కృతజ్ఞతలు తెల్పుతున్నాను. జె. యల్. యన్. చౌదరిగారు చాల కోపముగా unspent balances చాల వున్నవి అని చెప్పారు. ప్లాను అంటే మంచిదికాదనుకొనే వారి ధోరణికి ఉపయోగపడుతుందని చెప్పారు. ఆరుట్ల రామచంద్రారెడ్డిగారు ఉద్రేకము

గల మనిషి అని అందరూ అనుకొంటారు కాని ఆయన లోపల అంతా మెత్తదనము వుంటుంది. వారు ఎంత కోపముగా చెప్పినా నాకు మంచే అనిపిస్తుంది. ఖర్చులు చాల తగ్గిపోయినవి అని అన్నారు. వివరాలన్నీ మనవిచేశాను. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్లాను నిర్వహణలో జాగ్రత్తగా చేయడములేదనే మాటరాకుండా వుండాలని అవసరమయిన వుడు కేంద్ర ప్రభుత్వముతో ఢీ కొని ప్రయత్నము చేస్తున్నాము అని మనవిచేస్తున్నాను. Heavy Electricals విషయములో మన ముఖ్యమంత్రిగారు వారికివున్న పలుకు బడిని వినియోగించి తీసుకొని వచ్చారు. ప్లాను సిద్ధముచేసేటప్పుడు ఒక అంగీకారానికి వచ్చాము. మొదటి సంవత్సరంలో 14 to 15 శాతము, రెండవ సంవత్సరము 17 to 18 శాతము మూడవ సంవత్సరము 20 to 21 శాతము ఖర్చు పెట్టడానికి నిర్ణయించుకొన్నాము. 305 కోట్లను 5 భాగాలుచేస్తే ఒక్కొక్క భాగము 61 కోట్లు అవుతుంది. 14,15,20 కలుపుకొంటే 51 శాతము అవుతుంది. 305 కోట్లలో సగము చూసుకొంటే, 155.55 కోట్లు అవుతుంది. మొదటి సంవత్సరము 42.70 కోట్లు ఖర్చుపెట్టాలనుకొంటే 49.67 కోట్లు ఖర్చుపెట్టాము రెండవ సంవత్సరము 51.85 కోట్లు ఖర్చుపెట్టాలనుకొంటే 50.73 కోట్లు ఖర్చుపెట్టాము. 3 సంవత్సరము లెక్కలు finalise కాలేదు. మైనరు ఇర్రిగేషను స్కీములకు ఇప్పుడు కేంద్రము ఒప్పుకొన్న స్కీములకన్నా అదనముగా డబ్బుతేవడానికి వీలువున్నదనే విశ్వాసము సంపూర్ణముగా వున్నది.

నేను బాధ్యతతో ఈ మాటను House ముందు మనవిచేస్తున్నాను వారిప్పుడు ఒప్పుకొన్నదానిలోకూడా— 55.26 కోట్లుకూడా కల్పుకొంటే— ఆ లెక్క ప్రకారం మనం ఖర్చుపెట్టవలసింది 115 కోట్ల 55 లక్షలు అయితే మనం ఖర్చుపెట్టినది 155 కోట్ల 66 లక్షలు

శ్రీ కె. యల్. నరసింహారావు : plan మొత్తంమీద ఎంత పర్సెంటేజ్ ఖర్చు కావాలో ఎంత ఖర్చయిందో చెప్పారు. దానికి అభ్యంతరం లేదు. కాని వారు చెప్పింది various sectors కాలేదని

డాక్టర్ యం. చెన్నారెడ్డి : Various sectors, individnel sectors, individual schemes గురించిన వివరాలు వారు చెప్పలేదు. చెప్పారని నరసింహారావుగారు అనుకొంటే వారు పొరపాటుగా అర్థం చేసుకొన్నారని మనవి చేస్తున్నాను. ఒకవేళ పొరపాటు కాకపోతే ఆ వివరాలలోకి పోయి sectors గురించి చెప్పేటంత time వారికి లేదనుకొంటాను. అయిదవ పంచవర్ష ప్రణాళికలో ఖర్చు కాలేదనే మాట ఒకటుంది. అయిదవ ప్లాన్ ఇంతవరకు సంపూర్ణంగా, మనందరకూ ఆశాజనకంగా ఖర్చుపెట్టుకొనే ధోరణే కొనసాగుతున్నదని విశ్వాసం కలుగచేస్తూ ఏవిధం

గానూ కుంటుపడదనే హామీ రాష్ట్రప్రభుత్వం పక్షాన, Planning Commission పక్షాన ఇవ్వటానికి సిద్ధంగా వున్నానని మనవి చేస్తున్నాను, మిగతా విషయాలు క్లుప్తంగా చెప్పి ముగించటానికి ప్రయత్నం చేస్తాను.

Staff గురించి, village level workers గురించి చెబుతూ వారికి future లేదని, scope లేదని, నిస్పృహగా వున్నారని, వారికింకేమార్గం లేదని చెప్పారు. దీనిని నేను అంగీకరించలేకుండా వున్నాను. గోపాలకృష్ణయ్యగారు మాట్లాడుతూ 'మహమద్ తుగ్లక్ పద్ధతులమాదిరిగా వీరిని తీసి బజారులో పడేస్తుంటే వారు రోడ్లమీద పడిపోతున్నారు' అని చెప్పారు. ఎంతమంది రోడ్లమీద పడ్డవారు గోపాలకృష్ణయ్యగారి వద్దకు వెళ్ళారో మాకు తెలియదు. మేము ఎవరిని రోడ్లమీద పడవేయలేదు. Retrenchment విషయం వచ్చినా వారిని ఉద్యోగాలనుండి బయటపడేయటానికి ప్రభుత్వం తయారుగా లేదని మనవిచేస్తున్నాను. వారందరకూ ఆల్టర్నేటివ్ ఎకామడేషన్, ఆల్టర్నేటివ్ ఎంప్లాయ్‌మెంట్ చూపిస్తాము. ఏ qualification ఉంటే ఆ department‌కు స్థానం చూపిస్తాము. ఉదాహరకు science qualification వుంటే Education Department‌లో కాని, Educational Extentian Officers‌గా కాని లేకపోతే పంచాయితీ extension officers‌గా కాని ఏదో alternative post ఇచ్చే పూచీ ప్రభుత్వానికి వుందని మనవిచేస్తున్నాను. అంతేకాదు, ఇప్పుడు కొంతమంది extension officers training‌లో వున్నారు. వారు మూడురోజులకుపూర్వం నావద్దకు వచ్చారు. ముఖ్యమంత్రిగారి దగ్గరకుకూడా వెళ్ళారు, ముఖ్యమంత్రిగారు నిన్నరాత్రి 'వీరు యింకా training లోనే వున్నారుసుమా, వీరిని ఏవిధంగానైనా ఎకామిడేట్ చేయటానికి మార్గం ఏదైనా వుందేమోచూడు' అని నాకు వ్రాసిపంపారు. ప్రభుత్వం ఈ ధోరణిలో ఆలోచిస్తున్నది. కొత్తవారిని, training పొందుతున్నవారి గురించే ఈవిధంగా ఆలోచించటం జరిగింది. ఇక వున్నవారిని తీసివేయలేదు, తీసివేయము అని నేను మళ్ళీ మనవిచేస్తున్నాను. కాబట్టి వారు బజార్లలోపడి గోపాలకృష్ణయ్యగారివద్దకు.M.L.A's Quarters‌కు వచ్చిబాధపడే అగత్యంరాదని, రాకుండా వుంటుందని మనవిచేస్తున్నాను, అయితే వారికి ప్రమోషన్స్ లేవు, వారు గవర్నమెంటా, నాన్ గవర్నమెంటా అనే సమస్యవుంది. పంచాయితీ సమితులు రాకపూర్వం V. L. W. లను, S.E.O. లను appoint చేసేటప్పుడు Government Committees వుండేవి. వారందరినీ Government Servants క్రింద లెక్కవేశారు. జిల్లా పరిషత్తులు, పంచాయితీ సమితులు వచ్చిన తరువాత జిల్లా పరిషత్‌వారే select చేయటం మొదలుపెట్టారు. అప్పుడు non government employees క్రింద వచ్చారు. టెక్నికల్‌గా ఈ పదభేదంతప్ప వీరిద్దరిలో ఏమీ తేడాలేదు. వీరిద్దరికీ అదే service, అదే ప్రత్యేకత, అదే permanancy, అదే stability వుందని మనవిచేస్తున్నాను. V.L.W.'s సంఘాలవారు నన్ను కలిశారు.

వారికి హామీ ఇచ్చాను. వారికి promotions scope లేదనేది పొరపాటు. 16 మందిని training కొరకు కేంద్ర ప్రభుత్వంవారి scheme లోనికి పంపించాము. మరికొంత మందికి ఎడిషనల్ గ్రేడ్స్ ఇస్తున్నాము. యింకా కొంతమందికి ఎడిషనల్ ట్రైనింగ్ ఇచ్చిన తరువాత extension officersగా appoint చేయాలని వుంది. ఇక్కడ వుండే అందరు officersను నేరుగా ఒక పంచాయితీరాజ్ సర్వీసెస్ క్రిందకు తేవాలనే ఆలోచనవుంది. వారికి ప్రావిడెంటుఫండ్‌రూల్స్, పెన్షన్ లిబరల్ రూల్స్ మిగిలిన సర్వెంట్స్‌కు ఇచ్చే సౌకర్యాలు ఇమ్మన్నాము. D.A. ఎలవెన్స్ అధికం చేసిన సంగతి గౌరవ సభ్యులకు తెలిసినదే. Teachersకు కావలసిన సౌకర్యాలు కలుగ చేసిన సంగతికూడా మీకు తెలుసు. ఈవిధంగా అన్ని సౌకర్యాలు వారికి కల్గించటానికి ప్రయత్నిస్తున్నాము. కాబట్టి ఉద్యోగుల గురించి ఎవరూ బాధపడవలసిన అవసరంలేదని, గౌరవసభ్యులు సంతృప్తిగా వుండాలని నేను మనవిచేస్తున్నాను. గౌరవ సభ్యులందరు city M. L. A.s గురించి చెప్పారు. నేను ఇదివరకే మనవిచేశాను. Integrated Municipal Actలో ఆవిధంగా చేయాలని మంత్రిగారైన వెంకట్రామయ్యగారు draft చేస్తున్నారు. కలెక్టర్లు చైర్మన్‌గా వుండకూడదన్నారు. దాని గురించి అనేకసార్లు చర్చించుకొన్నాము. అనుభవాలు రకరకాలుగా వున్నాయి. కలెక్టర్లు revenue officers అనే తత్వంవుంటే మంచిదికాదు. చాలామంది కలెక్టర్లు revenue officersగా కాకుండా districtకు leadersగా వ్యవహరిస్తున్నారన్నారు. అక్కడక్కడ లోటుపాట్లు జరుగుతూ వుండవచ్చు. అవే మెల్లమెల్లగా పోతాయి. కలెక్టరుకు, జాయింట్ కలెక్టరుకు specific duties పెట్టాలి. లేక మద్రాసులో వుండేమాదిరి district Revenue officerను ప్రత్యేకంగా పెట్టాలో అనే వివరాలను ప్రభుత్వం ఆలోచిస్తున్నది. వీటన్నింటికి సర్వసోగ నివారిణి లాగ direct elections అని అన్నారు. దానిగురించి చాలాసార్లు చర్చించుకొన్నాము కనుక ఇప్పుడు తిరిగి మనవి చేయవలసిన అవసరం లేదనుకొంటున్నాను. సత్యనారాయణగారు కోపంగా, ఎన్నికలలో M.L.A.లను, M.L.C.లను తీసివేయటానికి ఒప్పుకొన్నారుకాని మీ పార్టీప్రయోజనాలకొరకే 1964 వరకు పొడిగించారా అని అన్నారు. అమాటకు ఆఖరిణిలోనే, ఆ పెద్దమనిషినే వాడి చెప్పాలంటే ఈ పార్టీలో విచ్ఛక్తి రాహాలనేవారు వెంటనే ఆచరణలో పెట్టాలని అంటున్నారా అని అడిగితే ఎట్లా వుంటుంది?—కాని నేను అట్లా అడగదలచుకోలేదు. మొత్తానికి ఎన్నికలు జరుగబోతున్నప్పుడు sudden ఈ డిస్‌లొకేషన్ చేయటం ఎందుకు? 37 మంది కాంగ్రెస్ శాసనసభ్యులు పంచాయితీసమితి అధ్యక్షులుగా వున్నారు. దానికి అత్యధిక సంఖ్యలోనే opposition party వారున్నారు. వారిని దెబ్బకొట్టాలంటే వారి పంచాయితీ సమితులను డిస్‌లొకేట్ చేయవచ్చును. కాని పంచాయితీ సమితులు ఎవరివి అన్నది ప్రభుత్వదృష్టికాదు. ప్రభుత్వదృష్టి పంచాయితీసమితుల, జిల్లాపరిషత్తుల ఎడ్మినిస్ట్రేషన్ డిస్‌లొకేట్ కాకూడదనేది తప్ప మరొకటికాదని మనవి చేస్తున్నాను.

1963 అక్టోబరునాటికి పంచాయితీ సమితి ఎన్నికలు తప్పనిసరిగా జరగాలని ఎ. సత్యనారాయణగారు పట్టుదలగా అడిగారు. వారు తప్పనిసరిగా జరగాలని అన్నారో నాకు తెలియదుకాని మేము అన్నామంటే దానికి కారణాలు ఇవి అక్టోబరు చివరివరకు పంచాయితీసమితి ఎన్నికలు జరుగుతాయి, మార్చి ఏప్రిల్ నుండి మొత్తం అన్ని ఎన్నికలు జర్గుతూవుంటాయికనుక ఈ నాలుగైదు మాసాలలో మరల ఈ Co-option, President, Vice President వ్యవహారం అంతా అవసరం కాదేమోననే ప్రభుత్వ ఉద్దేశం తప్ప మరొకటి కాదని మనవిచేస్తున్నాను. జిల్లాపరిషత్ full bodyలో ప్రతిదీ question చేసే అధికారం లేదనేమాట యదార్థంకాదు ; తప్పక questions వేయవచ్చునని మనవిచేస్తున్నాను. గతపర్యాయం ఆ వివరాలు చర్చించాము కాబట్టి ఇప్పుడు దానిగురించి చెప్పదలచుకోలేదు. రాంగోపాలరెడ్డిగారు చెప్పినట్లు తక్కావిలోన్సలో, ఎన్కంబ్రెన్స్ సర్టిఫికెట్ విషయంలో ఇబ్బందులు కల్గుతున్నాయి. Revenue Department, Fnance Department లెక్కలు చేసిన తరువాత తేలింది 2లక్షల 19వేల రూపాయలు ఈవిధంగా నష్టం అవుతున్నది. దానినిగురించి Revenue Department, Finance Departmentతో పాటు ఈ డిపార్టుమెంటుకూడ పరిశీలిస్తున్నది. ఎట్లా Co-operative Departmentకు అయ్యేనష్టాన్ని Registration Department వారికిఇస్తారో అట్లాగే దానినికూడా ఇప్పించేమార్గం ఏదైనా వుందా లేదా అనేది పరిశీలించాలి. వాటికంటే ముఖ్యమైనది మరొక విషయం చెప్పారు.డబ్బుకంటె ప్రధానం మేముపోయి తాలూకా హెడ్క్వార్టర్స్లో దినాలకొద్దీ పడివుండే అవస్థలు పోవాలి. పంచాయితీ సమితులు, B.D.O. ఈ బాధ్యత తీసికొంటే బాగుంటుందన్నారు. అది సమంజసంగానే వుంది. దానిగురించి ప్రభుత్వం తప్పకుండా ఆలోచిస్తుంది. ఊటుక్కూరు పంచాయితీ సమితి అధ్యక్షులు రంగస్వామిరెడ్డిగారికి కొద్ది కష్టం కలిగినందుకు నేను క్షమార్పణ కోరుతున్నాను. మనలో చెడ్డవుంటే తీవ్రంగా విమర్శించుకొంటాము, తీవ్రంగా చర్య తీసికొంటామని చెప్పటానికే నేను అలా చెప్పాను. రామస్వామిగారి వంటి పెద్దలు, స్థానికంగా ప్రతిష్ట గల్గిన అనేకమంది పెద్దలు పంచాయి సమితులలో పని చురుగ్గా సాగుతున్నదని అభిమానంతో చెప్పిన మాటగాని చిన్నతనంగా చులకన చేయటానికి చెప్పలేదు. ఎక్కడైనా తప్పుచేస్తే దానిని చెప్పుకోవాలి. గాంధిగారు చెప్పింది నేను అర్థం చేసుకొంటే ఎవరైనా తప్పుచేస్తే ఆ తప్పును చెప్పుకోవాలి. మళ్ళీ ఎవరూ చేయకుండా వుండాలనే సదుద్దేశంతో చెప్పటం పాపం, తప్పుకాదనే ఉద్దేశంతో మనవిచేశానుకాని మరొకటి కాదని మనవి చేస్తున్నాను.

ఈ collections పంచాయతీ రాజ్లో రాకూడదనేదానితో నేను ఏకీభవించలేకుండా ఉన్నాను. అందులో National Defence Fund, జాతీయ రక్షణ నిధికొరకు పంచాయతీలు, పంచాయతీసమితులు వద్దు అనిచెపితే బాధపడేవాళ్ళలో నేను

ఒకడిని. ఎందుకంటే ప్రజలదగ్గరకుపోయి చెప్పగలిగేటటువంటి శక్తి, సత్తా, వీటికి ఉన్నది. చైనావారి దురాక్రమణ జరుగుతున్న ఈ సందర్భంలో, దేశరక్షణకొరకు, ప్రజలలో ఉండేటటువంటి చైతన్యాన్ని జాగృతిచేయడానికి పంచాయతీలు, పంచాయతీ సమితులు తప్ప మరొక మంచి agency ఉండదు. ఏమిచేసినా ఎన్నుకోబడినటువంటి వారు చేయడమే చాలా అవసరం అని చెప్పేవాళ్ళలో నేనుకూడా ఒకడిని. రాష్ట్ర ప్రభుత్వము అదే దోరణిలో ప్రధానమైనపాత్ర ఈ సంస్థలకు ఇచ్చింది. వాటిని nucleres గా పెట్టి అనేకమైన Defence Committees కూడా ఏర్పాటు చేయడంకూడా జరిగింది. తరువాత, Jeeps మాటిమాటికి Revenue Department వారు తీసుకొని పోతూవుంటారు అనే మాట నిజమే. కొన్ని ఇబ్బందులు అప్పుడప్పుడు జరుగుతూవుంటాయి. దీనికి ఎట్లా చేయాలనేది ఉన్నది. శేషావతారం గారు sugarcane cess గురించి అన్నారు. వెనుకటిసారి పొరపాటు జరిగింది. అది పొరపాటు అంటే, దానిని అంగీకరించడానికి సిద్ధంగాఉన్నాను. నేను Executive Engineers ను అడిగినాను. వారు proposals అన్నీ పంపించారు. వారు నాతో East Godavari పర్యటన చేసినప్పుడు ఈ విషయం నా దృష్టికి వచ్చింది. ఏమిటంటే, జిల్లాపరిషత్తు తరఫునగాని జిల్లాపరిషత్తుగాని అడగకుండా తొందరలో ఉన్నారుకాబట్టి నేను పంపించానని చెప్పినారు. ఆ విధంగా పొరపాటుజరిగితే, ఈసారి మొదటినుంచి జాగ్రతపడి జిల్లాపరిషత్తువారికే వదలిపెట్టుతాము, వారే వివరాలు ఆలోచించుకోవాలి. Sugarcane cess ఈ సంవత్సరం 40 లక్షల రూపాయలుఉన్నాయి. దానిని జిల్లాపరిషత్తులకే వదలిపెడతాము. రామస్వామిరెడ్డిగారు సిమెంటు ఎందుకు పంచాయితీసమితులకు, జిల్లాపరిషత్తులకు ఇవ్వకూడదని అన్నారు. అది నాకు చాలా నచ్చింది. అది department వారు పరిశీలనచేసి, మిగతా concerned departments వారితో కూడా చర్చించినతరువాత ఏమి నిర్ణయం తీసుకోవడానికి సాధ్యంఅవుతుందో చూచి ఆ విధంగా చేయడానికి ప్రయత్నంచేస్తామని మనవిచేస్తున్నాను. తరువాత పంచాయతీ సమితులలో, జిల్లాపరిషత్తులలో ముస్లింలకు representation ఉండాలని కోరారు. కాని, nomination చేసేపద్ధతిమాత్రం నాకు పట్టదు, అది మంచిదికూడా కాదు. అయితే, ఉర్దూ చదువుకొనేటటువంటివారికి తప్పనిసరిగా తగిన సౌకర్యాలు కలుగుతున్నాయి. రామచంద్రరావు దేశపాండేగారు మరాటీ మాట్లాడే వారికి మరాటీలో చదువు చెప్పించాలనేమాట cut motion లో అన్నారు. ఉపన్యాసంలో చెప్పలేదు. మరాటీ మాట్లాడేవారికి మరాటీ teachers ఉండాలనీ, వారికి ప్రత్యేక schools ఉండాలనే మాటతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. నేను బహిన్సాగ్రామానికి వెళ్ళాను ఈమధ్యన. అది రంగారావుకులసేకర్ గారి ప్రాంతం. వారు అదిలాబాదులో అధ్యక్షులుగా ఉన్నారు. ఆ ప్రాంతములో మరాటీ teachers ఎక్కువగా ఉన్నారు. అప్పుడు కొంతమంది అన్నారు. ఏమయ్యా, మీ తెలుగుఊరిలో కూడా మా మరాటీ teachers ను పెడుతున్నారని. అక్కడ మరాటీ teachers

training class కూడా నడుస్తున్నది. కాబట్టి ఆ విషయంలో మేము జాగ్రతగానే ఉంటున్నాము, దానిని నేమీ వదలిపెట్టము. కాని కొన్నిచోట్ల ఎక్కడైనా, నారాయణకేదరా అటువంటిచోట్ల ఏమైనా లోటుపాట్లు జరుగుతూఉంటే, గౌరవసభ్యులు దయచేసి ఆ విషయంగురించి వ్రాసిపంపిస్తే, దానిని సవరించడానికి ప్రయత్నంచేస్తాము. వెంగళరావుగారు జిల్లాపరిషత్తులకు ఒక కోటిరూపాయలు ఖర్చుపెడుతున్నాము. దాని వల్ల ఏమిలాభము, అక్టోబరు 1963 తరువాత అన్ని పంచాయతీసమితులు ఐపోతాయి. అటువంటప్పుడు ఈ జిల్లాపరిషత్తుల పని ఏమిటి, వాటివల్ల లాభంలేదు అనేమాటఅన్నారు, విశ్వనాథంగారుకూడా కోపంతో ఈ జిల్లాపరిషత్తులు తీసివేయాలని అన్నారు. అసలు ఇవి అడ్డముగా వస్తాయి, మధ్యగా వస్తాయని అన్నారు. వెంగళరావుగారు, వీటికి కొన్ని అదనంగా కార్యక్రమాలు ఇవ్వాలని అన్నారు. అది సమంజసమైనది. అయితే అది చాలా వివరాలతో కూడినటువంటిది. పరిశీలనచేయాలి. Industrialisation, rural electrification, roads ఇటువంటి కార్యక్రమాలు అదనంగా ఎంతవరకు ఇవ్వడానికి సాధ్యంఅవుతుంది అనేది ఇప్పటికే department లో, ఆలోచనలో ఉన్నదని మనవిచేస్తున్నాను. Agriculture Department, Veterinary Department మొదలైనవి. జిల్లా పరిషత్తుల ఆధీనంలో ఉండేటటువంటి పద్ధతి నాకు అంత మంచిదిగా కన్పించడంలేదు. ఇంకా అదనమైన cohesion ఇవ్వడానికి మార్గాలుఉంటే, ఆ విధంగా చేయడానికి ప్రయత్నం చేస్తాము. Minor Irrigation మాకు ఎందుకు ఇస్తారయ్యా చెడ్డపేరు వస్తుంది గవర్నమెంటు డబ్బుమాకు సరిగా ఇవ్వడంలేదు అన్నారు. ఉన్న డబ్బు యిస్తున్నాము. Staff కూడా transfer చేసినాము. M. I. Supervisor తిక్కమనిషిమాదిరి దేశమంతా తిరుగుతూఉంటే లాభములేదని, ఈ Engineering Services ను integrate చేస్తూ, ఒక్కొక్క supervisor కు ఒక్కొక్క overseer కు, buildings, minor irrigation; roads అన్నిటికి బాధ్యత ఆ area లో ఇస్తే బాగుంటుంది, అది ప్రజలకు కూడా సౌకర్యంగా ఉంటుందని ఆ విధంగా services ను integrate చేసినాము ఈ orders కూడా పోయినాయి. కాబట్టి దానినిగురించి వారు బాధపడవలసిన అవసరంలేదు, చెడ్డపేరు వస్తుందని. నిజానికి democracy అనేది one way traffic కాకూడదు. Democracy బలపడాలంటే, ఇవన్నీ ఇచ్చినందుకే మంచి పేరు అని కాదు, లేకపోతేకూడా, ఇవి ఈ విధంగా, ఈ కారణాలవల్ల లేవు అని ప్రజలకు నచ్చచెప్పడానికి కూడా ఈ పంచాయతీరాజ్ సమితులు ఉపయోగపడతాయి. అన్నీ మంచివి జరిగినప్పుడు ఆ మంచిపేరు తమకు ఉంచుకొని, చెడుపు ఏదైనా జరిగినప్పుడు దానికి ముఖ్యమంత్రిగారిని, మంత్రివర్గాన్ని, ప్రధానమంత్రిగారిని కారణంగా చెప్పేటటువంటి మాట పోవాలి. నిజమైన ప్రజాస్వామికం అంటే క్రిందనుంచి అన్ని హంగులతోను సర్వాంగంగా కూడినటువంటిదిగా తయారుకావలసియుంటుంది. అందువల్ల, ఇబ్బందులు ఉన్నప్పుడు మాకుచెడ్డపేరు వస్తుందనేది పోవాలి. మనకు limita-

Deputy Collector గానో లేక Revenue Board లోనో మరెక్కడనో పనిచేస్తూవుంటే, మూడు సంవత్సరాల తరువాత audit చేస్తే, అప్పుడు దానికి account explain చెయ్యి, దీనికి account explain చెయ్యి అని వారినిఅడిగితే, పాపము వారికి కష్టంగా ఉంటుంది. అందువల్ల వెంటవెంటనే audit అయితే బాగుంటుంది. ఇదివరకు staff తగినంతగా లేకపోవడంవలన, అనేక ఇబ్బందులవల్ల ఆలస్యం జరిగింది. కాని ఇప్పుడు మేము త్వరగా చేస్తున్నాము. 1960–61 భాగము కూడా అయిపోయింది. 1961–62 ది, 1962–63 ది ఈ సంవత్సరంలో చేయాలని additional staff కూడా మేము చేసుకొన్నాము. Planning Department వారుకూడ దానికి సుముఖంగానే ఉన్నారు. ఈ పని తొందరలో పూర్తిచేసుకొనే పద్ధతి అవలంబించబడుతుంది. వివరాలతోకూడినటువంటి పద్ధతిలో కూడా కొంత మార్పుచేయబడుతుంది. చౌదరిగారు ఏమి freedom purchase చేస్తున్నామా, ఎందుకు ఈ ధనవంతులకు, భూస్వాములకు, జమీందారులకు డబ్బుఇస్తున్నాము అనేమాట అన్నారు. కాని, ఇపుడు ఆ విధంగా మాట్లాడడమంటే సరిపోతుందిగాని నిజంగా ఒక ఇల్లు కాలిపోతున్నప్పుడు, దానికి ఎంత ఖర్చు అయినా చేస్తాము. అట్లాగే emergency గా ఒక operation undergo అయ్యేటప్పుడు, ఎంత డబ్బుఅయినా ఖర్చుచేస్తాము. కాని రెండు సంవత్సరముల తరువాత లెక్కచూస్తే, ఏమి ఆ నాడు ambulance కు ఇంతడబ్బు ఇచ్చినారా, లేక ఆ రోజు taxi కి ఇంతడబ్బు యిచ్చినారా అనేటటువంటి ఆలోచన వస్తుంది. కనుక emergency వచ్చినప్పుడు, ఏదైనా చేసుకొందామని ఉంటుంది. సర్దార్ పటేల్ గారు ఆనాడు ఏ విధంగా States ను integrate చేసే పరిస్థితిని ఎదుర్కొన్నారో చూడండి. ఒక విచిత్రమైన, ఒక విషమమైన పరిస్థితిని ఎదుర్కోవలసి వచ్చింది. కనుక ఆనాడుచేసిన నిర్ణయాలుగురించి ఈనాడు మనం అంత చులకనగామాట్లాడడం సబబుగా ఉంటుందా లేదా అనేది గౌరవసభ్యులు ఆలోచించాలని కోరుతున్నాను. తరువాత చలపతిరావుగారు ఒక సలహా చెప్పినారు అది చాలా సబబుగా ఉన్నది. ఎక్కడైనా Electric bulbs చెడిపోతేకూడా, వాటిని Electricity Department వారు వచ్చి పెట్టవలసియుంటుంది. ఆ procedure చాలా ఇబ్బందిగా ఆలస్యంగా ఉంటుంది. Electricity Board ను అడగాలి, వారు మాకు indent లేదనో లేక 40 candle power bulbs లేవనో ఇవన్నీ చెబుతూఉంటారు. ఇదంతా ఇబ్బందిగా ఉంటున్నమాట నిజమే. కనుక Electricity D partment వారితో ఆలోచనచేసి, ఎక్కడైనా bulbs చెడిపోతే, పంచాయతీవారే వాటికి ఖర్చుపెట్టుకొని వేసుకొనేదానికి వీలుంటుందేమో నేను తప్పకుండా దానిని పరిశీలిస్తాను. తరువాత removal of presidents వుండకూడదని డా॥ చలపతిరావుగారు అన్నారు. నిజమే, మంచి ఆదర్శవంతమైనవారు వుండవచ్చు. కాని, ఈ vote of no con-

fidence supersession, policy ను dissolve చేయడము, ఇవన్నీ కూడా మన administration లో, ఇప్పుడు ఉండేటటువంటి స్థితిలో అవసరమని మనవి చేస్తున్నాను. King does no wrong, elected member does no wrong అనేవిధంగా వారు ఏమిచేసినా అది తప్పుకాదు అని కాదు. అసలు అతడు తప్పుచేయడు, చేయలేదు అనేటటువంటి వాతావరణం వస్తూవున్నప్పుడు, దాన్ని గుర్తించి మనం సంతోషపడతాము. కాని ఇంకా ఆ stage కి రాలేదు.

ఎరువుల సప్లయిగురించి చాలా చర్చ జరిగింది. ఎరువుల సప్లయి మనకు తగినంత లేదు; నిజమే. కాని, అమోనియం సల్ఫేట్ మాత్రమే మనం కావాలంటే అది పొరపాటు. అమోనియమ్ సల్ఫేట్ వలెనే కాల్షియమ్ నైట్రేట్, యూరియాకూడ నైట్రోజన్ ఇచ్చేటటువంటివి. ఇవి మనం వాడవచ్చును. ఇవి మనకు కావలసినంత దొరకడానికి ఏమాత్రం ఆటంకం లేదు. నాలుగు లక్షల టన్నుల ఎరువుల పంపిణీ మన రాష్ట్రంలో జరిగిందని ఎగ్రికల్చరల్ మంత్రిగారు చెప్పారు. అందుకు మనం సంతోషించాలి. మొత్తమన్ని రాష్ట్రాలలోకన్నా మన రాష్ట్రంలోనే ఎరువుల సప్లయి ఎక్కువ జరిగింది. ఒక అమోనియం సల్ఫేట్ మాత్రమే కావాలంటే అది కష్టము. దానికొరకే పర్మిట్స్, జిల్లా కోటాలు ఉన్నవిగాని, కాల్షియమ్ నైట్రేట్ మొదలైన మిగతా ఎరువులు దొరకటానికి యీనాడు ఏమీ ఆటంకం లేదు. నేను అనుభవంవున్న రైతుగా మనవిచేస్తున్నాను. కాల్షియమ్ నైట్రేట్ యూరియాకూడ బాగా ఉపయోగపడతాయి. కాబట్టి యీ అమోనియమ్ సల్ఫేట్‌మీద ఉన్నటువంటి వ్యామోహం అనవసరమైనది.

టీచర్సు ట్రాన్స్‌ఫర్స్ గురించి చెప్పారు. ఇక్కడ గౌరవ సభ్యులలో జిల్లా పరిషత్ అధ్యక్షులుగా ఉన్నవారు "ఈ టీచర్స్ విషయం మాకు లేకుండా చేస్తే మంచిది అన్నారు. ఇంకో సభ్యుడు ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ నే పంచాయితీ సమితినుండి తీసివేయండి; యీ టీచర్స్ ట్రాన్స్‌ఫర్స్ గొడవ మామీద ఎందుకు పెడతారని అన్నారు. ట్రాక్టర్స్, బుల్‌డోజర్స్ జిల్లా పరిషత్‌లకు ఇస్తే బాగుంటుందని రామస్వామిరెడ్డి గారన్నారు. ప్రతి జిల్లా పరిషత్ ఎగ్రికల్చరల్ ఇండస్ట్రీస్ విషయంలో బాధ్యతగా పనిచేసే అవసరం ఉండాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. వారి సూచన ఎంతవరకు సాధ్యమవుతుందో డిపార్ట్‌మెంట్‌చేత పరిశీలన చేయిస్తానని మనవిచేస్తున్నాను. చెరువులలో నీరు పొలాలకు ఇచ్చేఅధికారం పంచాయితీ సమితులకు అప్పగిస్తే రైతులకు సౌకర్యంగా ఉంటుంది: పంచాయితీ సమితులకు డబ్బుకూడ దొరుకుతుంది; అనే ఉద్దేశంతో ఇది ఇరిగేషన్ డిపార్టుమెంటువారితో మేము సంప్రదిస్తున్నాము. "మాకు స్కూల్ బిల్డింగ్స్ అప్పగించారుగాని, వాటిమెయిన్‌టెన్స్‌కు కావలసిన ఫండ్స్ ఇవ్వలేదని" అన్నారు. వారు చెప్పినమాట యథార్థమే. ఇదికూడా పరిశీలిస్తున్నాము. ఇదివరకు తెలంగాణాలో ప్రభుత్వ స్కూల్ బిల్డింగ్స్ పి. డబ్ల్యు. డి. క్రింద ఉండేవి. వాటి మెయిన్‌టెనెన్స్‌కు డబ్బు వారివద్ద ఉండేది. ఇప్పుడు ఆ బిల్డింగ్స్ జిల్లా పరిషత్, సమితులకు అప్పగించారు

గాని, వాటి మెయిన్ టెనెన్స్ మాత్రం పి. డబ్ల్యు. డి. వారి చేతిలో ఉంది. ఆ బిల్డింగ్స్ మెయిన్ టెనెన్స్ జిల్లా పరిషత్తులకు ఇప్పించాలనేది నేను పి. డబ్ల్యు. డి. వారితో సంప్రదిస్తున్నాను. లేదా, జిల్లా పరిషత్, పంచాయితీ సమితి, పంచాయితీలలో ఉన్న స్కూల్ బిల్డింగ్స్ మెయిన్ టెనెన్స్ కొరకు వాటికి సంవత్సరానికి రెండొందలు, మూడొందలు రూపాయల చొప్పున అదనంగా ఇప్పించటానికి ప్రయత్నిస్తే బాగుంటుం దేమో ఆలోచన చేయిస్తాను. స్కూల్ బిల్డింగ్స్ మెయిన్ టెనెన్స్ చేసి, వాటిని భద్రంగా ఉంచుకోవలసిన బాధ్యతకూడ జిల్లా పరిషత్, సమితులపైన ఉన్నదనేది ప్రభుత్వం గుర్తించింది. దీనిపైన అతిత్వరలోనే నిర్ణయం తీసికోవటం జరుగుతుంది. విన్నవ్న పేటలో ఒక లేడీటీచర్ పట్ల ఎడ్యుకేషన్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ సరిగా ప్రవర్తించలేదని విశాలాంధ్ర పత్రికలో వచ్చింది. లెజిస్ లేటివ్ కౌన్సిల్ లోకూడ ఒక గౌరవ సభ్యుడు యీ విషయం తీసుకువచ్చారు. అది పూర్తి వివరంగా పరిశీలన చేయించాము. చివరకు ఆ ఎడ్యుకేషన్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ట్రాన్స్ఫర్ అయినాడని డి. పి. ఐ. చెప్పగా, కాదని లెజిస్ లేటివ్ కౌన్సిల్ లో సభ్యులొకరు ఛాలెంజ్ చేశారు. 18-12-62 లో కౌన్సిల్ లో వారు ఛాలెంజ్ చేయటం జరిగింది. డిశంబరు 2 వ తేదీనాడే ఆ ఎడ్యుకేషన్ ఆఫీసర్ అక్కడనుండి రిలీవ్ అయినట్లు సమాచారం వచ్చింది. ఇటువంటి లోపాలేవయినా ఉంటే, గుప్తాగారు అవలంబించిన పద్ధులలోగాక, నిర్మాణాత్మకంగా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే, తప్పకుండా ఆ లోపాలు సవరించడానికి ప్రయత్నం జరుగుతుందని మనవి చేస్తున్నాను. పంచాయితీ రాజ్యంలో తప్పులు జరగాలనే పిచ్చి ఆలోచనలతో యీ ప్రభుత్వం లేదని మనవి చేస్తున్నాను. ఆత్మకూర్ పంచాయితీ సమితి ఎంక్వయిరీ గురించి నేను ఇదివరకే మనవి చేశాను. నల్లగొండజిల్లా సూర్యాపేట తాలూకాలో నాకు తెలిసినంతవరకు చాలామంచి బి. డి. ఒ. అని అనుకోవడే— సుబ్బారావుగారనే ఒక బి. డి. ఒ. మీద గౌరవ సభ్యులు, బాధ్యతగల కొంతమంది పెద్ద నాయకులే చెప్పినపుడు, నేను అనుకొన్నాను— నేను మంచి ఆఫీసరనుకొన్నవారినే విచారించమన్నారు. కాబట్టి స్వయముగా కలెక్టర్ ను వెళ్ళి నాలుగైదు రోజుల్లో విచారణచేసి రిపోర్టు పంపించమంటే, వారు వెళ్ళి విచారించి ఒక రిపోర్టు పంపారు. ఆ రిపోర్టుగురించి ఇదివరకే ప్రస్తావించటం జరిగింది. గ్రూపు తగాదాలో ఏ పార్టీ వారు చెప్పినా గవర్నమెంటు దానిపై శ్రద్ధ తీసుకోదు. పంచాయతీరాజ్యంఎడల విశ్వాసం లేకపోతే యీదేశంలో ప్రజాస్వామికం ఉండజాలదనే సత్యాన్ని నేను మనవిచేస్తున్నాను. కాబట్టి ఎక్కడయినా అనుభవంలేక లోపాలు జరుగుతుంటే చెప్పండి. వాటిని సవరించ డానికి ప్రభుత్వం తప్పకుండా ప్రయత్నం చేస్తుందని మనవి చేస్తున్నాను. ప్రభుత్వంలోని అన్ని డిపార్టుమెంట్స్ కు యీ పంచాయితీరాజ్య కార్యక్రమాలమీద సంపూర్ణమైన అభిమానం, విశ్వాసం ఉన్నదని మనవిచేస్తున్నాను. ఇందులో నేను ఏ విషయాలైనా చెబితే, ఎవరినో బాధపెట్టాలనే ఉద్దేశంతో చెప్పినవి కావు, పంచాయితీ రాజ్యంమీద ఉన్న విశ్వాసంతో చెప్పినవేగాని, వ్యక్తిగతంగా ఎవరినో బాధపెట్టాలనే ఉద్దేశంతో

చెప్పినవి కావని మనవిచేస్తూ, యీ కట్ మోషన్స్‌ను ఉపసంహరించుకొంటారని ఆశిస్తూ, యీ డిమాండ్స్ అంగీకరించవలసిందిగా కోరుతూఉన్నాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : విస్సన్నపేట ఇన్‌స్పెక్టర్‌ను ట్రాన్స్‌ఫర్ చేశారని మంత్రిగారు చెప్పారు. వారు సెలవు పెట్టారు. తిరిగి సెలవ అనంతరం వారిని అక్కడే రి-పోస్ట్ చేశారు. వారింతవరకు ట్రాన్స్‌ఫర్ కాలేదు. పోయిననెల 15 వ తారీఖు వరకు ఆ ఎక్స్‌టెన్‌షన్ ఆఫీసర్ ఆ ఊళ్ళోనే ఉన్నాకని నాకు స్పష్టంగా తెలుసును. మంత్రిగారు ఇక్కడ ఇట్లా ఎందుకు చెబుతున్నారో అర్థం కావటంలేదు.

డాక్టర్ యం. చెన్నారెడ్డి : అధ్యక్షా, గవర్నమెంట్ రికార్డ్స్‌బట్టి చూస్తే— ఆయన లీవ్ మీద పోయినట్లు ఉన్నది. నేను డిశంబరులో కృష్ణా జిల్లాకు వెళ్ళినప్పుడు కలెక్టర్‌ను, బి. డి. ఓ. ను కనుక్కొన్నాను. అతను లీవ్ మీద ఉన్నాడు. కాని, డ్యూటీలోమాత్రం లేడు. లీవ్‌లో అతడెక్కడుండాలనేది గవర్నమెంటు కంట్రోలు చేయడానికి ఉండదు. కాని, విశ్వేశ్వరరావుగారు చెప్పినట్లు ఆయన లీవ్ అయిపోగానే తిరిగి అక్కడే చేరినది నిజమైతే, దానిని తప్పకుండా విచారణచేసి, తగిన కఠినమైన చర్యలు తీసుకొంటామని మనవిచేస్తున్నాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : వడాలి కరపత్రం విషయంలో 58-59 లో ఐ. జి. గారు స్వయంగా వెళ్ళి చూసినదానిని, తిరిగి డి. ఐ. సి. ఇన్స్‌పెక్ట్ చేయమని అనటం ఏమిటో అర్థంకావటంలేదు. వారెందుకు సత్యాగ్రహం చేస్తున్నారో ఎంక్వయిరీ చేయిస్తారా? తర్వాత— ప్రణాళికలో చాలా ఖర్చుపెట్టామని చెప్పారు. మూడు సంవత్సరాలలో 155.55 కోట్లు ఖర్చుపెట్టగలుగుతామని మన ప్రణాళిక చెబుతున్నది. 305 కోట్ల రు. లలో 155 కోట్ల రూపాయలు మూడు సంవత్సరాలలో ఖర్చుపెడితే ఇంకా 150 కోట్లు మిగులుతాయి. ఆ డబ్బు రెండు సంవత్సరాలలో ఖర్చుపెట్ట గలుగుతామా ? దానికి మనం వేసిన ప్రణాళిక ఏమిటి ? ఈ మూడవ ప్రణాళికలోని మూడు సంవత్సరములలో అనుకొన్న పద్ధతిలో ప్రణాళిక అమలు జరగటం లేదనేది నా పాయింట్. ప్రణాళికకు సంబంధించిన టార్గెట్ మనం పూర్తిగా సాధించడం లేదనేది స్పష్టమవుతున్నది. దానిని గురించికూడ మంత్రిగారు సెలవివ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి (మైదారం) : వారి ఉపన్యాసం తరువాత ఏమి మాట్లాడినా అరుచికరంగానే ఉంటుంది. Nizam Sugar Factory లో Government Policy ప్రకారంగా production తగ్గిస్తున్నాము అంటే నాకేమీ అభ్యంతరంలేదు. రెండవది, 11% sugar recovery ఉన్నదని అన్నారు

కాని 10.6 recovery ఉన్నదని నాకు నమ్మకంగా తెలుస్తున్నది. అది సవరించు కుంటూరా లేక వారు అన్నమాట నిజమయితే అది ధృవపరిస్తే నేను తృప్తి పడుతానని పీ ద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : నామీద బాగా కోపం ఉందని చెప్పారు. కాని staff విషయంలో వారు గట్టి హామీ యిచ్చి, ఒకరికికూడ ఉద్యోగాలలో displacement జరగదు అని చెప్పినందుకు మరొకసారి thanks చెపుతున్నాను. నాకు relief యిచ్చారు. నాజోలికి ఎవరు రాకుండా చేశారు. చాలా సంతోషం. దీనికి సంబంధించిఉన్న నా cut motion ను withdraw చేసుకుంటున్నాను. Planning విషయంలో రు 305 కోట్లకుగాను work load ఎంత నడుపుతాము అనేది ప్రశ్న ఈ సంవత్సరం 61 కోటి నడపాలి. కాని మనం 55 కోట్లు నడుపుతాము ఈ మూడు సంవత్సరాలలో రు. 155 కోట్లు నడిపాము. నడపాల్సింది రు. 149 కోట్లు ఉన్నది. ఈ మూడు సంవత్సరాలలో యిది ఎట్లా సాధ్యం అనేది మాకు తోచకుండా ఉన్నది. వారికి ఆ confidence ఉంటే సంతోషమే. అది ఎట్లా నడుపుతారో తెలుసుకోవాలని కోరిక ఉన్నది.

శ్రీ వి. రామచంద్రరావు (మేడిచర్ల) : అధ్యక్షా, నేను ఒక serious allegation చేశాను. మినిస్టరుగారు ఎందుకో దానికి జవాబు యివ్వ లేదు. ఏవ్యక్తిని గురించి అయితే చేశానో అతను మినిస్టర్ గారి protection తీసుకొని నన్ను ఏ ఆఫీసర్ ఏమి చేయలేదు అనే ఒక విధమైన వాతావరణం అతను కల్పిస్తున్నాడు. దానిని గురించి వారు చెపితే బాగా ఉంటుంది అనుకుంటున్నాను. ఒక వ్యక్తికి సంబంధించిన విషయం.

మిస్టర్ స్పీకర్ : మీరు speech లో ఏదో విషయం చెప్పారు. చర్య తీసుకోవాలనే ఉద్దేశ్యం కూడ నాకు లేదని చెపుతూ వచ్చారు. That is what I remember.

శ్రీ వి. రామచంద్రరావు : దానిని పాటించినట్లయితే ఫరవాలేదు. వతన్ transfer చేయకూడదని Supreme Court decision ఉన్నది. అయినప్పటికి transfer అయినట్లు, authorised గా president క్రింద continue కావడము, ఇప్పటికి కూడ continue అవుతున్నాడు కొన్ని misappropriation charges అతనిపై ఉండడము, enquiry జరిగిన తరువాత డెప్యూటీ తహసిల్దారు వెళ్ళి, investigation చేసేటప్పుడు complainant statement తీసుకుంటే, ఈ statement ఎందుకు యిచ్చారు, యిట్లా యివ్వకూడదు అని వాళ్ళను భయపెట్టడము యివన్నీ జరుగుతున్నాయి కాబట్టి దానిని గురించి చెబితే మంచిగా ఉంటుంది. ఒక వేళ అనవసరం అంటే నాకేమీ అభ్యంతరం లేదు.

శ్రీ జి. సి. వెంకన్న : మంత్రిగారు Community development funds గురించి చెప్పారు. మేము చెపుతూ ఉండేది community development funds కాదు. Other departments నుంచి L. D. works కు drinking water supply కొరకు allotment చేస్తున్నారు. అవి జనవరి ఫిబ్రవరిలలో వస్తున్నాయి. Agricultural loans కూడ ఆలస్యంగా వస్తున్నాయి. మేము చెపుతున్నది community developments గురించి కాదు. Social welfare department funds యిస్తున్నారు. అవి మార్చి అయిపోయిన తరువాత draw చేసుకోవడం జరుగుతోంది. అవి ఏప్రిల్, మే, జూన్ వరకు పంపకం జరుగుతూనే ఉంటుంది. ప్రతి సంవత్సరం యిట్లాగే జరుగుతూ ఉంటుంది. అది అందరకు తెలిసిన విషయమే అనుకుంటాను. ఆ విధంగా జరగకుండా చూడాలని, జనవరి, ఫిబ్రవరి నెలలో release చేయడం కాకుండా జూన్, జూలై నెలలలోనే వచ్చేటట్లు చేయాలనికోరుతున్నాను General funds అనేవి ప్రతి పంచాయతీ సమితిలో ఉంటుంది. Population basis పైన per head 25 n. p.. 30 n. p. ఈ విధంగా యిస్తున్నారు. అది General fund కు చాలదు. Area పెద్దదిగా ఉంటుంది. Defunct District Board కాలంలో ఉండే పంచాయితీ hospitals కు maternity centres కు మందులు general funds లో నుంచి యివ్వాలి, Area ఎంత ఉన్నది? అది developed area యా లేక non-developed area యా అనేది ఆలోచన చేయాలి, Defunct District Board లో ఎన్ని ఉన్నాయి, ఎన్ని maternity centres ఉన్నాయని చూస్తే ఈ general fund చాలి తక్కువ అవుతుంది కాబట్టి అదనంగా allotment యివ్వడానికి ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుతున్నాను.

*Sri Ramachandrarao Deshpande :* During the course of his reply, in connection with the construction of roads in Telangana, the hon. Minister has tried to create an impression before the House that the litigation that came before the Court was the result and outcome of the differences between the Panchayat President and myself which is not a fact. I would like to clear for the information of the House also that when the aggrieved party put representations to the Panchayat Samithi President and Zilla Parishad and his representations repeatedly failed. then only the party went to court and there was subse-

quent litigation. On the other hand when I was asked to reconcile the matters by the Collector and the R.D.O. I tried to reconcile and then it was the Panchayat President only who said it was not possible. The second point is I am glad. Sir, that the hon. Minister has made an assurance that necessary arrangements would be made for the education of the Marathi students in Narayankhed, but I would like to state that there are more than 20 villages where necessary arrangements for the Marathi medium are to be made and I would be glad if he makes an assurance to that effect also.

శ్రీ పి. గున్నయ్య అధ్యక్షా, మంత్రిగారు ప్రకటన చేయడంలో అన్నీ చేశారు చాల సంతోషం. అభినందించవచ్చు కాని M. L. A. లకు మటుకు సమితులలో meeting నోటీసులు సరిగా పంపడం లేదు. కమిటీలు ఉన్నాయి. ఒక కమిటీకి కూడ M. L. A. లను పిలవరు, రెండు ఏళ్ళు అయింది మాసమితి నడుస్తున్నది. ఒక్క రోజున కూడ నేను attend అవలేదు, ఇది పూజ్యులు మంత్రిగారికి చెపితే తప్పకుండా చేస్తాము అన్నారు. ఇటుపైన అయినా తప్పనిసరిగా అన్ని కమిటిలలో M. L. A. లను పిలిచేటట్లు, Meeting కు సకాలంలో నోటీసులు కూడ అందేటట్లు చేయమని కోరుతున్నాను. పూజ్యులు మంత్రిగారు మంచి ప్రకటన చేస్తారని దేశమంతా అనుకొంటున్నారు. ఒక నియోజకవర్గం ఒక సమితి చేస్తారని అనుకుంటున్నారు. ఆ విషయం కూడ ప్రకటన చేయాలి. మంత్రిగారు చక్కని సలహా యిచ్చి ఆంధ్ర దేశం పెంపొందింప చేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : మంత్రిగారు reply యిస్తూ సుబ్బారావుకు సంబంధించిన case ఒకటి represent చేయబడింది, అది enquiry అయినా దగ్గరకు file వచ్చింది అన్నారు. అంటే మేము అతి త్వరితంగా enquiry చేస్తున్నా మరియూ వారి ఉద్దేశ్యం లేక మీరు చేసిన representation తప్పుగా ఋజువైనది అనడమా ? అది ఏమిటో నాకు అర్థం కాలేదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : Andhra areaలో ముఖ్యంగా కృష్ణా జిల్లాలో Muslim boys ఎక్కువగా ఉన్నచోట Urdu schoolsకు teachers దొరకక రెండు సంవత్సరాలైంది. దరఖాస్తు పెట్టుకున్నారు. అవి అట్లాగే pendingలో ఉన్నాయి. సమితి దగ్గరనుంచి representations వెళ్ళాయి Public

కూడ represent చేశారు. దాని విషయంలోకూడ ప్రభుత్వం సమాధానం చెప్పా లని కోరుతున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : Village level workers ఎవరికి నియోగ్యం కలగదు అని చెప్పారు బాగానేఉన్నది. అందులో qualified people అందరికిని Panchayat officers, Executive officersగా వేసుకునేందుకు యత్నం చేస్తారా? గున్నయ్యగారు చెపితే నాకు జ్ఞాపకం వచ్చింది. లోకం అంతా అనుకుంటు న్నారట నియోజకవర్గం అంతా ఒక సమితిక్రింద చేస్తే బాగా ఉంటుందని. మరొకటి కూడ అనుకుంటున్నారు. నియోజకవర్గంలోనుంచి వచ్చిన శాసనసభ్యుడినే సమితి ప్రెసి డెంట్, ex-officioగా చేస్తే బాగా ఉంటుందని.

శ్రీ పి. శేషావతారం : పాలకొల్లు పంచదార ఫాక్టరీకి కేటాయించిన Sugar cane cess విషయంలో చెరుకు ఉత్పత్తి చేయనటువంటి ప్రాంతానికే మొత్తమంతా allot చేయబడిందని మనవిచేశాను. ఆ సందర్భంలో 2 లక్షల 30వేల రూపాయలు allotment ఉన్నదానికి రు.7 లక్షల వరకు commitment చేశారు. Future yearsలో చెరుకు పండించే ప్రాంతాలలో రోడ్ల నిర్మాణానికి లేకుండా ఈ commitment అడ్డం వస్తుంది. కనుక జిల్లాపరిషద్ వారు చేసిన commit-mentను మంత్రిగారు సరిదిద్దుతారా అని అడుగుతున్నాను.

శ్రీ కాకాని వెంకటరత్నం (వుయ్యూరు) : 'మంత్రిగారు పిచ్చుకపై బ్రహ్మా స్త్రమా?' అన్నారు. పిచ్చుకపై బ్రహ్మాస్త్రమేమీకాదు. ఒక గ్రామంలో మూడు సంవత్సరాలుగా పనిచేయకుండావుండి, ఒక్క దమ్మిడీకూడా వసూలు చేయకుండా, డిపార్టుమెంటువారు ఎన్నిసార్లు వెళ్లినా కనబడకుండా వున్నవారిపై చర్య తీసుకుంటే ఏవిధంగా దానిపై stay యివ్వడం న్యాయమో నాకు తెలియడంలేదు. అది సమంజస మనుకుంటే అందుకు నాకు అభ్యంతరం లేదు. ఇందులో కోపం, తాపం అనేదేమీలేదు. తప్పుచేస్తున్నవారిపై తప్పక చర్యతీసుకోవాలనేదే నా వుద్దేశం.

డాక్టర్ యం. చెన్నారెడ్డి : గౌరవసభ్యులు తెలిపిన విషయాలన్నింటికి జవాబు చెప్పాలంటే చాలా సమయం పడుతుంది. క్లుప్తంగా మనవిజేస్తాను. వావిలాల గోపాల కృష్ణయ్యగారు ప్రణాళికలగూర్చి చెప్పారు. మనకు మొదటి రెండు పంచవర్ష ప్రణా ళికల అనుభవం ఉంది. డబ్బురాగానే స్కీములన్నీ చక్కని రూపొందుతో నడుస్తాయి. శ్రీశైలం, పోచంపాడువంటి ప్రాజెక్టులున్నాయి. ఎలక్ట్రిసిటీ స్కీములు, డైవర్షన్ స్కీములకు సంబంధించి 7075 కోట్లు అంటున్నారుగాని అంతకంటే అదనంగా ఖర్చు పెట్టుకోవచ్చును. అయితే యీ సంవత్సరాంతమువరకు 22 కోట్ల రూపాయిలకంటే

అదనంగా రాష్ట్రవనరులను పెంచడానికి వీలులేకపోవడంవలన టాక్సులు ఎక్కువ అవుతున్నవి. చివరి రెండు సంవత్సరాలలో మనం 48% ఖర్చు పెట్టుకోవాలని నేను మొదట చెప్పాను. నా శాఖకు సంబంధించినంతవరకు టాక్సుద్వారాగాని, యితరంగాగాని యింకా అదనంగా ఎన్నికోట్లు వచ్చినా ఖర్చుపెట్టడానికి తయారుగా వున్నామనే హామీకూడా నేను యివ్వగలను.

వందేమాతరం రామచంద్రారావుగారు అన్నారు, నా ప్రొటెక్షన్‌తో ఏమో చేస్తున్నారని. ఆ వివరాలన్నీ నాకు లిఖితపూర్వకంగా పంపితే విచారణ చేస్తానని మనవిజేస్తున్నాను. సభ్యులు యిప్పుడు యిచ్చే సమాచారమే తీసుకుని విచారణతో ముందుకు వెళ్ళమన్నా వెడతాను. దేశపాండేగారు రోడ్ల యిబ్బందిగూర్చి చెప్పారు. పంచాయితీ ప్రెసిడెంటుకూడా ఏమీ చేయడానికిలేదు, కోర్టు స్టే ఆర్డరువుండే, తెలంగాణా రోడ్ల డెవలప్‌మెంటు విషయమై చెప్పాను. మరాఠీ స్కూలుగూర్చి చెప్పారు. లిఖితపూర్వకంగా మీరు వ్రాస్తే నేను అక్కడవున్న యిబ్బందులన్నీ కనుక్కుంటాను. గున్నయ్యగారు, విశ్వనాథంగారు ఒకేజిల్లాకు చెందినవారు. నియోజక వర్గాలగూర్చి బ్లాకులగూర్చి తెలియజేశారు. Constituency in the changing future నియోజకవర్గం, తాలూకా, బ్లాకు యీ మూడింటిని దృష్టిలో వుంచుకుని ప్రభుత్వం ఆలోచిస్తుందని మనవిజేస్తున్నాను. ఇది యీరకంగా జరుగుతుందనిమాత్రం statement యిచ్చేస్థితిలో లేననిమాత్రం మనవిజేస్తున్నాను. Village level worker పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ప్రమోట్ కావడానికి అవకాశమున్నది. ఇదివరకు కొన్ని ప్రమోషన్స్ యిచ్చాము. పదహారుమందిని కేంద్రప్రభుత్వంలో ట్రైనింగ్ కొరకు పంపించాము. వారు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ కావడానికి అవకాశ మున్నదని మనవిజేస్తున్నాను. ఇక జనరల్ ఫండ్సు పెంచాలనే విషయంవుంది. ప్రైమరీ హెల్త్ సెంటర్సులో సంవత్సరానికి 20వేలనుండి 29వేలవరకు యివ్వడానికి ప్రభుత్వం నిర్ణయించింది. Finance Department వారు ఒప్పుకున్నారు మిగిలినవాటికి సంబంధించికూడ ఫిగర్సు వున్నాయి. తక్కావీ ఋణాలు యివ్వడంలో ఆలస్యం జరుగుతున్నమాట నిజమే. ఆ ఆలస్యాన్ని తగ్గించడానికి వ్యవసాయశాఖవారు శ్రద్ధ తీసుకుంటున్నారు. అదికూడా సాధ్యమవుతుందని నేను మనవిజేస్తున్నాను.

*Mr. Speaker* : The question is :

To reduce the allotment of Rs. 5,96 54,000 for Community Development projects, National Extension Service and Local Development works by Rs. 100/-

విశాఖపట్నం జిల్లాలో అన్‌ట్రెయిన్డు టీచర్సును ఉద్యోగాలలోఉంచి, ట్రెయిన్డు టీచర్సును ఊస్టింగు చేసినందుకు.

To reduce the allotment of Rs. 5,96,54,000 for Community Development projects, National Extension Service and Local Development works by Rs. 100/-

విశాఖపట్నం జిల్లా అచ్యుతాపురం పంచాయితీ సమితిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రము రాంబెల్లిలో నెలకొల్పాలని ప్రభుత్వం ఆర్డరు చేసింది. ముఖ్యమంత్రి మారడంతో, ఆర్డరు రద్దుపరచి, ఆ ఆరోగ్య కేంద్రము అచ్యుతాపురంలో నెలకొల్పాలని ఆర్డరు చేయబడినది దానిపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్ పిటిషను దాఖలు చేయబడెను. ఈ విషయంలో యింకను హైకోర్టు జడ్జిమెంటు యివ్వలేదు, కోర్టు 'స్టే' ఆర్డరు లేకపోవడంచేత తాత్కాలికంగా రాంబెల్లిలో పి. హెచ్. సి. నెలకొల్పారు. హైకోర్టులో కేసు తేలిన తరువాత స్థిరభవనాలు కట్టడము సరిఅయినది. ఒకవేళ స్థిరకట్టడాలు కట్టిన స్థలమునకు వ్యతిరేకముగా కోర్టు జడ్జిమెంటు వచ్చిన, ప్రభుత్వ, ప్రజల ధనము వృథా అవుతుంది. ఇలాంటి పరిస్థితులలో స్థిరభవనము కట్టుటకొరకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆమాత్యులొకరు రాంబెల్లిలో పునాదిరాయి వేసిన చర్య. గర్హించుటకు.

To reduce the allotment of Rs. 5,96,54,000 for Community Development Projects, National Extension Service and Local Development works by Rs. 100/-

షుగర్ కేన్ సెస్ స్కీం నుండి రోడ్లకొరకు ఖర్చుపెట్టు డబ్బునుండి, విశాఖపట్నం జిల్లాలో, పంచదార ఫ్యాక్టరీలకు చెఱకు సరఫరాచేయు గ్రామాలరోడ్డు రిపేరు చేయకుండా, మరియు నిర్మించకుండా ఫ్యాక్టరీ ఒక్క టన్నూ చెరకయిన రాని గ్రామాల రోడ్లకయి ఆ డబ్బు వెచ్చించినందుకు.

To reducc the allotment of Rs. 5,96,54,000 for Community Development projects, National Extension Service and Local Development works by Rs. 100/-

విశాఖపట్నం జిల్లాలోని కొన్ని పంచాయితీ సమితులలో ముఖ్యంగా కశింకోట పంచాయితీ సమితిలో సమితి ప్రెసిడెంటు తన యిష్టము వచ్చినవారికి యిచ్చుటకు గ్రామాలకు సరఫరాచేసే రసాయనిక ఎరువులలో వందకుపైగా ఆమోనియం సల్ఫేటు బస్తాలు ప్రతి కోటాలోను మినహాయించి రాజకీయ ప్రయోజనాలకు

ఉపయోగించే విషయం. అసెంబ్లీలో ప్రభుత్వ దృష్టికి, విశాఖపట్నం జిల్లా పరిషత్ సమావేశాలలో కలెక్టరుగారి దృష్టికి తీసుకొనివచ్చినను, తగు చర్య తీసికొననందుకు.

To reduce the allotment of Rs. 5,96,54,000 for Community Development projects, National Extension Service ann Local Development works by Rs. 100/-

తణుకు తాలూకా వడ్లూరు గ్రామ పంచాయితీ భవన నిర్మాణంకొరకు తనవంతు 50 శాతము యిస్తూ మిగిలిన 50 శాతము గ్రాంటుకు జిల్లా పరిషత్‌ను కోరగా నిరాకరించబడినందులకు.

To reduce the allotment of Rs. 5,96,54,000 for Community Development projects, National Extension Service and Local Development works by Rs. 100/-

విశాఖ జిల్లా పరిషత్‌ను పాయికరావుపేటలో పంచాయితీ and protected water supply చేయలేని ప్రభుత్వ అశ్రద్ధను చర్చించుటకు.

To reduce the allotment of Rs. 5,96,54,000 for Community Development projects, National Extension Service and Local Development works by Rs. 100/-

For not taking action against the Gram Panchayat Sarpanch of Thippanapalli, Kothagudem Taluq, Khammam District who misappropriated amounts payable to Harijans towards construction of houses.

The cut motions were negatived.

*Mr. Speaker* : The question is :

To reduce the allotment of Rs. 5,96,54,000 for Community Development projects, National Extension Service and Local Development works by Rs. 100/-

దేశాన్నంతటినీ ఐక్యపరచవలసిన యీ తరుణంలో ప్రస్తుతం దేశంలో అమలునందున్న అత్యవసర పరిస్థితి చట్టాన్ని తమ పార్టీ ప్రయోజనాలకు వినియోగించుకుంటువున్న పద్ధతిని, యిది గ్రామాలలో రక్షణ కమిటీలు, గ్రామరక్షణ కమిటీలు,

ఏర్పాటుచేయుట, వాటికి కమాండరులను ఏర్పాటు చేయుటలో తమ పార్టీ వ్యక్తులనే వరి వరి వేయుట ఆ ప్రాంతాలలో ప్రజలచే ఎన్నుకోబడిన వారిని పట్టుదలగా బయట వుంచుట మొదలైన జాతీయైక్యతా విచ్ఛిన్న కార్యకలాపాలను మానుకొనమని చెప్పుచూ అందుకు విచారము తెలుపుటకు.

The cut motion was negatived.

*Mr. Speaker* : The question is :

To reduce the allotment of Rs. 5,96,54,000 for Commuinity Development projects, National Extention Service and Local Development works by Rs. 100/-

తణుకు తాలూకా ఉండ్రాజవరం గ్రామ హరిజనులు శ్రమదానం తదితర మెటీరియల్ కలిసి 50 శాతము సహాయం స్కూలు నిర్మాణంకొరకు యిస్తామని ముందుకొచ్చినా జిల్లా పరిషత్ తగినంత గ్రాంటునివ్వ నిరాకరించినందులకు.

To reduce the allotment of Rs. 5,96,54,000 for Community Development projects, National Extention Service and local Development works by Rs. 100/-

రాష్ట్రీయ మొత్తంపై రాజకీయ కక్షలతోటి తదితర వ్యక్తిగత కక్షలను దృష్టినందుంచుకొని జిల్లా పరిషత్ బ్లాక్ సమితిలలో ఉపాధ్యాయులను విచక్షణారహితంగా బదిలీలు చేసినందులకు.

To reduce the allotment of Rs. 5,96,54;000 for Community Development projects, National Extension Service and Local Development works by Rs. 100/-

తణుకు తాలూకా. పాత గ్రామ పంచాయితీ, పంచాయితీ బోర్డు నిర్మాణం నిమిత్తం ప్రభుత్వపు అసలు మినహా స్థలముకొరకు పెట్టుకున్న అర్జీ తీర్మానం నేటికి ప్రభుత్వం ఆమోదించక స్థలం కేటాయించనందులకు.

To reduce the allotment of Rs. 5,96,54,000 for Community Development projects, National Extension Service and Local Development works by Rs. 100/-

పంచాయితీ సమితి, జిల్లా పరిషత్తు ఎన్నికలో ప్రత్యక్ష ఎన్నిక పద్ధతి ప్రవేశ పెట్టనందుకుగాను చర్చించుటకుగాను.

The cut motions were negatived.

*Mr. Speaker* : The question is :

To reduce the allotment of Rs. 5,96,54,000 for Community Development projects, National Extension Service and Local Development works by Rs. 100/-

నల్లగొండ జిల్లాలోని జిల్లా పరిషత్తు ఆధ్వర్యమును తెలంగాణ ఫండ్‌నుండి మంజూరి అయిన రోడ్డు నార్కెట్‌పల్లినుండి మోత్కూరు వరకు 1962 చివరిలో మట్టి రోడ్డు వేశారు. మధ్య మధ్య మట్టిపనిగూడ పూర్తికాలేదు. కాని యీ రోడ్డు పూర్తి చేయకుండా యీ తెలంగాణ డబ్బుతో కొత్తరోడ్ను తీసుకొని పని ప్రారంభించినందుకు.

The cut motion was negatived.

*Mr. Speaker* : The question is :

To reduce the allotment of Rs 5,96,54,000 for Community Development projects, National Extension Service and Local Development works by Rs. 100/-

To bring to the notice of the Government the failure of education department to provide education to the children in mother tongue, particularly in Marathi to the Marathi speaking children in Narayankhed Taluk of Medak District especially when the Government policy is very clear in this regard.

To reduce the allotment of Rs. 5,96,54,000 for Community Development projects, National Extension Service and Local Development works by Rs. 100/-

To bring to the notice of the Government the failure to provide the minimum necessary furniture to the Voluntary and Primary Schools particularly in Narayankhed Taluk of Medak district and to impress upon the Government that transfers of teachers on so called political grounds very often by the Panchayath Samithis be strictly stopped in the interest of the education of the children.

The cut motions were negatived.

*Mr. Speaker:* The question is:

To reduce the allotment of Rs. 38,96,400 for other miscellaneous Social and Developmental organisation by Rs. 100/-

To critise the Government for not allowing the departmental Socio-Economical Survey and allowing other agencies to do so.

The cut motion was negatived.

*Mr. Speaker* : The question is :

"That the Government be granted a sum not exceeding Rs, 5,96,54,000 under Demand No.XXV - Community Development Projects, National Extension Service and Local Development works."

"That the Government be granted a sum not exceeding Rs. 38,96,400 under Demand No. XXVII - Other Miscellaneous Social and Developmental Organisations."

The motion was adopted and the Grants made.

*(Mr. Deputy Speaker in the Chair)*

*DEMAND No. XVII - EDUCATION Rs. 22,49,23,000.*

*Mr. Deputy Speaker :* Now, the hon. Minister for Education will move Demand No. XVII – Education.

*Sri P. V. G. Raju :* Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 22,49,23,000 under Demand No. XVII–Education.

*Mr. Deputy Speaker :* Motion moved:

*Sri P. V. G. Raju :* I will speak at the end, Sir.

*Mr. D puty Speaker :* The hon. Members may move their cut Motions.

*Sri K. V. Narayana Reddy :* Sir, I move:

To reduce the allotment of Rs. 22,49,23,000 for Education by Rs. 100/-

To impress upon the Government to introduce the syllabus of Textile education in the industrial schools.

*Mr. Deputy Speaker :* Cut motion moved.

*Sri M. Pitchiah:* Sir, I beg to move :

To reduce the allotment of Rs. 22,49,23,000 for Education by Rs. 100/-

To express disagreement for the policy of the Government in introducing English language from III Class in the Elementnry Schools in the State now,

To reduce the allotment of Rs. 22,49,23,000 for Education by Rs. 100/-

To express dissatisfaction and disagreement of the massive retrenchment of Elementary School teachers in the state now.

To reduce the allotment of Rs. 22,49,23,000 for Education by Rs. 100/-

To urge on Government for the implementation of revised pay scales to the non-teaching staff working in all the Private Colleges in the State.

To reduce the allotment of Rs. 22,49,23,000 for Education by Rs. 100/-

For the unnecessary shifting of Annareddipalem Harijan Elementary School and causing inconvenience to the school-going children of Harijans of the village, Kovur taluk, Nellore district and urge on Government to retain the same in the Harijanapalem itself.

*Mr. Deputy Speaker* : Cut motions moved.

*Sri T. Chenchiah:* Sir, I beg to move:

To reduce the allotment of Rs. 22,49,23,000 for Education by Rs. 100/-

For not supplying the text-books adequately and in time to the Parchur Panchayat Samithi, Guntur district.

*Mr. Deputy Speaker* : Cut motion moved.

*Sri M. Pitchiah:* Sir, I beg to move:

To reduce the allotment of Rs. 22,49,23,000 for Education by Rs. 100/-

నెల్లూరు జిల్లా, కనిగిరి తాలూకా, తాళ్ళూరుమజరా ఎనిమిరెడ్డివారి పల్లెలో 300 లకు పైగా జనాభావున్నప్పటికిని ఆ గ్రామములో ఎలిమెంటరీపాఠశాల నెలకొల్పక పోవు విధానమును విమర్శించుటకు.

To reduce the allotment of Rs. 22;49,23,000 for Education by Rs. 100/-

ఆర్జించే మగవారు లేక, కుటుంబపోషణకు మరోమార్గంలేక ఉపాధ్యాయవృత్తితో నయినా కుటుంబపోషణ చేయవచ్చునే ఆశతో, 8వ తరగతి పబ్లిక్ పరీక్షకు ప్రైవేటుగా హాజరుఅయి ప్యాసయిన స్త్రీలకు, హయ్యరుగ్రేడు టీచరు ట్రయినింగుకు సీట్లు యిచ్చుటలో ప్రిఫరన్సు యివ్వనందుకు.

*Mr. Deputy Speaker* : Cut motions moved.

*Sri B. Dharmabhiksham:* Sir, I beg to move:

To reduce the allotment of Rs. 22,49,23,000 for Education by Rs. 100/-

ప్రాంతీయభాషలో విద్యాబోధనజరుపుటకు అవసరమైనచర్యలు తీసుకోకపోవటం గురించి చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 22,49,23,000 for Education by Rs. 100/-

మూడవతరగతినుండి ఆంగ్లబోధన ప్రవేశపెట్టడంద్వారా ప్రాంతీయభాషలో విద్యగరపు పద్ధతిని వెనుకకునెట్టు విధానమును చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 22,49,23,000 for Education by Rs. 100/-

అత్యవసరపరిస్థితుల పేరుతో అధ్యాపకుల రిట్రెంచిమెంటుచేయు ప్రభుత్వం విధానమునుగురించి చర్చించుటకుగాను.

*Mr. Deputy Speaker* : Cut motions moved.

*Sri P. Parvatha Reddy:* Sir, I beg to move:

To reduce the allotment of Rs. 22,49,23,000 for Education by Rs. 100/-

ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులసంఖ్య తగ్గించి (60) మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయునిచొప్పున నియమించుటవల్ల పాఠ్యబోధనాపద్ధతి చెడిపోయినందుకు చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 22,49,23,000 for Education by Rs. 100/-

బీదవిద్యార్థులకు స్కాలర్ షిప్పులు సకాలములో యివ్వకపోవడంగురించి చర్చించుటకుగాను.

విద్యార్థులకు (టెక్స్టుబుక్సు) పుస్తకాలు సకాలంలో అందించకపోవడంగురించి చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 22,49,23,000 for Education by Rs. 100/-

ప్రాథమిక పాఠశాలలో నిర్బంధ విద్యావిధానము అమలుజరుపుటలో విఫలత చెందినందున చర్చించుటకు.

To reduce the allotment of Rs. 22,49,23,000 for Education by Rs. 100/-

బీదవిద్యార్థులకు మధ్యాహ్నభోజనము ఏర్పాటుచేయుటలో ప్రభుత్వము విఫలత చెందుటగురించి చర్చించుటకుగాను.

*Mr. Deputy Speaker* : Cut motions moved.

*Sri K. L. Narasimha Rao:* Sir, I move:

To reduce the allotment of Rs. 22,49,23,000 for Education by Rs. 100/-

For not reserving any seats for the adult destitute women passing in the condensed courses into higher grade teachers training schools every year.

*Mr. Deputy Speaker* : Cut motion moved.

*Sri V. Visweswara Rao:* Sir, I beg to move:

To reduce the allotment of Rs. 22,49,23,000 for Education by Rs. 100/-

పాలిటెక్నిక్ కాలేజెస్‌లోవున్న సీనియర్ డిమానుస్ట్రేటర్సు, అసిస్టెంటు లెక్చరర్సుకు తక్కువజీతాలు, అదే కేటగిరీలలోయున్న జూనియరులకు ఎక్కువగాయున్న

జీతాల వ్యత్యాసాలను తొలగించుటకు చర్యలు తీసుకోక అసంతృప్తి కారణమవుతున్న పరిస్థితులగురించి.

To reduce the allotment of Rs. 22,49,23,000 for Education by Rs. 100/-

Zilla Parishads, Panchayat Samithis చాలా ఎక్కువగా ట్రాన్స్ఫర్సు చేస్తున్నవి. అంతేగాక సంవత్సరమధ్యలో కూడా ఉపాధ్యాయులను, విద్యార్థులకు యిబ్బంది కలిగించేటట్లుగా జరుగు ట్రాన్స్ఫర్సును ఆపుటకు తగినచర్యలు తీసుకోకపోవుటనుగురించి.

To reduce the allotment of Rs. 22,49,23,000 for Education by Rs. 100/-

ఉపాధ్యాయులలో ఏర్పడు నిరుద్యోగ నివారణను తొలగించుటకున్నూ, కంపల్సరీ విద్యా విధానమును విస్తరింపచేయుటకు తగినచర్యలు తీసుకోకపోవుటనుగురించి.

To reduce the allotment of Rs. 22,49,23,000 for Education by Rs. 100/-

1. పాలిటెక్నిక్‌లో ఫ్రూట్ అండ్ ఫుడ్ సబ్జక్ట్సును ప్రారంభించక పోవుటను గురించి.

2. వీవింగ్ టెక్నాలజీని ప్రారంభించకపోవుటనుగురించి.

3. లెదర్ టెక్నాలజిని ప్రారంభించకపోవుటనుగురించి.

To reduce the allotment of Rs. 22,49,23,000 for Education by Rs. 100/-

ఎలిమెంటరీ విద్యావిధానంను జాతీయంచేయాలనే విధానంను మార్చి తిరిగి ప్రైవేటు స్కూల్సును ప్రోత్సహించు విధానంనుగురించి.

To reduce the allotment of Rs. 22,49,23,000 for Education by Rs. 100/-

ఇంగ్లీషుభాషను 3 వ క్లాసునుండి ప్రవేశపెట్టు విధానంనుగురించి.

To reduce the allotment of Rs. 22,49,23,000 for Education by Rs. 100/-

అన్ని దశలలోను ప్రాంతీయభాషలో విద్యావిధానంను పెంపొందించుటకు అవసర చర్యలు తీసుకోకపోవుటనుగురించి.

*Mr. Deputy Speaker :* Cut motions moved.

*Sri K. Ramachandra Reddy:* Sir, I beg to move.

To reduce the allotment of Rs. 22,49,23,000 for Education by Rs. 100/-

ఉపాధ్యాయులకు నెలలతరబడి జీతాలు యివ్వనందుకు ఖండించడానికి.

To reduce the allotment of Rs. 22,49,23,000 for Education by Rs. 100/-

ప్రాథమికతరగతుల టెక్స్టుబుక్కు ప్రతిసంవత్సరము పాఠశాలలు ప్రారంభము అయిన కాలములో అందించే ఏర్పాట్లుచేయుటలో ప్రభుత్వము అపజయము పొందుతున్నందుకు.

*Mr. Deputy Speaker :* Cut motions moved.

*Sri Vavilala Gopalakrishnayya:* Sir, I beg to move.

To reduce the allotment of Rs. 22,49,23,000 for Education by Rs. 100/-

To impress upon the Government to provide funds to acquire the Town Hall Buildings for the State Regional Library, Guntur.

To reduce the allotment of Rs. 22,49,23,000 for Education by Rs. 100/-

To criticise the Government for not providing the funds for the quarters of the teachers in the rural areas.

To reduce the allotment of Rs. 22,49,23,000 for Education by Rs. 100/-

To impress upon the Government to arrange to open an Industrial shool at Sattenapalli.

To reduce the allotment of Rs. 22,49,23,000 for Education by Rs. 100/-

To impress upon the Government to implement the recommendation of the Sub-Committee on Basic Education headed by Sri Gopalrao Ekbote.

To reduce the allotment of Rs. 22,49,23,000 for Education by Rs. 100/-

To impress upon the Government to provide more money for Nuclear Research at Andhra University.

To reduce the allotment of Rs. 22,49,23,000 for Education by Rs. 100/-

To impress upon the Government to arrange to open Evening College classes in Guntur.

To reduce the allotment of Rs 22,49,23,000 for Education by Rs. 100/-

To criticise the action of the Government in withholding the final grant of the teachers of the Sri Sraddananda Harijan Colony Higher Elementary School, Tenali since 1960 request to expedi te the payment.

To reduce the allotment of Rs. 22,49,23,000 for Education by Rs. 100/-

To criticise the Government for not providing funds for (1) Opening of Branch Library in the State by Local Library Authority (2) Deputation of candidates for training in Library science at Andhra University.

To reduce the allotment of Rs. 22,49,23,000 for Education by Rs. 100/-

To impress upon goverment to give the pay scales as is given to the B. Eds to Telugu Pandits also.

To reduce the allotment of Rs. 22,49,23,000 for Education by Rs. 100/-

To criticise the Government for introducing English from the III Class.

To reduce the allotment of Rs. 22,49,23,000 for Education by Rs. 100/-

To criticise the Government for abolishing the Basic Training College at Pentapadu while the Government advocating basic education.

To reduce the allotment of Rs. 22,49,23,000 for Education by Rs. 100/-

To impress upon the Government to start residential school in Rural Areas.

To reduce the allotment of Rs. 22,49,23,000 for Education by Rs. 100/-

To criticise the Government for not making the text books available even for months together.

To reduce the allotment of Rs. 22,49,23,000 for Education by Rs. 100/-

To criticise the Government to postpone the Election of the Chairman of the West Godavari District Local Library authority.

To reduce the allotment of Rs. 22,49,23,000 for Education by Rs. 100/-

To impress upon the Government to expedite the starting of Nagarjuna University at Guntur as a fourth University envisaged in the third five year plan.

To reduce the allotment of Rs. 22,49,23,000 for Education by Rs. 100/-

To impress upon the Government to provide Music Teachers where girl students are in good number in the Higher Elementary Schools.

To impress upon the Government to start post-graduate classes in Guntur town as a prelude to the starting of the Nagarjuna University at Guntur.

To reduce the allotment of Rs. 22,49,23,000 for Education by Rs. 100/-

To impress upon the Government to recognise children schools coaching for Metric Examination and may be given grant as to ammenities are not sufficient to them.

*Mr. Deputy Speaker:* Cut motions moved.

శ్రీ పి. వి. శివయ్య (వినుగొండ) : అధ్యక్షా, గౌరవనీయ మంత్రిగారు సుమారుగా 22 కోట్ల రూపాయలు విద్యాశాఖ పద్దుక్రింద ఖర్చుకావాలని కోరారు. వారు ఒక ఉపన్యాసం సభ్యులకు అందించారు. ఆ సంవత్సరానికా సంవత్సరం డబ్బు కోట్లో, అరకోటో ఎక్కువ ఖర్చవుతోంధిగాని, ఏ సంవత్సరానికా సంవత్సరం మొత్తం బడ్జెటు ఖర్చులో శాతంచూస్తే మాత్రం తగ్గుతూనేవుంది. దీనిని మనమంతా గ్రహించవలసివుంటుంది. 1961—62వ సంవత్సరంలో సుమారు 95 కోట్ల రూపాయలు మొత్తం బడ్జెటు ఖర్చు అయినప్పుడు విద్యాశాఖ క్రింద 22 పర్సంటు మాత్రమే ఖర్చు అయింది. ఆ తరువాత సంవత్సరం అది 19 పర్సంటుకు దిగిపోయింది. ఈ సంవత్సరం కూడా మొత్తం బడ్జెటు ఖర్చుతో విద్యాశాఖకు ఖర్చుపెట్టాలని కోరే మొత్తం చూస్తే ఆ వర్సంటేజి తగ్గిపోయింది. బడ్జెటు ప్రవేశపెట్టటప్పుడు నేషనల్ ఎమర్జన్సీ గురించి ఆర్థిక మంత్రిగారు చెప్పారు. ప్రతి డిమాండులోను అందువల్ల మార్పులుంటున్నట్లుగా చెప్పారు, నేషనల్ ఎమర్జన్సీపేరుతో ఎడ్యుకేషనుకు సంబంధించికూడ అదే విధంగా కోతలు—కట్ మోషన్స్ కాదు—ఖర్చులో కోతలు పెట్టడం జరిగింది. మంత్రిగారు........ "the goals of educational development and emphasis on

those Educational activities, which are designed to contribute to the defence effort."

........" unavoidable reductions have been effected in the plan provision. As a result, a number of teachers appointed under the scheme of Compulsory Primary Education have had to be retrenched, because no provision can be made to continue them in the reduced Education Plan ceiling for 1963-64 as laid down by the Adviser, Planning Commission" అన్నారు.

వాటిమీద దృష్టి పెట్టుకొని మిగిలిన వాటన్నిటిలో కోతలు పెట్టవలసివస్తుం దన్నారు.

" No new building construction can be taken. Similarly no expansion of primary, secondary or college education is invisaged in 1963-64. Nor is there any proposal to upgrade high schools into higher secondary or multi—purpose pattern. However, opening of higher sections and introduction of shift systcm will be permitted wherever possible......." 1963-64లో యూనివర్సిటీ లెవెల్‌లోగాని, సెకండరీ లెవెల్‌లోగాని, ప్రైమరీ లెవెల్‌లోగాని ఎడ్యుకేషనుకు సంబంధించి ఏ విధమైన ఇంప్రూవ్‌మెంటు, ఎక్స్‌పాన్షన్ వుండదని మొట్టమొదటి పేరాగ్రాఫులలోనే స్పష్టం చేశారు మంత్రిగారు. ఎమర్జెన్సీ వున్నమాట నిజమే. కాని ఆ పేరుతో సోషల్ సర్వీసెస్‌లో ముఖ్యంగా ఎడ్యుకేషనులో యీ విధంగా కోతలు పెట్టడం న్యాయంకాదు. డిఫెన్సు పర్పసెస్ అంటే కత్తులు, కటారులు, తుపాకిలు కావాలసిన మాట నిజమే. వాటికి ఎక్కువ ఖర్చుచేయాలి. అందుకు అవసరమైన మనస్తత్వాన్ని దేశభక్తిని దేశాభివృద్ధిని కాంక్షించే మనస్తత్వాన్ని ఏర్పాటు చేయవలసిన ముఖ్యమైన డిపార్టుమెంటు, ఇటువంటి విద్యాశాఖ పద్దులో అభివృద్ధిలేకుండా కోతలు ప్రవేశపెట్టడం మంచిదికాదని మనవిచేస్తున్నాను. ఎమర్జన్సీ పేరుతో ఖర్చు తగ్గించాలన్నప్పుడు retrenchmentకు అందరికంటే ముందు కనిపించేవారు ఎలిమెంటరీ స్కూలు టీచర్లు, compulsory elementary education scheme క్రింద elementary education expand కావలసిన సందర్భంలో రాజ్యాంగంలోని డైరక్టివ్ ప్రిన్సిపల్సు ప్రకారం compul-

sory elementary education అనేది national policyగా అభివృద్ధి చేయవలసి ఉన్నపుడు, ఏమైనా ఇబ్బందివస్తే మొదటిసారిగా ప్రైమరీ స్కూల్సుకు పోయే పిల్లకాయలు స్కూల్సుకుపోకుండా నిరోధించేపద్ధతి, చదువు చెప్పడానికి పంతుళ్ళులేకుండే పద్ధతి ఏమంత మంచిది కాదు. మూడు వేలమంది టీచర్లను గడచిన సంవత్సరం రిక్రూట్ చేస్తే అందులో 50% వరకు retrench చేయవలసి వచ్చిందని మంత్రిగారు చెప్పారు. అంటే ఇపుడున్న systemలో ఏ విధమైన రక్షణలేకుండా చెట్టుక్రింద కాపురంచేస్తూ గాలికి ఎగిరిపోయేటట్లు ఉన్నవారు ఎలిమెంటరీ స్కూలు టీచర్సు అని అర్థం అవుతుంది. వారిని ఏమిచేసినా ఫరవాలేదని మంత్రిగారు మొదటి సారిగా వారిపైచేయి ఎత్తడం జరిగిందని భావిస్తున్నాను. వివరాల సంగతి అట్లా ఉంచి మన ఎడ్యుకేషన్ సిస్టమ్ ఒక ఆశయంలేకుండా దారంతెగిన గాలిపటం మాదిరి నడుస్తోందని మంత్రిగారికి చెప్పదలచుకున్నాను. మనకు ఒక tradition ఉంది. స్వరాజ్యానికి పోట్లాడిన రోజులలోనే ఆలిండియా కాంగ్రెసు కమిటీ తరఫున నేషనల్ ప్లానింగ్ కమిటీ ఏర్పడి దేశపునర్నిర్మాణానికి educational system ఎలాగ ఉండాలో, ఏ విధంగా జాతీయం చేయాలో, దేశభక్తిని దేశాభివృద్ధికి ఏ విధంగా మలచుకోవాలో నిర్ణయాలు చేసింది. నేషనల్ ప్లానింగ్ కమిషన్‌కూడా అదే విధంగా తన రిపోర్ట్సులో చెప్పింది. రాధాకృష్ణన్ కమిటీ రిపోర్టులువంటివి చాలా ఉన్నాయి. మొదటి, రెండవ ప్రణాళికలలో నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ ఏ విధంగా ఉండాలో జాతీయ దృష్టితో ఎడ్యుకేషన్‌ను ఏ విధంగా డెవలప్ చేయాలో సూచనలు చేశారు. మన విద్యాశాఖకు మాత్రం ఆ విధమైన perspective ఉన్నట్లు కన్పడదు. నిజంగా ఉంటే, కంపల్సరీ ప్రైమరీ ఎడ్యుకేషన్ విషయంలో ఈ కుంటినడక ఏమిటి? 1960-61 లోనే ప్రవేశ పెట్టాలని అనుకోవడమేమిటి? 1960-61లో కాని ప్రారంభించలేక పోవడమేమిటి? అపుడుకూడా ఒక phased programme అంటూ ఏడాది తరువాత ఏడాది introduce చేస్తూ ఉంటామనే నత్తనడక ఏమిటి? తీరా వచ్చేసరికి, దానికికూడా అడ్డంకి వచ్చింది. సెకండరీ ఎడ్యుకేషన్ గురించి రామస్వామి ముదలియారు కమిటీ రిపోర్టు ఉన్నది. దానిని గురించి విచారణ చేసారా? రికమెండేషన్సు ఏమిటి? అందులో ఏవి accept చేసారు? రిపోర్టు సభ్యులందరికి ఇచ్చి ఇక్కడ చర్చచేసి ఫలానిది అమలు చేయాలని ఎందుకు పెట్టలేరు? రాధాకృష్ణన్ కమిటీ రిపోర్టులో ఏ రికమెండేషన్సు అమలు చేస్తున్నారో, ఏవి చేయడం లేదో తెలియదు. Slipshodగా haphauardozsగా చేయడమే కనిపిస్తోంది. పూర్వం S. S. L. C. Intermediate, B. A. అని వుండేవి. అవి తీసివేసి P.U.C, డిగ్రీ కోర్సులు అన్నారు. తిరిగి దానిని మార్చివేయాలనే ఆలోచనలు చేస్తున్నారు. అంటే అమలులో పెట్టిన దానిని రిజల్ట్సు కంప్లీటుగా చూడకుండానే దానిని మార్చివేసి మరొక దానికి పోవాలని చూస్తున్నారన్న మాట. క్రొత్త పాత వ్యవస్థల మధ్యవుండే ఘర్షణలలో ప్రభుత్వం కూడా పాత వ్యవస్థలకు లొంగిపోయే పరిస్థితి కనిపిస్తోంది, సెకండరీ ఎడ్యుకేషన్

విషయంలో కాని ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ విషయంలో national policyని implement చేయాలనే ధోరణి కనిపించడంలేదు. I am sorry. I am under the impression that twenty five minutes are given to me, I am now finishing my speech.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు : అధ్యక్షా, విద్యలేనివాడు వింతపశువు అని ఆర్యులు ఎప్పటినుంచో చెబుతున్నారు. రాజ్యాంగంలో Directive principles లో Compulsory primary Education అనేది ఒకటిగా నియామకం చేసారు. ఆ దృష్టితోనే ఆదోరణిలోనే గత 15 సంవత్సరాలుగా పని చేస్తున్నందువల్ల spcctacular గా అభివృద్ధి విద్యారంగంలో జరిగిందని చెప్పడం అతిశయోక్తి కాదు. అందుకు విద్యామంత్రిగారిని, ప్రభుత్వాన్ని, అందుకు సంబంధించిన ఉద్యోగులను హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను. ఉత్సాహవంతులు, యువకులు అయిన విద్యాశాఖమంత్రి పి. వి. రాజుగారు ఎమర్జన్సీకాలంలో కొంత ఖర్చు తగ్గించవలెననెడి కోరికను మన్నించినా తుదకు విజయవంతంగా 20 కోట్లు ఖర్చును అలాగే సభవారి ఎదుట పెట్టినందుకు అందరు అభినందిస్తారని నేను ఆశిస్తున్నాను.

అయితే ఈూ సందర్భంలో క్వాలిటేటివ్ ఇంప్రూవ్‌మెంటా, క్వాంటిటేటివ్ ఇంప్రూవ్‌మెంటా అని చూస్తె క్వాంటిటేటివ్ ఇంప్రూవ్‌మెంటు ఉందని ఒప్పుకొని తీరాలి. ఈ సందర్భంలో అనేకచోట్ల ప్రతి సంవత్సరం జూనుమాసం వచ్చినప్పుడు ప్రయిమరీ తరగతినుంచి మెడికల్ కాలేజీసీట్లు, ఇంజనీరింగు కాలేజీసీట్లు, ఎకాడెమిక్ కాలేజీసీట్లు దొరకకుండా ఈరోజువరకు తల్లిదండ్రులు విచారంతో వెళ్ళడం చూస్తున్నాము. అదృష్టవశాత్తు "No students need be turned out for want of accommodation in the teaching institutions" అని చాల విశాలమయిన ప్రకటన చేశారు, కాని అమలు జరపడంలో చర్య తీసుకొనడానికి ఎక్కువకాలం లేకపోయిందనుకుంటాను. అనేక విషయాలు మంత్రిగారి దృష్టికి తీసుకు వచ్చాను. కొన్ని విషయాలలో వెంటనే సహాయం చేశారు. కొన్ని విషయాలలో చేయలేకపోయారు. రేపు జూను అడ్మిషను కాలంలో ఇటువంటిది జరగనీయకుండా ప్రతివారికి ఫస్టుఫారంలో దొరకకపోతే కష్టపడతారని వేరే చెప్పవలసిన పనిలేదు. ఇప్పటినుంచి కావలసిన చర్యలు తీసుకుని ప్రయివేటు మేనేజిమెంటులకు జిల్లా పరిషత్తులకు ఎవరైతే నడుపుతారో వారందరికి యిప్పటినుంచి advance instructions యిచ్చి సెన్సస్ ప్రకారం జూనునుంచి సుమారు యింతమంది వస్తారని అంచనాలు వేసుకుని ఒక విద్యార్థిని కూడా సీటులేదని ఇంటికిపంపించకుండా చేయాలని కోరుతున్నాను. టెక్నికలు ఎడ్యుకేషనులో చెప్పుకోతగినంత అభివృద్ధి జరిగింది. సెకండరీ విద్యలో

క్వాంటిటేటివు ఇంప్రూవ్ మెంటేగాని క్వాలిటేటివు ఇంప్రూవుమెంటు ఏమీ లేదని అభిప్రాయపడ్డాను. కాని టెక్నికల్ ఎడ్యుకేషను విషయంలో పాలిటెక్నిక్సులో ఇంజనీరింగు కాలేజీలలో qualitative improvement జరిగిందని without fear of controversy చెబుతున్నాను. అయినప్పటికీ ప్రభుత్వం పరిశీలించవలసినది ఒకటుంది. టెక్నికలు విద్యాసంస్థలలోను, ఎకాడెమిక్ సంస్థలలోను, హైస్కూల్సులోంచి తయారై పాసయిన యువకులందరికీ ఏదయినా వృత్తి దొరుకుతున్నదా లేదా అని ప్రభుత్వం ఆలోచించకపోతే నిరుద్యోగసమస్య విలయతాండవంచేసి ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందో ఇతర దేశాల అనుభవందృష్ట్యా వేరుగా మనవి చేయవలసిన అవసరం లేదు; ప్రభుత్వం విద్యార్థుల అడ్మిషన్సు విషయంలో ఎంత జాగ్రత్త వహిస్తారో పాసయిన తరువాత వృత్తిని కల్పించవలసిన విషయంలో అంతకంటె ఎక్కువ జాగ్రత వహించుతారని ఆశిస్తున్నాను. బొంబాయిలో రెండు సంవత్సరాలక్రితం మధ్యతరగతి ప్రజల సమావేశం జరిగింది. అక్కడ జరిగిన చర్చలనుబట్టి తేలినవిషయం ఇది. మధ్యతరగతి ప్రజలలో 4% సెకండరీ విద్యలో ప్రవేశపెడితే నిరుద్యోగసమస్య ఉండదు, లెక్కలప్రకారం 8% వరకు సెకండరీవిద్య వెళ్ళడంవల్ల నిరుద్యోగసమస్య బ్రహ్మాండమైన రూపం దాలుస్తున్నది. అడ్మిషన్సు విషయంలో జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నాను. అయితే మొదట చెప్పినదానికి దీనికి పరస్పర విరుద్ధం ఉందా లేదా అంటే ఒకవిధముగా ఉన్నట్లు కనిపిస్తోంది. అయినప్పటికీ జాగ్రత్తగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. విజయవాడ విద్యాసంస్థల గురించి చెప్పాలి. కట్టమంచి రామలింగారెడ్డిగారు దురదృష్టవశాత్తు విజయవాడను intellectual Sahara అన్నారు. విజయవాడకు పొలిటికల్ కేపిటల్ అనే సత్కీర్తిఉన్నా విద్యలో intellectual Sahara అన్నారు. అదృష్టవశాత్తు వుయ్యూరు రాజాగారి ఉదారదానంచేత ఆకళంకం పోయింది. రెండు కళాశాలలున్నాయి. ముఖ్యంగా స్త్రీలకు ఒక కళాశాలను విద్యామంత్రిగారు ప్రారంభించారు. అదంతా ప్రశంసనీయమైన విషయమే కాని చోటుచూస్తె చాల కష్టంగా ఉంది. విజయవాడలోని విద్యార్థులకు సీట్లు దొరక్క గుడివాడకు పొండి మరొక కాలేజీకి పొండని విద్యాశాఖాధికారి చెప్పడం ఎవరికీ తృప్తికలిగించే విషయం కాదు. నాకు ఈ అవకాశం దొరికినందుకు advance గా నేను తమద్వారా మంత్రిగారికి అందజేస్తున్నారు. రేపు జూను అడ్మిషన్సు నాటికైనా S. R. R. & C. V. R. కాలేజిలో B. Sc., లో C. P. 2 గ్రూపులో 24 సీట్లు ఉన్నాయి. వాటికి 105 అప్లికేషన్లు వచ్చాయి. 24 సీట్లలో ఎలా ఇమడ్చడానికి అవకాశం ఉందో చెప్పనవసరం లేదు. యూనివర్సిటీవారు 2 సెక్షన్సు తెరవడానికి 1½ సంవత్సరాలక్రితమే అనుమతి యిచ్చారు, ప్రభుత్వం administrative sanction యిచ్చి జూనునాటికి C. P. 2 గ్రూపులో 24 సీట్లను కనీసం 100 అయినా చేయాలని దాని విషయంలో ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటారని ఆశిస్తున్నాను. విజయవాడలో సంగీత కళాశాల ఏర్పరచినందుకు అభి

నందిస్తున్నాను. దానికి ఈమధ్య చంద్రగ్రహణం పట్టినట్లయింది. ఇటీవల ఏవో ఉద్యోగాల విషయంలో ప్రిన్సిపాలుగారికి ప్రభుత్వానికి మధ్య అభిప్రాయభేదాలువచ్చి రాజీనామా యిచ్చారు. ఈసారి ప్రిన్సిపాలుగారిని వేసే సందర్భంలో మధ్యలో రాజీనామాయిచ్చి వారికి వీరికి అభిప్రాయభేదాలు వచ్చాయి, అందువల్ల పోతున్నారనే అభిప్రాయం కలిగించకుండా standard ఉండి, పరిపాలనాశక్తి కలిగిన వారిని నియమిస్తారని ఆశిస్తూ మరొకసారి విద్యామంత్రిగారిని డిమాండు చెక్కుచెదరకుండా ఉంచినందుకు అభినందిస్తూ శలవు తీసుకుంటున్నాను.

*శ్రీ కె. వి. నారాయణరెడ్డి : అధ్యక్షా, మూడు పాయింట్లు చెబుతాను. విద్యారంగంలో ఎంతదూరం పోయాము, ప్రథమ, ద్వితీయ, తృతీయ పంచవర్ష ప్రణాళికలలో ఎంతడబ్బు కేటాయించబడినది ? విద్యావిధానంలో విద్యాబోధనా పద్ధతులలోఉన్న defects ఎట్లా బాగుచేయ గలుగుతాం ? ఈ మూడు పాయింట్లు క్లుప్తంగా చెప్పదలచుకున్నాను. మొదటి పంచవర్ష ప్రణాళికలో 19. 2%, రెండవ పంచవర్ష ప్రణాళికలో 13. 9% మూడవ పంచవర్ష ప్రణాళికలో 18. 2% మాత్రమే కేటాయించబడినది. 63-64 బడ్జెటు అంచనాలప్రకారం 19% మాత్రమే విద్యపై కేటాయించబడినది. ఈడబ్బు 17% గాని 20% గాని 30% గాని సరిపోతుందా అని ప్రభుత్వం ఆలోచించాలి. Education is a pre-condition for democracy మొదలు విద్య తరువాత ప్రజాస్వామ్యం అన్నారు. విద్య ఎంత వ్యాప్తి అయితే ప్రజాస్వామ్యం అంత పటిష్టంగా చేయడానికి సాధ్యమవుతుంది. విద్యపైన ఎక్కువ ఖర్చుపెట్టాలి. ప్రాథమికవిద్య, సెకండరీవిద్య, యూనివర్సిటీవిద్య ఈ మూడింటిపైన ఎంత పెట్టుబడిపెట్టినా తొందరగా రిజల్ట్సు రావాలని అనుకోవద్దు. విద్యపైన పెట్టుబడి పెట్టినందువల్ల సాంఘికంగా ఆర్థికంగా, జాతిని ముందుకు తీసుకొని వెళ్ళడంలో తొందరగా సాధించలేము. ప్రాజెక్టులపై పెట్టుబడికి వచ్చినట్లు తొందరగా ఫలితాలు రావు. దేశం ఔన్నత్యాన్ని సాధించడానికి ఎంత కేటాయించినా తక్కువే. U. S. A., U. S. S. R లు వంటి formidable rivals అన్ని రంగాలలోకంటె విద్యపై ఎక్కువగా పెట్టుబడిపెట్టి పనిచేస్తున్నారు. విద్యను మరచిపోయి వేరేదానిలో చేయలేరు. విద్యావిధానంలోను బోధనా పద్ధతులలోను defects ఎన్నో ఉన్నాయి. కొన్ని లక్ష్యాలను పంచవర్ష ప్రణాళికలద్వారా సాధించాలి అనుకున్నాము. దానికొరకు స్వరాజ్యము వచ్చినతరువాత కమిటీలు కమిషన్లు వేశారు. మన అధ్యక్షులు డాక్టరు రాధాకృష్ణన్‌గారి అధ్యక్షతను కమిటీ వేశారు. అయితే కమిటీ సిఫార్సులను ఎన్ని అమలు పరచారన్నది ముఖ్యమైన విషయము. విద్య రాష్ట్ర ప్రభుత్వం అధీనంలో ఉంది. ఎక్కడయినా విద్యా విధానాన్ని ముందుకు తీసుకుపోవడానికి యీ రాష్ట్రంలో విద్యా విధానంలో సాధించినది ఎక్కువ కనపడడంలేదు. ఎక్కడ చూసినాగాని మన విద్యావిధానం బాగాలేదు. విలువలను ప్రమాణాలను దిగ

జారుస్తున్నారు. విద్యావిధానం సరిగాలేదు. స్కూళ్ళలో డిసిప్లీను లేకుండా పోయిందని వినవస్తున్నది. ఈ రాష్ట్రంలోనే కాదు, మొత్తం దేశంలో యిట్లా ఉంది. అందుకోసం వాటిని సరిదిద్దడానికి మనరాష్ట్రంలో కొన్ని నూతన పద్ధతులద్వారా కొన్ని పథకాలను అమలు జరిపారు. బేసిక్ ఎడ్యుకేషను, జాతీయ ఎడ్యుకేషను స్కీము ద్వారా అనుకున్నంత సాధించలేక పోయాము. మల్టీ పర్పస్ స్కీము పెట్టారు. దానిలో సాధించలేక పోయినాము. మల్టీపర్పస్ స్కూలులో చదివిన ఒకరిని మైక్రోస్కోపు అంటే ఏమిటంటే మాకు తెలియదని చెప్పారు.

Equipment training పొందిన అధ్యాపకులు బిల్డింగ్స్‌లేకుండా కొత్త స్కీములను తీసుకొనివచ్చి పెడితే లాభంలేదు. Multipurpose చదువుకొన్న విద్యార్థి, P.U.C. విద్యార్థితో పోటీ చేయలేడు. Multipurpose scheme చాల కష్టమనిపిస్తోంది. Multipurpose scheme ని scrap చేస్తే బాగుంటుందని చాలామంది విద్యావేత్తలు చెపుతున్నారు. అసలు ఈ స్కీమును పరిశీలించడానికి ఒక కమిటీ వేస్తే బాగుంటుందని - మనవి చేస్తున్నాను. సామాజికముగా గాని, అర్థికముగాగాని ఉపాధ్యాయుల status లేకపోతే ఏమీ చెప్పలేరు. స్టేటు బ్యాంక్ ఆఫ్ ఇండియాలోని చప్రాసీకి రు. 120/–లు వేతనము దొరుకుతూవుంటే రోజుకు ఒక రూపాయి వేతనముకూడ దొరకని టీచర్స్ కొందరు aided schoolsలో వున్నారు. ఒక లక్ష్యము లక్ష్యసాధనకొరకు చేయాలికాని consolidation లేకపోతే దెబ్బ తింటాము. రష్యాలో మొదలు ఇలాగే చేశారు. తరువాత consolidation అవసరమని గుర్తించి 20 సంవత్సరాలు కృషి చేసినప్పటికి అనుకొన్న లక్ష్యాలను సాధించలేకపోయారు. Education schemesలో defects ఎన్నో వున్నవి కాబట్టి officials తోను, non-officialsతోను, విద్యావేత్తలతో, యూనివర్శిటీలో వున్న ప్రొఫెసర్లతో, హైస్కూలు టీచర్సుతో ఒక కమిటీని ఏర్పాటుచేసి మన లక్ష్యాల సాధన కొరకు విద్యావిధానము ఎట్లా వుండాలనేది విచారణ చేయిస్తే బాగుటుంది. దీనిలో వున్న లోపాలను accept చేయడము మంచిది. Weaknessను admit చేయక పోతే ఇంకా weakness అవుతుంది కాబట్టి మొత్తము assessment చేయవలసిన అవసరము ఎంతోవుంది అని మనవిచేస్తున్నాను. విద్యకు employmentకి సంబంధము వుంది. Employment position ఎంత బాగావుంటే అంత బాగా విద్యావిధానాలలో మార్పులు చేసుకోవచ్చు. వ్యవసాయరంగములో ఎంత employment వున్నది అని సర్వేచేయాలి. ఇప్పుడు education for employment అనే కొత్త slogan వచ్చింది. నిరుద్యోగసమస్య పెరుగుతున్నది. ఎప్పుడో మెకాలే నిర్ణయించిన పథకాలనే అమలు జరుపుతున్నాము. వికేంద్రీకరణద్వారా కొన్ని లక్ష్యాలను సాధించుకొన్నాము కాబట్టి విద్యావిధానములోకూడ మార్పులు తీసుకొనిరావాలి. సామాన్యుని జీవితము బాగుపడడానికి విద్య కావాలి. 300 civil Engineers unemployed అయిపోయినారని ప్లానింగుశాఖా మంత్రిగారు చెప్పారు. Tech-

nical course చదివిన వారిపనే అలాఅయితే Arts Collegesలో చదివినవారి గతి ఏమి కావాలి అని అడుగుతున్నాను. ఒక educational policy మన ప్రభుత్వానికి లేకపోలేదు. పూర్వపు సంప్రదాయాలు కొన్ని వున్నవి అనుకోండి. మనకు వున్న అనుభవాలతో ముందుకు పోవడానికి కృషి చేయాలి. Democratic education ముఖ్య ఉద్దేశము hidden talents ని discovery చేయాలి. Text-booksలో 10 పాఠాలో 15 పాఠాలో వుంటాయి. మనది British way of teaching. Amerecian way of teaching అయితే 300 పాఠాలు వుంటాయి. ఒక పాఠము పట్టుకొని క్లాసురూములో చెప్పడము కాదు. అమెరికా రష్యా దేశాలు టెలివిజనుద్వారా విద్యాభ్యాసాన్ని encourage చేస్తూవుంటే మనము ఇంకా పూర్వపు పద్ధతులనే అనుసరిస్తున్నాము. విద్యార్థులలో creative abilityని, స్వతంత్రముగా ఆలోచించుకొనే శక్తిని తీసుకొని రావాలి అని మనవి చేస్తున్నాను. Hidden Potentialitiesని బయటకు తీసుకొని రావడానికి విద్యాబోధన ఉపయోగించాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎమ్. బాగారెడ్డి (జహీరాబాద్) : అధ్యక్షా, స్వతంత్ర భారత దేశములో కేంద్ర ప్రభుత్వముగాని, ప్లానింగు కమీషనుగాని, రాష్ట్ర ప్రభుత్వముగాని విద్యా విషయములో ఇస్తున్న ప్రాముఖ్యతను బట్టి చూస్తే ఈ విద్యా పద్దు క్రింద వున్న 22 కోట్లు తక్కువ అనే భావిస్తున్నాను. పోయిన సంవత్సరాలలో చూస్తే స్కూల్సు చాల ఎక్కువ అయినవి. ఆంధ్ర ప్రదేశ్ రాకపూర్వము నా నియోజకవర్గములో ఒక మిడిల్ స్కూలు, కొన్ని ప్రైమరీ స్కూల్సు వుండేవి. ఇప్పుడు 4 హై-స్కూల్సు 10, 12 మిడిల్ స్కూల్సు వున్నవి మెదక్ జిల్లాలో ఆంధ్ర ప్రదేశ్ రాక ముందు 4, 5 హై-స్కూల్సు 10, 15 మిడిల్ స్కూల్సు వుంటే ఈ నాడు హై-స్కూల్సు, మిడిల్ స్కూల్సు సంఖ్య 130. ఇలా చూసుకొన్నప్పుడు పెద్ద expansion వచ్చినదని చెప్పాలి. కాని quality పెరగలేదు. ఈ విషయాన్ని గుర్తించి ఇక పైన expansion వుండ కూడదని చెప్పినది మంచిదే. కాని 6th class, 9th class ఎక్కడయితే ప్రారంభించబడినదో అక్కడ వాటిని మిడిల్ స్కూలుగాను, హై-స్కూలుగాను చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. Girls' Schools విషయములో ఈ నిబంధన strict గా చూడ కూడదని మనవి చేస్తున్నాను. జిల్లాలలో ఇప్పటికే బాలికల స్కూల్సు చాల తక్కువగా వున్నవి. కాబట్టి liberal గా చూడాలని కోరుతున్నాను. పరిషత్తులు, సమితులు వచ్చిన తరువాత primary schools సమితులకు, మిడిల్ స్కూల్సు, హై-స్కూల్సు పరిషత్తులకు transfer చేశారు. ఈ స్కూల్సు యొక్క responsibility అంతా పరిషత్తులకు transfer అయినప్పటికి డి. ఇ. ఓ. వద్దర staff అట్లాగే వుంది. ఆ staff ను కూడ పరిషత్తులకు

transfer చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. జిల్లాలలో కొన్ని హైస్కూల్సు గవర్నమెంటువి, కొన్ని జిల్లా పరిషత్తులవి. మునిసిపల్ ఏరియాలో వున్న primary schools ను మిడిల్, హైస్కూల్సును గవర్నమెంటు ఎడ్యుకేషను డిపార్టుమెంటే చూస్తున్నది. Town Committee areas లోను పంచాయితీ కమిటీ ఏరియాలోను సమితులు, పరిషత్తులు చూస్తున్నవి. ఈ arrangement రెండు రకాలుగా వున్నది. దీనివల్ల management చెడిపోయే అవకాశం వుంది. జిల్లా పరిషత్తు స్కూల్సులో వున్న గవర్నమెంటు టీచర్సుకు గవర్నమెంటు రూల్సు వర్తిస్తాయి వారిని. punish చేయాలన్నా ఏమి చేయాలన్నా డిపార్టుమెంటు చేయాలి కాని పరిషత్తుకు అధికారము లేదు. జిల్లా పరిషత్తు మమ్ములను ఏమి చేస్తుంది ఏమీ చేయలేదు అనే అభిప్రాయముతో discipline చెడిపోయే అవకాశం కలుగుతుంది కాబట్టి రూల్సును change చేసి అన్ని అధికారాలు పరిషత్తులకే ఇస్తే బాగుంటుంది. జిల్లా పరిషత్తులలో Deputy Secretary Education ఒకరు వుంటారు. ఆయన D. E. O. cadre మనిషి D. E. O. ని కూడ జిల్లా పరిషత్తులకు transfer చేస్తే better co-ordination వచ్చి standard of Education పెరిగే దానికి అవకాశము వుంటుంది. ఆ విధంగా లేకుండా మునిసిపాలిటీలలో వున్న ప్రైమరి schools ను డిపార్టుమెంట్ తీసికోవాలి. గ్రామాలలోని schools కూడా సమితులు, జిల్లా పరిషత్తుల మేనేజిమెంట్ క్రింద వుండాలంటే అవి చెడిపోవటానికి అవకాశాలు వుంటాయి. జిల్లా పరిషత్తులలో school buildings కట్టాలంటే $\frac{1}{4}$ కంట్రిబ్యూషన్ ఇస్తూ అవి కాని గ్రామాలలో school building కట్టాలంటే full contribution కావాలని అంటున్నారు. Public నుండి contribution తీసికొంటే మేము కట్టిస్తున్నామనే వారు భావిస్తారు. వీలైతే అన్నిటిని సమితుల, జిల్లా పరిషత్తుల నుండి department తీసికొని నడిపిస్తే బాగుంటుంది. అలా కాని నాడు కనీసం పరిషత్తుల క్రింద నున్న schools ను సమితులకు transfer చేయాలి. మాజిల్లా పరిషత్తు అటువంటి resolution pass చేసింది. ఆ విధంగా middle schools ను సమితులకు transfer చేస్తే మంచి management వుండగలదని మనవిచేస్తూ సెలవు తీసికొంటున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : అధ్యక్షా, విద్యావిధానం అన్నది మన దేశంయొక్క నైతిక ప్రమాణాన్ని, అన్ని ప్రమాణాలను హెచ్చుచేసే విధానము. అయితే దేశంలో ఎక్కడ చూసినా విద్యా ప్రమాణాలు తగ్గిపోతున్నాయని చెబుతున్నారు. ఇది కేవలం ఆంధ్రరాష్ట్రానికే సంబంధించింది కాదు. అన్ని రాష్ట్రాలలోనూ అదే మోస్తరుగా వుంటున్నది. ఉత్సాహవంతులైన మంత్రులు వున్నట్లయితే కొంతవరకు మార్గదర్శకంగా చేయగలరు. ఆ ఉద్దేశంలోనే నేను మన మంత్రిగారికి మన standards విష

యంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని మనవి చేస్తున్నాను. మామూలుగా ఉద్యోగాలు వేయటం, తీసివేయటం, transfers చేయటం, కేటాయింపుల విషయాలు ఎలాగూ డిపార్టుమెంటువారు చూసుకొంటారు. మన educational institutions standards లో improve చేయటానికి, discipline improve చేయటానికి మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసికొంటారని ఆశిస్తున్నాను.

ఈ సందర్భంలో ఒకవిషయం మనవిచేస్తాను. ఈ సంవత్సరంలో ఉస్మానియా యూనివర్శిటీకి లక్షలు 68 ఇస్తున్నారు. ఆంధ్ర వెంకటేశ్వర యూనివర్శిటీలకు 6, 7 లక్షలు ఇస్తున్నారు Historical reasons వల్ల ఈ difference వుంటుందని క్రిందటిసారి మంత్రిగారు చెప్పారు. Education ను improve చేయాలను కొన్నప్పుడు ఈరెండు యూనివర్శిటీలకు—ముఖ్యంగా ఆంధ్ర యూనివర్శిటీకి ఎక్కువ డబ్బు ఇచ్చి హెచ్చు arrangements కలుగజేయాలని ప్రార్థిస్తున్నాను. Osmania University కి maintenance grant క్రింద కొంత ఇస్తున్నారు. మిగిలిన యూనివర్శిటీలకు అటువంటిదిలేదు. అక్కడ చాలా హెచ్చు pressure హెచ్చుగా వుంది. జూన్, జూలై నెలలో students చాలామంది వస్తారు Applications హెచ్చుసంఖ్యలో వస్తాయి, seats తక్కువగా వున్నాయి, బిల్డింగ్స్ చాలటంలేదు, ఒకప్రక్క మనం education విస్తృత పరచాలనుకొంటున్నప్పుడు వున్న bulidings లోనే, వున్న staff లోనే వున్న కేటాయింపులలోనే విస్తృతపర్చటం అంటే అది కుదరని వ్యవహారం కాబట్టి దీనికి రెండుపద్ధతులు వున్నాయి. హెచ్చుడబ్బు అయినా సంపాదించుకోవాలి. అలా సంపాదించుకోపోతే యూనివర్శిటీలకు ఇచ్చిన మోనోపలిని కొంతవరకు సడలించాలి. అలా సడలిస్తే దేశంలో ఇతరమైన capitals వచ్చి కొన్ని విద్యాసంస్థలు లేస్తాయి. అవి యూనివర్శిటీ ఇచ్చే standardsకు, వారు ఇచ్చే examinations కు లోబడి education ను విస్తృత పర్చటానికి వీలవుతుంది. Education మాచేతిలో వుంటుందని చెబుతూ వారు చోటుకోసం వచ్చినప్పుడు చోటులేదని చెబితే వారికి చాలా ఇబ్బంది అవుతుంది.

చలపతిరావుగారు చెప్పినట్లు మెడికల్ కాలేజీలలోనూ అలాగే వుంది. ఇంజనీరింగు కాలేజీలలోనూ అలాగే వుంది. చివరకు 1st form కు అలాగే వుంది. ఒక్క బెజవాడలోనే కాదు, ప్రతిచోటా అట్లాగే వుంటున్నది. 1st form seat కోసం తల్లిదండ్రులు master కాళ్ళుపట్టుకొని 3, 4 రోజులు కనిపెట్టుకు కూర్చున్నా seats లభించనివారు 50% వుంటున్నారు. అటువంటి సందర్భంలో education policyని అన్ని levelsలో మార్చుకొని కొంతవరకు private సంస్థలమీద ఎంత అపనమ్మకంవున్నా developing stage లో, మనవద్ద డబ్బులేని పరిస్థితులలో కొంతవరకు private personsను ప్రోత్సహిస్తే, మన పరీక్షలకు, మన discipline కు లోబడివుండే వారిచేత extra గా సంస్థలు నడిపిస్తే తొందరగా విస్తృత పర్చటానికి

చిలవుతుంది. మనం 1960 సంవత్సరం నాటికే 14 సంవత్సరములలోపు పిల్లలందరికీ compulsory education తీసుకు రావాలనుకున్నాము. కాని అలా చేసుకో లేక పోయాము. అలా చేసుకోవాలనుకొన్నప్పుడు ఇతరులసహాయంపొందటంలో నాకేమీ తప్పు కన్పించటంలేదు. Education పై కొంతవరకు మన మోనో పనిని తప్పిస్తే ముఖ్యంగా University stage లో తప్పిస్తే, చాలా బాగుంటుందని నేను అభిప్రాయ పడుతున్నాను.

ఇప్పుడు మనవారికి పైపోటికి కాంపిటీషన్స్‌కు వెళ్ళినప్పుడు మన standards సరిపోక పోవటంవల్ల చాలా ఇబ్బందులు వస్తున్నాయి. University level లో అయితే నేమి మొత్తం All India standard ఒకటి అయితే మనకు బాగా వుంటుంది. కాని లేకపోతే చాలా వాటిల్లో వెనకపడతాము. పరీక్ష పద్ధతులలో కాని, సిలబస్ పద్ధతులలో కాని, standard పద్ధతులలో కాని దేశంలో సామాన్యత, సమానత వుంటేతప్ప లేకపోతే ఇబ్బంది వస్తుందని నేను ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. Elementary schools, Secondary schools యొక్క విద్యాప్రమాణం మరీ ముఖ్యం. అది పునాది కాబట్టి, ఇప్పుడు జరిగేది IV form fail అయితే క్రింది training కు వస్తాడు. Intermediate fail అయితే దాని క్రింద training కు వస్తాడు. అలాంటి teachers దగ్గర మనపిల్లలు చదువుకొంటున్నారు. పూర్వ కాలంలో ఉపనయనం కాగానే వ్యాసమహర్షి దగ్గరకు, విశిష్టమహార్షి దగ్గరకూ, పంపించేవారు. అంటే దేశంలో ఎవరు పెద్దగురువో వారిదగ్గరకు పంపించేవారు ఇప్పుడు IV form fail అయినవారి దగ్గరికే మీరు మేము మంత్రులు అంతా పంపిస్తున్నారు. వారి standards తక్కువగావున్నాయి. అటువంటి standards వుంటే కష్టం ఈనాడు క్రాస్ వర్డ్స్ పజిల్స్ మోస్తరుగా పరీక్ష పేపర్లు set చేసే పద్ధతివుంది. మారోజుల్లో ఇలాంటివిలేవు. మామూలుగా చదువుకొని, ఎంత అవగాహన అయిందో దీనిని test చేయటానికి ప్రశ్నలుఇచ్చేవారు. మాకు చేతనైనంతవరకూ వ్రాసేవారం. ఇప్పుడు క్రాస్ వర్డ్ పజిల్స్ మాదిరిగా, లేదా ఏదో ring వేసిన మాదిరిగా అదా, ఇదా అని అడిగే ప్రశ్నలు రావటంవల్ల standards తగ్గిపోతున్నాయి. ఇక students teachers యొక్క ratio చూస్తే కావలసినంతమంది teachers లేరు. Tutorial system ను ప్రతి స్టేజిలో హెచ్చు చేయాలి. లేదా ఒక teacher handle చేయవలసిన విద్యార్థుల సంఖ్యను తగ్గించాలి. 40 వున్నట్లు తెలుస్తోంది. అది తగ్గిస్తే బాగుంటుంది. ఈమధ్య నేను ఒక సంస్కృత teacher పాత పద్ధతిని బోధచేస్తున్న చోటకు వెళ్ళటం తటస్థించింది. వారి దగ్గర different stages లో వున్న విద్యార్థులు వున్నారు. ఇంతమంది విద్యార్థులందరినీ కూడా ప్రతివాడికి తాను చెప్పినపాఠం వచ్చిందో లేదో కనుక్కొని రెండోవాడి దగ్గరకు వెడుతూవుండటం అలా ఉదయం 7 గంటలనుండి 10 గంటలవరకు నేను చూశాను. ఆయన అలా ప్రతి విద్యార్థిని పాతపాఠం ఎంతవరకు వచ్చిందో, కొత్త

పాఠం ఎంతవరకు ఎలా చెప్పాలో అంతా గమనిస్తూ వున్నాడు. అది పాతపద్ధతి. కొత్తపద్ధతిలో 10 గంటలకు వచ్చి ఒక లెక్చరిచ్చి వెడతాడు. ఆయన చెప్పింది బోధ పడుతుందో తెలియదు. ఆ class లో నూటికి 90 మార్కులు వచ్చి pass అయిన విద్యార్థి, 35 మార్కులతో pass అయిన విద్యార్థి వుంటారు. అందరికీ సమానంగా లెక్చరిచ్చివెడితే అంతమందికి అర్థమయిందో తెలియదు. నేను ఇదంతా విమర్శించాలని మనవి చేయటంలేదు. కాని ఈ విషయాలపై ఎవరికైతే ఎక్కువసంబంధం లేదో, ఎవరు ఇవన్నీ వదిలి administrative duties చేస్తూ వుంటారో, ఎవరు రోజూ పిల్లలను handle చేయకుండా వుంటారో ఎవరు పెద్దపెద్ద ఉద్యోగాలుచేస్తూ వుంటారో వారే కాన్ఫరెన్సులు పెట్టుకొని ఎలిమెంటరి క్లాస్ సిలబస్, సెకండరి క్లాస్ సిలబస్ వ్రాయటంవల్ల చిన్నపిల్లల సైకాలజికి, చిన్నపిల్లలువుండే schools లో పనిచేసే టీచర్ల సైకాలజికి, ఈ పెద్దపెద్ద విద్యావేత్తలని చెప్పేవారి సైకాలజికి సంబంధం ఏర్పాటుకాకుండా వుంది.

చిన్న పిల్లలకు విద్య చెప్పడం కోసం ఎవరెవరినైతే ఏర్పాటు చేస్తూ ఉంటామో అటువంటి వారిని కూడా conferences లో కూర్చో పెట్టుకొని వారి యొక్క ఊహాలు, అనుభవాలను కూడా మనం గ్రహిస్తే తప్ప మనము ఇవన్నీ కూడా చేయ లేము. లేకపోతె ఇవన్నీ కూడా చాలా పాడైపోతాము. Basic విద్యా విధానం అనేది ఉన్నది. ఈ మధ్యన నేను ఒక Basic school కు వెళ్ళాను. అక్కడ నన్ను ఈ Basic educations గురించి మాట్లాడాలని కోరారు. అప్పుడు నేను వారిని అడిగాను మీకు ఈ Basic education లో నమ్మకం ఉన్నదా, మీరు అంతా మాష్టర్లుగా పని చేస్తున్నారు కదా అని అప్పుడు వారంతా నవ్వుకొన్నారు. అంటె వారికి దాంట్లో నమ్మకం లేదన్న మాట ఆ విధంగా, ఆ విద్యా విధానంలో నమ్మకం లేనటువంటి వారిని teachers గా వేసినట్లయితే నమ్మకం లేనటువంటి విద్యార్థులు అంతా తయారవుతారు. అప్పుడు నమ్మకం లేనటువంటి దేశము క్రింద మనం అంతా మారిపోతాము. అందుచేత, మనం ఏదైనా విద్యా విధానం ఏర్పాటు చేసినట్లయితే, దానిని సంపూర్ణంగా నమ్మేటటువంటి ఉద్యోగస్థులను మనము దానికి వేయాలి. లేకపోతే అది fail అయిపోతుంది. ఈ Basic Education కు సరి అయినటువంటి experimentation ఎక్కడా కూడా చేయలేదు. ఇది craft-Centred education అని మహాత్మా గాంధి గారు చెప్పారు. దీనికి ఏడేళ్ల course, syllabus వ్రాయమన్నారు. ఏడేళ్ళ తరువాత దాని ఫలితము చూడమన్నారు. ఆ విధంగా మనం చూడడం లేదు. craft0 centred అని ఆయన కాలములో చెప్పితే ఆ craft కు సంబంధించిన వ్యవహారాలన్నీ కూడాను విద్యాధికారులు చెప్పుతారనేటటువంటి ఉద్దేశంతో చెప్పారు. మాట వరుసకు నూలు వడకడం ఉందనుకొండి. ఆ craft centre ను బట్టి ఈ

రాట్నం ఉంటుంది. ఈ రాట్నం చేయడం పని అది కంసాలి పని అవుతుంది. ఈ ప్రత్తి ఎటువంటిది అనేది అది agriculture side అవుతుంది, ఈ ఉత్పత్తి అయినటువంటిది మామూలుగా సరఫరా చేయడం దాని ఖరీదు చేయడం అవన్నీ కూడా కుర్రవానికి అర్థం అయ్యేలాగా simple language లో చెప్పి రావడం craft centred education అని ఆయన చెప్పారు. ఇప్పుడు మా ఊరిలో Basic education ఉన్నది. అది పట్నం మధ్యన ఉన్నది. అక్కడ craft నూలు వడకడం కాని అక్కడ ప్రత్తి లేదు. మొక్క లేదు వ్యవసాయం లేదు. ఏమి లేదు. అది పట్నం మధ్యలో ఉన్నది. ఊరికి దూరంగా 30, 40 ఎకరాల స్థలం ఉన్న చోట Basic education పెట్టినట్టయితే అందు craft centered educatton బాగా చెప్పిరావడానికి వీలుంటుంది. అయితే ఒకటే craft కాకుండా అందులో 2,3,4 alternatives పెట్టినట్లయితే, craft centered education successful అవుతుంది, కాని ఇప్పుడు ఏమి జరుగుతున్నదంటే నూలు వడకటం మొక్కలకు నీళ్ళు పోయడం, అంట్లు తోముకోవడం, వీటి మీద ఈ విద్యా విధానం నడుస్తున్నది. అక్కడ చెప్పేటటువంటి మాస్టర్లకు కూడా నమ్మకం లేదు. మూడేళ్ళ క్రితం ఒక కమిటీ కూడా వేశారు. అప్పుడు అ కమిటీ మెంబర్లుగా వచ్చి నన్ను అడిగారు॥ ఈ Basic education గురించి నా అభిప్రాయం ఏమిటి అని అప్పుడు నేను అడిగాను మీ కమిటీలో ఎంత మంది ఉన్నారని॥ ఎంత మందో చెప్పారు. అప్పుడు మీలో ఎంత మందికి దీంటో నమ్మకం ఉన్నదని అడిగాను. ఒకరి ముఖము ఒకరు చూచుకొని నవ్వుకొన్నారు. అందుచేత వారికి నమ్మకం లేదు। కనుక దాని మీద నమ్మకం లేకపోయినట్లయితే అసలు తీసిపారేసుకోండి లేకపోతే నమ్మకం ఉన్నటువంటి వాళ్ళ చేతిలో అది పెట్టండి. కొన్ని జిల్లాలలో experimental గా complete గా Basic education చేయండి. గాంధి గారు చెప్పినటువంటి పద్ధతిన దానిని training ఇవ్వండి, లేకపోతే, అయ్యా ఆ కాల పరిస్థితులు మారిపోయాయి, కొత్త విధానం చేస్తాం అని చెప్పండి అంతేగాని, అటూ గాకుండా, ఇటూ గాకుండా ఈ మోస్తరుగా చేయడం మంచిది కాదు. మిగిలిన విషయాలు నారాయణ రెడ్డిగారు శివయ్య గారు కూడా చెప్పారు. విద్యా విధానం ఇప్పుడు తొందర తొందరగా మార్పు చేస్తున్నారని వారు చెప్పారు. ఒక రోజు ఉన్నటువంటిది రెండవ రోజు లేకుండా పోతున్నది. ఏదైనా ఒక experiment చేసినపుడు ముఖ్యంగా పిల్లల మీద చేస్తున్నప్పుడు, జాగ్రత్తగా పరిశీలించాలి ఎందుకంటే ఇప్పటి పిల్లలే భవిష్యత్తులో పెద్దలై దేశాన్నంత అనుభవించే టటువంటి వారు. Elementary and secondary stages లో మనం చెసేటటువంటి మాస్టర్ల యొక్క quality revolutionalize చెయాలి. బాగా పెద్ద పెద్ద పరీక్షలు pass అయి training పొందినవారినే చిన్న పిల్లలకు మాస్టర్లుగా వేయాలి. Third Form Pass అయినా వారు సరిపోతారు అని చెప్పితే, మన విద్యా విధానం అంతా పాడైపోతుంది. మన

educational standards పడి పోతాయి. కారణం ఏమిటంటే చిన్నపిలలుగా ఉన్నప్పుడు వాళ్ళ యొక్క మేధాశక్తి అంతాకూడాను బాగా పెరుగుదలలో III Form pass అయిన వారికి మాస్టర్లుగా వేసినట్లయితే పిల్లవాళ్ళు ఎంత తెలివి గలవారైనప్పటికినీ మనం నిజమైనటువంటి విద్యను ఇప్పించినటువంటివాళ్ళము కాము. అందుచేతనే private tuitions హెచ్చు అవటం ఉంటాయి. ఎందువలనంటె ఈ మాస్టర్లకు తగినంత శక్తి ఉండదు. యూనివర్శిటీ education విషయంలో నాకు అంత interest లేదుగాని ఎవరో అన్నారు. University education stage లో పిల్లలు పెద్దవాళ్ళు అయిపోతారు. అప్పుడు వారే చూచుకొంటారని కాని నా ఉద్దేశంలో university education కూడా జాగ్రతగా చూచుకోవలసి యుంటుంది. ఎంత గొప్ప building అయినప్పటికీ, దానికి maintenance లేక పోతే పాడయిపోతుంది. అందుచేత university education లో కూడా పిల్లలు ఎంత తెలివిగల వారు అయినప్పటికీ దాంట్లో మనం సరిఅయిన interest తీసుకోకపోతె దాని standard కూడా పడిపోతుంది. కాని దీనికంతా పునాది elementary and secondary educations అని చెప్పాలి. ఈ lower stages లోనే మంచి విద్యావేత్తలు శీలం గలవారు ఉండాలి గుణవారు బాగా అనుభవాన్ని గల పెదవాళ్ళు కష్టానుభవాలు తెలిసినవారు ఇటువంటి వారికి మాస్టర్లుగా వేసినట్లయితే, మనయొక్క standards improve అవుతాయి. ఆ విధంగా కాకుండా ఏ III Form pass అయిన వారినో School final pass అయిన వారినో చిన్న పిల్లలకు మాస్టర్లుగా వేసినట్లయితే, మన standards పడిపోక తీరదు రెండవది discipline విషయం ఎవరో చెప్పారు. Discipline అనేది కాలాన్ని బట్టి ఉంటుంది. సాధారణంగా విద్య బాగా వుండి, మాస్టర్లు బాగా పాఠాలు చెప్పుతూ ఉన్నట్లయితే, వారికే చేతి నిండా పని ఉన్నట్లయితే పిల్లలకు చదువుకోటానికి పుస్తకాలు బాగా ఉన్నట్లయితే పిల్లలకు interesting గా ఉంటుంది. వారు ఎప్పుడు కూడా School లోనే ఉంటారుగాని అక్కడ ఇక్కడ పోయి తిరగరు. ఇది నా అనుభవం కూడా. మాస్టర్లు బాగా పాఠాలు చెప్పే చోట పిల్లలు అల్లరి చేయరు.

Lecturers మంచివాళ్ళు కాకపోయినప్పుడు, interestingగా చెప్పలేనప్పుడు ఇబ్బందులు వస్తున్నాయి. కనుక ఊరికే ప్రతిచోట discipline లేదు, discipline లేదు అని చెప్పినట్లయితే వాళ్ళను కొంతవరకు demoralise చేయడమే అవుతుంది. Discipline తక్కువ అని తెలిసినప్పటికినీ, కుర్రవాళ్ళను మనం బుజ్జగించి వాళ్ళను మంచి మార్గంలో పెట్టడానికి మనం యత్నం చేయాలిగాని, వాళ్ళవిషయమై discipline లేదు discipline లేదు అనేటటువంటివాళ్ళలో మాత్రం నేను కాను. మన మంత్రిగారు యువకులు ఉత్సాహవంతులు, కాబట్టి మన దేశంలో standards

హెచ్చుచేయడానికి, consultative committee వేసుకొని All India Level లో, State level లో, district level లో, అన్ని సలహాలు తీసుకొని తగు విధంగా చేయవలసి యుంటుంది. సామాన్యంగా ఒకమారు ఒక నిశ్చయానికి రావలసిన విషయంకూడా కాదు ఇది. కాల ప్రవాహాలలో కాలము, పరిస్థితులు ప్రతి దినము మారుతూఉంటాయి. అందువల్ల ఇది ఒక continuous process క్రిందనే ఉంటుంది. మన standards అన్నీ బాగా improve కావాలన్నట్లయితే మనము ఈ విద్యవిషయంలో చాలా శ్రద్ధ తీసుకోవలసియుంటుంది. ముఖ్యంగా యూనివర్సిటీలవిషయంలో, ఆంధ్ర యూనివర్సిటీకి, వెంకటేశ్వర యూనివర్సిటీకి కొన్ని grants హెచ్చుచేస్తారనిన్ని, ఆ తరువాత affiliated colleges అన్నిటిలోను ఈ University grants commission వాళ్ళు యిచ్చిన స్కేల్సు అన్నీ కూడా అమలుపరచడానికి యత్నం చేస్తారనిన్నీ ఆ విధంగా ఆ scales ను అమలు పరచలేనటువంటి colleges ను గవర్నమెంటే తీసుకోవలసిందనిన్నీ మనవిచేస్తున్నాను. లేకపోయినట్లయితే, ఆ colleges లో ఉండేటటువంటి lecturers కు జీతాలు చాలక, సరిగా రాక, ఎప్పుడుకూడా పేపర్లలో advertisements చూస్తూఉండడంతో పాఠాలుమీద వారికి దృష్టి లేకుండాపోతుంది. దీనివలనకూడా, ఈ standards కొంతవరకు పడిపోతున్నాయని మనవిచేస్తున్నాను. అందువల్ల ఎవరైతే University grants commission వారు ఇచ్చిన scales ప్రకారం జీతాలు ఇవ్వలేదో, ఆ colleges ను తప్పకుండా గవర్నమెంటు తీసుకోవాలని నేను ప్రార్థిస్తూ సెలవుతీసుకొంటున్నాను. నమస్కారము.

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ (పాతపట్నం): అధ్యక్షా. విద్యాశాఖామాత్యులు తీసుకువచ్చిన demand ను నేను బలపరుస్తూ, ముఖ్యంగా elementary education కు సంబంధించి కొన్నివిషయాలు మనవిచేయ దలచుకొన్నాను. ఈ సంవత్సరం కొత్తగా middle schools స్థాపించము అని ప్రభుత్వము ఒక నిర్ణయము చేసినట్లుగా మంత్రిగారి తమ ఉపన్యాసములో ఉన్నది. ఆ విధంగా కాకుండా. కనీసం ఇప్పుడు ఎక్కడెక్కడైతే higher elementary schools ఉన్నాయో, వాటినైనా middle schools గా convert చేయవలసిన బాధ్యత ప్రభుత్వానికిఉన్నది. ఇంతకుముందుకూడా ప్రభుత్వము policy తీసుకొని announcement కూడా చేసింది, అన్ని higher elementary schools ను, middle schools గా మారుస్తామని. మా జిల్లాలో అటువంటి schools అక్కడక్కడ 1, 2 ఉన్నాయి. ఈ సంవత్సరం వాటిని తప్పకుండా middle schools గా మార్చవలసిందని కోరుతున్నాను. ముఖ్యంగా విశ్వనాథంగారు, తక్కిన పెద్దలు అందరు చెప్పినతరువాత, నేను ఎక్కువ చెప్పవలసినది అంతగాలేదు. ఇక్కడ విద్యావిషయంలో standard తగ్గిపోతుందని అందరు అంటున్నారు. ఈ మధ్యలో ఒరిస్సాలో కొందరు పెద్దలతో

మాట్లాడినాను. అక్కడ ఒక committee ని స్థాపించారు, elementary education గురించి. వారు ఒక ప్రత్యేకమైన పద్ధతిలో తీసుకొని వస్తున్నారు. అందుకు ఒరిస్సా ప్రభుత్వానికి అభినందనలు అర్పిస్తున్నాను. ఆ syllabus కూడా తయారుచేశారు. Elementary education లో వృత్తులు నేర్పడమే కాకుండా ప్రతి elementary school లోను ఒక work shop పెట్టి, అక్కడ models తయారుచేసి ఆ విషయాలన్నీ పిల్లలకు చెప్పాలని అటువంటి ఒక ప్రత్యేకమైన పద్ధతిని వారు అవలంబించబోతున్నారు. దానికి ఎన్నికోట్లు అయినాసరే, ఆ కార్యక్రమానికి పూనుకొంటామని ప్రభుత్వము ముందుకురావడం జరిగింది. ఇది ఇతర రాష్ట్రాలకు కూడా మార్గదర్శకము అవుతుందేమోనని నాకు సంపూర్ణమైన విశ్వాసం ఉన్నది. మనము మొదలు ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ అభివృద్ధి చేసుకోలేకపోతే, సెకండరీ ఎడ్యుకేషన్, యూనివర్సిటీ ఎడ్యుకేషన్‌వల్ల ఉపయోగం ఉండదని విశ్వసించే వారిలో నేను ఒకడిని. రెండవ ప్రణాళిక పూర్తయ్యేటప్పటికి, 27 లక్షల మందిని పాఠశాలల్లో చేరిపించాలనుకొన్నాము. ఈ మూడవ ప్రణాళికలో మరొక 10 లక్షల మంది పాఠశాలల్లో జాయిన్ అవుతారు. గ్రామాలలో ఐదవ తరగతివరకు చదివి పాఠశాల నుండి బయటకురాగానే చదివిన చదవంతా మరచిపోవటం జరుగుతున్నది. పేపరుచదివి వార్తలు తెలుసుకొనే స్థితిలోకూడా లేకుండా ఉన్నారు. మన దేశంలో ప్రజాస్వామ్యం రక్షించబడవలెనంటే, విద్యకొరకు యీ 25 కోట్లేకాదు; 50 కోట్లు ఖర్చుపెట్టినా ప్రయోజనంగా ఉంటుంది. విద్య ఎంత అభివృద్ధి చేసుకొంటే, అంత దేశం అభివృద్ధి పొందటానికి అవకాశం ఉంటుంది. ఒరిస్సాలో తయారు చేయబడిన స్కీములోని సిలబస్‌లోని చాలా ముఖ్యమైన విషయాలు ఉన్నవి. ఆ స్కీము 1963 నుండి వారు ప్రారంభిస్తున్నారు. ప్రతి స్కూలుకు 10 వేల రు. ఖర్చుపెట్టి ఒక వర్క్‌షాపు స్థాపిస్తున్నారు. అందులో పిల్లలను ట్రయినింగ్ ఇవ్వటానికి ప్రయత్నిస్తున్నారు. ఐదవ తరగతివరకు చదివిన వారిని బ్లాక్ లెవెల్‌లో ఒక పరీక్ష చేయాలని అనుకొంటున్నారు. విద్యార్థులలో క్రమశిక్షణను పెంపొందింపజేయటానికి అవసరమైన పద్ధతులన్నీ పెద్ద పెద్ద ప్రొఫెసర్స్‌తోకూడి కమిటీ ఆలోచిస్తున్నది. ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ విషయంలో ప్రభుత్వానికి సూచనలు ఇవ్వటానికి పర్మినెంట్‌గా ఒక కమిటీ ఉండాలని రికమెండ్ చేశారు. ఎలిమెంటరీ విద్యావిధానంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తేగాని లాభంలేదు. ఉపాధ్యాయులలోకూడ డిసిప్లిన్ తగ్గుతున్నది. పంచాయితీ సమితులు వచ్చిన తరువాత వారిలో డిసిప్లిన్ రోజురోజుకు క్షీణిస్తున్నది. పగలు ఉన్న స్కూలును రాత్రి ఎడల్ట్ ఎడ్యుకేషన్ స్కూలుగా మార్చి, అక్కడ చదువురాని పెద్దవారికి కేవలం అక్షరాలు నేర్పటమేకాకుండా, పేపరు చదివి, వార్తలు తెలుసుకొనే విధంగాకూడ ఒరిస్సాలో తయారుచేస్తున్నారు. ప్రతి కుర్రవాడు ఐదవతరగతికి వచ్చేటప్పటికి వ్యవసాయం నేర్చుకొని ఉండాలి. ఏ క్లాసులో ఏ వృత్తులు నేర్పాలో ఆ సిలబస్ అంతా ఒరిస్సా

వారు తయారుచేయించి అమలు జరపుతున్నారు. మన విద్యాశాఖా మాత్యులు విద్యా విషయంలో ప్రత్యేకమైన అభిమానం గలవారు వారి కుటుంబము—విద్య ప్రజలకు దానముచేసిన కుటుంబము. ఉపాధ్యాయులు ప్రెయివేట్ ట్యూషన్స్ చెబుతున్నా, యీనాడు ఎడ్యుకేషన్ స్టాండర్డ్స్ విపరీతంగా పడిపోతున్నవి. అల్–ఇండియా కాంపిటీషన్ పరీక్షలలో ఆంధ్ర దేశంలో ఒక్కరుకూడ విజయం పొందకపోవటానికి, మనకున్న ఎడ్యుకేషనల్ స్టాండర్డ్స్‌యే కారణమని మనవిచేస్తున్నాను. ఎలిమెంటరీ ఎడ్యుకేషన్‌లో, సెకండరీ ఎడ్యుకేషన్‌లో స్టాండర్డ్ పెంచటానికి విద్యాశాఖా మాత్యులతో, పెద్దలతో, అనుభవమున్న మాస్టర్స్‌తో గ్రామ పరిపాలనతో సంబంధించిన వారితో ఒక కమిటీవేసి అందుకు సంబంధించి సిలబస్, టెక్స్ట్ బుక్స్ ఏవిధంగా ఉండాలో నిర్ణయింపజేయాలని కోరుతున్నాను. ఒరిస్సాలో ప్రతి ఎలిమెంటరీ స్కూళ్లకు 10 వేల రు.లతో వర్క్‌షాపు పెట్టబోతున్నారు. మొత్తం అన్ని స్కూలులో ఆ విధంగా పెట్టాలంటే ఎంతో డబ్బు అవుతుంది. వారే విధంగా అవన్నీ ఏర్పాటుచేస్తారో తెలియదు. అక్కడ డైనమిక్ పర్సానాలిటీ ముఖ్యమంత్రిగా ఉన్నారు. కొత్త పథకాలు వేస్తున్నారు, ఆ దే పద్ధతులు మన ఆంధ్రప్రదేశ్‌లో కూడ ఎంతవరకు సాధించగలమో మన విద్యాశాఖా మాత్యులు ఆలోచించి, ప్రత్యేక శ్రద్ధవహించి, ఎలిమెంటరీ ఎడ్యుకేషన్‌లో హెచ్చు స్టాండర్డ్స్ తీసుకువచ్చి, విద్యార్థులలో ఎంత డిసిప్లెన్ తీసుకువస్తే అంత హెచ్చుగా దేశం అభివృద్ధి చెందుతుందని చెబుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు : అధ్యక్షా, సంగీతం, నాటక, లలితకళ ఎకాడమీలు, వాటి అభివృద్ధికి తగువిధంగా చూపించి పనిచేయకపోవటం చాలా విచారించవలసిన విషయము. మంత్రిగారు ఇచ్చిన నోట్‌లో ఆ ఎకాడమీలను గురించి ఒక్కమాటకూడ వాటికృషి గురించి కనుపించలేదు. జనాభా దృష్ట్యాగాని, ఆదాయం దృష్ట్యాగాని, వైశాల్యదృష్ట్యాగాని మనరాష్ట్రాన్ని ఇతర దేశాలతో పోల్చుకొన్నప్పుడు–మనది ఒక రాష్ట్రమైనప్పటికీ, దేశానికి సంబంధించిన స్థాయి ఉన్నది. కాబట్టి యీ సాంస్కృతిక విషయాలకు ప్రత్యేకంగా ఒక మంత్రి ఉండాలి; అని నేను భావిస్తున్నాను. ప్రభుత్వం ఈ ఎకాడమీస్‌కు తగినవిలువ ఇస్తున్నట్లు కనుపించదు. వీటికి ఇచ్చిన కేటాయింపులు కూడ చాలా తక్కువ ఉన్నవి. ఈ ఎకాడమీస్‌లో సభ్యులను గవర్నమెంట్ నామినేట్ చేసింది. అందులో ఆఫీషియల్స్‌ను డంప్ చేశారు. వాటిపై ఆర్థిక కంట్రోలు గవర్నమెంట్‌కు ఉండవలసిందే. వాటికి కేటాయించబడిన డబ్బులో సగం ఎస్టాబ్లిష్‌మెంట్‌కే ఖర్చవుతున్నది మిగతా డబ్బు కళాకారులకు గ్రాంట్స్ ఇస్తున్నారు. అంతకుమించి అవి కళల అభివృద్ధికిగాని, నాటకాల అభివృద్ధికిగాని, సంగీతం అభివృద్ధికిగాని పనిచేయటం లేదు. కళాకారులకు గ్రాంట్స్ ఇవ్వటమే ఎకడామీస్ పని అయితే—ఆ పని ప్రభుత్వమే చేయవచ్చును. సాహిత్య ఎకాడమీ మాత్రం అద్భుతంగా పనిచేస్తున్నది. కొన్ని వర్క్స్ తయారు చేయిస్తున్నది. వాటివల్ల శాశ్వతమైన ఉపయోగం ఉన్నది. కాని

దానికి కేటాయించిన లక్ష రు.లు సరిపోదు. వారు ప్రకటించిన పుస్తకాల ధర చాలా ఎక్కువగా—40 రు. 20 రు. పుస్తకం ధర—ఉన్నది వాటి ధరలు తగ్గించి, అవి అందరికి అందుబాటులో ఉండేటట్లు చూడాలి. అందుకు ప్రభుత్వం కావలసిన సబ్సిడి ఇవ్వాలి. ఉన్న ఎకాడమీస్‌లో సాహిత్య ఎకాడమీ మంచిగా, సాహిత్య అభివృద్ధి కొరకు కృషిచేస్తున్నది. నాటకాల ప్రదర్శనకు, చక్కటి ఆదర్శమైన థియేటర్ ఉండాలని చెప్పి, ఒక థియేటర్ కట్టారు. దాంట్లో ఆంధ్రకళ లేదు. భారతీయకళ లేదు ఆంధ్రజాతికి అది ఒక పిడకలగా ఉంది. ఇంగ్లీషు సాంప్రదాయ ప్రకారంగా అది ఉండవచ్చును: సైట్ సుందరంగా ఉండవచ్చును. లేవటరీస్ ఇంగ్లీషు పద్ధతిలో ఉండవచ్చును. అది పెద్దపెద్ద నాటకాలు, జేవేస్ ప్రదర్శించటానికి పనికివస్తుందా అన్నది చూడాలి. దాని డిజైన్ చూస్తే ఎవరికైనా వళ్ళుమండక తప్పదు. దానికి ఎంత ఎస్టిమేషన్ ఉందో ఎవరికి తెలియదు; ఎంత ఖర్చుపెట్టారో తెలియదు. దానికి 13 లక్షలు ఖర్చు అయిందని కొందరు అంటారు. 15 లక్షలైందని కొందరు అంటారు. దానిని గురించి చాలామంది స్కాండల్స్‌గా చెప్పుకొంటున్నారు. దాని కెంతఖర్చు అయిందో చెప్పటంలేదు. 20 లక్షలైందని కొందరంటారు. ఏది నమ్మాలో అర్థం కావటంలేదు. గోడలమీద చిత్రాలు వేయాలని నమూనాలు కాంపిటీషన్ పెట్టటం దానికి కొంత డబ్బు చెల్లించటం, ఆ నామూనాలు తీసుకోకపోవటం, ఇలాంటి రకరకాల లోపాలు కనిపిస్తున్నవి. కొన్నింటికి టెండర్స్ కాల్‌ఫర్ చేయటం, అవి తీసుకువచ్చి మూలపెట్టటం—ఇలాంటి ఆవకతవకలెన్నో జరుగుతున్నవి. ఇది రాష్ట్రానికి సంబంధించిన పెద్ద థియేటర్. ఇటువంటివి ప్రతి జిల్లాలో ఒకటి అయినా కట్టవలసి ఉంది. అప్పుడైనా ప్రభుత్వం యీ విషయాలు దృష్టిలో పెట్టుకోవాలి. దీని మేనేజ్‌మెంట్ చక్కచేయాలి. మేనేజ్‌మెంట్ కమిటీ ఉండవచ్చును. అందులో పెద్దవారు మంత్రులు ఉండవచ్చును. మంత్రులకు శతకోటి పనులున్నవి. వారు యీ పనికూడ నిర్వహించాలంటే కష్టము. దానికి చక్కని మేనేజ్‌మెంట్ ఉండాలి. చక్కని మేనేజర్ ఉండాలి. ఇప్పుడు దానికి ఎవరూ నాథుడులేడు. మన నాటకకళ ఎకాడమీ ఏమీ నాటకకళ అభివృద్ధికి కృషిచేయకుండా ఉండటం విచారకరమైన విషయము. నాకు సంబంధించిన స్నేహితులు, నేను ఎరిగున్నవారు దీంట్లో ఉన్నారు. ఇది చేస్తున్న కృషి ఏమిటో తెలియదు.

కూచిపూడి style of danceకు 20 వేల రూపాయలుచేసి, క్షీరసాగర మథనం అనే ఒక ballet యిచ్చారు. దానిని మనం చూశాము. ఆలోచించినట్లయితే నిజంగా చాల బాధకరంగా ఉంటుంది. వారందరు నాకు తెలిసినవారే. మా ఊరికి సంబంధించిన వారే అయినా దానిలో public డబ్బు ఉన్నదని చెప్పక తప్పదు. అది బాగుండలేదని remarks ఉన్నాయి. ఆ contract ఏమిటి? ఎన్ని డ్రామాలు వేస్తామన్నారు? ఎక్కడెక్కడ వేశారు? దానిమీద ప్రభుత్వ report, adverse

report ఉన్నదని నాకు తెలుసును. ఏమి చర్య తీసుకున్నారు? ఎక్కడెక్కడి డ్రామాలు వేశారు? ఆ ballet ఎక్కడ ప్రదర్శన చేశారు? ఈనాటికికూడ తెలియదు. మరొక ballet ఉన్నది. దానికి 7 వేల రూపాయలు యిస్తున్నారు, ఒక్కొక్క balletకు 7 వేల రూపాయలు ఎందుకు యివ్వాలో నాకు అర్థం కావడంలేదు. ఇది ధనమా, మరొకటా? సరైన ఫలితం రావడంలేదు. పూర్ణానంది థియేటర్ వారికి 75,00 రూపాయలు grant చేస్తున్నారు. చిన్నచిన్న balletsకు యిన్నివేలు ఖర్చు అవుతున్నాయి. సార్థకత ఉన్నట్లయితే 7 వేలు కాదు 50 వేలు grant చేసినా నాకు అభ్యంతరం లేదు. ఈ రకంగా వైపరీత్యాలన్నీ దీనిలో కన్పిస్తున్నాయి. ఇవన్నీ సక్రమంగా చేయవలసి ఉంటుంది. కాళిదాసనాట్య సమారోహవారు కొన్ని ప్రదర్శనలు రాష్ట్రంలో జిల్లాలో యిస్తారు అన్నారు. ఆ ప్రదర్శనలు మాత్రం ఏమి కన్పించడం లేదు. ఈ మధ్యన రవీంద్ర భారతినుండి నాటక కళా అకాడమీనుండి 20 వేలు. 25 వేల రూపాయలు artist defence fund అని పెట్టారు. అయితే దానికి ఎన్ని నాటకాలు వేశారు. ఎక్కడెక్కడ వేశారు. ఎలా ఖర్చు పెడుతున్నారు. ఆ fund గురించి వివరాలు లేవు. ఏమి చేస్తున్నారో తెలియదు. నిజంగా defence fundకు పెయవలసిందే. సహాయించవలసిందే. కాని దాని అతిగతిలేకుండా ఉంటోంది.

*Sri V. Ramaswamy Reddy*: Mr. Speaker, Sir. While supporting completely the demands for grants moved by the Education Minister, may I tell the House the following defects which, I feel, exist here and there in the Department?

Education, Sir, is gradually deteriorating and one cannot tell why it is so. I will not find fault with the boys, because the boys must be the same, and nothing wrong with them. There must be something wrong with our curriculum or probably with the teaching staff. Schools are very many; plenty of schools are coming up with very little staff. It has been reported here there are nearly 22.95 lakhs of students. We have taken 1623 teachers in elementary schools during 1961-62 and 1750 in 1962-63. Now we have started retrenching every one of them.

I know the state of affairs in elementary schools. There are 80 to 90 students in every school under one

school master. We could realies what one school master could do in an elementary school where there are probably half a dozen classes from the Infant to IV or V class and one school master with 80 to 90 boys. That is the foundation we get from the lower classes.

If we want to get our boys admitted in any good decent school, we have got to apply probably 6 to 7 years before, or, to be on the safer side, two or three years beforė one gets wedded. That is the only time when we could get admission into schools for our boys. That is the affair with these few good schools. On the other hand we have the many other schools managed by Samithis, by Government or by Zilla Parishads,

Now, Sir, from these elementary schools with 80 boys, as I told the House, and one school master, we get boys going to the high school. Zilla Parishads have started a lot of high schools 20 to 30 in every district without any staff. There is no provision, no equipment; buildings are very very meagre; they are temporary buildings; there is no equipment at all. Actually in a District like Chittoor, I could tell the House there are 3 or 4 good high schools, When there is no equipment for classes like S. S. L. C. where they do their optional classes too without a laboratory, I do not see what our students could learn from these high schools which are coming up like mushrooms in plenty in every district. Besides, our S. S. L. C. students are being taught science subjects in Telugu and vernaculars. A language like English, not able to manage to teach science subjects in that language, has borrowed Latin scientific terms; and scientific names in Latin language are borrowed into English. That being the case, how could we teach all our science subjects in Telugu to our S. S. L. C. students?

These S. S. L. C. students learn in Telugu chemistry, physics, physiology, etc. — most of them I cannot pronounce in Telugu : a thing like carbondioxide, I cannot say what it is in Telugu and it is difficult to pronounce it too—; and these boys, after passing their S. S. L. C. go to colleges, join in P. U. C. class, and start again afresh learning the same subjects in English. That means, 2 or 3 years have been wasted. It is absolutely difficult for these boys to cope up with P. U. C. classes because the whole of chemistry, physics, etc., are being taught in English again. Thus what they were taught in Telugu for the two years in High School is wasted. I do not see any reason why this should be done. Could we at any time change these science subjects and teach them completely in Telugu even after ten years ? It is impossible. Then why not continue teaching them in English ? Even English, as I said, borrowed Latin names. Let us likewise borrow Latin names as English language has done. That is one difficulty for these High school boys and college boys.

In high schools most of the school teachers must be given a little more respect. They must be treated much better. The salaries we pay them are meagre ; school masters in villages or towns are being looked down. I feel most of the High School Headmasters must be gazetted offieers and given that rank at least.

After this high school education, we go to colleges. Colleges there are plenty but it is difficult to get admission into colleges. We are finding it easier to get our boys wedded than get them admitted into colleges. Professional colleges are very few; and even with a payment of Rs. 6000 or 7000 for each boy, we are not getting ad-

mission into colleges. Why should not the Government think of opening many more colleges taking a little more from boys. I find, especially in Engineering and Medical colleges, we do not get seats at all. Students who want to study and get into college are not provided the means of getting admissions and having higher studies. If we cannot provide the necessary facilities for such admission for our boys, I feel we should feel ashamed of it. There must be more colleges started and every student who wants to get into college must get admission.

About medical colleges we should realise that boys and girls come out from medical college probably at the age of 25 or 26. I would suggest that a separate medical college should be set up for the girls. I find that in some of the Colleges like those at Tirupathi, caste feeling is creeping in and even professors and lecturers, with these caste feelings, are trying to ruin some of the students. I feel it is rather a sad state of affairs that this caste feeling should get into college and high school levels.

Besides this, we have been talking much about N. C. C. and A. C. C. in our colleges where our boys are given training. I do not think they have got the special equipment, arms and ammunition. What is the good of admitting our boys into N. C. C. and A. C. C. without sufficient equipment. Now because of the national emergency we have to admit every one of them. But let us try to train them well too. What is the good of training them without giving them weapons and ammunition. I wish we give them more ammunition and train them up to safeguard our country and to be better men in our country.

Thank you very much for the opportunity given.

**श्री रामचन्द्रराव देशपांडे नारायणखेड:** अध्यक्ष महोदय। आज मुझे शिक्षण बजेट के संबन्ध में कुछ बातें कहना है। सबसे पहले मैं यह कहना जरूरी समझता हूँ एजूकेशन डिपार्टमेंट अलग है, पंचायत समितीज़ हैं, जिला परिषद है। समझ में नहीं आता कि इन सबका कोआरडीनेशन किस प्रकार किया जाता है। अभी शायद जिला परिषद मेदक के चेरमन साहब ने कहा कि एजूकेशन डिपार्टमेंट ही पूरा मैनेजमेंट करे, या नहीं तो इन दोनों के बीच ठीक तौर से कोआरडीनेशन किया जाये। मैं उन्हीं के अनुसंधान में यह जानना चाहता हूँ कि इस बारे में माननीय मंत्री महोदय के क्या विचार हैं। हमारे पास यह पंचायत समितीज और जिला परिषद आने के पूर्व यहाँ भिन्न भिन्न भाषाएँ थीं। अब आंध्र प्रदेश बनने के बाद तेलगु के सिवाय दूसरी भाषाओं का प्रश्न एक महत्वपूर्ण प्रश्न है। सम्मा-ननीय मंत्री महोदय ने कहा कि हम बहुत-सी जगहों पर इसका प्रयत्न कर रहे हैं। और इस बात की कोशिश कर रहे हैं कि अल्प भाषिक लोगों को उन्हीं की भाषा में शिक्षण का प्रबन्ध करें। उन्होंने भैंसा और नारायणखेड का उदाहरण देते हुए बताया कि हम वहां मराठी और कनडी में शिक्षण का प्रयत्न कर रहे हैं। खुशी की बात है। लेकिन मैं यह कहूंगा कि जिस सिनसियारिटी और मजबूती के साथ यह प्रयत्न होना चाहिए वह नहीं हो रहा है। उन्हें जितना प्रतिनिधित्व दिया जाना चाहिए और उनको जितना संरक्षण दिया जाना चाहिए वह नहीं दिया जा रहा है। मैं उदाहरण के लिए यह बतलाऊंगा कि नारायणखेड में चार स्कूल्स खोले गये हैं। सम्माननीय मंत्रीजी ने डिसंबर में मेरे सवाल का जवाब देते हुए बताया कि वहां २५ ग्राम हैं और चार ग्रामों में व्यवस्था हो गई है। मैं पूछना चाहता हूँ कि क्या बाकी २१ ग्रामवासियों को इसका अधिकार नहीं है। वहां भी ऐसे स्कूल्स की व्यवस्था होनी चाहिए। एक और प्रश्न यह है कि यह चार ग्रामवाले वहां प्राइमरी एजूकेशन प्राप्त करने के बाद उनके सेकंडरी एजूकेशन और हाइयर एजूकेशन की क्या व्यवस्था होगी। कम-से कम तालुका लेवल पर या ब्लाक लेवल पर तो इसकी व्यवस्था होनी चाहिए। एक और समस्या यह है कि जब ऐसी मांग की जाती है तो एजूकेशन डिपार्टमेंट बीच में रुकावट पैदा करता है कि स्ट्रेन्थ नहीं है। यहां मैं यह बात गवर्नमेंट की दृष्टि में लाना चाहता हूँ कि चीफ मिनिस्टर्स कान्फरेंस में तमाम राज्यों के लिए एक पालिसी तैय की गई थी और माइनारिटी लैंग्वेजेस प्रोटेक्शन कमीशन ने ऑल इंडिया लेवल पर यह तय किया था जिसकी सूचना एक जी. ओ. द्वारा सप्टेम्बर,

अक्टोबर १९६२ के पेपर्स में भी आयी थी कि Irrespective of the strength माइनारिटीज को उनकी अपनी भाषा में शिक्षण देना चाहिए और इसमें संख्या का भेद नहीं होना चाहिए ।......

*Mr. Deputy Speaker:* I think minimum should be 15 atleast.

श्री रामचन्द्रराव देशपांडे : इसके साथ ही उन्होंने यह कहा था कि एक क्लास के लिए ४० या १५ विद्यार्थियों की आवश्यकता नहीं होनी चाहिए। दो तीन क्लासेस मिलकर भी यदि यह संख्या १५ हो जाती है या जैसा कि अध्यक्ष महोदय कह रहे हैं ४० हो जाती है तो इसका प्रबन्ध कर दिया जाना चाहिए। और यह भी तय किया गया था कि १९५६ में जहां जहां जो अल्प संख्या की भाषा के स्कूल्स चल रहे थे उन्हें वैसा ही रखा जाना चाहिए। यह गवर्नमेंट पालिसी में बतलाया गया है। लेकिन मुझे खेद के साथ कहना पडता है कि उस पर बराबर अमल नहीं हो रहा हैं। और आज चूंकि हमारे पास कम्पलसरी एजूकेशन के स्कूल्स हैं उनसे सिवाय तेलगू भाषा के लोगों के दूसरों को फायदा नहीं होता......

*Mr. Deputy Speaker:* Have you represented this to the Government ?

श्री रामचन्द्रराव देशपांडे : Yes, मैं यह कहना चाहूंगा कि यह तमाम चीजें गवर्नमेंट के हर लेवल पर, डी. पी. आई. के पास पंचायत समिति में, जिला परिषद में, हर जगह रिप्रेजेंट की गई हैं। पत्र-व्यवहार भी किया गया है। लेकिन हर जगह यही कहा जाता है हि स्ट्रेन्थ नहीं है। लेकिन गवर्नमेंट के निर्णय के अनुसार १९५६ के पोजीशन को सामने रखते हुए और आज के स्ट्रेन्थ को न देखते हुए अमल होना चाहिए। और आज-कल तो यह समाधान दिया जाता है कि अब तो एमरजेनसी आ गई है। हम नई क्लासेस या नए स्कूल्स नहीं खोल सकते। बल्कि बाज जगहों पर एमर-जेन्सी के नाम पर अल्प भाषिक स्कूल्स और क्लासेस को कट भी किया जा रहा है। इन संबन्ध में मैं माननीय मंत्रीजी ने जो स्टटमेंट दिया है वह पढ़ कर सुनाना चाहता हूँ: "In the new situation consequent on the state of emergency, there can be no slowing down of the development tempo."

यह खुद माननीय मंत्री महोदय के विचार हैं। और अब इस संबंध में यह समाधान देना कि हम एमरजेन्सी की वजह से इन योजनाओं को नहीं ले सकते यह सामंजस्य की बात नहीं है। हर भाषा का संरक्षण होना चाहिए। और इन सुझावों पर रचनात्मक दृष्टि से विचार किया जाना चाहिए। मै मंत्री महोदय से आशा करता हूँ कि वे इस ओर ध्यान देकर इसकी व्यवस्था करेंगे।

एक और बात मैं हाउस की दृष्टि में लाना चाहता हूँ। हमारे पास बड़े बड़े आंकड़े दिये जाते हैं कि इतने टीचर्स हैं, इतने स्कूल्स हैं। लेकिन आप देखिये कि स्कूल्स में पढ़ाई की व्यवस्था क्या है। स्कूल्स तो हैं लेकिन वहां टीचर्स की व्यवस्था नहीं है। आप विचार कीजिये कि वहां विद्यार्थियों की क्या हालत है इस सन्बध में मंत्री महोदय के पास कई बार रिप्रेजेंटेशन भी किया गया तो कहा जाता है कि क्या करे हमारे पास हैंड्स नहीं हैं, टीचर्स नहीं मिलते। मैं कहूँगा कि क्या आप इस पर खास तौर पर ध्यान देकर इस समस्या को हल नहीं कर सकते। जब टीचर्स नहीं मिलते तो क्या आप उनके लिए कोई आकर्षण नहीं पैदा कर सकते। जब नई क्लासेस खोली जाती हैं तो वहां पढ़ाई की भी व्यवस्था होनी चाहिए।

एक और बात जिस पर ध्यान देना जरूरी है वह यह है कि हमारे पास एलिमेंटरी स्कूल्स हैं। प्राइमरी स्कूल्स हैं,कई वालेंटरी स्कूल्स हैं। लेकिन उनकी हालत यह है कि वहां बैठने के लिये बच्चों को मेनिमम फर्नीचर भी नहीं हैं। उन बच्चों को जमीन पर बैठना पड़ता है। हम बजेट में बड़े बड़े एलाटमेंट तो करते हैं लेकिन उनका उपयोग बराबर नहीं होता। यह बात मैं गवर्नमेंट की दृष्टि में लाना जरूरी समझता हूँ।

मिडडे मील्स के बारे में भी मुझे कुछ कहना है। इस खाने के बारे में वहां के अध्यापकों का स्वयं विचार है कि बच्चों को जो उपमा खिलाया जाता है उसमें जो रवा और सरसूं का तेल इस्तेमाल किया जाता है उसको खाने से बच्चों की तबीयत खराब हो जाती है। इसलिए विद्यार्थी उसको खाने के लिये तैयार नहीं होते। यह उनका कहना है। इसलिये मैं इसकी उपयुक्तता की जांच करवाना जरूरी समझता हूँ।

पब्लिक लायब्रेरीज के संन्बध में मुझे यह कहना है कि हमारे पास पब्लिक लायब्रेरीज सेस एक्ट तो है। लोगों से सेस वसूल तो किया जाता है।

इसके तहत कम-से कम हर ताल्लुका हेड-क्वारटर पर या हर ब्लाक हेड क्वारटर पर एक एक लायब्रेरी की योजना होनी चाहिये। या ऐसा कोई इनफरमेशन सेंटर होना चाहिए। लेकिन ऐसा नहीं है। जब पब्लिक लायब्रेरी एथारिटी से पूछा जाता है तो कहा जाता है कि हमारे पास फंड नहीं है। यह ठीक बात नहीं है। बैकवर्ड एरियाज़ में तो खास तौर पर इसका खयाल रखना चाहिए। इस एमरजेन्सी की हालत में तो इसकी आवश्यकता और बढ़ जाती है। मैं कहूँगा कि ऐसी कोई योजना बनाई जानी चाहिए।

आखिर मै ट्रेनिंग आफ टीचर्स के संबन्ध में एक ही मिनट में कुछ बातें कहदेना चाहता हूँ। और यह बात शायद पेपर्स में भी आई है कि बहुत से नान तेलगु-नोईंग टीचर्स को ट्रेनिंग के लिये भेजा गया। ट्रेनिंग भेजते समय उनसे बांड भी लिया गाय कि ट्रेनिंग के बाद वे पांच साल तक सरकार की सरविस में रहेंगे। इस कनडीशन पर उनपर पैसा भी खर्च किया जाता है, वे ट्रेनिंग पाकर आते हैं तो उनसे कहा जाता है कि आपके लिये जगह नहीं। उनका अपाइंटमेंट नहीं किया जाता। जब आप उनका सेलेकशन करते हैं, उनपर पबलिक एक्सचकर से पैसा खर्च करके है, वह लोग महनत करके ट्रेनिंग पाते हैं आप उनको एग्रिमेट के व्दारा ५ साल तक कहीं और नोकरी न कर का पाबन्द करते हैं तो गवर्नमेंट पर यह लाज़िम है कि वह ट्रेनिंग के बाद उनको अपने पास एपाइंट करे। अगर ऐसा नहीं किया जाता तो कम से कम उनको एग्रिमेंट से रिलीव कर दिया जना चाहिये।

में आश करता हुँ कि संमाननी मंत्रीजी इन तमाम बातों पर विचार करके इन बातो को पूरा करने का प्रयत्न करेंगे॥

శ్రీ కె. శాంతయ్య (పాలేర్) : అధ్యక్షా, గౌరవనీయులైన విద్యాశాఖా మాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ యీ సందర్భంలో కొన్ని విషయాలు తమ దృష్టికి తీసుకువస్తాను. మనం రాజ్యాంగ చట్టంలో నిర్ణయించుకున్న ప్రకారం 6-11 సంవత్సరాల మధ్య వయస్సుగల బిడ్డలకు సంబంధించి నిర్బంధ విద్యావిధానాన్ని ప్రవేశ పెట్టి విద్యారంగాన్ని అభివృద్ధిపథంలో తీసుకెడుతున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఈ సందర్భంలో ఒక విషయం చెప్పవలసివుంది. వెనుకబడిన జాతులలోని పేద విద్యార్థులకు కలిగిస్తున్న స్కాలరుషిప్పులు మొదలైన సౌకర్యాలు బ్రాహ్మణ, వైశ్య, కమ్మ మొదలైన కులాలలోని పేద విద్యార్థులకుకూడ కలగజేయ వలసినదిగా కోరుతున్నాను. విద్యార్థుల సంఖ్యతోపాటు స్కాలరుషిప్పులు మొదలైన వాటికొరకు కేటాయించే డబ్బుకూడ అధికంచేయవలసి వున్నది. ఈ సమయంలో 1600 మంది ఉపాధ్యాయులను తగ్గిస్తున్నట్లు తెలుస్తున్నది. విద్యారంగాన్ని మరింత అభివృద్ధి చేయ వలయుననుకునే యీ సమయంలో యీ చర్య వాంఛనీయంకాదని మనవిచేస్తున్నాను. ఉపాధ్యాయులకు వేతనాలు సరిగాయిస్తూ వారికి ప్రావిడెంటు ఫండు, పెన్షన్ మొదలైన సౌకర్యాలు కల్పించవలసి వుంది. ఉపాధ్యాయుల పిల్లలకుకూడా హాస్టలు, స్కాలరుషిప్పు సౌకర్యాలు కలిగించ వలసివుందని తెలుపుతూ యీ అవకాశంయిచ్చినందుకు తమకు కృతజ్ఞత తెలుపుతూ యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ బి. ధర్మభిక్షం (నల్గొండ) : అధ్యక్షా, విద్యాపద్దుమీద రామచంద్రరావు దేశపాండేగారు మాట్లాడుతూ మైనారిటీలకు హక్కులు లేకుండా, విద్యాభివృద్ధికి సహకారం చేయకుండా వుంటున్నది యీ ప్రభుత్వం అని చెప్పారు. ఈ విద్యాశాఖమంత్రిగారివలన మెజారిటీభాషగా వున్న తెలుగు విద్యకుకూడ ప్రమాదం ఏర్పడిందని మీ దృష్టికి తెస్తున్నాను. ప్రభుత్వ ఎలిమెంటరీ విద్యావిధానం చాల గందరగోళంగా, ఆందోళనకరంగా వుంది. ఈ విద్యామంత్రిగారు వచ్చినతరువాత ఎలిమెంటరీవిద్యమీద చతుర్ముఖ దాడి ప్రారంభమైంది. పల్లెటూళ్ళలోవున్న పేదజనానికి, మధ్యతరగతివారికి ఉపయోగించే విద్యపై వీరు వైరముతో వ్యవహరిస్తున్నట్లు కనబడుతోంది. టీచర్స్ స్కేల్స్‌గురించి అనేక లెక్కలు వివరంగా నేను చెప్పగలను. ఇంగ్లీషును ఎలిమెంటరీ స్కూల్సులో ప్రవేశపెట్టడంలో వారవలంబించిన పద్ధతినికూడ వివరించగలుగుతాను. టీచర్స్ రిట్రెంచ్‌మెంట్ గురించికూడ లెక్కలు నా దగ్గర వున్నాయి. తెలంగాణా, ఆంధ్రలలో ప్రైమరీ, సెకండరీ, మిడిల్ స్కూల్స్— అన్ని విద్యాలయాలలోకూడ స్టాఫ్ వుండుటలేదు. స్కూల్స్‌మాత్రం నామకః వుంటున్నాయి. దీని ప్రభావం పరీక్షా ఫలితాలమీద వుంటోంది. విద్య అభివృద్ధి కావడంలేదు. ఎలిమెంటరీ విద్యావిధానంవల్ల అసలు విద్య చాల దెబ్బతింది. ప్రైమరీ ఎడ్యుకేషనులో ఇంగ్లీషుభాష ప్రవేశపెట్టితే- అప్పుడే తలిదండ్రులనుంచి వచ్చిన పిల్లలకు చదువను, వ్రాయను, బొమ్మలు చూడను నేర్పుతారు. సప్తసముద్రాలు దాటి— ఇంగ్లీషు తెచ్చి వారిమీద రుద్ది తెలుగు మరచి

పోరా అనే యీ పద్ధతి దేశానికి చాల నష్టదాయకంగా వుంది. మంత్రిగారికి ఇంగ్లీషు వ్యామోహం సహజం, వారికి సాధ్యం. వారి యింట్లో పిల్లలు, పెద్దలు అందరు ఇంగ్లీషు భాషనే మాట్లాడుతారు. వారు ఆ విధానాన్ని రాష్ట్రంలో అందరిమీద పెట్టాలంటే చాల ప్రమాదకరం. ఇది లండను కాదు. మరేయితర దేశమూ కాదు. మాతృభాష ఇంగ్లీషు కాదు. కాబట్టి ప్రైమరీ విద్యార్థులకు ఇంగ్లీషు నేర్పడం మంచిది కాదు. హైయర్ ఎడ్యుకేషనులో, యూనివర్శిటీ ఎడ్యుకేషనులో ఇంగ్లీషు నేర్పితే మాకు ఏమీ అభ్యంతరం లేదు కాని యీ పద్ధతిమాత్రం చాల ప్రమాదకరంగా వున్నది.

ప్రైమరీ స్కూలు టీచర్స్ స్కేల్స్ 1958 లో గాని, 1961 లో గాని రివైజు చేయడానికి పూనుకోలేదు. ఆంధ్రప్రాంతంలో వున్న టీచర్సుకు, మిగతా స్టాఫ్‌కు జీతాలు రివైజు చేసినప్పుడుకూడ వీరి విషయం చూడలేదు. తెలంగాణాప్రాంతంలో సెంట్రల్ ప్రైమరీ స్కూల్సు వుండేవి. పది, ఇరవై స్కూల్సుమీద వారికి జీతములు పంచడం, ఆ స్కూల్సుమీద నిగరానా చేయడం వుండేది. ఆ హెడ్ మాస్టరుకు పది పది హేను రూపాయల అలవెన్సు వుండేది. ఇప్పుడు బిల్ పేయింగ్ సెంటర్ అని పేరు పెట్టి ఆ హెడ్ మాస్టరును లేకుండా చేశారు. మిడిల్ స్కూలులో వున్నవారికి పదిహేను రూపాయలు, హెడ్ మాస్టరుకు 40 రూపాయలు అలవెన్సు వుండేది. ఇది సెంటరులో వున్నవారికి ఎందుకు యివ్వకూడదో తెలియడం లేదు. టీచర్సువిషయం— తెలంగాణాలో జిల్లాపరిషత్తుల్లోను, అసెంబ్లీలోను ఎన్నిసార్లు మొత్తుకుంటున్నా, ఎన్నిసార్లు మంత్రిగారి దృష్టికి తెచ్చినా వారు నోట్ చేసుకోవడం తప్ప ఇంకేమీ లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మొత్తుకుంటున్నా ననేమాట అన్‌పార్లమెంటరీ ఏమో. ఆ పదం వాడకూడదు.

శ్రీ బి. ధర్మభిక్షం : నేను మొత్తుకుంటున్నాను అన్నాను. ఎవరినీ...

శ్రీ తెన్నేటి విశ్వనాధం : మొత్తుకుంటున్నాను అనేది పార్లమెంటరీ పదం కాకపోతే ఇందాక ఒక మంత్రిగారు ఏడవడం అనేమాట అన్నారు....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : అప్పటి సంగతి తెలియదు. కాని ధర్మభిక్షంగారు విత్‌డ్రా చేశారనుకుంటున్నాను. Please withdraw. I will take it that you withdraw that word.

శ్రీ బి. ధర్మభిక్షం : నేను విత్‌డ్రా చేసుకొన్నాను.

జిల్లాపరిషత్తుల సెకండరీ స్కూల్సు విషయం చూద్దాము. ప్రైమరీ స్కూల్సుకు 360 మంది టీచర్సు కావాలి. తెలుగు చెప్పడానికి గ్రేడ్ వన్ పండిట్స్ 300 మంది

కావాలి. హిందీ చెప్పడానికి గ్రేడ్ సెకండ్ పండిట్స్ 1,040 మంది కావాలి. సెకండరీ గ్రేడ్ అసిస్టెంట్స్ 654 మంది కావాలి. ఫిజికల్ ఇన్‌స్ట్రక్టర్స్ 738 మంది కావాలి. ఫిజికల్ ఇన్‌స్ట్రక్టర్స్ విమెన్ సెక్షన్‌కు 13 మంది కావాలి, డ్రాయింగ్ మాస్టర్సు 643మంది కావాలి. డ్రాయింగ్ మిస్ట్రెస్ 12మంది కావాలి. ఎల్.డి.సి. లు 467 మంది కావాలి. ఇందుకు సుమారు 80 లక్షలు ఖర్చు అవుతుందని యిదివరకు చెప్పడం జరిగింది. తగిన స్టాఫ్‌ను ఏర్పాటు చేయవలసి కారణంగా స్కూల్స్ అన్నీకూడా డల్‌గా పడివున్నాయి. తెలుగుచెప్పడానికి 1,044 మంది టీచర్సును, హిందీ చెప్పడానికి 1,044 మంది టీచర్సును సప్లయి చేయలేని స్థితిలో మన ప్రభుత్వం వుంది. దీనినిగురించి ఆలోచించవలసిన అవసరం వుంది. ఇంగ్లీషుభాషను ప్రవేశపెట్టడానికి మంత్రిగారు రెండుమూడు వద్దలలో లక్షాపదివేల రూపాయలు ఇమిడ్చారు. ఇట్లా చూపినందుకు నాకు వ్యతిరేకత లేదు. కాని 1961-62 లో కంపల్సరీ ఎడ్యుకేషను ప్రారంభించారు. పిల్ల పుట్టి పేరు పెట్టకముందే చంపడానికి ప్రయత్నం చేసినట్లు 62-63 లో స్టాఫ్‌లో 50 పర్సెంటు కట్ చేశాము అన్నారు. తెలంగాణాలో, ఆంధ్రలో సుమారు 1750 మందికి ఉద్యోగాలు పోయాయి. ఈనాడు ఒక లక్షమంది విద్యార్థులకు అధ్యాపకులు లేని పరిస్థితి ఏర్పడుతోంది. డిఫెన్సు ఖర్చులకోసం యీ డబ్బంతా ఖర్చుచేస్తున్నట్లు, సెంట్రలు గవర్నమెంటునుంచి సూచన వచ్చినట్లు చెబుతున్నారు. రాష్ట్రమంతటా టెక్నికలు స్కూల్సు కావాలి, ఇండస్ట్రియల్ ట్రయినింగు సెంటర్సు కావాలి అన్నారు. వాటి సంఖ్యఅయినా పెంచలేదు. ఆంధ్రజిల్లాలలో 12 పాలిటెక్నిక్స్ వున్నాయి. ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్స్ 6 వున్నాయి. మెకానిక్కు, టెక్నీషియన్సు ఎక్కువగా వస్తారు అనుకుందామంటే ఆ ఇన్‌స్టిట్యూట్సుకూడా తెరవలేదు. టీచర్సును రిట్రెంచ్ చేస్తున్నారు. స్కూల్సు బందు చేస్తున్నారు.

*Sri T. K. R. Sarma:* On a point of order, Sir. The House is not having quorum.

*Mr. Deputy Speaker:* What is the point of order in it. You could simply point it out to me.

*(The bell was rung for Quorum)*

శ్రీ ఎస్. వెంకటరావు (పొన్నూరు) : అధ్యక్షా, విద్యాశాఖకు సంబంధించిన డిమాండును బలపరుస్తున్నాను. ఉపాధ్యాయులకు 1600 మందికి తిరిగి ఉద్యోగాలు ఇస్తామనే ప్రకటనను అభినందిస్తున్నాను. కాలేజీలలోవుండే అధ్యాపకులకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ స్కేల్సు 1—3—1961 నుంచి ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించినందుకు వారిని అభినందిస్తున్నాను. యు. జి. సి. స్కేల్సును ఇచ్చునపుడు దానికి

అయ్యే అదనపుఖర్చును ప్రభుత్వం భరించవలసి ఉంటుందని వారికి ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను. మన రాష్ట్రంలో కాలేజీవిద్య హెచ్చుభాగం ప్రయివేటుగా నడుపబడే కాలేజీలద్వారా అందుచున్నది. ప్రభుత్వం తన మేనేజిమెంటుక్రిందవుండే కాలేజీలకు సుమారు 55 లక్షలు ఖర్చుచేస్తూ ప్రయివేటు మేనేజిమెంటుక్రింద వుండే కాలేజీలకు గ్రాంటుక్రింద 22 లక్షలుమాత్రమే ఇస్తోంది. హెచ్చుమంది స్టూడెంట్సుకోసం తక్కువ ఖర్చుతో ప్రయివేటు మేనేజి మెంట్సుద్వారా ఈవిద్యనుఅభ్యసించడానికి ప్రభుత్వంతోడ్పడు తోంది. ప్రభుత్వ మేనేజిమెంటుక్రిందవుండే కాలేజిలకు grant-in-aid ద్వారా ఇపుడు ప్రభుత్వం కొంత సహాయంచేస్తోంది. కాని ఆ కాలేజీలకు ఇపుడున్న బరువును మోయడానికి ఆర్థికస్థోమతు ఉందా లేదా అనే విషయాన్ని ప్రభుత్వం గమనించినట్లు కనపడదు. పి. యు. సి. ని పెట్టినతరువాత కాలేజీల ఆర్థికస్థోమతు పడిపోయింది. ఈ కాలేజీలు నడపడానికి అవకాశా లున్నాయో లేవో గమనించవలసిన అవసరం ప్రభుత్వానికి ఉన్నది. ప్రయివేటు కాలేజీలను నేనే మేనేజ్ చేయగలనుఅంటే ప్రభుత్వం తీసుకోవచ్చు. కాని, విశ్వనాథంగారు చెప్పినట్లుగా, ప్రయివేటు కాలేజీలను సక్రమంగా నడపడానికి ప్రభుత్వానికి తీసుకోగల శక్తి ఉన్నదాఅంటే అది కనపడదు. ప్రయివేటు కాలేజీల ఆర్థికస్థోమతు ఏమిటి, వాటి నేమైనా mismanage చేస్తున్నారా అనేది ప్రభుత్వం గమనించవలసి ఉంటుంది. సాధారణంగా కాలేజీ పెట్టునపుడు ఏ ఒకటిన్నర లక్షలో capital fund raise చేసి విద్యార్థులకోసం accommodation కోసం బిల్డింగులు కడతామని హామీఇవ్వడంతో యూనివర్సిటీ affiliation orders ఇవ్వడం, grant-in-aid క్రింద కొంతడబ్బు ఇవ్వడంమాత్రమే జరుగుతుంది. నాకు కూడా ఒక ప్రవేటుకాలేజీతో సంబంధం వున్నదికనుక చెబుతున్నాను. ప్రతి ప్రయివేటు కాలేజీ teaching grant లో loss క్రింద ప్రతిసంవత్సరం 10 వేల రూపాయల వరకు భరించవలసి ఉంటుంది. డి. ఏ. క్రింద 17, 18 వేలు భరించవలసి ఉంటుంది. యు.జి.సి. స్కేల్సుక్రింద ఇచ్చేది ఒకపదివేలుఅయితే ప్రతిసంవత్సరం ప్రయివేటుకాలేజీలు 40 వేల రూపాయలు ఇవ్వగలిగిన స్థోమతు ఉన్నదా అనే ప్రశ్న ప్రభుత్వం ఆలోచించ వలసిఉంది. వారికివున్న ఆదాయాలు ఏమిటి ? capital fund ఏ 150 వేలో ఉంటుంది. దానిపై వచ్చే వడ్డీ, ప్రభుత్వంయిచ్చే grant-in-aid తప్ప వేరే ఆదాయం వచ్చే పద్ధతిలేదు. ప్రతి తాలూకాలోను ఒక కాలేజీవున్న పరిస్థితుల్లో ప్రతి మేనేజి మెంటు ప్రతి సంవత్సరం 30 వేల రూపాయలవరకు recurring expenditure కొరకు డబ్బు వసూలు చేయడం సాధ్యమా అనేది ఆలోచించాలి. ఏ దేవాలయాలనుంచి అయినా వారు ఇస్తామన్నపుడు తీసుకుందామనుకుంటే అట్లా దేవాలయాలు ఇవ్వడానికి వీలులేదని ప్రభుత్వం అంటున్నది. తాలూకాలోని వందగ్రామాలలోను ఒక్కొక్క పంచాయతీ వందరూపాయలు ఇచ్చినా పదివేలు అవుతుంది అనుకుంటే దానికికూడా అనుమతిఇవ్వకుండా వున్నారు. రావలసిన sources లేవు: ఆఖరుకు ఒక రాఫీలు

వేసుకుందామనుకున్నా వీలులేకుండా ఉన్నది హైదరాబాదులోని స్టేడియంకోసం అన్ని కాలేజీలనుంచి వసూలుచేస్తున్నారు. కాని ప్రయివేటు కాలేజీలు అప్రాంతంలోనైనా రాఫిలు పెట్టి డబ్బు వసూలుచేసుకునే అవకాశం ఇవ్వడంలేదు. డబ్బులేదు ; డబ్బు వచ్చేస్థోమతుగురించి ప్రభుత్వం ఆలోచించడంలేదు. యూనివర్సిటీకూడా ఆలోచించడం లేదు. ఇటువంటి పరిస్థితులలో అదనపుఖర్చు భరించవలెననడం సాధ్యమవుతుందాఅనేది ఆలోచించాలి. ప్రభుత్వం మూడు యూనివర్సిటీల వైస్‌చాన్సలర్లతో కలిపి ప్రత్యేకమైన కమిటీనివేసి ప్రయివేటుకాలేజీల ఆర్థిక పటుత్వం ఎట్లా ఉంది, దానిని improve చేయడానికి ఏ యే మార్గాలు అవలంబించాలి, అక్కడవుండే మేనేజిమెంట్సు తమ కోటాగా ఎంతెంతచందాలు వసూలు చేసుకోవాలనేది ఆలోచించడానికై కమిటీని వేయవలసిందిగా కోరుతున్నాను. Grant-in-aid code లో ఇవ్వవచ్చుననే గ్రాంటులనుకూడా ఏదో కారణంతో ఆపుతున్నారు. బిల్డింగ్ గ్రాంటు, science facilities improve చేయడానికి గ్రాంటు, లైబ్రరీగ్రాంటు అన్నీ ఏదో వంకతో ఆపుదామనే ఆలోచనతప్ప ఎట్లా ఇద్దామను అనే sympathetic consideration లేకుండావుంటోంది. ఉత్సాహంతో మనంకూడా కాలేజీ స్థాపించుకుందాము, ఎడ్యుకేషన్ వృద్ధిచేసుకుందాము, సేవచేద్దామని ముందుకువచ్చినవారు రానురాను అనేక ఇబ్బందులుపడి కాలేజీలను సరిగ్గానడుపలేని పరిస్థితికి వస్తున్నారు. ఇదంతా గమనించడానికి ప్రత్యేకమైన కమిటీ వేయడానికి విద్యామంత్రిగారు శ్రద్ధవహించాలని కోరుతున్నాను. విశ్వనాథంగారు చెప్పారు—రాష్ట్రంలోని విద్యాసంస్థలు నడపడానికి కావలసిన ఆర్థికస్థోమతు, వసతులు చూపించగలిగితే చూపించాలి; లేకపోతే ప్రయివేటు మేనేజుమెంటును encourage చేసే పద్ధతినైనా అనుసరించాలి, ప్రాథమిక విద్యాసంస్థలనన్నిటిని ప్రభుత్వమే తీసుకొంటుందని అప్పుడప్పుడు అంటూ వచ్చారు. కాని ఈ మధ్య మంత్రిగారు aided schools లో తప్పువుంటే తప్ప వాటిని తీసుకునే ప్రసక్తిలేదని చెప్పారు. మంచిదే. తీసుకోనకపోతే కనీసం వారికి వుండే మేనేజ్‌మెంటు గ్రాంటుస్సైనా సక్రమంగా ఇవ్వాలి. 15% మేనేజిమెంటు గ్రాంటుస్ యిస్తున్నారు. అది వారికి కావలసిన బిల్డింగులు లెక్కలప్రకారం కావలసినచోట చూపడానికి ఏమాత్రం చాలదు. ఆ 15% అనే దానిని పెంచాలనే పరిస్థితిలో దానిని తగ్గించడం ఎట్లా అనేది ప్రభుత్వం ఆలోచిస్తోంది. ప్రభుత్వం ఈ సంవత్సరం ఈ గ్రాంటుకూడా ఇచ్చినట్లు కనబడదు. ప్రైమరీ ఎడ్యుకేషన్, సెకండరీ ఎడ్యుకేషన్, కాలేజి ఎడ్యుకేషన్ అంతా సంతృప్తికరంగా ప్రభుత్వం తన ధనంతోనే నడుపగలిగే శక్తివుంటే తప్పకుండా తీసికోనండి ; ఆక్షేపణ లేదు. లేనపుడు, private institutions కు తక్కువడబ్బుతో, వారి ఆర్థికస్థోమతు పెంచకుండా మోయలేని బరువుపెట్టి, చేయరాని వక్రమార్గాలలోపోయే పద్ధతిలోకూకుండా తక్కువఖర్చుతో ఆర్థిక సొష్టవానికి హెచ్చుగా అసరా యివ్వడానికి వీలుంటుంది. Temple funds నుంచికాని,

పంచాయతీఫండునుంచి కాని ఇతరత్రా రాఫిల్ వంటివి వేసుకునే పద్ధతిని గాని ప్రభుత్వం అనుమతియిస్తే కొంత బాగుంటుంది. కేవలం ప్రభుత్వం గ్రాంటిచ్చేసి తప్పించుకొనడానికే కాని sympathetic గా consider చేయడంలేదు. బాధ్యతను సరిగా నిర్వహించలేని పరిస్థితిని ప్రభుత్వం ఈ సంస్థలకు కలుగచేస్తున్నదని మనవిచేస్తున్నాను. సెకండరీ ఎడ్యుకేషన్‌లో వందలకొలది స్కూల్సు పెంచుకొనిపోయి చివరకు డబ్బులేదు కాబట్టి ఇంతటిలో ఈ సంవత్సరం ఆపుతాము అనడానికి లేదు. Free education అన్నారు. అయితే చదువుకోడానికి చోటులేని పరిస్థితిలో దేశంవుంటే దానివల్ల ఫలితం ఏమిటి? ఒక స్కీము వేసినపుడు దానికి ఎంతఖర్చు అవుతుంది, ఎన్ని స్కూల్సు కట్టాలి అనేది ఆలోచించి డిపార్టుమెంటు చూడవలసి ఉంటుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ప్రైవేట్ కాలేజీలను గురించి మద్రాసు రూల్సు ప్రకారమే గవర్నమెంటు చేస్తున్నదికదా!

శ్రీ ఎన్. వెంకటరావు : ఆ ప్రకారం చేసినా grant in aid code మార్చాలని మా ప్రార్థన. అప్పటి పరిస్థితులు వేరు. పి. యు సి వచ్చిన తరువాత కాలేజీలకు ఆర్థికంగా నష్టం వచ్చింది. యు. జి. సి. వారైనా కొంత డబ్బు కొంత కాలం వరకే యివ్వడానికి ఒప్పుకున్నారు. అంతకాలం ఇవ్వడంలేదు. ప్రభుత్వం ఇవ్వలేదు. ఇంతకుముందే మనవిచేసినట్లు, ప్రైవేట్ కాలేజీల మానేజిమెంట్లు ప్రతి సంవత్సరం 40 వేల రూపాయలు వసూలు చేయాలంటే ఎట్లా? ఈ సంవత్సరం N. D. F. కు ఇతర అత్యవసర కార్యక్రమాలకు డబ్బు వసూలు చేస్తూనే ఉన్నారు. ఒక్కసారి వసూలు చేయడం అంటే సాధ్యం కావచ్చు. కాని ప్రతి సంవత్సరం recurring expenditure కు వసూలు చేయాలంటే సాధ్యంకాదు ఈ విషయాన్ని ప్రభుత్వం తప్పకుండా సానుభూతితో ఆలోచించాలి ఇప్పటికే చాలా ఆలస్యమైనది. ఒక కమిటీనివేసి వీటి ఆర్థిక స్థోమత ఎట్లా ఉంటుందో పరిశీలించి దానిని పెంపొందించటానికి మార్గాలను చూడవలసిందిగా కోరుతున్నాను. ఈ విషయంలో విద్యాశాఖ మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. ఒక చిన్న విషయం. జిల్లా పరిషత్తులకు సెకండరీ స్కూల్స్‌లో నష్టం అంతా ఇస్తామని అన్నారు. మునిసిపాలిటీలకు కూడా ఇవ్వాలంటే ఆలోచిస్తామన్నారు. ఆ విషయం చేయవలసిందని కోరుతున్నాను. రాష్ట్రంలో అందరికి ప్రభుత్వం తానంతతాను కాని ప్రైవేటు మానేజిమెంటు ద్వారా కాని విద్యను అందించే బాధ్యతను తీసుకోవాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు : 'మొత్తుకోవడం' అనేది unparliamentary అన్నారు. దాని అర్థం తెలియడంలేదు. ఎంతవరకు unparliamentary అవుతుందో పరిశీలించాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : వెరిఫై చేసి మరల చెబుతాను. ఇప్పుడు unparliamentary అని withdraw చేయించాను. లేదంటే verify చేసి చెబుతాను.

شری سلطان صلاح الدین اویسی ۔(پتھرگٹی)۔ جہانتک مین نے وزیر متعلقہ کی تقریر کا مطالعہ کیا ہے اس سے یہ محسوس کیا کہ اس مین یہ بات ظاہر کرنے کی کوشش کیگئی ہے کہ جو کام کئے گئے ہین انکے تعلق سے خود ستائی کیگئی ہے اور جو کام نہین ہو سکے انکے تعلق سے امر جنسی کاسہارا لیکر اسپر محمول کیا گیا ہے یہ ظاہر کیاجانا چاہئے تھا کہ اپ نے کونسے نئے اسکول کہولے ۔جہانتک امرجنسی کاسوال ہے بنیادی ضرورتون کی تکمیل کیلئے امرجنسی کا نفاذ عمل مین اتا ہے ۔ تعلیم بھی ایک بنیادی ضرورت ہے اسکو نظر انداز نہین کیا جانا چاہئے تھا ۔ہمین محض محاز پر ہی نہین بلکہ کئی جگہ مقابلہ کرنا ہے ایسی ذہنیت کا بھی مقابلہ کرنا ہے جو دماغون مین چھپی ہوئی ہے تاکہ ہماری قومی یکجہتی مین اضافہ ہوسکے اور ہنگامی حالات مین حب الوطنی کا جذبہ پیدا ہو سکے ۔

نصاب تعلیم کے تعلق سے مجھے یہ کہناہے کہ یہ سال دو سال مین ایک بار تبدیل ہوتارہتا ہے جو طلباء کے لئے سہولت بخش نہین ہے دوسرے یہ کہ سال شروع ہوجاتاہے اور بازار مین نئی کتابین نہین اتی ہین کہا جاتا ہے کہ ابہی کتابین نہین چھپی ہین ۔ لڑکے پریشان رہتے ہین نوٹس لکہائے جاتے ہین ۔ایسے اسباق پڑھائے جاتے ہین جو چہپنے والی کتابون مین شامل نہین رہتے ۔ لہذا وہی اسباق پڑھائے جانے چاہئین جوکتابون مین شامل ہون ۔بی ۔اے ۔ ایم ۔اے کی نصابی کتابین ابتک بازار مین نہین ائی ہین ۔

کہا جاتا تہا کہ جاگیردارانہ نظام سے سرمایہ داری کی بوارھی ھے اسلئے اسکو ختم کیاجاناچاھئے۔چنانچہ اسی‌لئے سوشلسٹ سماج کانعرہ لگایاگیا اور اسی‌نعرے کی پیشرفت مین جاگیردار کالج کا نام بدلکر پبلک اسکو ل ر کھا گیا لیکن مین پوچہنا چاھتا ھون کہ کیا وھان سے سرمایہ دارانہ اثرات کو بہی زائل‌کرنے کی کوشش کیگئی ۔ نہین بلکہ اج بہی ویسی ھی گران تعلیمی فیسین لیجاتی ھین ۔ نتیجہ یہ کہ اج بہی وھان‌سرمایہ‌دار طبقے کے طلباء زیر تعلیم ھین‌کیونکہ وھان زیادہ فیس لیجاتی ھے ۔

یہان جومشن اسکولس‌کام کررھے ھین‌یا جو امداد ھمین دوست مما لک سے مل‌رھی ھے اسکا مقصد یہہ ھے کہ زیادہ سے زیادہ لڑکے مستفید ھو ن لیکن مشن اسکولون مین‌کافی فیس ھے ۔دودہ و غیرہ جو امداد ا" غیر ممالک سے سربراہ‌کیاجاتاھے دیکھا یہ جاتاھے کہ وہ دودہ بازارون‌مین فروخت کیاجاتاھے ۔ اکثر ا یرانی ھوٹلون مین وہ جاتا ھے ۔

( The bell was rung )

جنـاب و الا ۔ مجہے اور دومنٹ ملنے چاھئین کیونکہ شروع ھی مین ایک آنریبل ممبرنے میرے دو منٹ لے لئے ھین۔

مدارس‌مین تعلیم اسطرح سے دیجانی چاھئے کہ زیادہ سے زیادہ لوگ تعلیم یافتہ ھوسکین اور زیادہ سےزیادہ مدارس کھولے جاسکین ۔

خاص طور پر جو چیز ہمارے سامنے ارہی ہے وہ یہ ہیکہ تقررات کے معاملہ مین زیادہ سے زیادہ اندھرا کے لوگون کا خیال رکھا جاتاہے - اور تلنگانے کے لوگون کو بعد مین لیا جاتا ہے - ایسی باتون کو اب ختم کرنا چاہئے - جہانتک حیدر اباد کا تعلق ہے موجودہ صورت مین حیدرابادی کافی مشکلات مین مبتلاہین اپ اگر ہمارے گہر سے ہمکو نکال رہے ہین کہین یہہ کہنے کا موقع نہ رہے کیونکہ یہ بات قومی یکجہتی کے بہی منافی ہوگی - امر جنسی کا تقاضہ یہ ہے کہ زیادہ سے زیادہ ان امور کی جانب توجہہ دیجائے -

مین مخلوط تعلیم کے انسداد کے سلسلہ مین منسٹر صاحب کے اقدام پر انہین مبارکباد دینا چاہتا ہون - حقیقت یہ ہے کہ "کوایجوکیشن" نہین ہونا چاہئے -

اسکے بعد مین یہ کہونگا کہ عثمانیہ یونیورسٹی ہی وہ واحد ادارہ ہے جسنے انگریزون کے زمانے مین ہندوستانی زبان مین تعلیم کی بنیاد رکہی - اج ازادی کے بعد ہونا تو یہ چاہئے تہا کہ اسکی ہمت افزائی کیجاتی بجائے اسکے اس دیسی زبان کا دیس نکالا کیا گیا -

دوسرے یہ کہ مذہبی رہنماون کے تعلق سے نصاب مین ایسے مضامین نہ شامل کئے جانے چاہئین جن سے کسی طرح انکی اہانت ہوتی ہو اتنا کہتے ہوئے مین جناب کا شکریہ ادا کرتا ہون کہ مجہے اظہار خیال کا موقع دیا گیا -

*Sri T. Balakrishna (Satyaveedu):* Mr. Speaker, Sir, while supporting the demand presented by the hon. Minister for Education, I would like to represent the grievances of the teachers of the transferred territory from the Madras State to Andhra Pradesh consequent on the implementation of the Pataskar's Award. The Pataskar Award was implemented in my constituency, viz., Satyaveedu, on 1-4-1960. The teachers of that constituency are still now drawing the old Madras scales of pay of 1947 and they are not given either the revised Madras scales of pay or the Andhra Pradesh scales of pay after the merger of the constituency into Andhra Pradesh, i.e., after 1-4-1960. The Madras Government has raised the scales of pay through its Second Pay Committee Report which was implemented on 1-6-1960. Since that area was transferred to Andhra Pradesh prior to 1-6-1960 the teachers could not draw the Madras scales of pay fixed by the Second Pay Committee. Therefore now it is clear that they are entitled to get only the Andhra scales of pay. So I request the Government of Andhra Pradesh on behalf of the teachers of the transferred territory to fix their scales of pay in the scale of Rs. 45-120 for secondary grade teachers and Rs. 30-60 for higher grade teachers, plus the usual D.A. as per G.O. No. 1044 dated 24-6-1959 and the same may be paid with effect from 1-4-1960, allowing weightage etc. according to the length of service. They also request for payment of arrears from 1-4-1960 to 30-6-1961. They further request that their scales may be revised as per G. O. No. 426 dated 16-11-1961 and arrears of pay from 1-11-1961 may be paid. Now our Government need not hesitate to give our Andhra scales of pay because we recently passed the Bill, i. e., Repeal and Extension of Madras Acts and the application of Andhra Acts to the territories transferred

from the Madras State. In view of this Act, our laws have to be applied to transferred territories and their pay scales have to be fixed according to our pay scales and I request the hon. Minister to give a definite and specific reply in this matter, since this is an urgent matter concerning my constituency and, most of the teachers are troubling me very often.

Regarding discipline in colleges I would like to say one or two words. I fully agree with the views expressed by the hon. member, Sri T. Viswanatham. Most of the lecturers and professors who are appointed in the colleges are all raw people; they lack experience and fluency to express their views properly and we are not considering, while appointing these teachers, their experience and their capacity. We are only considering the academic degrees and qualifications. If they want to impart proper education, they must kindle fire in the students; if they do not have fire in themselves, they cannot kindle fire in the students. I was one who suffered like that in the colleges; most of the teachers were not in a position to give an impressive lecture and they were not able to explain properly and we got wexed and bored. I request the Government to consider all these aspects while appointing the lecturers and professors in the colleges.

శ్రీ ఏ. రామారావు : అధ్యక్షా, విద్యాశాఖా మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ డిమాండును బలపరుస్తున్నాను. ఈ బడ్జెటు బలమయిన బడ్జెటు అని అందరికి తెలిసినదే. 10 కోట్ల రూపాయలు primary education కొరకు ఖర్చు పెడుతున్నాను కాని primary education standard చాల దిగజారిపోయినది, మిగిలిన stages కూడ అలాగే వుంటాయని వేరే చెప్పక్కరలేదు. ఉట్టికి ఎగరని అమ్మ స్వర్గానికి ఎగురుతుందా అనే సామెత ప్రకారము పునాదిగట్టిగా లేకపోతే మిగిలినదంతా అంతంత గట్టిగానే వుంటుంది. Primary educationని బోధించే teachers యొక్క తెలివితేటలపై ఆధారపడివుంటుంది ఒక educationist weekly Linkలో ఇలా

వ్రాస్తాడు. పురుష ఉపధ్యాయులకన్న స్త్రీ ఉపధ్యాయినులు అయితే బాగా విద్యాభ్యాసము కలుగజేస్తారు అని వ్రాశారు. భక్తి, ప్రేమ, వైరాగ్యము, జ్ఞానము పురుషులకు వుండదు కాబట్టి primary education బాధ్యతను lady teachersకి ఇస్తే బాగుంటుందని అతని అభిప్రాయము. ఇక primary schoolsలో హరిజనుల సంఖ్య ఎంతవున్నదీ మంత్రిగారు తెప్పించుకొంటే అర్థమవుతుంది హైదరాబాదు జిల్లా లెక్కలు చెపుతాను. నూటికి ఒక హరిజనుడికికూడ ఈ primary education అందడము లేదు. గ్రామాలలోని పాఠశాలలలో హరిజన బాలికలు చదువుకోనకపోతే ఆ పాఠశాలలు బందుచేస్తే మంచిదని నా అభిప్రాయము హరిజన జాతి బాగుపడలంటే విద్యకావాలి. హరిజన జాతి అభివృద్ధి ప్రభుత్వముపైన వున్నది కాబట్టి విద్యా విషయములో శ్రద్ధ వహించాలని కోరుతున్నాను.

శ్రీ వజ్రవేలుసెట్టి (కుప్పం) : అధ్యక్షా, విద్యాశాఖా మంత్రిగారు తమ డిమాండును ప్రవేశపెట్టారు. కాని వారు తమ ఉపన్యాసాన్ని చదవలేదు అలా చదవకపోవడమే మంచిదనుకొంటాను.

It makes a very sad reading. It is a confession of failure—worst at it. వారి ఉపన్యాసములోని కొన్ని వాక్యాలు చదువుతాను.

"No new building construction can be taken up. Similarly no expansion of primary, secondary or college education is envisaged in 1963-64 nor is there any proposal to upgrade high schools into higher secondary or multi-purpose pattern.

In view of the financial stringency, it is proposed to run classes I and II in shifts and other classes also if necessary. No additional teachers are proposed to be employed in 1963-64. Fifty-per cent of the teachers employed in 1962-63 had to be retrenched as a measure of economy.

The scheme for the supply of Books and Stationery is proposed not to be continued in 1963-64.

But it is now proposed to close down some of the Training Schools as it is not proposed to appoint additional teachers in the Primary Schools as stated earlier.

No middle schools are proposed to be opened in 1963-64. No schools are proposed to be upgraded during the year 1963-64."

ఆంధ్ర రీజియన్‌కి సంబంధించినది చదివాను. తెలంగాణా రీజియన్‌కు కూడ అట్లాగే చెబుతున్నారు. ఈ బడ్జెటువల్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలకు లభ్యమయ్యేది పూజ్యము అనేది వారి speech లోనే వుంది. Emergency వల్ల కొన్ని cuts చేయవలసిన అవసరము వచ్చినదని general గా చెప్పినప్పటికి ఇప్పుడున్న tempoని maintain చేయడానికి కృషి చేస్తున్నాము అని చెప్పారు. అదికూడ వాస్తవము కాదని వారిచ్చిన లెక్కలనుబట్టి స్పష్టం అవుతోంది. 1961-62 లో విద్యపైన ఖర్చుపెట్టినది 21.03 కోట్లు. 1962-63 లో 21.76 కోట్లు ఖర్చుపెట్టారు. రు. 73 లక్షలు ఎక్కువ కేటాయించారు. 1963-64 వచ్చేసరికి 22.21 మాత్రమే ఖర్చుపెడుతున్నారు. ఈ సంవత్సరము పోయిన సంవత్సరముకంటె 25 లక్షలు మాత్రమే ఎక్కువ ఖర్చుపెడుతున్నారు. ముందు సంవత్సరము 73 లక్షలు ఎక్కువ ఖర్చు పెడితే ఈసారి 25 లక్షలకు తగ్గినది. ఇక యూనివర్సిటీ ఎడ్యుకేషనుకు సంబంధించి 1961-62 లో 3.94 కోట్లు ఖర్చుపెడితే 1962-63 లో 3.42 కోట్లకు తగ్గినది. ఈసారి 2.30 కోట్లు ఖర్చుపెడతామని అంటున్నారు. నికరంగా ఈ సంవత్సరానికి 30 శాతము తగ్గింపు కనపడుతోంది. యూనివర్సిటీ స్టేజిలో science subjects ఇతర special subjects నేర్పేది emergency పేరుతో 30 శాతము cut చేయడము చాల ప్రమాదము అని మనవి చేస్తున్నాను. ఇచ్చిన allotments ను అయినా పూర్తిగా వినియోగిస్తారా అంటె అదికూడ లేదని అంకెలనుబట్టి తెలుస్తున్నది. మొత్తము plan outlay కి సంబంధించి చెపుతాను, 20.56 కోట్లు original provision ఇచ్చి దానిని 19.9 కోట్లకు తగ్గించారు. Estimates లోనే 7 శాతము కోత జరిగింది. ఇక ఖర్చు పెట్టే పద్ధతి చూసినప్పుడు 1961-62 లో original provision 2.37 కోట్లు ఖర్చుపెట్టినది. 2.09 కోట్లు అంటే 28 లక్షలు తగ్గించడము జరిగినది. కేటాయించిన డబ్బే చాల తక్కువ అని మంత్రిగారు అంగీకరిస్తున్నారు. Provide చేసిన డబ్బునుకూడ ఎందుకు ఖర్చుచేయలేదో మంత్రిగారు సెలవు ఇవ్వవలసి వుంటుంది. 1961-62 లో జరిగినది rectify చేసుకొని ఇచ్చిన డబ్బు పూర్తిగా ఖర్చుపెడుతున్నారా అంటే position ఇంకా worsen అయినది

1962–63 లో original గా 2.68 కోట్లు provide చేస్తే 2.28 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారు. 40 లక్షలు ఖర్చుపెట్టలేదు. 1961–62 లో 8% వినియోగించుకోకపోతే నిరుడు 15% వినియోగించుకోకుండా పోతున్నారు. There is something seriously wrong in the Department.

కొందరు గ్రాంట్స్ లేవని, స్కాలర్‌షిప్స్ రాలేదని, schools లేవని, buildings లేవని ఆందోళన చేస్తుంటే non-planలో కాక planలో provide చేసిన amount ఖర్చుకాకుండా lapse కావటం చాలా serious విషయం. దానిగురించి మంత్రిగారు పునరాలోచించి చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను. Planలో 2 సంవత్సరాలకు ఏర్పాటుచేసిన 19 కోట్లు నత్తనడకలా ఖర్చుపెడుతున్నట్లు తెలుస్తున్నది. 4 కోట్లు 38 లక్షలు మాత్రమే ఖర్చు పెట్టారు. 1963–64 లో budget estimates లో 2 కోట్ల 87 లక్షలు plan చేశారు. అదంతా ఖర్చుపెడతారో లేదో చెప్పలేము. 5 సంవత్సరాలకు 19 కోట్లు provide చేసుకొన్నప్పుడు మూడు సంవత్సరాలలో 7 కోట్ల 25 లక్షలు ఖర్చుచేస్తే మిగిలిన 11 కోట్ల 88 లక్షలు రెండు సంవత్సరాలలో ఖర్చుపెడతారనే ఆశలేదు. Education department కు సంబంధించినంత వరకూ మన plan fail అవుతున్నది కనుక మంత్రిగారు చాలా లోతుగా ఆలోచించి తగిన చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

Primary schools లో shift system ప్రవేశపెడతామని చెప్పారు. ఏ విధంగా పెడతారో ఆ వివరాలు చెప్పలేదు. నాకు తోచినంతవరకు దానిలో రెండు మార్గాలున్నాయి. బాలబాలికలకు పాఠం చెప్పే time ను సగం తగ్గించాలి లేదా ఉపాధ్యాయులు అదనంగా పనిచేయాలి. రెండూ కూడా అరిష్టాన్ని కలుగ చేస్తాయని అనుకొంటున్నాను. 5 గంటలసేపు కూర్చుంటేనే విద్యా ప్రమాణాలు తగ్గిపోతున్నాయి. విద్య సరిగా లభ్యం కావటంలేదని చెప్పుతున్నప్పుడు యింకా దానిలో గంటలు తగ్గిస్తే ఫలితాలు ఎలా వుంటాయో వేరే చెప్పనక్కరలేదు. ఇక teachers ను ఎక్కువ గంటలు పనిచేయాలంటే కూడా కష్టమైన విషయమే. ఈ రెండు విధాలలో ఏదోఒకటి వుంటాదనుకొంటే మాత్రం shift system ను రద్దు చేసుకోవటం మంచిదని మనవిచేస్తున్నాను.

ఇక single teachers schools విషయం చెబుతూ లెక్కలలో మాత్రం ఇన్ని schools open చేశామని చెబుతారు. ఆ schools లో అడుగుపెట్టి చూస్తే 40,50 మంది 7 సంవత్సరాలలోపు పిల్లలకు ఒక్క teacher విద్య నేర్పటం ఎంత కష్టమో తెలుస్తుంది. అతను అష్టవధానం, శతావధానం చేయాలో ఏమిటో ఏమీ తెలియదు. విద్యార్థుల సంఖ్య 60 కు పెరిగితేకాని రెండో teacher ను వేయరు. ఆ సంఖ్య పెరిగేవరకూ ఆ teacher కాచుకొని వుండాలి. 61 కి పెరిగినప్పుడు application పెడితే ఆ రెండో teacher వచ్చేటప్పటికి ఆ సంఖ్య 70,75 వరకూ పెరుగుతుంది. అంతవరకూ పిల్లలు ఆడుకుంటూవుంటారు. ఈ విషయాలన్నీ విద్యా

మంత్రిగారు గట్టిగా ఆలోచించి single teachers ను క్రమేపి తగ్గించాలి. కనీసం ఇద్దరు teachers వుండేటట్లు అయినా చూడాలని కోరుతున్నాను.

ఇక universal compulsory education అన్నారు. అదంతా చూస్తే ఒక ఫార్స్‌గా కన్పిస్తుంది. ఈ సంవత్సరం 2 లక్షల 26 వేలమందిని ఈ compulsory education scheme క్రింద చేర్చుకోబోతున్నారని చెప్పారు. వీరందరినీ ఎక్కడ కూర్చోపెడతారో, ఎవరు బోధ చేస్తారో తెలియకుండా వుంది. అదనంగా teachers ను ఏర్పాటు చేయలేదు, కట్టడాలు లేవు. వారికి కావలసిన ఏర్పాట్లు ఏమీ చేయకుండా అలా చేస్తే ఏదో వచ్చారు, పోయారు అని చెప్పటానికి ఆ లెక్కలు పనికివస్తాయి. కనుక ముందు వారికి అవసరమైన వసతులు పూర్తిచేసి ఆ పిదప ఇది ప్రవేశపెట్టాలని కోరుతున్నాను.

పేజి 11,12 లలో grant in aid అని చూపించారు. అది ఆంధ్రా రీజియన్స్‌లో ఇస్తున్నారు కాని తెలంగాణాలో ఇవ్వటంలేదు. తెలంగాణాకు ఆలోచిస్తామని చెప్పటం విచిత్రంగా వుంది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడి 6 సంవత్సరాలైనా ఇంతవరకు ఎందుకు integrated act ద్వారా అమలు జరపటంలేదో తెలియటంలేదు. ఇకనైనా త్వరితగతిని తెలంగాణాకుకూడా అన్వయింపచేసి ఆ గ్రాంట్ ఇవ్వటానికి పూనుకోవాలని కోరుతున్నాను.

Text books press గురించి అప్పుడప్పుడు ఎసెంబ్లీలో చర్చ జరుగుతున్నది. ఆ press ను మూడు ఉద్దేశాలతో ఏర్పాటు చేశామన్నారు. (1) సుందరమైన పుస్తకాలు తయారు చేయటం, (2) తక్కువ ఖరీదుకు అందేటట్లు చేయటం, (3) సకాలంలో లభ్యం అయ్యేటట్లు చూడటం అని. ఈ మూడు ఉద్దేశాలు పూర్తిగా విఫలమయ్యాయని చెప్పాలి. సుందరంగా అంటే అట్టనుమాత్రం సుందరంగా మూడు రంగులలో వేస్తున్నారు. కాని లోపల కాగితాలు hopeless గా వున్నాయి. వేఘా news print వాడుతున్నారు. మూలలు చిరిగి పుస్తకం తొందరగా పాడై పోతున్నది.

ఇక రెండవది reasonable cost కి supply చేస్తామన్నారు. Private గా 0-6-0 కి దొరికితే ఇప్పుడు 0-9-0,0-10-0 అమ్ముతున్నారు. Press amounts చూస్తే జమ 48 లక్షలు వుంది. ఖర్చు 30 లక్షలు అయింది. అంటే దాదాపు 18 లక్షలు లాభరూపంగా వుంటున్నది. తక్కువ ధరకు అందచేస్తున్నామని ప్రజలకు చెప్పుకొంటూ ఇట్లా దాదాపు 35% profit rate తో అమ్ముతూ reasonable cost of supply చేస్తామని చెప్పటం అనూహ్యంగా వుంది. దానిని మళ్ళీ పరిశీలించాలని నేను కోరుతున్నాను.

1-30 P. M. **The House then adjourned till Three of the clock on Monday the 11th March, 1963.**

# అనుబంధము

## XVII వ పద్దు, ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీలో XVII నంబరు విద్యాశాఖ పద్దును ప్రతిపాదిస్తూ విద్యామంత్రిగారు చేసిన ప్రసంగము.

*సభాపతిమహాశయా,*

1963–64 సంవత్సరానికి విద్యాశాఖకు సంబంధించిన బడ్జెటు డిమాండును ప్రతిపాదిస్తున్నాను. సాధారణ, సాంకేతిక విద్య నిమిత్తం 1963–64 బడ్జెటులో రూ. 22,49,23,000 మొత్తం కేటాయించబడింది. 1962-63 సంవత్సరానికి ఈ బడ్జెటు అంచనా రూ. 21,88,44,300.

2. ఇప్పటి అత్యయిక పరిస్థితిలో విద్యాభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని తగ్గించవలసినంటూ వుండదు. అయితే జాతీయసాధన సంపదలను క్రొత్త అవసరాలకు తగినట్లు వినియోగించుకోవలసి వున్నదన్న సత్యాన్ని దృష్టిలో వుంచుకోవాలి. అందుచేత కేటాయింపులలో తగిన సర్దుబాట్లు చేయడంద్వారా రాష్ట్రప్రణాళికను, విద్యాశాఖ ప్రణాళికను సవరించి, ప్రస్తుత పరిస్థితికి అనుకూలంగా మలచడం జరిగింది.

ఖర్చులలో సాధ్యమైనంత ఎక్కువగా పొదుపరితనం చూపవలసిన ఆవశ్యకతను విద్యాభివృద్ధి లక్ష్యాలను రక్షణకృషికి దోహదకరం కాగల విద్యాకార్యక్రమాల ప్రాధాన్యతను దృష్టిలో వుంచుకుని యీ సవరింపు చేయబడింది. 1963–64లో కూడ విద్యాభివృద్ధి కార్యక్రమాలను యిప్పటి వేగంతోనే నిర్వహించడం, ఇదివరకే అమలుపరచిన పథకాలలో చాల వాటిని కొనసాగించడం ప్రభుత్వం వుద్దేశం. కాని ప్రణాళికా కేటాయింపులలో తప్పనిసరిగా కొన్ని తగ్గింపులు చేయడంమూలంగా, నిశ్చయించుకున్న లక్ష్యాలను సాధించటం కష్టతరం కావచ్చునని తోస్తున్నది. దీని ఫలితంగా నిర్బంధ ప్రాథమిక విద్యాపథకం క్రింద నియమించబడిన ఉపాధ్యాయులలో చాలమందిని తొలగించవలసి వచ్చింది. ప్రణాళికాసంఘ సలహాదారు సూచించిన ప్రకారం 1963–64 సంవత్సరానికి తగ్గింపు చేయబడిన విద్యాప్రణాళికలో ఈ ఉపాధ్యాయుల కొనసాగింపుకు కేటాయింపేదీ చేయడానికి వీలు లేకపోవడమే యిందుకు కారణం. అయితే ఎన్. సి. సి., ఎ. సి. సి. ల విస్తరణ జాతీయ క్రమశిక్షణపథకంక్రింద వ్యాయామ విద్యాశిక్షకుల శిక్షణ (ఇందుకు 60 మంది శిక్షకులను ఇదివరకే పంపడం జరిగింది) సైనిక పాఠశాల అభివృద్ధి మున్నగు వాటికోసం ప్రత్యేక కేటాయింపు చేయడానికి యత్నించబడింది. అత్యవసర శిక్షణ పథకాలకోసం పారిశ్రామిక శిక్షణ సంస్థలలో తగినఏర్పాటు చేయబడింది. క్రొత్త భవనాల నిర్మాణమేది ప్రారంభించబడదు. అదేవిధంగా 1963–64 సంవత్సరంలో

ప్రాథమిక, సెకండరీ, కళాశాల విద్యా విస్తరణ కార్యక్రమాలు తలపెట్టబడడంలేదు. అంతేగాక ఉన్నత పాఠశాలలను, ఉన్నత సెకండరీ పాఠశాలలుగాగాని, బహుళార్థక పాఠశాలలుగా గాని పెంచే ప్రతిపాదనకూడా ఏదీలేదు. అయితే సాధ్యమైన సందర్భాలలో హైయ్యరు సెక్షనులను ప్రారంభించడానికి, షిప్టు పద్ధతిని ప్రవేశపెట్టడానికి అనుమతించబడుతుంది.

సాధారణవిద్య : సాధారణవిద్యకు సంబంధించిన అభివృద్ధి పథకాలకుగాను మూడవ ప్రణాళికలో మొదట 20·56 కోట్ల మొత్తం నిర్ణయించబడింది. కాని యీ మొత్తం రూ. 19·0867 కోట్లకు తగ్గించబడింది. ఆయా రంగాలకు ప్రాంతంవారీగా జరిగిన క్రొత్త కేటాయింపులు ఈ క్రింద వివరించబడ్డాయి :

రూపాయలు లక్షలలో

| | ఆంధ్ర | తెలంగాణా | ఆంధ్రప్రదేశ్ |
|---|---|---|---|
| 1. ఎలిమెంటరీ విద్య | 454.16 | 550.46 | 1004.62 |
| 2. సెకండరీ విద్య | 280.99 | 230.72 | 511.71 |
| 3. విశ్వవిద్యాలయ విద్య | 140.13 | 83.37 | 223.50 |
| 4. ఇతర విద్యాపథకాలు | 80.91 | 87.93 | 168.84 |
| మొత్తం | 956.19 | 952.48 | 1908.67 |

మొదటి రెండు సంవత్సరాలకు అంటే 1961–62 కు, 1962–63 కు చేసిన అసలు కేటాయింపులు, సవరించిన కేటాయింపులు 1961–62 లో అయినఖర్చు; 1962–63 లో కాగల ఖర్చు; 1963–64 కు కేటాయింపులు దిగువ చూపబడ్డాయి :

రూపాయలు లక్షలలో

| | అసలు కేటాయింపు | | | సవరించిన కేటాయింపు | | | ఖర్చు | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| సంవత్సరం | ఆంధ్ర | తెలంగాణ | ఆం. ప్ర. | ఆంధ్ర | తెలంగాణ | ఆం. ప్ర. | ఆంధ్ర | తెలంగాణ | ఆం. ప్ర. |
| 1961-62 | 115.74 | 122.11 | 237,85 | 113.73 | 116.42 | 230.15 | 103.54 | 106.19 | 209.73 |
| 1962-63 | 143,42 | 128,82 | 268.24 | 126.53 | 102.26 | 228.79 | 126.53 | 102.26 | 228.79 |
| 1963-64 | 130.98 | 156.12 | 287.10 | | | | | | |

సాధారణవిద్యకు సంబంధించిన పథకాలపై 1962–63 లో ఖర్చుకాగలదని అనుకున్న రూ. 228·79 లకు అదనంగా సెకండరీ పాఠశాలల భవనాల అభివృద్ధి నిమిత్తం తెలంగాణా మిగులుపైకంనుంచి తెలంగాణ ప్రాంతంలోని జిల్లా పరిషత్తులకు రూ. 18 లక్షల మొత్తం అప్పగించబడుతున్నది.

మూడవ ప్రణాళికలోని మొదటి రెండు సంవత్సరాలలో ప్రారంభించిన అభివృద్ధి కార్యక్రమాల ముఖ్యాంశాలు ఏవంటే—

(ఎ) మన రాజ్యాంగ చట్టంలోని ఆదేశసూత్రాలను పురస్కరించుకుని 6 నుంచి 11 సంవత్సరాల వరకు వయస్సుగల పిల్లలందరకు ఉచితంగా నిర్బంధంగా ప్రాథమిక విద్య బోధించే పథకం ప్రవేశపెట్టబడింది. నిర్బంధ ప్రాథమిక విద్యను అమలు పర్చడానికి సంబంధించిన రెండు చట్టాలు అమలులో వుండేవి. మదరాసు ఎలిమెంటరీ విద్యాచట్టం ఆంధ్ర ప్రాంతంలోనూ, హైదరాబాదు చట్టం తెలంగాణా ప్రాంతంలోనూ అమలులో వుండేవి. ఈ రెండు చట్టాలను రద్దుచేసి రాష్ట్రమంతటికి వర్తించే ఏకీకృత చట్టం చేయబడింది. ఇది 10–4–1961 నుంచి రాష్ట్రమంతటా అమలులోకి వచ్చింది. ఈ పథకం అమలుకు సంబంధించిన పని పంచాయితీ సమితులకు, జిల్లా పరిషత్తులకు అప్పగించబడింది. (విద్యా) విస్తరణాధికారులు, స్థానిక ఏజెన్సీలవారు వీటికి తోడ్పడతారు.

(బి) స్థానికసంస్థల, ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు ఇదివరకు వచ్చే ప్రావిడెంటు ఫండు విరాళాల కదనంగా వారికి పింఛను - గ్రాట్యుయిటి చెల్లించే పథకం మొట్టమొదటిసారిగా 1961-62 లో మంజూరు చేయబడింది. 1-4-1961 తేదిన లేక అటుతరువాత పదవీ విరమణ చేసే ఉపాధ్యాయులంతా ఈ పథకపు సౌకర్యాన్ని పొందడానికి హక్కు కలిగి వుంటారు.

(సి) విశాఖపట్నం జిల్లా విజయనగరం సమీపంలో కోరుకొండవద్ద 1962 జనవరి మాసంలో సైనిక పాఠశాల ఒకటి ప్రారంభించబడింది

(డి) అన్నిరకాల మానేజిమెంట్లక్రింద నున్న కళాశాలల్లోని అధ్యాపక బృందానికి యూనివర్సిటి గ్రాంట్ల కమీషనువారి జీతపు స్కేళ్ళు ప్రవేశపెట్టబడ్డాయి. వీటిని 1-3-1961 నుంచి చెల్లిస్తారు.

(ఇ) ఉపాధ్యాయుల సంక్షేమం నిమిత్తం ప్రథమంగా నేషనలు ఫౌండేషను స్థాపించే నిమిత్తం 1961-62 లో రూ. 25,000 గ్రాంటు చెల్లించబడింది. ఈ ఫౌండేషను ఒక ట్రస్టుగా వుంటుంది. దీనికి కార్యనిర్వాహకవర్గం ఒకటి వుంటుంది. ప్రభుత్వం చెల్లించిన గ్రాంటును ఇందుకోసం వదాన్యులైన ప్రజలిచ్చిన విరాళాలను కలిపి ఒక నిధిగా ఏర్పరుస్తారు. ఈ నిధిని పాఠశాలోపాధ్యాయులయొక్క, వారి ఆశ్రితులయొక్క కష్టాలను నివారించడానికి, ఉపాధ్యాయుల సాధారణ సంక్షేమానికి వినియోగిస్తారు.

(ఎఫ్) ఉస్మానియా యూనివర్సిటీలో టాగూరు పీఠం ఒకటి ఏర్పాటు చేయబడింది. దీనికిగాను ప్రభుత్వం 1961-62లో లక్ష రూపాయల మొత్తం విరాళంగా ఇచ్చింది.

మొదటి సంవత్సరంలో సాధించిన ప్రగతికీ, రెండవ సంవత్సరంలో ఆశించిన ప్రగతికీ, మూడవ సంవత్సర కార్యక్రమానికి సంబంధించిన వివరాలు ఆయా రంగాలకు విడివిడిగా దిగువ తెలుపబడినాయి.

## ఆంధ్ర ప్రాంతము

ఎలిమెంటరీ విద్య :—6–11 సంవత్సరాల వయస్సుకు చెందిన 1–5 తరగతుల పిల్లలు రెండవ ప్రణాళికా అంతంనాటికి 22.95 లక్షల మంది వున్నారు. 1961–62 సంవత్సరంలో మరో 2.23 లక్షల మంది ఈ తరగతుల్లో చేర్చుకోబడ్డారు. కాగా వీరి లక్ష్యం 0.60 లక్ష మాత్రమే. 1962–63 సంవత్సరంలో అదనంగా ఒక లక్ష మంది పిల్లలను చేర్చుకోవడానికి పెట్టుకున్న లక్ష్యం సాధించబడవచ్చును. 6–11 సంవత్సరాల వయస్సుగల పిల్లలకు దశలవారీగా నిర్బంధ ప్రాథమిక విద్య గరిపేటందుకు మొదట రూపొందించుకొన్న కార్యక్రమం ప్రకారం 1963–64 సంవత్సరంలో అదనంగా 1.80 లక్షల మంది పిల్లలను చేర్చుకోడానికి ఉద్దేశించబడింది. డబ్బుకొరత కారణంగా 1–2 తరగతులను, అవసరమైతే ఇతర తరగతులనుకూడ షిఫ్టు పద్ధతిమీద నడపటానికి సంకల్పించబడింది. 1963–64 లో అదనంగా ఉపాధ్యాయులను నియమించడం జరగదు. 1961–62 లో 1,623 మంది ఉపాధ్యాయులను, 1962–63 లో మరో 1,750 మందిని నియమించడం జరిగింది. 1962–63 లో నియమితులైన ఉపాధ్యాయులలో సగం మందిని పొదుపు చర్యక్రింద తీసివేయవలసి వచ్చింది,

1961–62 లో 6–7 సంవత్సరాల వయస్సు పిల్లలకు, 1962–63 లో 6–8 సంవత్సరాల వయస్సు వారికి సార్వజనిక ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యాకార్యక్రమం ప్రవేశపెట్టబడింది. 6–9 సంవత్సరాల వయస్సువారికి 1963-64 లో ఈ కార్యక్రమం వర్తింప చేయబడుతుంది. అవసరమైన పిల్లలకు మధ్యాహ్న భోజనాలు, పుస్తకాలు. పలకలు మొదలైనవి సమకూర్చే నిమిత్తం 1961–62 లో పంచాయతీ సమితులకు నామమాత్రపు గ్రాంట్లు ఇవ్వబడ్డాయి. మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసే పథకం 'కేర్', 'యూనిసేఫ్' సంస్థల సహాయంతో 1962–63 లో 22.0 లక్షల మంది పిల్లలకు వర్తింపచేయబడింది. 1963–64 లో మొత్తం నాలుగు లక్షలమంది పిల్లలకు ఈ పథకాన్ని వర్తింపచేయడానికి సంకల్పించబడింది. 1963–64 లో పుస్తకాలు, పలకలు మొదలైనవి అందజేసే పథకాన్ని కొనసాగించదలచలేదు.

1961-62 లో ఐదు ప్రభుత్వ బాలికల శిక్షణ పాఠశాలలు బేసిక్ పద్ధతికి మార్చబడినాయి. కొన్ని శిక్షణ పాఠశాలల్లో ఆ వెనుకటి సంవత్సరం ప్రారంభించబడిన జూనియరు క్లాసులకు అనుగుణంగా ఈ 1961-62 లో 12 సీనియరు క్లాసులు ప్రారంభించబడినాయి.

1962-63 లో శ్రీకాకుళం, రాయలసీమ జిల్లాలలో ప్రభుత్వ మేనేజిమెంట్ల క్రింద, ఎయిడెడ్ మేనేజిమెంట్లు క్రింద 12 ట్రెయినింగు క్లాసులు (జూనియర్ క్లాసు) ప్రారంభించబడ్డాయి. కానీ ఇప్పుడు కొన్ని ట్రెయినింగ్ స్కూళ్ళను మూసివేయాలనుకోవడం జరిగింది. ఇంతకుముందు చెప్పినట్లుగా ప్రాథమిక పాఠశాలల్లో అదనంగా ఉపాధ్యాయులను నియమించుకోదలచుకో లేదు.

రెండవ ప్రణాళిక చివరకు 6 నుండి 8 తరగతులలో చదివే 11-14 సంవత్సరాల మధ్య వయస్సు చెందిన పిల్లలు 2.84 లక్షల మంది వున్నారు. 1961-62 లో అదనంగా 0.27 లక్ష మందిని చేర్చుకోవాలని లక్ష్యం పెట్టుకోగా 0.33 లక్ష మందిని చేర్చుకొనడం జరిగింది.

1962-63 లో 0.28 లక్ష మంది పిల్లలను చేర్చుకోవాలన్న లక్ష్యం కూడా సాధించగలుగుతామని ఆశింపబడుతున్నది. 1961-62 లో 40, 1962-63 లో 45 మాధ్యమిక పాఠశాలలను నెలకొల్పాలని లక్ష్యం పెట్టుకోగా 1961-62 లో క్రొత్తగా మాధ్యమిక పాఠశాలలు వేటిని ప్రారంభించ దలచుకోలేదు. అయితే అసంపూర్తిగా వున్న మాధ్యమిక పాఠశాలలలో తరువాత ఉన్నత తరగతిని ప్రారంభించడానికి కేటాయింపు జరిగింది.

సెకండరీ విద్య :— 9 నుండి 11 తరగతులలో చదువుతూవున్న 14-17 వయస్సుగల విద్యార్థులు రెండవ పంచవర్ష ప్రణాళిక చివరకు 1.30 లక్షలమంది వున్నారు. 1961-62 లో 0.06 లక్ష మందిని అదనంగా చేర్చుకోవాలని లక్ష్యం పెట్టుకోగా 0.08 లక్ష మందిని చేర్చుకొనడం జరిగింది 1962-63 లో 0.06 లక్ష మంది పిల్లలను చేర్చుకోవాలని పెట్టుకొన్న లక్ష్యంకూడా పూర్తిగా సాధింపబడగలదని ఆశింపబడుతున్నది. ఎందుచేతనంటే 1961-62 లో 58 పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా మార్చాలని లక్ష్యం పెట్టుకోగా 106 మాధ్యమిక పాఠశాలలను ఆ విధంగా మార్చడం జరిగింది. అలాగే 1962-63 లో మరో 131 మాధ్యమిక పాఠశాలల స్థాయిని పెంచడం జరిగింది. 1962-63 లో పెట్టుకొన్న లక్ష్యం 15 పాఠశాలలు మాత్రమే. 1961-62 లో 41 ఉన్నత పాఠశాలలను హైయర్ సెకండరీ పద్ధతికి మార్చడం, 8 ఉన్నత పాఠశాలలను బహుళార్థ సాధక పాఠశాలలుగా మార్చడం జరిగింది. 1962-63 లో 5 ఉన్నత పాఠశాలలు హైయర్ సెకండరీ పాఠశాలలుగా మార్చబడ్డాయి. 1963-64 లో పాఠశాలల స్థాయిని పెంచే ఉద్దేశం లేదు. సైనిక

పాఠశాలలో చదివే పిల్లలకు ప్రతిభనుబట్టి స్కాలరు షిప్పులను ఇచ్చేపథకం 1963-64లో కూడా కొనసాగించాలని ఉద్దేశింపబడింది.

విశ్వ విద్యాలయ విద్య :— 1961–62 లో ఈ ప్రాంతంలోని రెండు విశ్వ విద్యాలయాలలో ఒక్కొక్కదానికి రూ. 3.00 లక్షల చొప్పున అభివృద్ధి గ్రాంటు చెల్లించబడింది. 1962-63లో కూడ అంతే మొత్తం చెల్లించబడింది. 1963–64లో న్యూక్లియరు రీసెర్చి లేబొరేటరీలను ఏర్పాటు చేయడంకోసం వాల్తేరులోని ఆంధ్ర విశ్వవిద్యాలయానికి రూ. 5.00 లక్షల గ్రాంటు మంజూరు చేయబడింది. 1961–62లో చిత్తూరులో ఒక క్రొత్త ప్రభుత్వ కళాశాల ప్రారంభించబడింది. 1961–62 లో ప్రారంభించిన మరో అయిదు క్రొత్త ఎయిడెడు కళాశాలలకు 1962–63లో సహాయం చేయడానికి అనుమతించబడింది.

1962–63 లో అనంతపురం, విజయవాడలలోని ప్రభుత్వ కళాశాలలో సాయంకాలం తరగతులు ప్రారంభింప బడ్డాయి. కళాశాలలలో చదవదలచిన అర్హులైన విద్యార్థులకు స్కాలరుషిప్పులను ఇయ్యడం నిమిత్తం 1962–63 లో జాతీయ సంవత్సరానికి ప్రతిపాదించిన పథకాన్ని. జాతీయ అవాంతర పరిస్థితి దృష్ట్యా తాత్కాలికంగా ఆపివేసినప్పటికీ, 1963–64 లో అమలు పరచడానికి ఉద్దేశించబడింది.

ప్రభుత్వంవారు ఈ క్రింది శిక్షణ కళాశాలలలో చేర్చుకోబడే విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ఆమోదించారు.—

| | | | |
|---|---|---|---|
| ప్రభుత్వ శిక్షణ కళాశాల, రాజమండ్రి | .. | .. | 120 నుండి 150 కి; |
| ప్రభుత్వ శిక్షణ కళాశాల, నెల్లూరు | .. | .. | 110 నుండి 150 కి; |
| ప్రభుత్వ శిక్షణ కళాశాల, వరంగల్లు | .. | .. | 100 నుండి 150 కి. |

ప్రభుత్వంవారు ఈ క్రింది కేంద్రాలలో సంవత్సరంలో రెండుసార్లు సెకెండరీ గ్రేడు శిక్షణ పొందిన గ్రాడ్యుయేటు ఉపాధ్యాయులకు 5 మాసాలు తగ్గించబడిన బి. ఇడి. కోర్సును తిరిగి ప్రవేశ పెట్టారు :—

1. ప్రభుత్వ శిక్షణ కళాశాల, హైదరాబాదు.
2. ప్రభుత్వ శిక్షణ కళాశాల, రాజమండ్రి.
3. ప్రభుత్వ శిక్షణ కళాశాల, కర్నూలు.

ఇతర విద్యా పథకాలు :—గ్రంథాలయ సౌకర్యాల అభివృద్ధి, ఎన్. సి. సి., ఏ. సి. సి., బాలభటోద్యమం, గైడింగుల విస్తరణ, హిందీభాషను విస్తృత పరచటం, సాహితీ వేత్తలకు ఆర్థిక సహాయం చేయడం, తెలుగు వాఙ్మయాభివృద్ధి కోసం సాహిత్య అకాడమీకి సహాయం— ఈ పథకాలు ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలలో చేపట్టబడినాయి.

1963—64లో పై పథకాలన్నిటినీ కొనసాగించడానికి, ఇంకా విస్తృత పరచడానికి ప్రతిపాదించబడింది. చైనా దురాక్రమణ సవాలును దేశం ఎదుర్కొనగలిగేట్లు చేయడం కోసం 1963—64 వ సంవత్సరంనుండి కళాశాలలలో దృఢకాయులైన విద్యార్థులందరికీ నిర్బంధంగా ఎన్. సి. సి. శిక్షణ గరపడానికి ప్రతిపాదించబడింది.

## తెలంగాణా ప్రాంతం

ఎలిమెంటరీ విద్య :—రెండవ ప్రణాళికాంతం నాటికి 1–5 తరగతులలో 6–11 సంవత్సరాల వయస్సుగల పిల్లలు 6.81 లక్షల మంది చేర్చుకోబడ్డారు. 1961—62లో అదనంగా 0.60 లక్షల మందిని చేర్చుకోవాలని లక్ష్యం పెట్టుకోగా 1.59 లక్షల మంది పిల్లలు చేర్చుకోబడ్డారు.

1962—63లో 0.70 లక్ష మంది పిల్లలను అదనంగా చేర్చుకోవాలని పెట్టుకొన్న లక్ష్యాన్ని సాధించగలం. 1963—64లో మొదట రూపొందించుకొన్న కార్యక్రమం ప్రకారం అదనంగా 1.50 లక్షల మంది పిల్లలను చేర్చుకొనడానికి ఉద్దేశింపబడింది. 1,2 తరగతులలోను అవసరమైతే ఇతర ప్రాథమిక తరగతులలోను షిఫ్టు పద్ధతులను ప్రవేశపెట్టడం ద్వారా ఆ లక్ష్యాన్ని పూర్తిగా సాధించగలమని ఆశించబడుతుంది. 1961—62లో అదనంగా 1677 మంది ఉపాధ్యాయులు నియమించబడ్డారు. 1962—63 లో మరో 1750 మందిని నియమించడం జరిగింది. 1962—63లో నియమితులైన ఉపాధ్యాయులలో సగం మందిని పొదుపు చర్యక్రింద తీసివేయవలసి వచ్చింది. 1963—64లో ప్రాథమిక పాఠశాలలలో అదనంగా ఉపాధ్యాయులను ఎవ్వరినీ నియమించరాదనీ, రాష్ట్ర ఇబ్బందుల మూలంగా పాఠశాలలను షిఫ్టు పద్ధతిపై నిర్వహించాలనీ సంకల్పించబడింది.

సార్వజనిక ఉచిత, నిర్బంధ ప్రాథమిక విద్య 6–7 సంవత్సరాల పిల్లలకు 1961—62 లోను, 6–8 సంవత్సరముల పిల్లలకు 1962—63 లోను ప్రవేశపెట్టబడింది. ఆంధ్ర ప్రాంతములోవలెనే 1961—62లో మధ్యాహ్న భోజనం, పుస్తకాలు, మొదలైనవి సరఫరా చేయడం కోసం పంచాయతీ సమితులకు నామ మాత్రపు గ్రాంట్లు చెల్లించబడ్డాయి. 1962—63లో 'కేర్' వ్యవస్థ సహాయంతో మధ్యాహ్న భోజనవసతి కల్పించే ఆ పథకం 1.50 లక్షల మంది పిల్లలకు వర్తింపచేయబడింది. 1962—63లో ఈ పథకాన్ని 4.00 లక్షల మందికి వర్తింపచేయడానికి సంకల్పించబడింది. పిల్లలకు పుస్తకాలు మొదలైన వాటిని సరఫరాచేసే పథకాన్ని 1963-64లో కొనసాగించదలచలేదు.

రెండవ ప్రణాళిక ఆఖరు సంవత్సరంలో ప్రారంభించిన బేసిక్ శిక్షణ పాఠశాలలతో 1961—62లో 25 సీనియరు క్లాసులు ప్రారంభించబడ్డాయి. మూడవ ప్రణాళికా

కాలానికి శిక్షణ పొందిన ఉపాధ్యాయులను సమకూర్చుకోవడం కోసం ప్రాథమిక పథకంగా రెండవ ప్రణాళికా కాలం అంతానికి ప్రారంభించిన అన్ని శిక్షణ పాఠశాలలలో నిర్వహించబడుతూ ఉన్నాయి. 1963—64 లో హైదరాబాదులో ఆంధ్ర మహిళసభ ఆధ్వర్యం క్రింద స్త్రీలకు ఒక క్రొత్త ఎయిడెడు బేసిక్ శిక్షణ పాఠశాలను నెలకొల్పాలని సంకల్పించ బడింది.

ఆంధ్ర ప్రాంతంలో వలెనే 1963—64లో ప్రాథమిక పాఠశాలలలో అదనంగా ఉపాధ్యాయుల నెవ్వరినిగాని నియమించ దలచనందువల్లనూ, అసంపూర్తిగావున్న మాధ్యమిక పాఠశాలలలో ప్రారంభింపబడే ఉన్నత తరగతులకు కొద్దిమంది ఉపాధ్యాయులు మాత్రమే అవసరమౌతారు కనుకనూ ఈ పద్దుక్రింద అనవసరమైన ఖర్చును తగ్గించడానికిగాను లాభసాటిగాని అదనపు శిక్షణ పాఠశాలలు కొన్నింటిని మూసివేయడానికి చర్యలు తీసుకోబడుతున్నాయి.

రెండవ ప్రణాళికాంతం నాటికి 6–8 తరగతులలో 11–14 సంవత్సరముల వయస్సుగల పిల్లలు 1.24 లక్షల మందిని చేర్చుకోబడ్డారు. 1961—62లో 40, 1962—63లో 45 మాధ్యమిక పాఠశాలలను ప్రారంభించాలన్నది లక్ష్యంకాగా, 1961—62లో మాధ్యమిక పాఠశాలలు, 1962—63లో 196 మాధ్యమిక పాఠశాలలు ప్రారంభించ బడ్డాయి. 1961—62వ సంవత్సరంలో మొదట అనుకున్న దానికన్నా అధికంగా పాఠశాలలను తెరవటం జరిగినప్పటికీ; మాధ్యమిక పాఠశాల తరగతులలో 17,000 మంది పిల్లల్ని అదనంగా చేర్చుకోవాలని లక్ష్యం పెట్టుకోగా, 12,000 మందిని మాత్రమే చేర్చడంజరిగింది. జిల్లా పరిషత్తులు 1961—62 సంవత్సరం తరుగుదలను, 1962—63, 1963—64 సంవత్సరాలలో భర్తీ చేయగలరని ఆశించబడుతున్నది. 1962—63లో 0.18 లక్ష పిల్లలను, 1963—64లో 0.21 లక్ష పిల్లలను అదనంగా చేర్చుకోవాలన్నది లక్ష్యం. 1963—64లో క్రొత్తగా మాధ్యమిక పాఠశాలలను ప్రారంభించ దలచలేదు. అవసరమైనచోట్ల పరిపూర్తిగాని మాధ్యమిక పాఠశాలలలో పై తరగతులు మాత్రమే ప్రారంభించ బడతాయి.

సెకండరీ విద్య :—ix, x, xi తరగతులలో 14–17 సంవత్సరాల వయస్సు గల పిల్లలు మూడవ ప్రణాళిక మొదలయ్యే నాటికి 0.66 లక్షమంది ఉన్నారు. 1961—62లో 30 మాధ్యమిక పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా మార్చాలన్నది లక్ష్యంకాగా 114 పాఠశాలలను అలా మార్చటం జరిగింది. 1962—63లో 25 లక్ష్యంకాగా 85 పాఠశాలలను అలా మార్చటం జరిగింది. 1963—64లో మాధ్యమిక పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా మార్చదలచలేదు. 1961—62 లో హాయ్యరు సెకండరీ పాఠశాలలుగా మార్చాలనుకున్న 25 ఉన్నత పాఠశాలలను అలా మార్చడం జరిగింది. 1962—63లో హాయ్యరు సెకండరీ విధానానికి మూడు ఉన్నత పాఠశాలలను మార్చడంకూడా జరిగింది. 1961—62 సంవత్సరంలో మొదట

అనుకున్న దానికన్నా ఎక్కువ సంఖ్యలో మాధ్యమిక పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా మార్చడం జరిగినప్పటికీ, ఆ ఉన్నత పాఠశాలల తరగతులలో చేరిన పిల్లల సంఖ్య పెరగలేదుగాని, పాఠశాలలు విద్యార్థులకు బాగా అందుబాటులోకి వచ్చాయి. వరంగల్లులోని ప్రభుత్వ శిక్షణ కళాశాలలో చేర్చుకునేవారి సంఖ్యను 1962—63లో 100 నుంచి 150కి హెచ్చించడం జరిగింది. గృహ విజ్ఞానశాస్త్ర శిక్షణ సంస్థ, 1961–62లో హోం సైన్సులో డిగ్రీ కళాశాలలుగా మార్చబడింది

విశ్వవిద్యాలయ విద్య :—ఉస్మానియా విశ్వవిద్యాలయానికి 1961—62లో రూ. 4.00 లక్షలు, 1962—63లో రూ. 5.00 లక్షల అభివృద్ధి గ్రాంటు ఇవ్వడం జరిగింది. తెలంగాణా నిధులలోని మిగులు నిల్వనుంచి పేని అభివృద్ధి కోసం రూ. 300.00 లక్షల మొత్తం ఇవ్వటం కూడా జరిగింది. గ్రామాలలో విద్యుచ్ఛక్తి సరఫరా చేయటానికిగాను రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుకి పెట్టుబడి పెట్టడం జరిగింది. 1961—62లో తెరచిన రెండు కళాశాలలకు 1962—63లో సహాయం చేయటానికి అంగీకరించబడింది. మెట్రిక్యులేషను తరువాత విద్యాభ్యసించే ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలరుషిప్పులు ఇవ్వడానికి సంబంధించిన 1962—63లో అమలు జరుపవలసిన పథకాన్ని విరమించుకోవలసి వచ్చింది. 1963—64లో మాత్రం ఈ పథకాన్ని అమలు పరచాలని ఉద్దేశం.

ఇతర విద్యా పథకాలు :—ఈ ప్రాంతంలో గ్రంథాలయ కార్యాలను మెరుగు పరచటంతోపాటు, రాష్ట్ర కేంద్ర గ్రంథాలయాన్ని, పబ్లిక గ్రంథాలయాల డైరక్టరు కార్యాలయాన్ని పటిష్టంచేయడం జరిగింది. ఎన్.సి.సి., ఎ.సి.సి. అను బాలభటోద్యమం, గైడింగులను విస్తృత పరచటం, హిందీ అభివృద్ధి, సాహితీ వేత్తలకు ఆర్థిక సహాయం, సాహిత్య అకాడమీకి గ్రాంట్లు ఇవ్వటంవంటి పథకాలు మొదటి రెండు సంవత్సరాలలోను చేపట్టబడ్డాయి. 1961—62లో కేంద్ర రికార్డుల కార్యాలయంలో అదనపు సిబ్బంది నియమించబడింది. ఫతేమైదానంలో స్టేడియం నిర్మాణం కొనసాగుతూ వుంది. 1963—64లో కేంద్ర రికార్డుల కార్యాలయ భవనాలను, ఇన్‌డోరు గేముల స్టేడియమును నిర్మించాలని సంకల్పించబడింది 1963—64 సంవత్సరాలనుంచి కళాశాల స్థాయిలో దృఢకాయులైన విద్యార్థులందరికి ఎన్.సి.సి. శిక్షణను నిర్బంధం చేయాలని ఉద్దేశించడం జరిగింది. ఆంధ్ర ప్రాంతంలో అమలులో ఉన్న టీచింగు గ్రాంటు ఇన్ ఎయిడ్ విధానం అంటే ఎయిడెడు మేనేజిమెంట్లకు నికరపు నష్టాన్ని (వేతనాల చెల్లింపు మూలంగా అయిన ఖర్చునుంచి విద్యార్థులు చెల్లించే ఫీజుల రాబడిపోగా మిగిలేమొత్తం) చెల్లించే విధానాన్ని తెలంగాణాకు విస్తరింపచేసే పథకం పరిశీలనలో వుంది.

వివిధ దశల్లో పాఠశాలల్లో ఆంగ్లభాషా బోధన స్థాయిని పెంపొందించే విషయాన్ని గూర్చి కొంత కాలముగా దక్షిణ రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రాలు చర్చలు జరిపాయి. బ్రిటిష్ కౌన్సిలు వారితోను, హైదరా

బాదులోని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీషు వారితోను కూడ సంప్రదించాయి. ఉమ్మడి సంస్థగా బెంగుళూరులో ఒక ప్రాంతీయ ఆంగ్లభాషా బోధనా సంస్థను స్థాపించ నిశ్చయించాయి. ఇందుకయ్యే వ్యయాన్ని ఈ నాలుగు రాష్ట్రాలు భరిస్తాయి.

**సాంకేతిక విద్య :**—తృతీయ పంచవర్ష ప్రణాళిక మూడవ సంవత్సరం సాంకేతిక విద్యా చరిత్రలో అత్యంత ముఖ్యమైన కాలం. ఎందుకంటే సర్టిఫికేటు, డిప్లొమా, డిగ్రీ స్థాయిలన్నిటిలోను సాంకేతిక విద్యా విధానం యావత్తు మారిపోతున్నది. కోర్సుల స్వరూపం, కాలపరిమితి వివరాలు పూర్తిగా మారిపోతున్నాయి. దేశమంతటా ప్రస్తుతం ఏర్పడి ఉన్న అవాంతర పరిస్థితి మూలంగా ఈ సాంకేతిక విద్యా విధానాన్ని సవరించుకోవడం మరింత అవసరమైంది. పరిశ్రమ, రక్షణ—ఈ రెంటి తక్షణ అవసరాలకు దీర్ఘ కాలిక అవసరాలకు అనుగుణంగా అంగబలానికి శీఘ్రతరంగా అత్యుత్తమ శిక్షణ ఇవ్వడమెలా అన్న సమస్యను ఈ శాఖ పరిశీలిస్తున్నది. ఏ దశలోను ఏవిధమైన దుబారాగాని జరుగకుండ చూసేటందుకు సర్వవిధాల కృషి జరుగుచున్నది.

సాంకేతిక విద్యాశాఖ నిర్వహిస్తున్న అభివృద్ధి పథకాలు రెండు తరగతులక్రింద ఉన్నాయి. 1. సాంకేతిక విద్య, 2. కార్మిక, కార్మిక సంక్షేమాభివృద్ధి క్రింద వృత్తి పనివారల శిక్షణ. అయిదేళ్ళకు సాంకేతిక విద్యక్రింద ప్రణాళికా కేటాయింపు రూ. 295 లక్షలు. అయితే మొదట కేటాయించినది రూ. 385 లక్షలు. వృత్తి పనివారల శిక్షణ పథకాలకు కేటాయింపు రూ. 80 లక్షలు. ఇది మొత్తం వ్యయములో రాష్ట్రం వాటా 40 శాతంగా ఉంటుంది. సాంకేతిక విద్యాశాఖ వారి పథకాలన్నిటికి ఇది సరిపోదు. కాని మొత్తం రాష్ట్ర ప్రణాళికలో చేసుకోవలసిన సర్దుబాట్ల దృష్ట్యా ఎక్కువ మొత్తాన్ని కేటాయించడం వీలుకాలేదు.

2. మూడవ ప్రణాళికా కార్యక్రమం మొదటి రెండు సంవత్సరాలలో శ్రీకాకుళం ఒక బాలుర పాలిటెక్నికు, కాకినాడలో ఒక బాలికల పాలిటెక్నికు పబ్లిక్ రంగంలో స్థాపించబడ్డాయి. ప్రైవేటు రంగంలో, హైదరాబాదులో ఎగ్జిబిషన్ సొసైటి యాజమాన్యాన మరో బాలికల పాలిటెక్నికు స్థాపించబడింది. కాకినాడ అనంతపురం ఇంజనీరింగు కళాశాలలు ఒక్కొక్క దానిలో 30 స్థానాలు అధికంచేయడం జరిగింది. ఆంధ్ర, ఉస్మానియా విశ్వ విద్యాలయాలలోని కెమికల్ టెక్నాలజీ కోర్సులో చేర్చుకొనే విద్యార్థుల సంఖ్య ప్రతిచోట 30 నుంచి 60కి పెంచబడింది. మద్రాసులోని గిండి ఇంజనీరింగు కళాశాలలో ఆంధ్ర విద్యార్థులకు ప్రత్యేకించిన స్థానాలను రద్దుచేయడంతో మన రాష్ట్రంలోనే పోస్ట్ గ్రాడ్యుయేటు కోర్సును ఏర్పాటు చేసుకోవడం అవసరమైంది. కాబట్టి ఉస్మానియా విశ్వ విద్యాలయం హైదరాబాదులోని ఉస్మానియా ఇంజనీరింగు కళాశాలలో హైడ్రాలిక్స్ ఇంజనీరింగులో పోస్టు గ్రాడ్యుయేటు కోర్సును ప్రారంభించింది. 20 మంది విద్యార్థులకు ఇందులో ప్రవేశముంటుంది. విజయవాడ, వరంగల్లులో ప్రస్తుతం ఉన్న పాలిటెక్నికులకు అనుబంధంగా 1961–62

లో రెండవ సాంకేతిక పాఠశాలలను ప్రారంభించడం జరిగింది. ఒక్కొక్క దానిలో స్థానాల సంఖ్య 50. పరిశ్రమల అవసరాలకు ఉపయోగపడడం కోసం ఇవి రూపొందించ బడ్డాయి.

## 1962-63లో సాధించిన విజయాలు

1. ఇంజనీరింగు కళాశాలలు : ప్రస్తుతం రాష్ట్రంలో ఆరు ఇంజనీరింగు కళాశాలలు ఉన్నాయి. అందులో మూడు విశ్వవిద్యాలయాల క్రిందా, రెండు ప్రభుత్వం క్రిందా ఉన్నాయి. స్వతంత్ర సంస్థగా మరొక ప్రాంతీయ కళాశాల వుంది. ఇవన్నీ 5 సంవత్సరాల ఏకీకృత కోర్సుల పథకం క్రింద అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించాయి. అంతేకాకుండా కాకినాడ అనంతపురంలలోని ప్రభుత్వ ఇంజనీరింగు కళాశాలలో ప్రవేశపెట్టిన కార్యక్రమాలుకూడా అమలు జరిగాయి. ఈ సంవత్సరం టెక్నికల్, టెక్నలాజికల్ విద్యాభివృద్ధికోసం మూడు విశ్వ విద్యాలయాలకు, వరంగల్లులోని ప్రాంతీయ ఇంజనీరింగు కళాశాలకు గ్రాంట్లక్రింద రూ. 5.86 లక్షల మొత్తం వెచ్చించాలని సంకల్పం. అయితే 1962–63లో లక్ష్యాలేమి అధికం కాలేదు.

2. పాలిటెక్నికులు : మూడవ పంచవర్ష ప్రణాళికా కార్యక్రమాలక్రింద ఒక బాలుర పాలిటెక్నికును స్థాపించాలని ఉద్దేశించారు. ఆ ప్రకారమే 1961–62లో శ్రీకాకుళంలో పాలిటెక్నికు ప్రారంభించబడింది. ఈ సంస్థ సివిలు, ఎలెక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగులలో మూడు సంవత్సరాల డిప్లొమా కోర్సును నిర్వహిస్తున్నది. ఇందులో ఏటా 120 మందికి ప్రవేశమున్నది. 1962—63లో ఈ పాలిటెక్నికు అభివృద్ధి కొనసాగింది.

రెండవ పంచవర్ష ప్రణాళికా కాలములో ప్రారంభించిన ఇతర పాలిటెక్నికులు కూడ 1962—63లో తమ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించాయి. ప్రొద్దుటూరు పాలిటెక్నికు భవనాల నిర్మాణము దాదాపు పూర్తిఅయి విద్యుద్దీకరణ జరుగుచున్నది. ఈ సంవత్సరమే, ఈ సంస్థ అద్దె భవనాలలోనుంచి శాశ్వత భవనాలలోనికి మారింది. గుంటూరు పాలిటెక్నికు శాశ్వత భవనాలకోసం సేకరించిన భూమిని ఈ శాఖ స్వాధీనం చేసుకొన్నది. పాలిటెక్నికు కోసం ఇక్కడ వెంటనే తాత్కాలిక భవనాలను నిర్మించాలని సంకల్పం.

నంద్యాల, నెల్లూరు, విశాఖపట్నం, విజయవాడ మొదలైన ఇతర పాలిటెక్నికుల విషయములో లేబరేటరీ పరికరాలు, భవనాల నిర్మాణానికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమం కొనసాగించబడుతున్నది.

3. బాలికల పాలిటెక్నికులు : 1961-62 ప్రైవేటు రంగంక్రింద హైదరాబాదులో అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన సంఘంవారి యాజమాన్యాన ఒకటి,

పబ్లిక్ రంగం క్రింద కాకినాడలో మరొకటి మొత్తం రెండు బాలికల పాలిటెక్నికులు ప్రారంభించబడ్డాయి. 1962—63లో ఈ రెండు సంస్థల అభివృద్ధి కొనసాగింది. కాకినాడ బాలికల పాలిటెక్నికులో ఆర్కిటెక్చరల్ డ్రాఫ్ట్స్‌మన్ షిప్పులో మూడేండ్ల సర్టిఫికేటు కోర్సు ప్రవేశ పెట్టబడింది. అదే సంవత్సరం హైదరాబాదులోని ప్రైవేటు బాలికల పాలిటెక్నికు ఫార్మసీలోను, ఇన్స్టిట్యూషనల్ మేనేజిమెంటులోను రెండు అదనపు కోర్సులను ప్రవేశ పెట్టింది. ఈ సంస్థలలో పై మూడు కోర్సులను ప్రవేశ పెట్టిన ఫలితంగా 110 స్థానాలు అధికమయ్యాయి. కాకినాడ పాలిటెక్నికు శాశ్వత భవనాల కోసం అవసరమైన స్థలాన్ని ఎంచుకోవడం జరిగింది. ఆ స్థలం వచ్చే సంవత్సరం స్వాధీనం చేసుకోబడుతుంది. హైదరాబాదులోని ప్రదర్శనసంఘం, అది ప్రారంభించిన పాలిటెక్నికు శాశ్వత భవనాలకోసం నాలుగెకరాల స్థలాన్ని కేటాయించింది. శాశ్వత భవనానికి భారత ప్రధాని శ్రీ నెహ్రూ 19—7—62న శంకుస్థాపన చేశారు. రాష్ట్రములో నాలుగు బాలికల పాలిటెక్నికులను స్థాపించాలని ప్రణాళికా కార్యక్రమాలలో తలపెట్టగా 1961—62లోనే రెండు స్థాపించబడ్డాయి. ప్రణాళికా కేటాయింపుల కొరత మూలంగా మిగతా రెండు సంస్థలను ప్రణాళిక చివరి సంవత్సరంలో ఏర్పాటు చేయదలచడమైనది.

4. జూనియర్ సాంకేతిక పాఠశాలలు : 1961-62లో వరంగల్లు, విజయవాడలలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నికులకు అనుబంధంగా రెండు జూనియర్ సాంకేతిక పాఠశాలలు స్థాపించ బడ్డాయి. ఇవి పాలిటెక్నికులకు ఫీడర్ సంస్థలుగా ఉపకరిస్తాయి. పోస్ట్ మిడిల్ స్థాయిలో మూడు సంవత్సరాల కోర్సులను నిర్వహిస్తాయి. ఈ రెండు సంస్థల అభివృద్ధి కార్యక్రమం 1962—63లో కూడ కొనసాగింది. ఈ రెండు సంస్థల స్థాపనతో రాష్ట్రంలోని మొత్తం జూనియర్ సాంకేతిక పాఠశాలల సంఖ్య అయిదుకు పెరిగింది. మిగతా మూడు సంస్థలు సికందరాబాదు, కాకినాడ, తిరుపతిలలో ఉన్నాయి, ప్రస్తుత ప్రణాళికా కార్యక్రమంలో ఇలాంటి సంస్థ లేడింటిని స్థాపించాలని తలపెట్టగా అప్పుడే రెండు స్థాపించబడ్డాయి. మిగతా అయిదు ఈ ప్రణాళికాంతానికి ఏర్పాటు చేయాలని సంకల్పం.

5. పార్టు టైం కోర్సులు : మొదట 1962—63లో డిప్లొమా హోల్డర్లకు పార్టు టైం డిగ్రీ కోర్సును ప్రారంభించాలని అనుకోవడం జరిగింది. ఉస్మానియా విశ్వవిద్యాలయ అకడమిక్ కౌన్సిలు, ఇంజనీరింగు ఫ్యాకల్టీవారు ఈ పథకాన్ని పరిశీలించడంలో కొన్ని ఇబ్బందు లెదురైన మూలంగా ఈ సంవత్సరం దీన్ని అమలు జరపడం సాధ్యపడలేదు. అయితే ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎట్టకేలకు ఈ పథకాన్ని ఆమోదించి 1963 జూన్ నుంచి అమలు జరపడానికి అంగీకరించింది. డిప్లొమా హోల్డర్లకు డిగ్రీకి కావలసిన ఉన్నత విద్యా సౌకర్యాలు కల్పించడమే ఈ పథకం ఉద్దేశం. విశ్వవిద్యాలయం తయారుచేసిన ఈ కోర్సు 4½ సంవత్సరాలు ఉంటుంది. ఈ పథకం క్రింద

సివిలు, ఎలక్ట్రికల్, మెకానికల్, టెలి కమ్యూనికేషన్, ఇంజనీరింగు శాఖలలో బోధనా సౌకర్యాలు కల్పించ బడతాయి.

6. వృత్తి పనివారల శిక్షణ కార్యక్రమములు: 1962–63లో పలూరు, తెనాలి, కొత్తగూడెంలలో మూడు పారిశ్రామిక శిక్షణ సంస్థలు క్రొత్తగా ప్రారంభించబడ్డాయి. అంతకు ముందునుంచి విశాఖపట్నం, కాకినాడ, విజయవాడ, నెల్లూరు, వరంగల్లులలో వున్న అయిదు పారిశ్రామిక శిక్షణ సంస్థలు విస్తరించబడ్డాయి 1962—63లో ఈ క్రొత్త సంస్థల మూలంగాను, విస్తరణ కార్యక్రమ మూలంగాను, 784 స్థానాలు అదనంగా ఏర్పాటు చేయబడినాయి. అన్ని జిల్లాల అవసరం తీర్చటానికి ప్రతి జిల్లాకు కనీసం ఒక పాలిటెక్నిక్కు లేక పారిశ్రామిక శిక్షణ సంస్థ చొప్పున సాంకేతిక సంస్థలను ఏర్పాటుచేసే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించింది. మొదట ఎనిమిది పారిశ్రామిక శిక్షణ సంస్థలను ఏర్పాటు చేయాలనుకొన్నప్పటికీ వాటికి పదికి పెంచాలని ప్రభుత్వం నిశ్చయించింది. తన్మూలంగా 1963—64 సంవత్సరాంతానికి రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు సాంకేతిక విద్యా సంస్థ కనీసం ఒకటైనా ఏర్పడి వుంటుంది. ఈ పది శిక్షణా సంస్థలను ఆంధ్ర ప్రాంతంలో పలూరు, తెనాలి, చిత్తూరు, బొబ్బిలి, ద్రోణాచలంలోను, తెలంగాణా ప్రాంతంలో కొత్తగూడెం, సంగారెడ్డి, నల్గొండ, పెదపల్లి, మంచిర్యాలలోను ఏర్పాటు చేయాలని నిశ్చయించబడింది. తెనాలి, బొబ్బిలి, చిత్తూరు, ద్రోణాచలం, పెదపల్లిలలోని అయిదు శిక్షణ సంస్థల కోసం స్థలాల సేకరణను ప్రభుత్వం అప్పుడే ఆమోదించింది. ఈ శాఖ సింగరేణీ కాలరీలనుంచి 15 ఎకరాల స్థలాన్ని స్వాధీనం చేసుకోవటంకూడా జరిగిపోయింది. మంచిర్యాల, సంగారెడ్డి, నల్గొండ, ఫలూరు సంస్థలకోసం స్థలాల సేకరణకు సంబంధించిన ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి.

7. అప్రెంటిస్‌షిప్ చట్టం : భారత ప్రభుత్వంవారు అప్రెంటిస్‌షిప్ చట్టం ఒకటి చేశారు. ఈ చట్టం క్రింద దేశమంతటా ఉన్న పరిశ్రమలు వివిధ వృత్తులలో అప్రెంటిసులకు శిక్షణ సౌకర్యాలు కలిగించాలి. ఈ అప్రెంటిసుల శిక్షణకోసం పరిశ్రమలలో కల్పించబడే సౌకర్యాలన్నింటిని తేరీజు వేయడంకోసం సాంకేతిక విద్యాశాఖ ఈ సంవత్సరం సర్వే జరిపింది. చట్టపు నిబంధనల ననుసరించి 15,000 మందికి శిక్షణ సౌకర్యాలను కల్పించ వచ్చునని అంచనా వేయబడింది. సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరు స్టేట్ అప్రెంటిస్‌షిప్ అడ్వయిజరుగా నామినేటు చేయబడ్డారు. ఈ చట్టాన్ని అమలు జరపడంలో ఈయనకు తోడ్పడే నిమిత్తం ఒక అసిస్టెంటు అప్రెంటిస్‌షిప్ అడ్వయిజరునుగూడ నియమించడం జరిగింది. రాష్ట్రంలో ఈ చట్టం అమలును గురించి సలహా లివ్వటానికి చట్టం అమలునుగురించి సమీక్షిస్తూ పర్యవేక్షించటంకోసం రాష్ట్ర ప్రభుత్వంవారు రాష్ట్ర అప్రెంటిస్‌షిప్ మండలి నొకదాన్నికూడ ఏర్పాటు చేశారు. ఈ మండలి మొదటి సమావేశం 1962 అక్టోబరు 2వ తేదీనాడు కార్మికశాఖ మంత్రి అధ్యక్షతన జరిగింది.

ప్రస్తుత అత్యవసర పరిస్థితి దృష్ట్యా సర్టిఫికేటు, డిప్లొమాస్థాయిలు రెండింటిల్లోను కొన్ని సత్వర కోర్సులను ప్రారంభించ వలసిన అగత్యమేర్పడింది. ఈ కార్యక్రమాల విషయంలో భారత ప్రభుత్వం కొన్ని ఆదేశాలను ఇచ్చింది. వాటిప్రకారం సంవత్సరంలో దాదాపు 4,176 మంది వృత్తి పనివారికి సత్వర శిక్షణ నిచ్చే సౌకర్యాలను కలిగించడానికి ప్రతిపాదింపబడింది. సాలీనా ఇందుకయ్యే అనావృత వ్యయం రూ 14.00 లక్షలు ; ఆవృత వ్యయం రూ. 8.00 లక్షలు. వృత్తిపనివారికి సంబంధించిన ఈ సత్వర శిక్షణ పథకాలను 1-2-1963 నుండి అమలు పరచాలని సంకల్పించబడింది. ఈ పథకాన్ని ప్రారంభించేటందుకు అవసరమయిన ఏర్పాట్లన్నీ అప్పుడే పూర్తయ్యాయి. పైన పేర్కొన్న వృత్తిపనివారలకు శిక్షణ ఇవ్వడమేకాకుండా, మోటారు ట్రక్కు డ్రయివర్లు, వైర్లెస్ ఆపరేటర్లు, రేడియో మెకానిక్కులు మొదలయిన వారికి కూడా శిక్షణ యివ్వడానికి సంబంధించిన ఇతర పథకాలను 1963 ఫిబ్రవరి నుంచి ప్రారంభించటానికి కార్యక్రమం రూపొందించబడింది. ఇవన్నీ ప్రత్యేకించి రక్షణావసరాలు తీర్చడానికే ఉద్దేశించబడ్డాయి. డిప్లొమా కోర్సు కాలవ్యవధిని మూడేళ్ళనుంచి రెండేళ్ళ వరకు తగ్గించి, మెట్రిక్యులేషనుకు బదులు పి. యు. సి. ని ప్రవేశార్హతగా నిర్ణయించడం ద్వారా డిప్లొమా స్థాయిలో సాంకేతిక శిక్షణపొందే సిబ్బంది సంఖ్యను పెంచటానికి తలపెట్టబడింది. ఈ కోర్సులను రాష్ట్రంలో ఎన్నికచేసిన పాలిటెక్నిక్కులలో 1963-64 నుంచి ప్రవేశపెట్టడానికి ప్రతిపాదింప బడింది. ఈ సంస్థలలో ప్రస్తుతమున్న మూడేళ్ళ కోర్సుల స్థానే పై కోర్సులను ప్రవేశపెట్టడం జరుగుతుంది. ఇతర పాలిటెక్నిక్కులు మాత్రం ఎప్పటిమాదిరిగానే, మూడేళ్ళకోర్సులకు మెట్రిక్యులేషను ఉత్తీర్ణులయిన వారిని చేర్చుకొంటుంటాయి.

సాంకేతిక విద్యాపథకాలపైన,వృత్తిపనివారి శిక్షణ పథకాలపైనా 1962-63లో ఖర్చు అవుతుందని అంచనావేసిన వ్యయం క్రింది విధంగా ఉన్నది:—

| | | |
|---|---|---|
| సాంకేతికవిద్య | ... | రూ. 36.06 లక్షలు |
| కార్మిక మంత్రిత్వశాఖ (రాష్ట్ర ప్రభుత్వవాటా 40 శాతం) | | రూ. 16.55 లక్షలు |

## 1962-63 ప్రణాళిక

**సాంకేతిక విద్య : 1963-64 ప్రణాళికా కార్యక్రమంక్రింద సాంకేతిక విద్యా పథకాలకోసం రూ. 22.50 లక్షలు (రాష్ట్ర ప్రభుత్వవాటా 40శాతం మాత్రం) వినియోగించబడుతుంది. ఇంజనీరింగు కళాశాలలు, పాలిటెక్నిక్కులు, తదితర సంస్థల అభివృద్ధిని 1963-64లో కొనసాగించేటందుకు తలపెట్టబడింది. ఈ సంవత్సరం క్రొత్త సంస్థలు వేటినీ స్థాపించే సంకల్పంలేదు.**

**ఇంజనీరింగు కళాశాలలు :** అయిదేళ్ళ ఏకీకృత కోర్సుకు, ఇంజనీరింగు కళాశాలల విస్తరణకు సంబంధించి కాకినాడ, అనంతపురంలలో ఉన్న రెండు ప్రభుత్వ ఇంజనీరింగు కళాశాలల అభివృద్ధిని కొనసాగించే నిమిత్తం చేసిన కేటాయింపుకు అదనంగా రాష్ట్రంలో ఉన్న మూడు విశ్వ విద్యాలయాలకు,వరంగల్లులోని ప్రాంతీయ ఇంజనీరింగు కళాశాలకు గ్రాంట్లను ఇవ్వడానికికూడ కేటాయింపు చేయబడింది. ఈ విధంగా కేటాయించడానికి తలపెట్టి అంచనా వేసిన మొత్తం రూ. 8.00 లక్షలు.

ఇంజనీరింగు కళాశాలల సాధారణ అభివృద్ధిగాక కాకినాడ, అనంతపురంలలో ఉన్న కళాశాలల్లో ఏదో ఒక దానిలో పోస్టుగ్రాడ్యుయేటు విద్యను ప్రవేశ పెట్టడానికి తలపెట్టబడింది. ఇందునిమిత్తం లాంఛనప్రాయంగా రూ. 1.00 లక్ష కేటాయించ బడింది. ప్రారంభించబోయే ఈ కోర్సుకు సంబంధించిన వివరాలు విద్యాశాఖ పరిశీలనలో ఉన్నాయి.

**పాలిటెక్నికులు :—** 1963–64 లో క్రొత్తగా పాలిటెక్నికులు వేటినీ ప్రారంభించే ఉద్దేశంలేదు. లేబరేటరీలు, వర్కుషాపులు సమకూర్చడంద్వారాను, ఇదివరకే ప్రారంభించబడిన భవన నిర్మాణ కార్యక్రమాలను పూర్తిచేయడంద్వారాను ఇదివరలో స్థాపించిన పాలిటెక్నికుల అభివృద్ధిని సమగ్రం చేసేటందుకు తలపెట్టబడినది.

రెండేళ్ళ టెక్నిషియను కోర్సును ప్రవేశపెట్టడమన్నది 1963–64 సంవత్సరపు ప్రణాళికా కార్యక్రమంలో ఒక ముఖ్య విశేషం. ప్రస్తుత జాతీయ అత్యవసర పరిస్థితి దృష్ట్యా స్వల్ప వ్యవధిలోనే ఎక్కువమంది శిక్షణపొందిన టెక్నిషియనులు అవసరమవుతున్నారు. ఈ పరిస్థితి కారణంగా పునర్వ్యవస్థీకరించిన పై కోర్సు అవసరమయినది. ఎంపిక చేసిన కొన్ని పాలిటెక్నికులలో మూడేళ్ళ డిప్లొమా కోర్సుల స్థానంలో రెండేళ్ళ కోర్సును ప్రవేశపెట్టడానికి వుద్దేశించ బడింది.

పగటిపూట కోర్సులకు తోడుగా ఎంపికచేసిన పాలిటెక్నికులలో పార్టుటైము డిప్లొమా కోర్సులను ప్రారంభించడానికి కూడ 1963–64 సంవత్సరపు ప్రణాళికా కార్యక్రమం ఉద్దేశిస్తున్నది. రెండేళ్ల కోర్సులకు పార్టుటైం కోర్సులకు పాలిటెక్నికులకు ఎంపిక చేసే విషయంలో శాస్త్రీయ పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వ శాఖవారితో ఉత్తరప్రత్యుత్తరాలు జరుగుతున్నాయి. నిర్ణయం త్వరలో తీసికోవడం జరుగుతుందని ఆశించబడుతున్నది. ఇందునిమిత్తం 1963–64 సంవత్సరపు ప్రణాళికా కార్యక్రమంలో అవసరమైన కేటాయింపు చేయబడింది.

**వృత్తిపనివారి శిక్షణ పథకాలు:—** క్రొత్తగా ఏడు పారిశ్రామిక శిక్షణ సంస్థలను ప్రారంభించేటందుకు 1963–64 సంవత్సరపు ప్రణాళికా కార్యక్రమం ఉద్దేశిస్తున్నది. ఆంధ్రప్రాంతంలోని చిత్తూరు, బొబ్బిలి, డోన్ పట్టణాలలోను, తెలంగాణా ప్రాంతంలోని నల్లగొండ, సంగారెడ్డి, పెద్దపల్లి, మంచిర్యాల పట్టణాలలోను ఈ సంస్థలు స్థాపించ

బడతాయి 1963 ఆగస్టునుండి ఈ సంస్థలను ప్రారంభించటంకోసం సాంకేతిక విద్యా శాఖ అప్పుడే ప్రాథమిక ఏర్పాట్లను చేయడం ప్రారంభించింది. ఈ సంస్థల స్థాపనవల్ల వృత్తిపనివారి శిక్షణకు అదనంగా 1,820 సీట్లు లభ్యమవుతాయి.

స్వల్పకాలిక కోర్సులు:—జాతీయ అత్యవసర పరిస్థితి కారణంగా పారిశ్రామిక శిక్షణ సంస్థలన్నిటిలోను 1963 ఫిబ్రవరి ఒకటవ తేదీనుండి 17 వృత్తులలో సత్వర కోర్సులు ప్రవేశపెట్టబడినాయి. వివిధ వృత్తులకు సంబంధించి ఈ కోర్సుల కాలవ్యవధి రెండు నుంచి ఆరు నెలలవరకు ఉంటుంది. ఈ శిక్షణ కార్యక్రమం క్రింద ఒకే సంవత్సరంలో 4,084 మందిని మోటారు డ్రయివర్లు, వైర్‌లెస్ ఆపరేటర్లు, రేడియో మెకానికులుగాను తయారు చేసేటందుకు తలపెట్టబడింది. వీరంతా పూర్తిగా రక్షణావసరాల కోసమే ఉద్దేశించబడ్డారు. పై కోర్సులకు అవసరమయిన సిబ్బందిని, అభ్యర్థులను రిక్రూటు చేయడం అప్పుడే జరిగింది. 1963 ఫిబ్రవరి ఒకటవ తేదీనుండి శిక్షణ ఇవ్వడం ప్రారంభించబడింది. 1963–64 లో ఈ పథకాలను కొనసాగించేటందుకు ప్రతిపాదింపబడింది. ఇందుకు అవసరమైన బడ్జెటు కేటాయింపు జరిగింది.

అమలులోకి వచ్చిన అప్రెంటిస్‌షిప్ చట్టాన్ని అమలుపరిచే నిమిత్తంకూడ 1963–64 ప్రణాళికా కార్యక్రమంలో అవసరమయిన కేటాయింపు చేయబడింది. ఈ చట్టాన్ని అమలు పరచటానికి అవసరమయిన ప్రాథమిక చర్యలన్నీ పూర్తయ్యాయి. రాష్ట్రంలోని వివిధ పరిశ్రమల్లో 1,000 మందికి పైగా అప్రెంటిసులను చేర్చుకోవచ్చునని అంచనా వేయబడింది.

## గ్రంథాలయాలు

1960 వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ గ్రంథాలయాల చట్టం క్రింద పబ్లిక్ గ్రంథాలయాల శాఖను ప్రారంభించి మూడో సంవత్సరం జరుగుతున్నది. ప్రస్తుతం ప్రతి జిల్లాలోను ప్రభుత్వ గ్రంథాలయాలు మినహా మిగత గ్రంథాలయాలన్నీ పై చట్టపు నిబంధనల క్రింద ప్రతి రెవెన్యూ జిల్లాకు, హైదరాబాదు, సికిందరాబాదు జంట నగరాలకు ఏర్పాటుచేసిన ప్రత్యేక స్థానిక లైబ్రరీ అథారిటీల క్రింద పనిచేస్తున్నాయి. గత రెండేళ్ళ కాలంలోను కలిగిన అనుభవంవల్ల చట్టాన్ని అమలుపరిచే సందర్భంలో కొన్ని చిక్కులు ఉత్పన్నమవుతున్నాయని, వాటిని తొలగించాల్సి ఉందని ప్రభుత్వంవారు గుర్తించారు. గ్రంథాలయ ఉద్యమాన్ని అభివృద్ధి చేసే సందర్భంలో మేధావులు ఎక్కువమంది ఉత్సాహంతో ఇందులో పాల్గొనేటట్లు చేయడం అత్యంతావశ్యకమని భావించబడింది ఈ ఉద్యమానికి రాష్ట్ర శాసన సభలు, పంచాయితీలు మొదలైనటువంటి సంస్థలతో సంబంధం కలిగించే విషయాన్ని చట్టం నొక్కి చెప్పుతున్నది. భారతీయ వైద్య సంఘం, ఉపాధ్యాయుల సంఘం, న్యాయవాదుల సంఘం, తదితర సాహిత్య సంస్థలవంటి సాంకేతిక సంఘాలకు ప్రాతినిధ్యం కలుగజేయడ మవసరమని ప్రభుత్వం

భావించింది. ఈ అంశాలు చట్టంలో సంబంధించిన నిబంధనలను సవరించే సమస్య పరిశీలనలో ఉన్నాయి.

రాష్ట్ర కేంద్ర గ్రంథాలయము, హైదరాబాదు :— హైదరాబాదులోని రాష్ట్ర కేంద్ర గ్రంథాలయం లైబ్రేరియన్ పదవిని భర్తీచేసే నిమిత్తం శిక్షణ పొందిన వ్యక్తిని శాశ్వత ప్రాతిపదికపై నేరుగా రిక్రూటు చేసుకునేటందుకు చర్యలు తీసికోబడినాయి. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషనువారు ఈ విషయంలో ప్రకటన జారీచేశారు. 1963 ఏప్రిలు నాటికి బహుశా కమీషనువారు ఈ పదవికి వ్యక్తిని నిర్ణయించవచ్చు.

1962–63 సంవత్సరానికి రాష్ట్ర కేంద్రగ్రంథాలయంకోసం రూ. 2,12,800లు మొత్తం మంజూరు చేయబడింది. ఇందులో రూ. 49,600 లు మాత్రం క్రొత్త పుస్తకాల కొనుగోలుకు ప్రత్యేకించబడింది. ఈ మొత్తం ఏ మాత్రమూ సరిపోదు. ఒక సందర్భంలో ఈ కేటాయింపును బాగా ఎక్కువ చేయాలని లేక గ్రంథాలయానికి తాత్కాలిక గ్రాంటును ఇవ్వాలని తలపెట్టబడింది. అయితే అత్యవసర పరిస్థితి కారణంగా ఈ విషయం కొంతకాలంవరకు నిలుపుదల చేయబడింది.

రాష్ట్ర కేంద్ర గ్రంథాలయ నిర్వహణ విషయాలను గురించి ప్రభుత్వానికి సలహాలివ్వడంకోసం 1962-63 సంవత్సరంలో ఒక సలహా సంఘం ఏర్పాటు చేయబడింది. ఈ సంఘం మొదటి సమావేశం 1962 సెప్టెంబరు 8 వ తేదీన జరిగింది. ఈ సంఘం సిఫారసులు చేసింది. వీటిని అమలుపరచడం జరుగుతున్నది.

ఇంగ్లీషు, సంస్కృతం, తెలుగు భాషలు మినహా ఇతర భాషలలోని గ్రంథాల వివరణ పట్టీని సంకలనంచేసే పని ఈ గ్రంథాలయం ప్రారంభించింది. బహిరంగ ఉపన్యాసాలు, ఫిల్ము ప్రదర్శనలు, గ్రంథ ప్రదర్శనలు మొదలైన సాంఘిక విద్యా శాస్త్రకలాపాలు తరచు నిర్వహించబడుతున్నాయి. పిల్లలు, స్త్రీలు, విద్యార్థుల అవసరాలపట్ల గ్రథాలయం ఎప్పటి మాదిరిగానే ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నది. ఇందు కోసం పిల్లల విభాగం, స్త్రీల విభాగం, రిఫెరెన్సు విభాగంవంటి ప్రత్యేక విభాగాలు ఈ గ్రంథాలయంలో ఉన్నాయి. నిర్ణీతకాల వ్యవధులలో గ్రథాలయం క్రొత్తగా చేర్చిన పుస్తకాల జాబితాను ప్రచురించి, ఆ జాబితాను రాష్ట్రంలోని ఇతర గ్రంథాలయాలకు పంపుతున్నది. ఇందువల్ల గ్రంథాలయశాఖ ప్రవేశపెట్టిన ఎరవు పద్ధతి క్రింద ఇతర గ్రంథాలయాలు కూడ సులభంగా పుస్తకాలను ఈ గ్రంథాలయంనుండి ఎరువు తీసుకోవచ్చు.

ప్రాంతీయ గ్రంథాలయం, గుంటూరు : తెలుగు గ్రంథాల యూనియన్ కేటలాగును తయారుచేసేపని ఈ రాష్ట్రంలో ప్రారంభించబడింది. ఆ పనిని గుంటూరులోని రాష్ట్రప్రాంతీయ గ్రంథాలయానికి అప్పగించడం జరిగింది. ఈ ఒక్క రాష్ట్రంలోనే ఈ

పని జరుగుతున్నది. మిగిలిన అన్ని రాష్ట్రాలు చేయడంలేదు. కలకత్తాలోని జాతీయ గ్రంథాలయంవారి సహాయంతో తెలుగు గ్రంథాల సూచికలనుకూడా ఈ డిపార్టుమెంటు ప్రచురించింది. ఈ పని ఈ గ్రంథాలయంలోనే చేయడం జరిగింది. 1958, 1959, 1960 సంవత్సరాలకు సంబంధించిన తెలుగు గ్రంథాల సూచికలను తయారుచేసి వాటి ప్రతులను ముద్రించి, ప్రభుత్వంవారివి, స్థానిక గ్రంథాలయాధికారవర్గాలవి అయిన అన్ని పబ్లికు గ్రంథాలయాలకూ పాఠశాలల, కళాశాలల గ్రంథాలయాలకు ఉచితంగా సరఫరా చేయడం జరిగింది. 1961 సంవత్సరపు తెలుగు గ్రంథాల సూచికలను ప్రచురించే పని ప్రారంభించబడింది. సవివరంగా పిల్లల గ్రంథాల సూచికను తయారుచేసే పని రెండో భాగం పథకాలక్రింద మంజూరు చేయబడి ఈ గ్రంథాలయానికి అప్పగించబడింది. ఆ పని పూర్తి అయింది. పబ్లిక్ గ్రంథాలయాల డైరెక్టరు, సవివరమైన సూచిక ముద్రణ విషయమై ప్రింటింగు డైరెక్టరుతోను, ప్రింటింగుకు సంబంధించిన స్క్రీనింగు కమిటీలోను సంప్రదిస్తున్నారు.

ప్రాంతీయ గ్రంథాలయంయొక్క ప్రాముఖ్యం రోజు రోజుకు పెరుగుతోంది. పుస్తకాల సంఖ్య, పాఠకుల సంఖ్య, ఇంటిలో చదువుకోడానికి ఇచ్చే పుస్తకాల సంఖ్య ఆయేటి కాయేటా పెరుగుతోంది.

సంచార గ్రంథాలయం, ఏలూరు: 1962–63 లో ఏలూరులోని సంచార గ్రంథాలయాన్ని విద్యాశాఖ డైరెక్టరునుండి పబ్లిక్ గ్రంథాలయాల డైరెక్టరు పరిపాలక నియంత్రణకు బదిలీ చేయడం జరిగింది. ఈ గ్రంథాలయంవల్ల ఎంతో ప్రయోజనం చేకూరుతోంది. ఇది ఈ జిల్లాలోని గ్రామాలలో బాగా ప్రచారంలోకి వస్తోంది.

పిల్లల గ్రంథాలయం, హైదరాబాదు: హైదరాబాదులోని పబ్లిక్ గార్డెన్‌లో 1955–56 లో స్థాపించిన పిల్లల గ్రంథాలయం ఇంకా ఇదే భవనంలో పనిచేస్తోంది. ఈ గ్రంథాలయం, నగరంలోని పిల్లలకు ఎంతగానో ఉపయోగపడుతోంది. ఈ గ్రంథాలయం నుండి తీసికోబడుతున్న పుస్తకాలసంఖ్య క్రమంగా పెరుగుతోంది.

స్థానిక అధికారవర్గాలక్రింది గ్రంథాలయాలు: స్థానిక గ్రంథాలయ అధికార వర్గాలవారు నిర్వహిస్తున్న గ్రంథాలయాల ముఖ్య ఆదాయ మార్గాలు ఏవంటే చట్టపు 20 (1) (ఏ) విభాగం క్రింద వసూలు చేసే సెస్సు, ఆ సెస్సు మొత్తానికి సమానంగా 21 (3) వ విభాగం క్రింద ప్రభుత్వంవారు ఇచ్చే విరాళం. ఇందుకోసం 1962–63 బడ్జెటులో ఆంధ్ర ప్రాంతానికి రూ. 4,50,000 మొత్తం, తెలంగాణా ప్రాంతానికి రూ. 45,000 మొత్తం కేటాయించబడింది. 1961–62 సంవత్సరానికి ఆంధ్రలోని స్థానిక గ్రంథాలయ అధికారవర్గాలన్నింటికీ అంతముగా ఇవ్వవలసిన ప్రభుత్వ విరాళం క్రింద రూ. 3,74,730 మొత్తాన్ని, ఆడిటుచేసిన అంకెల ప్రాతిపదికపై చెల్లించడం జరిగింది. ఇవ్వవలసిన మొత్తాన్ని లోకల్ ఫండ్ అకౌంట్ల ఎగ్జామినర్ అంతిమంగా నిర్ధా

రణ చేసేలోగా, నెల్లూరులోని స్థానిక గ్రంథాలయ అధికారవర్గానికి 1962–63 వ సంవత్సరపు విరాళం క్రింద రూ. 15,000 మొత్తం ముందుగా చెల్లించబడింది. 1959-60 సంవత్సరానికి అంతిమ సర్దుబాటు క్రింద కృష్ణాజిల్లా స్థానిక గ్రంథాలయ అధికారవర్గానికి ప్రభుత్వంవారు ఇవ్వాల్సిన విరాళం చెల్లించడంకోసమూ, ఆంధ్ర ప్రాంతంలోని 10 ఇతర స్థానిక గ్రంథాలయాధికార వర్గాలకు 1962–63 సంవత్సరానికి ముందుగా విరాళం చెల్లించడం కోసమూ ప్రతిపాదనలు ప్రభుత్వంవారి పరిశీలనలో వున్నాయి. తెలంగాణాప్రాంతం విషయంలో, 31-3-1962 వ తేదీ వరకు ప్రభుత్వం వారు ఇవ్వాల్సిన విరాళంక్రింద రూ. 13,760 ల మొత్తం చెల్లించబడింది. నల్గొండ స్థానిక గ్రంథాలయాధికార వర్గానికి 1961-62 సంవత్సరానికి ఇవ్వాల్సిన విరాళం క్రింద రూ. 10,210 ల మొత్తాన్ని అంతిమంగా చెల్లించడానికినీ ఇతర స్థానిక గ్రంథాలయాధికార వర్గాలకు 1962–63 సంవత్సరానికి విరాళంక్రింద రూ. 21,700 ల మొత్తాన్ని ముందుగా చెలించడానికినీ ప్రతిపాదనలు ప్రభుత్వంవారి పరిశీలనలో వున్నాయి. ఆంధ్రప్రాంతానికి 1962–63 వ సంవత్సరానికి రూ. 4,50 000 ల మొత్తం ఆమోదించబడగా 1963–64 వ సంవత్సరానికి రూ. 4,75,000 ల మొత్తం కేటాయించాలని ప్రతిపాదించబడింది.

హైదరాబాదు, సికిందరాబాదు జంటినగరాలలో వున్న స్థానిక గ్రంథాలయాధికార వర్గాలకు ప్రభుత్వవిరాళం చెల్లించడానికి హైదరాబాదు పబ్లిక్ గ్రంథాలయాల చట్టంలో నిబంధన ఏదీలేదు. హైదరాబాదు, సికిందరాబాదులోని స్థానిక గ్రంథాలయాధికార వర్గానికి కూడ ప్రభుత్వ విరాళం చెల్లించడానికి 1960, ఆంధ్రప్రదేశ పబ్లిక్ గ్రంథాలయాల చట్టంలో నిబంధన చేయబడింది. ఆడిట్ చేసిన అంకెలు అందేలోగా, 1960–61, 1961–62 సంవత్సరాలకు ఇవ్వాల్సిన విరాళం క్రింద రూ. 1.50 లక్షల మేరకు ముందుగా చెల్లించే విషయం ఈ డిపార్టుమెంటు పరిశీలనలో వుంది.

ఇవిగాక స్థానిక గ్రంథాలయాధికార వర్గాలవారు నిర్వహిస్తున్న గ్రంథాలయాలలో సౌకర్యాలను మెరుగుపరుచుకోవడానికి, శాసనరీత్యా వారికి చెల్లించాల్సిన ప్రభుత్వ విరాళము, ప్రత్యేక గ్రాంట్లుకూడ చెల్లించబడ్డాయి. 1962-63 సంవత్సరంలో స్థానిక గ్రంథాలయాధికార వర్గాలకు రూ. 1,90,500 ల మొత్తం ఇవ్వబడింది. 1963–64 సంవత్సరపు బడ్జెటులో కూడ అంతేమొత్తం కేటాయించబడింది. ఇదిగాక, పిల్లల గ్రంథాలు తయారుచేయడానికిగాను హైదరాబాదు జిల్లా, స్థానిక గ్రంథాలయాధికార వర్గానికి, కడప స్థానిక గ్రంథాలయాధికార వర్గానికి ఒక్కొక్కదానికి రూ. 2,250 ల చొప్పున చెల్లించబడింది.

సాధించిన ప్రగతి: 1961-62 సంవత్సరానికి రాష్ట్రంలో 1,583 గ్రంథాలయా లున్నాయి. ఆ సంఖ్య 1962–63 లో 1,638 కి పెరిగింది. అన్ని గ్రంథాలయాల్లోను పుస్తకాల సంఖ్యకూడా సుమారు 1,75,000 మేరకు పెరిగింది. ఈ

సంవత్సరంలో రోజుకు 32,000 మంది పాఠకులు గ్రంథాలయాలకు వచ్చారు. వారు ఇంట్లో చదువుకోడానికి రోజుకు 6,470 పుస్తకాలను తీసుకొన్నారు. అన్ని పబ్లిక్ గ్రంథాలయాల్లోను పుస్తకాలను పరస్పరం బదులు తీసుకొనే పద్ధతి ప్రవేశపెట్టబడింది. పాఠకులకు అందుబాటులో వుంచడానికి ఈ గ్రంథాలయాలు పుస్తకాలు ఉచితంగా బదులు తీసికొని ఇవ్వడం జరుగుతోంది. గ్రంథాలయాలు చాలా వాటిలో శిక్షణ పొందిన సిబ్బంది పనిచేస్తున్నారు. ఈ డిపార్టుమెంటువారు ప్రతి సంవత్సరం 20 మంది లైబ్రేరియన్లను ప్రభుత్వం ఖర్చుతో లైబ్రరీ సైన్సు డిప్లొమాలో శిక్షణ పొందడానికి పంపుతున్నారు.

కొన్ని ఇతర రాష్ట్రాలలోవలె గాక ఈ రాష్ట్రంలోని పబ్లిక్ గ్రంథాలయాలు వివిధ జాతీయ నిర్మాణ, సాంఘిక, విద్యా కార్యక్రమాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాయి. ఈ కార్యక్రమం క్రింద పుస్తకాలను చదువుకోవటానికి ఇవ్వటమే కాకుండా ఇవి బాలసాహిత్యాన్ని, వయోజన విద్యకు సంబంధించిన సాహిత్యాన్ని ప్రచురించడం సాంస్కృతిక కార్యకలాపాలను, ఉపన్యాసాలను, గోష్ఠులను, ఫిలిం ప్రదర్శనలను, పుస్తక ప్రదర్శనలను ఏర్పాటుచేయడం మొదలైన కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. ప్రస్తుత జాతీయ అత్యవసర పరిస్థితిలో గ్రంథాలయాలు క్రొత్త బాధ్యతను నిర్వహించాల్సి వుంది. ఈ అవాంతరాన్ని ఎదుర్కోవటంలో లైబ్రేరియన్లు నిర్వహించే పాత్ర మరెవ్వరికీ తీసిపోదు. పబ్లిక్ గ్రంథాలయాల డైరెక్టరు ప్రోద్బలంమీద లైబ్రేరియన్లు మన సైనికుల కోసం పుస్తకాలను, జాతీయ రక్షణనిధికోసం డబ్బును, రక్తాన్ని సేకరించటానికి పూనుకొన్నారు. వదంతుల వ్యాప్తిని అరికడుతూ, రేడియోల ద్వారా యథార్థవిషయాలను వెల్లడి చేయడానికికూడా వీరు కృషి సల్పుతున్నారు. ఇందుకోసం గ్రంథాలయాలు తమ పనివేళలను తగురీతిగా మార్చుకొన్నాయి. సరుకులను నిల్వ చేయడాన్ని, అన్యాయంగా లాభాలు పొందడాన్ని నిరోధించడం, కుటుంబఖర్చుల్లో పొదుపు సాధించడం మొదలైన విషయాల్లో కూడా గ్రంథాలయాలు కృషి చేస్తున్నాయి. పబ్లిక్ గ్రంథాలయాలు నిర్వహించాల్సిన బాధ్యత ఇప్పుడు మరింత అధికం అయింది. అవి శ్రేయోరాజ్య నిర్మాణంలో గణనీయమైన పాత్ర వహించడమే కాకుండా ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో దేశ సమగ్రతను, సమైక్యతను, స్వాతంత్ర్యాన్ని పరిరక్షించడానికి తగు రీతిగా కృషి చేస్తున్నాయి.

రాష్ట్ర కేంద్ర గ్రంథాలయంలో గ్రుడ్డివారికోసం బ్రెయిల్లి విభాగాన్ని ప్రారంభించటం, ఇంకా ఎక్కువ గ్రంథాలయ శాఖలను ఏర్పాటు చేయడం, మరో రెండు ప్రాంతీయ గ్రంథాలయాలను నెలకొల్పడం, మాస్టర్ ఆఫ్ లైబ్రరీ సైన్సు ట్రెయినింగుకై లైబ్రేరియన్లను పంపడం, విదేశాల్లోని గ్రంథాలయాలను సందర్శించడానికి ఆఫీసర్లను పంపడం మొదలైన వివిధ అభివృద్ధి పథకాలను ఈ డిపార్టుమెంటు నిర్వహించాల్సివుంది. కాని ప్రస్తుత జాతీయ అత్యవసర పరిస్థితి దృష్ట్యా ఈ పథకాలన్నిటినీ తాత్కాలికంగా నిలిపివేయడం జరిగింది. పరిస్థితులు అనుకూలంగా వున్నప్పుడు ఈ పథకాలు చేపట్టబడతాయి.

# పాఠ్య గ్రంథాల ప్రెస్

పాఠ్య పుస్తకాలను జాతీయం చేయడంలో ప్రభుత్వంవారి ముఖ్య ఉద్దేశం పుస్తకాలను ఆకర్షణీయంగాను, అందంగాను ముద్రించి వాటిని విద్యార్థులకు సకాలంలో, సరసమైన ధరలకు అందజేయడమే. పాఠ్య విషయ ప్రమాణాన్ని పెంచటం కూడా దీని లక్ష్యం.

పై విషయాలను దృష్టిలో వుంచుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు 2-11-1959 తేదీన ముఖ్యమంత్రి అధ్యక్షతన, ఆర్థికమంత్రి, విద్యామంత్రి, తదితర సభ్యులు మరి కొందరు హాజరైన సమావేశంలో ఉన్నతస్థాయిలో సవివరమైన చర్చలు జరిపిన తర్వాత కేవలం పాఠ్యపుస్తకాలను మాత్రమే ముద్రించి పంపిణీచేయడానికి ఆంధ్రప్రదేశ పాఠ్య పుస్తకాల ప్రెస్‌ను స్థాపించాలని నిర్ణయించారు.

ఈ ప్రెస్‌ను 1958 లో ఒక ప్రభుత్వ వ్యాపార సంస్థగా స్థాపించడం జరిగింది. అప్పటి నుంచి ఇంతవరకు మొత్తం మీద వివిధ రంగుల కవర్లతో 47.68 లక్షల పుస్తకాలను వివిధ రంగుల్లోను, 44.73 లక్షల పుస్తకాలను మామూలుగానూ ముద్రించారు. 1961-62 లో 21.20 లక్షల పుస్తకాలు, 1962-63 లో 28.20 లక్షల పుస్తకాలు ముద్రించబడ్డాయి. 1963-64 లో 31.83 లక్షల పుస్తకాలు ముద్రించబడుతున్నాయి. ఇవి కాక ఈ ప్రెస్‌లో ఎస్. ఎస్. ఎల్. సి., ఇ. ఎస్. ఎల్. సి., టి. ఎస్. ఎల్. సి. కి సంబంధించిన ప్రభుత్వ ప్రచురణలు వేలాది ముద్రించబడ్డాయి.

పలువురు విద్యావేత్తలు వెలిబుచ్చిన అభిప్రాయం ప్రకారం రాష్ట్రమంతటికి ఒకే విధమైన పాఠ్యపుస్తకాలను ఈ ప్రెస్ అందజేసింది. దీనివల్ల విద్యార్థుల్లోను, వారి తల్లి దండ్రులలోను, ఉపాధ్యాయులలోను తామంతా ఒకేరాష్ట్రానికి చెందినవారమనే భావాన్ని ఇనుమడింప చేసింది.

ఈ ప్రెస్‌గురించి రూ. 22.51 లక్షల మొత్తం పెట్టుబడి పెట్టబడింది. రెవిన్యూ వ్యయం క్రింద రూ. 30.77 లక్షల మొత్తం ఖర్చు అయింది. కాగా దీనికి వచ్చిన ఆదాయం రూ. 41.52 లక్షలు. ఈ సంవత్సరాంతానికి ఇంకా సుమారు రూ. 7 లక్షల మొత్తం ఆదా రాగలదని ఆశింపబడుతోంది.

ఇప్పుడు ఈ ప్రెస్‌లో, సాధారణంగా 'లెటర్ ప్రెస్', 'ఆఫ్‌సెట్' అనబడే రిలీఫ్, ప్లానో-గ్రాఫిక్ ప్రింటింగ్ ప్రాసెస్‌లు రెండు ఉన్నాయి. ఆధునికమైన, పూర్తి ఆటోమేటిక్ యంత్రాలు దీనికి ఉన్నాయి.

ఈ ప్రెస్‌లో చక్కని ట్రిమ్మింగు యంత్రాలు (ఒక వైపున మూడు నైఫ్ ట్రిమ్మర్లు), వైర్ స్టిచింగు యంత్రాలు వున్నాయి. ఇందులో చాలా మంచి నైఫ్

గ్రైండరు (రోజర్సు) కూడావుంది. ఇది ఆంధ్రప్రదేశ్‌లో వున్నవాటిలో అన్నింటికంటె ప్రసిద్ధమైనది.

కంపోజింగు విభాగంలో ఇంగ్లీషు, హిందీ, తదితర భాషలలో పుస్తకాల ముద్రణకూడా ప్రారంభించడానికిగాను మోనోటైప్ కంపోజిషన్ కేస్టర్ల కోసం ఈ శాఖ ఎదురు చూస్తున్నది. ఈ యంత్రాలను తెప్పించుకోడానికై రూ. 200 లక్షల విదేశీ మారక ద్రవ్యాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. ప్రస్తుతం ప్రెస్‌లో తెలుగు పనే జరుగుతున్నది. ఈ యంత్రాలు వచ్చినట్లయితే ఇతర భాషల్లోకూడా పని బాగా సాగుతుంది. ఆఫ్‌సెట్ ప్లాంటుకు ఏకవర్ణ, ద్వివర్ణ ముద్రణ యంత్రాలున్నాయి. వీటి నమూనా, డిజైనూ సరిక్రొత్తవి, పెద్ద పనులకు ఇది బాగా ఉపకరిస్తుంది, బహువర్ణాలలోకూడ దీనితో పనిచేయించవచ్చు.

పాఠ్యగ్రంథాల జాతీయీకరణలను ప్రభుత్వం అంచెల వారీగా చేస్తున్నది. మాధ్యమిక పాఠశాలలు, సెకండరీ పాఠశాలలకు సంబంధించిన పుస్తకాలు కొద్ది సంవత్సరాలలోగానే జాతీయం చేయబడతాయి.

ప్రస్తుతం జిల్లా పరిషత్తులు, మున్సిపాలిటీలు, పంచాయతీ సమితులు ఈ పుస్తకాలను సరఫరా చేస్తున్నాయి. ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ విద్యాధికార్లు, విద్యాశాఖ డైరక్టరుకు, యానాంలోవున్న ప్రతినిధి జాతీయం చేయబడిన పుస్తకాలను అమ్మడానికి ఏజెంట్లుగా పనిచేస్తున్నారు. ఏజెంట్లకు అమ్మకాలపై పుస్తకాల విలువలో 10% కమీషను లభిస్తుంది.

ధర, నాణ్యత విషయంలో చూసినా జాతీయం చేయబడిన ఈ పుస్తకాలను ప్రజలు బాగానే కొంటున్నారు. ప్రజల అభిరుచిని దృష్టిలో ఉంచుకొని వీటి స్థాయిని ఇంకా పెంచడం జరుగుతుంది.

## రాష్ట్ర అభిలేఖ్య కార్యాలయం

ప్రాచీన వ్రాత ప్రతులకు సంబంధించిన పనిని చూడడమే కాకుండా, అన్ని సచివాలయ శాఖల, తదితర శాఖల రికార్డులన్నిటినీ ఆ శాఖల అభ్యర్థనపై పర్యవేక్షించడం, స్వీకరించడం, భద్రపరచడం, ఫైలు చేయడం, సరఫరా చేయడంకూడా ఈ కార్యాలయ విధి. రిఫరెన్సు గ్రంథాలను, గైడులను, రికార్డుల సారాంశములను, పరిశోధనకు సహాయపడే తదితర విషయాలను ప్రచురించడంలో కూడా ఈ శాఖకు సంబంధమున్నది. అమూల్యమైన వ్రాత ప్రతులను, ఇతర గ్రంథాలను దాచి ఉంచే నిమిత్తమూ, చరిత్ర తదితర ఆధార విషయాల పరిశోధనలో విశ్వ విద్యాలయం, రాష్ట్ర అభిలేఖ్య కార్యాలయం మధ్యసన్నిహిత సహకారం ఉండేటట్లు చేయడానికిగాను రాష్ట్ర అభిలేఖ్య కార్యాలయంకోసం ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆవరణలో నూతనభవనం ఒకటి నిర్మించబడుతున్నది.

## ఆంధ్రప్రదేశ్‌లో స్వాతంత్రోద్యమ చరిత్ర సంకలనానికై సిబ్బంది

ఆంధ్రప్రదేశ్‌లో స్వాతంత్ర్య సంగ్రామచరిత్ర సంకలనానికై ప్రభుత్వం ఒక రాష్ట్రసంఘాన్ని, ఒక కార్యనిర్వాహక సంఘాన్ని ఏర్పాటుచేసింది. ఆంధ్రప్రదేశ్‌లో స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రనువ్రాసే బాధ్యత ఈ కార్యనిర్వాహక సంఘానిది. ఇది చేసిన పనిపై రాష్ట్రసంఘం పర్యవేక్షణ జరుపుతుంది.

ప్రొఫెసర్ ఎం. వెంకటరంగయ్య సంపాదకుడుగావున్న ఆంధ్రప్రదేశ్‌లో స్వాతంత్ర్య సంగ్రామచరిత్ర, తొలిసంపుటి మొదటిప్రూఫ్ ముద్రణలోఉన్నది.

డా॥ పి. శ్రీనివాసాచారి సంపాదకుడుగావున్న రెండవసంపుటాన్ని, సంపుటాలన్నిటికి ప్రధానసంపాదకులయిన ప్రొఫెసర్ ఎం. వెంకటరంగయ్యగారు పరిశీలిస్తున్నారు.

మూడవసంపుటాన్ని ప్రొఫెసర్ ఎం. వెంకటరంగయ్యగారు సంకలనం చేస్తున్నారు.

నాల్గవసంపుటానికి విషయసేకరణపని సాగుతూన్నది.

హైదరాబాదులో స్వాతంత్ర్య సంగ్రామచరిత్రకు సంబంధించి శ్రీ ఎన్. రమేశన్ గారి సంపాదకీయంలో వెలువడుతున్న నాల్గవసంపుటి మొదటిప్రూఫ్ ముద్రణలోఉన్నది. 15—8—1947 నుంచి 30—9—1948 వరకు గల కాలానికి సంబంధించి "హైదరాబాదులో స్వాతంత్ర్య సంగ్రామచరిత్ర"కు అనుబంధ సంపుటిని తయారుచేసే పని శ్రీ కృష్ణాచార్యజోషిగారికి అప్పగించబడింది. ఆ పని సాగుతున్నది.

ఆంధ్రప్రదేశ్‌లోని స్వాతంత్రోద్యమానికి సంబంధించి "ఎవరు ఎవరు" అనే పుస్తకం పని సాగుతున్నది. ఇప్పటికి 3,000 మంది జీవితసంగ్రహాలను వ్రాయడం పూర్తయింది. ఇంకా 2,000 మంది జీవితచరిత్రలను గురించి వ్రాయవలసిఉన్నది.

## మూడవ పంచవర్ష ప్రణాళికలో పథకాలు

రాష్ట్ర అభిలేఖ్య కార్యాలయం ఆజమాయిషీలో అమూల్యమైన రికార్డులను భద్రపరచడానికి తగిన ఒక నూతనభవనాన్ని నిర్మించడానికి పదిహేనులక్షల రూపాయలు కార్యాలయాన్ని అభివృద్ధిచేయడానికిగాను నాలుగులక్షల రూపాయలు కేటాయించబడ్డాయి. కార్యాలయాన్ని అభివృద్ధిచేసేపథకంలో సిబ్బంది పునర్వ్యవస్థీకరణ, సిబ్బందికి శిక్షణ, భద్రపరచు వస్తువులను కొనడం, రిఫరెన్సుగ్రంథాల ప్రచురణ మొదలైన విషయాలుంటాయి.

అభివృద్ధిపథకం ఏటా అంచెలవారీగా అమలుజరుపబడుతూ ఉన్నది. అభివృద్ధి పథకంక్రింద 1961 లో ప్రభుత్వం మంజూరుచేసినటువంటి ఆర్కైవిస్ట్స్, అసిస్టెంట్

ఆర్కైవిస్ట్స్, లైబ్రేరియన్ మొదలైన సాంకేతికఉద్యోగాలు రికార్డులను శాస్త్రీయంగా నిర్వహించి భద్రపరచడానికి వీలుగా కొనసాగింపబడుతూ ఉన్నాయి. భారత జాతీయ అభిలేఖ్యాల శాఖలో అభిలేఖ్యాలను భద్రపరిచే విషయానికి సంబంధించి ఈ సిబ్బంది స్వల్పకాల. దీర్ఘకాల శిక్షణలను పొందుతున్నారు. రాష్ట్ర అభిలేఖ్య శాఖలోవున్న రికార్డుల విషయాలనుతెలిపే ఒక చిన్నపుస్తకం తయారుచేయబడుతున్నది. అది త్వరలో ప్రచురించబడుతుంది.

## పురావస్తు శాఖ

ఏలేశ్వరంవద్ద త్రవ్వకాలు : భారతప్రభుత్వంవారి ఆర్థికసహాయంతో నల్గొండ జిల్లా దేవరకొండతాలూకాలోని ఏలేశ్వరంవద్ద దాదాపు రు 2.00 లక్షలు ఖర్చయ్యే త్రవ్వకంపనిని రాష్ట్రప్రభుత్వం ప్రారంభించింది. 1961–62, 1962–63 లో త్రవ్వకాల సందర్భాల్లో ఇక్కడ రోమను బంగారునాణాలు, నలుపు, ఎరుపు రంగువేయబడిన శిలాపేటిక వస్తువులు ఎన్నో లభ్యమయ్యాయి. ఈ ఆధారాలవల్ల క్రీ. పూ. 3, 2 శతాబ్దాలనుండి ఆధునికయుగంవరకు గల నాగరికతగురించి మనకు తెలియవస్తున్నది. ఏలేశ్వరంవద్ద త్రవ్వబడిన ఈ పురాతన వస్తువులను డిసెంబరు 62 లో బొంబాయిలోని ప్రిన్స్ ఆఫ్ వేల్స్ మ్యూజియంలో జరిగిన పురావస్తుశాస్త్ర సలహాసంఘ సమావేశంలోను, అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనలోను ప్రదర్శించడం జరిగింది. గడిచిన ఏళ్ళలో సాధించిన చక్కటి ఫలితాలను దృష్టిలోవుంచుకొని 1963–64 లో కూడా భారత ప్రభుత్వంవారి ఆర్థికసహాయంతో త్రవ్వకాలపనిని కొనసాగించడానికి ప్రభుత్వం నిశ్చయించింది, భారతప్రభుత్వంవారి వద్దనుంచి నిధులు అందవలసి ఉన్నవి.

ప్రచురణలు : పురావస్తు శాస్త్రానికి సంబంధించి, మ్యూజియం విభాగానికి సంబంధించి 1960–61 లో ఈ శాఖ చాలప్రచురణలు వెలువరించి 1963–64 లో దిగువ ప్రచురణలు ప్రచురితం కాగలవని ఆశించబడుతున్నది.

1. హైదరాబాదు మ్యూజియంలో మొగల్ నాణాల కేటలాగు.
2. హైదరాబాదు మ్యూజియంలో రోమనునాణాల కేటలాగు.
3. ప్రభుత్వ మ్యూజియంలోవున్న శాతవాహన టెర్రకోటాప్రతిమల కేటలాగు.
4. ప్రాగైతిహాసిక కాలంనాటి పనిముట్ల కేటలాగు.
5. హైదరాబాదు మ్యూజియంలోవున్న వివిధనాణాలనుతెలిపే సాధారణ కేటలాగు.
6. రాష్ట్రంలోవున్న రాష్ట్ర పురావస్తు మ్యూజియములనుగురించి వివరించే పుస్తకం.

7. శిల్పాల కేటలాగు.
8. అసఫ్‌జాహి నాణాల కేటలాగు.
9. హైదరాబాదు మ్యూజియంలోవున్న రాగిరేకు చెక్కడాల రెండవ సంపుటి.
10. కాంస్యవిగ్రహాల కేటలాగు.

**హైదరాబాదు మ్యూజియంలో సమకాలీన కళామందిరం :** సమకాలీన చిత్రాలను, ఇతర ప్రాచీన వస్తుసముదాయాన్ని ప్రదర్శించడానికి వీలుగా రు 1.75 లక్షల ఖర్చుతో హైదరాబాదులోవున్న రాష్ట్ర పురావస్తు ప్రదర్శనశాల ఆవరణలో ఒక సమకాలీన కళామందిరాన్ని మూడవ ప్రణాళికాకాలంలో నిర్మించడానికి ఉత్తరువు చేయబడింది. 1963–64 నుంచి పని ప్రారంభించబడుతుంది.

**వస్తుప్రదర్శనశాలల అభివృద్ధి :** ప్రాచీనవస్తువుల ప్రదర్శనకు హైదరాబాదులోని రాష్ట్రప్రభుత్వ వస్తుప్రదర్శనశాలలో 1963–64 కాలంలో ఎక్కువ సౌకర్యాలు కల్పించబడతాయి.

## సాధారణ విషయాలు

1962 అక్టోబరులోను, 1963 మార్చిలోను "ఆంధ్రప్రదేశ్" పత్రిక ప్రత్యేక అనుబంధాలు రెండు ప్రచురించబడ్డాయి. అందులో రాష్ట్రంలో విద్యావిషయకంగా సాగుతున్న అభివృద్ధిగురించిన రచనలున్నాయి. గౌరవసభ్యులు వాటిని పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

# APPENDIX

## Demand No. XVII-Education Minister's Speech while moving Demand No. XVII (Education) in the Andhra Pradesh Legislative Assembly :

*Mr. Speaker, Sir,*

I RISE to present the Budget Demand under Education for the year 1963-64. A sum of Rs. 22,49,23,000 has been provided in the Budget for 1963-64 for General and Technical Education as against the Budget Estimate of Rs. 21,88;44,300 for the year 1962-63.

2. In the new situation consequent on the state of emergency, there can be no slowing down of the development tempo. Cognizance, however, has to be taken of the fact that National resources have to satisfy the new demands. A rephasing and reorientation of the State as well as Education Plan has therefore been made by suitable readjustment of allocations and keeping in view maximum possible economy in costs, the goals of educational development and emphasis on those Educational activities, which are designed to contribute to the defence effort. Thus the intention is to maintain the present tempo of Educational progress in 1963-64 and continue most of the schemes already implemented. Yet it seems rather difficult to adhere to the targets, as unavoidable reductions have been effected in the plan provisions. As a result, a number of teachers appointed under the scheme of Compulsory Primary Education have had to be retrenched. because no provision can be made to coutinue them in the reduced Education Plan ceiling for 1963-64 as laid down by the Adviser, Planning Commission. However effort has been made to make special provisions for the expansion of N.C.C., A.C.C., Training of Physical Training

Instructors under the National discipline scheme (for which a batch of 60 Instructors has already been deputed), Development of Sainik School, etc. Adequate provision has been made for emergency training schemes in Industrial training institutes of Technical Education. No new building constructions can be taken up. Similarly no expansion of Primary, Secondary or College Education is envisaged in 1963-64 nor is there any proposal to upgrade High Schools into Higher Secondary or Multipurpose pattern. However, opening of higher sections and introduction of shift syste n will be permitted, whenever possible.

**General Edncation**

The outlay fixed originally for the Development Schemes of General Education during the Third Plan period was Rs. 20.56 Crores. This outlay has since been reduced to Rs. 19.0857 Crores. The region-wise break up of this revised provision for each group of Development is as follows:—

| | Rs. in lakhs | | |
|---|---|---|---|
| | Andhra Region | Telan-gana Region | Andhra Pradesh |
| I. Elementary Education | 454.16 | 550.46 | 1004.62 |
| II. Secondary Education | 280.99 | 230.72 | 511.71 |
| III. University Education | 140.13 | 83.37 | 223.50 |
| IV. Other Educational Schemes. | 80.91 | 87.93 | 168.84 |
| | 956.19 | 952.48 | 1908.67 |

The original and revised provisions made during the first two years, *i. e.*, 1961-62 and 1962-63 and the expen-

diture incurred in 1961-62 and expected to be incurred in 1962-63 and provision made for 1963-64 are as follows:—

Rs. in lakhs.

| Year | Original Provision | | | Revised Provision | | | Expenditure | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | A. R. | T. R. | A P. | A. R. | T. R. | A. P. | A. R. | T. R. | A. P. |
| 1961-62 | 115.74 | 122 11 | 237.85 | 113 73 | 116 42 | 230.15 | 103.54 | 106.19 | 209 75 |
| 1962-63 | 143.42 | 124.82 | 268.24 | 126.53 | 102.26 | 228.79 | 126.53 | 102.26 | 228.79 |
| 1963-64 | 130,98 | 156 12 | 287.10 | — | — | — | — | — | — |

In addition to the amount of Rs. 228.79 lakhs excepted to be incurred on the Schemes relating to General Education during the year 1962-63 an amount of Rs. 18 lakhs is being placed at the disposal of the Zilla Parishads in the Telangan area from out of the surplus balance of Secondary School buildings.

The significant items of development undertaken during the first two years of the Third Plan are as follows:

(a) Introduction of Universal Free and Compulsory Primary Education for all the children of the age group 6-11 was lunched upon in pursuance of the directive principles in the Constitution. The two acts in force for implementing Compulsory Education, *i.e.*, the Madras Elementary Education Act applicable to Andhra Region and Hyderabad Act in force in Telangana Region; were repealed and an integrated Act extending to the whole of the State was enacted and made effective from 10-4-61 throughout the State. The Panchayat Samithis and Zilla Parishads have been entrusted with the work relating to the enforcement of this scheme with the assistance of the Extension Officers (Education) and the local agencies.

(b) A Scheme for payment of Pension-cum-Gratuity to the teachers in Local Body and Aided Schools

was sanctiond for the first time during the year 1961-62 in addition to the Provident Fund Contributions enjoyed by them proviouslly. All the teachers retiring on or after 1-4-1961 are eligible for the benefits under this Scheme.

(c) A Saink School was established at Korukonda near Vizanagaram in Visakhapatnam District in January, 1962.

(d) University Grants Commission's Scales of pay introduced to teaching staff in Collegs under all managnments payable with effect from 1-3-1961.

(e) A grant of Rs. 25,000 was paid in 1961-62 for establishment of a National Foundation for the welfare of teachers for the first time. This National Fundation is a Trust with a working committee. The grant paid by the Government and contributions raised from the philanthrophic minded public for this cause are pooled into this fund and utilised for the alleviation of distress among school teachers and their dependents and for the promotion of their General Welfare.

(f) A Tagore Chair was establihed in the Osmania University for which the Government contributed a sum of Rs. 1.00 lakh in 1961-62.

The details of progress made in the first year, the progress anticipated during second year and the programme for the third year under each group of development separately for each region are as follows :

**Andhra Region**

*Elementary Education* :—At the end of the Second Plan the enrolment of children in Classes I to V corresponding to the age group 6-11 was 22.95 lakhs. During the year

1961-62, 2.23 lakhs of additional children were enrolled in these classes as against the target of 0.60 lakh. The target of enrolling 1.00 lakh of additional children during the year 1962-63 is likely to be achieved. The additional enrolment programmed for the year 1963-64 is 1.80 lakhs of children in accordance with the programme originally drawn up for the introduction of Compulsory Primary Education for the age group 6-11 by stages. In view of the financial stringency it is proposed to run classes I and II in shifts and other classes also if necessary. No additional teachers are proposed to be employed in 1963-64. 1,623 additional teachers were employed in 1961-62 and another 1,750 teachers in 1962-63. 50% of the teachers employed in 1962-63 had to be retrenched as a measure of economy.

Universal Free and Compulsory Primary Education for the children in the age group 6—7 years was introduced in the year 1961—62 and the age group 6—8 in 1962—63. The age group 6—9 will be brought under compulsion during the year 1963—64. Nominal grants were paid to Pachayat Samithis for providing Midday Meals and Books and Stationery to needy children in 1961—62. But the scheme of providing Midday Meals was extended to cover 2.02 lakhs of childred in the year 1962—63 with the assistance of the CARE and UNICEF organisations. It is proposed to extend this Scheme to cover 4 lakhs of children in all during the year 1963—64. The Scheme for fhe supply of Books and Stationery is proposed not to be continued in 1963—64.

During the year 1961—62, 5 Government Girls' Training Schools were converted to the Basic pattern while another 12 Senior classes were opened in certain Training Schools corresponding to the Junior Classes opened in the preceding year. During the year 1962—63, 12 Training

Classes (Junior Class) have been opened under Government and Aided Managements in Srikakulam and Rayalasedmr District. But it is now proposed to close down some of the Training Schools as it is not prorosed to appoint additional teachers in the Primary Schools as stated earler.

At the end of the Second Plan, the enrolment of children in Classes VI to VIII corresponding to the age grouh 11—14 was 2.84 lakhs. Additional children of 0.33 lakh were enrolled during the year 1961—62 as against the target of 0.27 lakh. The target of enrolling 0.28 lakh of children durng the year 1962-63 is also expected to be achieved. 236 Middle Schools in 1961—62 and 161 in 1962—63 where opened as against the targets of 40 and 45 respectively. Now new Middle Schools are proposed to be opened in 1963—64. Provision is however made to open next Higher Class in the incomplete Middle Schools.

*Secondary Education* : The enrolment in Classes IX to XI corresponding to the age group 14—17 at end of the Second Plan was 1.30 lakhs. An additional enrolment of 0.08 lakh were recorded in the year 1961—62 as against a target of 0.06 lakh. Tee target of enrolling 0.06 lakh Children in the year 1962—63 is also expected to be achivéd in full as 106 Middle Schools were upgraded into High Schools in the year 1961—62, as against the target of 58 schools while another 131 Middle School were also upgraded in the year 1962—63 as against the target of 15 schools. During the year 1961—62, 41 High Schools were upgraded to Higher Secondary Pattern and 8 High Schools to the Multi-purpose pattern. During the year 1962-63, 5 High Schools were upgraded to Higher Secondary Schools. No schools are proposed to be upgrated dnring the year 1963-64. The Scheme of awar-

deng merit scholarships to the children in Sainik School is proposed to be continued during the year 1963–64.

*University Education:* 'A development grant' of Rs.3.00 lakhs was paid to each of the two Universities in this region in 1961–62, and equal amounts in 1962–63. A grant of Rs. 5.00 lakhs has been sanctioned to the Andhra University, Waltair, for the establshment of Nuclear Research Labortories in 1962–63. One New Government College was established at Chitoor in 1961–62 while another 5 New Aided Colleges where admitted to aid in 1962–63 which were opened during 1961-62. Evening Classes have been apened in the Government Colleges at Anantapur and Vijayawada during 1962-63 The scheme for payment of scholarships to meritorious students prosecuting postmatriculation studies proposed for 1962—63, thought put off temporarily, in view of the National Emergency, is proposed to be implemented during 1963—64.

Government have sanctioned the increase in intake capacity of the following Colleges :

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| Govt. | Training | College, | Rajahmundry | from | 120 to 150 |
| ,, | ,, | ,, | Nellore | ,, | 110 to 150 |
| ,, | ,, | ,, | Warangal | ,, | 100 to 150 |

Government have revived the shortened B. Ed· course of 5 months fhr the Secondary Grade Trained Graduate Teachers in two sessions a year in the fofllowing centres :

1. Government Training College Hyderabad.
2. ,, ,, ,, Rajahmundry
3. ,, ,, ,, Kurnool.

*Other Educacional Schemes :* Schemes for the improvement of Library facilities, expansion of N.C.C. of A.C.C.

Scouting and Guiding promotion of Hindi, Financial Assistance to men of Letters and Assistance to Sahitya Akademi for the development of Telugu literature were undertaken during the first two years of the Plan.

During the year 1963—64 all the above schemes are proposed to be continued and further expanded. It is proposed to impart N. C. C. training to all the ablebodied students at the collegiate level compulsory from the year 1963—64 onwards in order to prepare the country to meet the challenge of aggressive China.

**Telangana Region**

